


రాజమహేంద్రవరం వద్ద పెరుగుతున్న గోదావరి (మధ్యపేజీల్లో)

సీలేరు నదీ పరివాహక ప్రాంతంలో భారీ వర్షాల కారణంగా డొంకరాయి రిజర్వాయర్‌లోకి భారీగా వరద నీరు రావడంతో గేట్లు తెరిచిన దృశ్యం

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



తూర్పుగోదావరి
గురువారం 31 ఆగస్టు 2017 • 16

రేపే విడుదల

☆ ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు! ☆ ఒంటి గంటకు ముగిసే అవకాశం
☆ ఎవరి అంచనాలు వారివి! ☆ విశ్లేషణలలో టీడీపీ, బీజేపీ, వైసీపీ నేతలు
☆ జోరుగా బెట్టింగులు ☆ టీడీపీలో మేయర్ అభ్యర్థి ఎంపిక అధిష్ఠానానిదే!



రేపే తెరుచుకోనున్న ఈవీఎం బాక్స్‌లు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ

ఏం జరగబోతోంది?

పూర్తి మెజార్టీ వచ్చినా.. మేయర్ పీఠంపై తొలగని సందిగ్ధం
కోర్టు నిర్ణయం కోసం ఎదురుచూపులు చూడాల్సిందే!

వివరాలు..15లో ఆంధ్రజ్యోతి,కాకినాడ

మరో ఒక్క రోజు..
'తెర' ముందు ఎన్నికల ప్రచారాలు, ప్రసంగాలు, ప్రగల్భాలు,
'తెర' వెనుక..తతంగాలు, మంత్రాంగాలు, వ్యూహాలు, కానుకలు..
చివరకు ఓట్లు-నోట్లతో పోలింగ్ ముగిసి..
24గంటలు గడిచిపోయింది..
శుక్రవారం ఉదయం నుంచి..ఒకొక్కరి భవితవ్యం డివిజన్ల వారీగా తేలిపోనుంది.ఇక ఈవీఎం బాక్స్‌లు తెరుచుకొని..
ఫలితాల విడుదలకు.. మరో 24గంటలు మాత్రమే మిగిలి ఉంది..

ఈ ఎన్నికలలో మేమే గెలుస్తాం..అని ఓ పార్టీ ధీమాగా ఉంటే.. కాదు మేమే మేయర్ పీఠాన్ని అధిరోహిస్తాం.. అని ఇంకో పార్టీ నేతలు వాదిస్తున్నారు. కాకినాడ నగరపాలక సంస్థకు ఈనెల 29న జరిగిన ఎన్నికలలో గెలుపు మాదేనంటూ టీడీపీ, వైసీపీలు ఎవరి అంచనాలు వారు వేసుకుంటున్నారు. సర్వేలు మాత్రం టీడీపీకే విజయావకాశాలు మెరుగ్గా ఉన్నాయని చెబుతున్నాయి. అయితే సొంత సర్వేలతో మాత్రం ఏ పార్టీకి ఆ పార్టీ వారే తామే గెలుస్తామని ప్రకటించుకుంటున్నారు. పైకి ధీమాగానే చెబుతున్నా..ఇన్ని స్థానాలు గెలుచుకోగలమా? అనే సందేహం టీడీపీలో వ్యక్తమవుతోంది. నంద్యాల విజయంతో మన శ్రేణులు రిలాక్స్ య్యాయి..ఆ మిగిలి ఉన్న చివరిరోజు వైసీపీ పట్టుదలగా పనిచేసింది..అని కొంతమంది టీడీపీ నేతలు కొంచెం అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వైసీపీలో సైతం.. గెలుపుపై బయటకు గంభీరంగా ప్రకటిస్తున్నా..లోలోన మాత్రం.. మెజార్టీ సీట్లెలాగూ గెలవలేం కానీ, కనీసం ఇరవైకి తక్కువకాకుండా వస్తే పరువు నిలుస్తుంది..అనే భావనలో ఉన్నారు. భవిష్యత్తులో పార్టీ కేడర్ జారిపోకుండా ఉంటుంది.. అన్న చర్చ సాగుతోంది.

మొత్తం ఎన్నికలు జరిగిన 48 డివిజన్లలో 80 శాతం సీట్లను గెలుస్తామంటూ టీడీపీ ఎన్నికల ఇన్‌ఛార్జి, మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పోలింగ్ ముగిసిన వెంటనే ప్రకటించారు. ఈస్థాయి ధీమాతో మేమే గెలుస్తామంటూ వైసీపీనుంచి ఏ కీలక నేతా ప్రకటన చేయకపోవడం గమనార్హం.

జిల్లా టీడీపీ నాయకుల సొంత సర్వే ప్రకారం.. 32 టీడీపీకి, నాలుగు స్థానాలు బీజేపీకి వస్తాయంటున్నారు. ఈ దశలో వైసీపీ శ్రేణుల సొంత సర్వే ప్రకారం 25 వరకు గెలుస్తామని అంచనాలో ఉన్నారు. విజయావకాశాలు తమకే మెరుగ్గా ఉన్నాయని చెప్పుకుంటున్నారు. జగన్ పర్యటన వల్ల వైసీపీ బాగా బలపడిందంటున్నారు. అంతకుముందు 16 డివిజన్లలో గెలిచే అవకాశాలు ఉన్నాయని, జగన్ పర్యటన తర్వాత 9 సీట్లు అదనంగా గెలిచే పరిస్థితి వచ్చిందని ఆ పార్టీ ముఖ్యనేతలు చర్చించుకుంటున్నారు. వైసీపీ రెబల్స్ రెండు స్థానాలలో గెలుస్తారని చెబుతున్నారు.

బీజేపీకి ప్రతిష్ఠాత్మకం... పట్టుపట్టి, పోరాడి మరీ 9 స్థానాలను తీసుకున్న బీజేపీకి ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారాయి. తొమ్మిదింట్లో నాలుగు చోట్లయినా గెలవకపోతే టికెట్ల (మిగతా 15లో)



ఓటు గల్లంతు

మనస్తాపంతో ఆత్మహత్యాయత్నం
జీజీహెచ్‌లో కోలుకుంటున్న యువకుడు

వివరాలు..15లో



ఆలమూరు: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలమూరులోని వినాయకుడి గుడి వద్ద వేసిన గోవిందరాజ స్వామి సెట్టింగుని బుధవారం రాత్రి రూ.5 లక్షల కరెన్సీతో అందంగా అలంకరించారు.



హెల్మెట్..తప్పనిసరి!

- రేపటి నుంచి అమలుకు సన్నాహాలు
- ప్రభుత్వ ఉద్యోగులు..శిరస్త్రాణం ధరించకపోతే చర్యలు
- కళాశాల విద్యార్థులు.. బాధ్యతగా వాహనాలు నడపాలి..
- ప్రభుత్వ శాఖాధిపతులు, కాలేజ్ ప్రిన్సిపాళ్లకు లేఖలు

వివరాలు..15లో



అన్నవరం సమాచారం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో బుధ వారం 466 వ్రతాలు జరిగాయి. వివిధ విభా గాల ద్వారా రూ.5లక్షలు ఆదాయం లభించగా అన్నదాన పథకానికి రూ.20వేలు విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యా లయం నెంబరు 08868-238163.

- అన్నవరం

సత్రం వివరం	గదులు	ఖాళీలు
సీతారామ సత్రం	93	22
ఓల్డ్‌సీసీ	47	14
న్యూసీసీ	47	19
ప్రకాశ్‌సదన్	86	15
ఎస్‌జీహెచ్	59	30
హరిహరసదన్	140	75
సత్యనికేతన్	60	30
వనదుర్గ	12	4



అంతర్వేది సమాచారం

అంతర్వేది: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నిత్యాన్నదానానికి బుధ వారం 472మంది భక్తులు విచ్చే యగా విరాళంగా రూ.30188 ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.17980 వచ్చినట్లు ఇన్‌చార్జి ఆలయసహాయ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్	(రూ.)
ఫారం	84
రిటైల్	99
విత్‌స్కిన్	139
స్కిన్‌లెస్	163

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్
రైతు ధర రూ.3.59
తూ.గో.జోన్
రైతు ధర రూ.3.59

ఇక విలేజ్‌మాల్స్

- రేషన్ దుకాణాల మార్పునకు సన్నాహాలు
- ప్రభుత్వ ఆలోచనతో డీలర్ల ఆలోచన మారేనా?

సామర్లకోట: రేషన్‌షాపుల ద్వారా ప్రభుత్వం సరఫ రా చేసే సరుకుల సంఖ్య వేర్వేరు కారణాలతో తగ్గిపో యింది. గతంలో బియ్యం, పంచదార, కందిపప్పు, గోధు మలు, గోధుమపిండి, పామాయిల్ వంటి సరుకులు పంపిణీ చేసేవారు. ఇటీవలికాలంలో ఆయా సరుకుల పంపిణీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిలిపివేశాయి. ప్రస్తుతం బియ్యం మాత్రమే రేషన్‌కార్డుదారులకు పంపిణీ చేస్తున్నారు. అంత్యోదయ, అన్నయోజన కార్డుదా రులకు మాత్రం బియ్యంతోపాటు అరకొరగా పంచదార సరఫరా చేస్తున్నారు. జిల్లాలో 15.5 లక్షల పైబడి తెల్ల రేషన్‌కార్డులు ఉన్నాయి. వీరిని రేషన్‌షాపుల ద్వారా ప్రతినెలా బియ్యం మాత్రమే సరఫరా చేస్తున్నారు. గతం లో పలు రకాల సరుకులు పంపిణీ చేయడంవల్ల రేషన్ డీలర్లకు ఆదాయం బాగానే సమకూరేది. సరుకులు తగ్గి పోవడంతో ఆదాయం పూర్తిగా పడిపోయింది. క్వింటా బియ్యం పంపిణీ చేస్తే డీలర్‌కు రూ.70 కమీషన్‌గా ముడుతుంది. గరిష్ఠంగా 100 క్వింటాళ్ళు మించి డీలర్లు బియ్యం పంపిణీ చేయలేని పరిస్థితి నెలకొంది. దీనివల్ల వారికి నెలకు రూ.7వేలకు మించి ఆదాయం రావడం లేదు. రేషన్‌షాపు అద్దె విద్యుత్ బిల్లులకు రూ.4వేలకు పైబడి ఖర్చవుతోంది. తాము ఎలా బతకాలంటూ రేషన్ డీలర్లు ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం డీలర్ల ఆదాయాన్ని పెంచేందుకు రేషన్‌షాపులను విలేజ్‌మాల్స్‌గా మార్పు చేయాలని



నిర్ణయించింది. ప్రజలు నిత్యావసరంగా వినియోగించే పామాయిల్, కందిపప్పు, ఉప్పు, కారం, సబ్బులు, గోధు మపిండి, పేస్టులు, షాంపులు, సర్ఫ్‌పౌడర్ వంటిసరు కులు సప్లయి ద్వారా సివిల్‌సప్లయిస్ కార్పొరేషన్ సమ కూర్చుకుని వాటిని డీలర్లకు అందజేసేలా ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు ఆశాఖ ఉన్నతాధికారి అందించిన సమాచారం ద్వారా తెలుస్తోంది. వాటిని విక్రయించడం ద్వారా రేషన్‌డీలర్ల ఆదాయం పెరుగుతుంది. వేకువజా మున మొదలుకుని రాత్రి వరకు రేషన్‌షాపు తెరిచే ఉం టుంది. రాజస్థాన్ రాష్ట్రంలో ఈ విలే జ్‌మాల్స్ ప్రక్రియ విజయవంతం కావడంతో ఆంధ్రరాష్ట్రంలో కూడా అమలు చేసేందుకు తొలుత గుంటూ రు జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి తదుపరి అన్ని జిల్లాలకు విస్తరించనున్నట్లు తెలిసింది. దీనివల్ల కార్డుదారులు సరుకులకు వెళ్లిన సమ యంలో రేషన్‌షాపు మూసిఉంది అన్న సమస్య ఉత్పన్నం కాదు. ఇప్పటికే విలేజ్‌మాల్స్ ప్రక్రియపై సివిల్‌సప్లయిస్ అధికా రులు అధ్యయనం చేసి గ్రీన్‌సిగ్నల్స్ ఇచ్చినందున దసరా నుంచే విలేజ్‌మాల్స్ పథకం కార్యావరణలోకి రాగలదని అధికారులు అంచనాలు వేస్తున్నారు.

ఆన్‌లైన్‌లో నర్సు ఉద్యోగాల ప్రొవిజనల్ మెరిట్ జాబితాలు

రెండులోగా అభ్యంతరాలు స్వీకరణ.. జిల్లా వైద్యసేవల సమన్వయాధికారి రమేష్‌కిషోర్

రాజమహేంద్రవరం అర్బన్: జిల్లావ్యాప్తంగా ఖాళీగా ఉన్న 50 స్టాఫ్‌నర్సుల పోస్టుల భర్తీకి సంబంధించిన అభ్యర్థుల ప్రొవిజనల్ మెరిట్‌లిస్టులను ఆన్‌లైన్‌లో ఉంచినట్టు జిల్లా వైద్యసేవల సమన్వయాధికారి డాక్టర్ టి.రమేష్‌కిషోర్ వెల్లడించారు. జిల్లా వైద్యసేవల సమ న్వయాధికారి పరిధిలోని వైద్యవిధాన పరిషత్ ఆస్పత్రుల్లో ఈ పోస్టులు భర్తీ చేయడానికి ఇటీవల దరఖాస్తులు ఆహ్వానించామన్నారు. దరఖాస్తుదారుల అర్హతల పరిశీలన అనంతరం కలెక్టర్ వారి సమక్షంలో ఈ ప్రొవిజనల్ మెరిట్ లిస్టులను ఈస్ట్‌గోదావరి.ఎన్ఐసీ.ఇన్ వెబ్‌సై ట్‌లో ఉంచామన్నారు. ఈ మెరిట్ లిస్టులపై దరఖాస్తుదారులకు ఎలాంటి అభ్యంతరాలున్నా సెప్టెంబర్ 2వ తేదీ సాయంత్రం ఐదుగంటల్లోగా రాజమహేంద్రవరంలోని డీసీహెచ్‌ఎస్ కార్యాలయంలో తెలియజేయవచ్చన్నారు. పోస్టులన్నీ పారదర్శకంగా, అభ్యర్థుల అర్హతలమే రకు భర్తీ చేశామని స్పష్టం చేశారు.

మూడున జిల్లా టీటీ జట్ల ఎంపిక పోటీలు

రాజమహేంద్రవరం అర్బన్: అనంతపురంలో సెప్టెంబర్ 21 నుంచి 24 వరకూ జరిగే అంతర్ జిల్లా, రాష్ట్ర ఛాంపియన్‌షిప్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టు ఎంపికలు సెప్టెంబర్ 3న స్థానిక టౌన్‌హాలు ఎదురుగా ఉన్న రాజమహేంద్రవరం టీటీ అకాడమీలో నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర టీటీ అసోసియేషన్ సహాయ కార్యదర్శి కె.సత్యనారాయణ(భీము) తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ పేర్లను 2వ తేదీ సాయంత్రం ఆరు గంటల్లోగా నమోదు చేయించుకోవాలన్నారు. 9866377035 నెంబరుకు ఫోన్‌చేసి పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. పురుషులు, మహిళలు, జూనియర్ బాలురు(అండర్-18) విభా గాల్లో ఈ పోటీలు నిర్వహించి జట్లను ఎంపిక చేస్తారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు తూర్పుగోదావరి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని, జిల్లా లోని టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు అందరూ ఈ పోటీల్లో పాల్గొనాలని కోరారు.

'అందరికీ ఇళ్లు' నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి: కలెక్టర్

కాకినాడ కార్పొరేషన్: పీఎంఏవై, అందరికీ ఇళ్లు పథకం కింద పట్టణప్రాంతాల్లో చేపట్టిన గృహాలకు లబ్ధిదారుల రిజిస్ట్రేషన్, బ్యాంకు రుణాల లింకేజీ, లేఅవుట్లు, టైప్ డిజైన్ ప్రక్రియను పూర్తిచేసి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా మున్సిపల్ కమిషనర్లు, టిడ్కో, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్తికేయ మిశ్రా మున్సిపల్ కమిషన ర్లు, ఆర్డీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పట్టణ ప్రాంతా ల్లో అందరికీ ఇళ్లు పథకం కింద ఎన్‌టీఆర్‌నగర్ల నిర్మాణాలకు సన్నా హక చర్యల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ పథకం కింద 8 పట్టణాల్లో చేపట్టిన కాల నీల పనులు రానున్న 15రోజుల్లో ప్రారంభం కావాలన్నారు. ఇందులో భాగంగా ఎదురవుతున్న అప్రోచ్ రోడ్లు, ఇతర సమస్యలను పరిష్క రించి నిర్మాణ ఏజెన్సీకి స్థలాలు సత్వరం అప్పగించాలని ఆర్డీవోలను ఆదేశించారు. లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ పూర్తిచేసి వారికి బ్యాంకు రుణాల మంజూరు ప్రక్రియను మున్సిపల్ కమిషనర్లు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్లవారీగా ఎన్‌టీఆర్ కాలనీల అభివృద్ధికి క్రమానుగతంగా పెర్ట్ చార్టులుగా రూపొందించి పనులు ప్రణాళికా బద్ధంగా చేపట్టాలన్నారు. పనులపై లోకేషన్ వారీగా ఫొటోలతో సహా ప్రగతి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆదేశించారు. సమావేశంలో టిడ్కో ఎస్ఈ శ్రీనివాసరావు, ఆర్డీవోలు, ఎన్‌సీసీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు

స్వచ్ఛ జిల్లా సాధనకు సమన్వయంతో పనిచేయాలి

అక్టోబర్ మాసాంతానికి బహిరంగ మలవిసర్జన లేని స్వచ్ఛ జిల్లా



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా

సాధనకు జిల్లాలో ఇంకా మిగిలిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల న్నింటినీ ఎండీవోలు, మండల దత్తత అధికారులు సమన్వయంతో పూర్తిచేయించాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఎండీవోలు, మండల దత్తత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓడీఎఫ్ గ్రామాల లక్ష్యసాధన పురోగ తిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మండలాలు, గ్రామాలవారీగా ఇంకా నిర్మించాల్సిన వ్యక్తిగత మరుగు దొడ్ల సంఖ్యను వచ్చే ఏడు రోజుల్లో ఎండీవోలు సరిచూసుకుని నిర్ధా రించాలన్నారు. పంచాయతీస్థాయిలో ఓడీఎఫ్ ఇన్‌చార్జి అధికారులను నియమించాలని, ఇందులో సర్పంచ్‌లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు చురుకైన భాగస్వామ్యం వహించేలా చూడాలన్నారు. జాయింట్ కలె క్టర్-2 జె.రాధాకృష్ణమూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రాజేశ్వరరావు, దత్తత అధికారులు, ఎండీవోలు పాల్గొన్నారు.

బొమ్మసొర చేపను పరిరక్షిద్దాం


జేసీ మల్లికార్జున

ఆంధ్రజ్యోతి (కాకినాడ): పెద్దపులితో స మానంగా బొమ్మసొర చేపను కేంద్ర ప్ర భుత్వం పరిరక్షిస్తుందని, ఆ చేప అంతరించి పోకుండా రక్షించడానికి అందరూ సహకరిం చాలని జేసీ ఎ.మల్లికార్జునరావు కోరారు. జేఎన్‌టీయూకే ఆడిటోరియంలో ఇగ్రీ ఫౌండే షన్, ఏపీ అటవీ, మత్స్యశాఖల ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రపంచ బొమ్మ సొర చేప దినోత్సవ వేడుకల్లో ఆయన ము ఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అంతరించిపోతు న్న జాతుల్లో ఈ బొమ్మసొర చేప ఉందని, ఇది అంతరించిపోకుండా రక్షించడానికి కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టం చేశాయన్నారు. మత్స్యకారులకు బొమ్మసొర చేప వారి వల కు తగిలితే, వల కత్తిరించి, సముద్రంలో వ దిలేసేలా అవగాహన కల్పించాలని మత్స్య శాఖ అధికారులకు సూచించారు. విద్యార్థుల కు దీనిపై అవగాహన కల్పిస్తే అందరికీ చె బుతారని, తద్వారా వారి గ్రామాల్లో ప్రజల ను చైతన్యం చేస్తారన్నారు. సముద్రంలో పైకి తేలుతూ ఈ చేప కనిపిస్తుందని, దా న్ని పట్టుకోకూడదన్నారు. మత్స్యకారుల వల లో ఈ చేప చిక్కితే అందుకు వలను కత్తి రించాల్సి ఉన్నందున ఇందుకు నష్టపరిహా రాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. డీఎఫ్‌వో నందిని సలారియా మాట్లాడు తూ ఐదేళ్ల నుంచి ఇగ్రీ ఫౌండేషన్, అటవీశా ఖ సంయుక్తంగా ప్రపంచ బొమ్మ సొర చేప దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయన్నారు. 41 తీర గ్రామాల్లో వారం రోజులనుంచి ఈ చేప సంరక్షణపై అవగాహన సదస్సులు నిర్వహి స్తున్నామన్నారు. ఇగ్రీ ఫౌండేషన్ రాక ముం దు ఈ చేప గురించి ఎవరికీ అవగాహన లేదన్నారు.ఈ చేప సముద్రంలో నాచు తిన డంవల్ల నీరు శుభ్రమవుతోందన్నారు. అనేక మత్స్యజాతులు ప్రత్యుత్పత్తికి దోహదపడు తుందన్నారు. మత్స్యశాఖ జేడీ కోటేశ్వరరావు మాట్లాడుతూ కొన్ని రకాల జీవులు భూమ్మీ ద, సముద్రంలో అంతరించిపోతున్నాయన్నా రు. వాటిని కాపాడడం ద్వారా రాబోయే త రాలకు వాటిని చూపవచ్చన్నారు. జిల్లాలో మడ అడవులు ఉన్నందున ఈ చేపలు శ్రీ లంక తదితర ప్రాంతాల నుంచి ఇక్కడకు వ చ్చి గుడ్లు పెడుతుంటాయని, అంతరించిపో యే జాతుల్లో ఇవి ఉన్నందున పరిరక్షించా ల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కోరం గి సర్పంచ్ దడాల రాణి మాట్లాడు తూ ఈచేప గురించి తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేస్తున్నామన్నారు.

ఉప్పుటేరులోకి దూకి

వివాహిత గల్లంతు

కాకినాడ క్రైం: వ్యక్తిగత కారణాలు, కుటుంబ కలహాల నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ వివాహిత ఉప్పుటేరులోకి దూకగా గల్లం తైంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జగన్నాథపురం ఏటిమొగ కొండబాబు కాలనీకి చెందిన బులగం నీలారాణి(22), అదే ప్రాంతానికి చెందిన ప్రసాద్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. వారికి మూడేళ్ల కుమారుడు ఉన్నాడు. కొంతకాలంగా ప్రసాద్ వేరొక మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో భార్యభర్తల మధ్య మనస్పర్థలు తలెత్తాయి. వారికి పెద్దలు సఖ్యత కుదిర్చారు. అయినా మార్పు రాకపోవడంతో నీలారాణి తీవ్ర మనస్తాపానికి గురైం ది. ఆమె కుమారుడిని వెంట బెట్టుకుని జగన్నాథపురం పాత వంతెన వద్దకు చేరుకుంది. బాలుడిని అక్కడ వదిలిపెట్టి నీలారాణి ఉప్పుటేరులోకి దూకి గల్లంతైంది. గమనించిన మత్స్యకారులు ఆమెను రక్షించే ప్రయత్నం చేసినా ఆచూకీ కానరాలేదు. స్థాని కులు ఇచ్చిన సమాచారం మేరకు వన్‌టౌన్ ఎస్ఐ అప్పన్న సంఘటనాప్రాంతానికి చేరుకుని గజఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం బాలుడిని నీలారాణి కుటుంబస భ్యులకు అప్పగించారు. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గల్లంతైన నీలారాణి (ఫైల్‌ఫోటో)

రాష్ట్రస్థాయి శాప్ అకాడమీలకు క్రీడాకారుల ఎంపిక

కాకినాడ స్పోర్ట్స్: రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో త్వరలో ప్రారంభమయ్యే రాష్ట్రస్థాయి అకాడమీలకు క్రీడాకారుల ఎంపికలను బుధవారం కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో నిర్వహించారు. కృష్ణా జిల్లా గుడివాడలోని ఎన్టీ ఆర్ స్టేడియంలో ప్రారంభం కానున్న బాలికల ఫెన్సింగ్, తైక్వాండోకు, గుం టూరు జిల్లా నరసరావుపేటలో ప్రారంభం కానున్న బాలుర తైక్వాండో, వెయిట్‌లిఫ్టింగ్ అకాడమీలకు ఎంపికలు జరిగాయి. ఫెన్సింగ్‌కు 11 మంది, తైక్వాండో బాలికల విభాగానికి 8 మంది, బాలుర విభాగానికి 31 మంది, వెయిట్ లిఫ్టింగ్ బాలుర విభాగానికి 25 మంది క్రీడాకారులు వివిధ జిల్లాల నుంచి హాజరయ్యారు. రెండు రోజులపాటు జరిగే ఎంపికల్లో భాగంగా బుధవారం క్రీడాకారుల జనన తేదీ, జాతీయ స్థాయి మెరిట్, పార్టిసిపేషన్, రాష్ట్ర స్థాయి మెరిట్, పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను పరిశీలించి మెడికల్ టెస్టులు నిర్వహించారు. మధ్యాహ్నం బ్యాటరీ టెస్ట్‌ల్లో భాగంగా ఎత్తు, బరువు, వెర్టికల్ జంప్ 6 ఇంటు 10 మీటర్ల షటిల్ రన్, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, బాల్ త్రో 800 మీటర్ల పరుగు పందెం పరీక్షలు జరిగాయి. గురువారం ఆయా క్రీడాంశాల్లో నైపుణ్య పరీక్షలు నిర్వహించి తుది జాబితాను ఎంపిక చేయనున్నారు. ఎంపిక కమిటీ సభ్యులుగా రాష్ట్ర ఒలింపిక్‌సంఘ ఉపాధ్యక్షుడు బడేటి వెంకటరామయ్య, కన్వీనర్‌గా శాప్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్‌వీ రమణ, సభ్యులుగా ప్రతాప్ (ఫెన్సింగ్), బి.నాగేశ్వరరావు (తైక్వాండో), జి.జ్యోతి (తైక్వాండో), ఎంఏ మాణిక్యాలు (వెయిట్‌లిఫ్టింగ్), ఫెన్సింగ్ సంఘ రాష్ట్ర కార్యదర్శి ఎ.మురళీకృష్ణ, తైక్వాండో సంఘ రాష్ట్ర కార్యదర్శి పి.అచ్యుత్‌కుమార్, ఏపీ వెయిట్‌లిఫ్టింగ్ సంఘ అధ్యక్షుడు కె.సూర్యనారాయణ, కర్నాటక రాష్ట్ర ఫెన్సింగ్ కోచ్ లక్ష్మయ్య, శాప్ సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ కోచ్ రమేష్‌బాబు, కడప స్పోర్ట్స్ స్కూలు తైక్వాండో కోచ్ చంద్రమోహన్ వ్యవహరిస్తున్నారు. బుధవారం జరిగిన ఎంపికలను డీఎస్‌డీవో సయ్యద్ సాహెబ్, తైక్వాండో సంఘ కార్యదర్శి బి.అర్జునరావు పర్యవేక్షించగా డీఎస్‌ఏ కోచ్‌లు మనోహర్, సురేష్, నాగేంద్ర, రుద్ర, రాజు, మిరియాజోజి, శేషగిరి, సతీష్‌కుమార్, తైక్వాండో కోచ్ సత్యనారాయణ సహకారం అందించారు.



మెడికల్ టెస్టులను పర్యవేక్షిస్తున్న శాప్ అసిస్టెంట్ డైరెక్టర్ (టెక్నికల్)

జిల్లాలో సరాసరి 10 మి.మీ. వర్షపాతం

కార్పొరేషన్: జిల్లాలో గడిచిన 24 గంటల్లో 10 మిల్లీమీటర్ల సరాసరితో 637.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా ప్రత్తిపాడు మండలంలో 47.6 మిల్లీమీటర్లు, అత్యల్పంగా తొండంగి మండలంలో 1.4 మిల్లీమీటర్లు వర్షం కురిసింది. మారేడుమిల్లి 30.8, వై. రామవరం 18.6, అడ్డతీగల 10, రాజవొమ్మంగి 5.6, జగ్గంపేట 4.2, కాకినాడ రూరల్ 6.4, రాజానగరం 5.4, రాజమహేంద్రవరం అర్బన్ 12.2, పెదపూడి 12.6, ఆలమూరు 19.2, రావులపాలెం 21.6, అమలాపురం 22.0, చింతూరు 15.2, కోటనందూరు 1.6, తుని 2.0, శంఖవరం 2.2, కొత్తపల్లి 8.2, గండేపల్లి 3.6, పిఠాపురం 3.0, బిక్కవోలు 19.8, రాయవరం 13.4, అనపర్తి 17.4, అంబాజీపేట 2.0, కూనవరం 31.2, పి.గన్నవరం 8.0, ఏలేశ్వరం 5.6, గంగవరం 7.2, రంపచోడవరం 12.4, రంగంపేట 5.2, పెద్దాపురం 9.0, సామర్లకోట 4.4, రామచంద్రపురం 14.2, మండపేట 23.2, తాళ్లరేవు, 3.2, ఎటపాక 34.8, కొత్తపేట 2.8, రౌతులపూడి 3.4, దేవీపట్నం 8.2, సీతానగరం 11.0, కోరుకొండ 6.2, గోకవరం 7.0, కిర్లంపూడి 5.6, కాకినాడ అర్బన్ 4.8, రాజమహేంద్రవరం రూరల్ 13.6, కడియం 25.4, కరప 6.2, ఆత్రేయపురం 25.4, పామర్రు 8.2, మలికిపురం 7.2, వీఆర్‌పురం 38.2 మి.మీ. వర్షపాతం నమోదైంది.

బీసీ సంఘం ఆధ్వర్యంలో రాజకీయ పార్టీ

మండపేట: బీసీ సంఘం ఆధ్వర్యంలో రాజకీయపార్టీ ఏర్పాటు చేస్తున్నామని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కోనా సత్యనారాయణ తెలిపారు. ఏపీ బీసీసంఘం అధ్యక్షుడు దెరంగుల ఉదయ్ కూమార్ ఆధ్వర్యంలో పార్టీ ఏర్పాటు చేసేందుకు సమాయత్తం అవుతున్నామన్నారు. ఈమేరకు త్వరలో విజయవాడలో సమావేశం నిర్వహిస్తామన్నారు. కాపులను బీసీ జాబితాలో చేరుస్తామని టీడీపీ చెప్పడం వల్ల తమకు అన్యాయం జరుగుతుందన్నారు. ఇక బీసీలంతా రాజ్యాధికారం దిశగా ముందుకు పయనించాలని కోనా సత్యనారాయణ అన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్

అధీకృత అధికారి వివరాలు :
పేరు : శ్రీ B. ఉమానాథ్
E-మెయిల్ ID: umanath.b@sbi.co.in
మొబైల్ నం: 7330755536
ల్యాండ్‌లైన్ నం (ఆఫీస్): 040-23251992

చిరునామా :
5వ అంతస్తు, వెనుక బ్లాక్,
HMWSSB కాంపౌండ్, D.No.6-2-915,
ఖైరతాబాద్, హైదరాబాద్-500 004.
E-మెయిల్ ID: sbi.04106@sbi.co.in

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంకుకు చార్జ్ చేసిన స్థిరాస్తుల అమ్మకం

SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ ఆస్తిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారియగు దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "ఏది ఉంటే అది ప్రాతిపదిక"పై బ్యాంక్ బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన చార్జ్ చేయబడిన ఆస్తి ఇ-వేలం (SARFAESI చట్టం, 2002 క్రింద) నిర్వహించబడునని యావన్మందికీ తెలియజేయడమైనది.

రుణగ్రహీత పేరు : M/s. నరేష్ ఇండస్ట్రీస్, (A/c. 33924012479)
ప్రాతినిధ్యం వహిస్తున్న దీని యజమాని శ్రీ B. నరేంద్రకృష్ణ, D.No.8-24-7/1, గాంధీ నగర్, కాకినాడ-533004, ఆంధ్రప్రదేశ్.
హామీదారు పేరు : శ్రీ B. రాధాకృష్ణ తండ్రి (స్వర్గీయ) B. గోపాలకృష్ణ నివాసం : D.No.8-24-7/1, గాంధీనగర్, కాకినాడ-533004.

ఆస్తిని విక్రయించి రాబట్టుకోవలసిన బకాయిలు : 31.07.2017 నాటికి రూ.4,19,57,482/- (రూపాయలు నాలుగు కోట్ల పంతొమ్మిది లక్షల యాభై ఏడు వేల నాలుగు వందల ఎనభై రెండు మాత్రమే) + 01.08.2017 నుండి తదుపరి వడ్డీ + ఖర్చులు & వ్యయాలు.
డిమాండ్ ప్రకటన తేది : 30.05.2016

ఆస్తి షెడ్యూలు

గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నం.4756/2001 ప్రకారం శ్రీ B. నరేంద్రకృష్ణకు చెందిన 700 చ.గజాలు (వాస్తవ భూమి 651.50 చ.గజాలు) అసెస్‌మెంట్ నం.20791, డోర్ నం.13-1-60 మరియు అసెస్‌మెంట్ నం.20071, డోర్ నం.13-1-59, కౌన్సిల్ వార్డ్ 32, రెవెన్యూ వార్డ్ 14 కలిగిన సూర్యారావు పేట, కాకినాడ పరిధులలోని తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ సబ్-జిల్లా, కాకినాడ టౌన్ వద్ద గల రెండుఅంతస్తుల భవనంతో భూమి యావత్తు మరియు సరిహద్దులు: **ఉత్తరం:** వెంపరాల వారి బిల్డింగ్-149 అ. లేదా 45.42 మీ., **దక్షిణం:** కమటం రామారావు & ఇతరులకు చెందిన స్థలం-149 అ. లేదా 45.42 మీ., **తూర్పు:** మెయిన్ రోడ్-41 అ. 9 అం. లేదా 12.73 మీ., **పడమర:** డా. సత్తి శివశంకర రెడ్డి గారి నర్సింగ్ హోమ్-42 అ. 8 అం. లేదా 13.00 మీ.

రిజర్వు ధర : **రూ.7,49,00,000/-**; బయానా :రూ.74,90,000/-; వేలం సమయం: ఉ.11.00 గం.ల నుండి మ.12.00 గం. వరకు.

ఇ-వేలం తేది : **25.09.2017**	బయానాతో దరఖాస్తు దాఖలుకు ఆఖరి తేది : 22.09.2017న సా.5.00 గం. వరకు
బయానా చెల్లింపు	స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM శాఖ, సికింద్రాబాద్, IFSC కోడ్- SBIN0004106తో A/c నం. 32669084199 జమకు "SBI, స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్" పేరున EFT/NEFT/RTGS బదిలీ ద్వారా డిపాజిట్.
బిడ్ పెంపుదల మొత్తం: **రూ.1,00,000/-** (రూపాయలు ఒక లక్ష మాత్రమే) (అమ్మకం పూర్తయ్యేంత వరకు ప్రతిదానికి ఐదు నిమిషాల ఆటో టైమ్ ఎక్స్‌టెన్షన్‌తో)	ఆస్తుల తనిఖీ : ఏదేని పనిరోజున ఉ.10.00 నుండి సా.4.00 గం. వరకు బయట నుండి మాత్రమే

ఇ-వేలం నియమ నిబంధనలు

1) "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "ఏది ఉంటే అది ప్రాతిపదిక"పై ఇ-వేలం 'ఆన్‌లైన్' ద్వారా నిర్వహించబడును. బ్యాంకు యొక్క ఆమోదిత సేవా ప్రొవైడరు M/s. e-Procurement Technologies Ltd (ETL) ద్వారా వెబ్ పోర్టల్ "sbi.auctiontiger.net" వద్ద వేలం నిర్వహించబడును. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్డు ఫారము, ప్రకటన, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నియమ, నిబంధనలు కలిగిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్లు (a) https://sbi.auctiontiger.net, (b) https://tenders.gov.in, (c) https://www.sbi.co.inలలో లభించును.
2) అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానము మరియు సమాచారము మేరకు ఆస్తులపై ఎట్టి బాకీల్లు రుణభారములు లేవు. అయినప్పటికీ తమ బిడ్లు దాఖలు చేయుటకు ముందుగా ఆస్తిని ప్రభావితం చేయు క్లెయిములు/ హక్కులు/ బకాయిలు మరియు వేలము వేయబడుచున్న ఆస్తుల టైటిల్ బాకీల్లు రుణభారములకు సంబంధించిన తమ స్వతంత్ర విచారణలను బిడ్డర్లు తామే స్వయముగా చేసుకొనవలెను. బ్యాంకు తరుపున ఏ విధమైన బాధ్యత లేదా ప్రాతినిధ్యములను ఇ-వేలం ప్రకటన తీర్మానించజాలదు మరియు తీర్మానించగలదని భావించరాదు. బ్యాంకునకు తెలిసిన లేదా తెలియని ప్రస్తుతము ఉన్న, అన్ని భవిష్య బాకీల్లు రుణభారములతో ఆస్తులు విక్రయించబడుచున్నవి. ఏదేని మూడవ పార్టీ క్లెయిములు/ హక్కులు/ బకాయిలకు అధీకృత అధికారి/ సెక్యూర్డు క్రెడిటార్ ఏవిధంగాను బాధ్యులు కాజాలరు.
3) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నిర్దేశించిన నియమ/ నిబంధనలకు లోబడి అమ్మకము జరుగును.
4) ఆస్తి రిజర్వు ధర కంటే తక్కువకు విక్రయించబడదు. అత్యధిక బిడ్డరు అమ్మకం రోజున లేదా తదుపరి పని రోజు లోపు బయానాతో కలుపుకుని అమ్మకం ధరలో 25%ని వెంటనే మరియు అమ్మకం నిర్ధారణ జారీ తేదీ నుండి 15 రోజులలోగా మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయాలి.
5) అవసరమైనచో, ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా అమ్మకం నియమ నిబంధనలలో దేనినైనా మార్పుటకు మరియు ఏ కారణం తెలుపకనే ఇ-వేలం నిలిపివేయు/వాయిదా వేయు/రద్దు చేయు లేదా ఏదేని బిడ్‌ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు పూర్తి హక్కును అధీకృత అధికారి కలిగి ఉన్నారు.
6) ఆస్తిని లాంఛనప్రాయ స్వాధీనంగా మాత్రమే బ్యాంక్ అందజేస్తున్నందున కొనుగోలుదారు వాస్తవిక స్వాధీనం కోసం చర్యలు తీసుకోవాలి.
7) అమ్మకం యొక్క ఇతర నిబంధనలకు సంబంధించిన తదుపరి వివరాలకు లేదా ఏదేని స్పష్టీకరణల కొరకు కాబోవు బిడ్డర్లు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, 5వ అంతస్తు, వెనుక బ్లాక్ HMWSSB కాంపౌండ్, ఖైరతాబాద్, హైదరాబాద్-500004 వారిని సంప్రదించవచ్చును మరియు బ్యాంక్ వారి ఆమోదిత రికవరీ ఏజెంట్, M/s.అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ యార్డ్, కాకినాడ వారిని కూడా సంప్రదించవచ్చును. సెల్ నం.లు. 9494614848, 8341851609 & బ్యాంక్ యొక్క ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s.ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ వారిని కూడా సంప్రదించవచ్చును. సంప్రదించు నం. 079-40230825/826/827/816 నుండి 824, Email ID: support@auctiontiger.net, శ్రీ భాస్కర్ (హైదరాబాద్), మొబైల్ నం. 8341410158, Email ID: bhaskar@auctiontiger.netని ఇ-వేలం విధానంపై ఏదేని సహాకారం కొరకు సంప్రదించవచ్చును.

తేదీ : 30.08.2017
ప్రదేశము : హైదరాబాద్

అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్

అధీకృత అధికారి వివరాలు :
పేరు : శ్రీ B. ఉమానాథ్
E-మెయిల్ ID: umanath.b@sbi.co.in
మొబైల్ నం: 7330755536
ల్యాండ్‌లైన్ నం (ఆఫీస్): 040-23251992

చిరునామా :
5వ అంతస్తు, వెనుక బ్లాక్,
HMWSSB కాంపౌండ్, D.No.6-2-915,
ఖైరతాబాద్, హైదరాబాద్-500 004.
E-మెయిల్ ID: sbi.04106@sbi.co.in

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంకుకు చార్జ్ చేసిన స్థిరాస్తుల అమ్మకం

SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13(4) క్రింద దిగువ ఆస్తులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారియగు దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "ఏది ఉంటే అది ప్రాతిపదిక"పై బ్యాంక్ బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన చార్జ్ చేయబడిన ఆస్తి ఇ-వేలం (SARFAESI చట్టం, 2002 క్రింద) నిర్వహించబడునని యావన్మందికీ తెలియజేయడమైనది.

రుణగ్రహీత పేరు : M/s. రాకీ ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న దీని మేనేజింగ్ పార్ట్‌నర్స్ శ్రీ B. రాధాకృష్ణ & శ్రీ B. నరేంద్రకృష్ణ, D.No.8-24-7/1, గాంధీ నగర్, కాకినాడ-533004, ఆంధ్రప్రదేశ్. (A/c. 10300303806)
హామీదారుల పేరు :
1) శ్రీ B. రాధాకృష్ణ తండ్రి (స్వర్గీయ) B. గోపాలకృష్ణ, 2) శ్రీమతి B. చిన్న దేవి భర్త B. రాధాకృష్ణ, 3) శ్రీ B. నరేంద్రకృష్ణ తండ్రి B. రాధాకృష్ణ, 4) శ్రీమతి B. శారదాదేవి తండ్రి B. రాధాకృష్ణ, అందరి నివాసం : D.No.8-24-7/1, గాంధీనగర్, కాకినాడ-533004.

ఆస్తిని విక్రయించి రాబట్టుకోవలసిన బకాయిలు : 31.07.2017 నాటికి రూ.17,14,95,361/- (రూపాయలు పదిహేడు కోట్ల పద్నాలుగు లక్షల తొంభై ఐదు వేల మూడు వందల అరవై ఒకటి మాత్రమే) + 01.08.2017 నుండి తదుపరి వడ్డీ + ఖర్చులు & వ్యయాలు.
డిమాండ్ ప్రకటన తేది : 16.05.2016

ఆస్తి షెడ్యూలు

వీలునామా చేసిన ఆస్తి మరియు యజమాని నమోదిత విల్ నం. 31/99 తేది 27.01.1999 ప్రకారం శ్రీ B. రాధాకృష్ణ
కాకినాడ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, తూర్పుగోదావరి జిల్లా వద్ద నమోదైన కాకినాడ, రమణయ్యపేట గ్రామ పంచాయతీ పరిధిలో రమణయ్యపేట గ్రామంలో గల సర్వే నం.239/1లో D.No. 2/540 మరియు 2/541 (కొత్తది) వద్ద భవనం మరియు షెడ్లతో 3872.50 చ.గజాల విస్తీర్ణపు భూమి యావత్తు మరియు సరిహద్దులు:
ఉత్తరం: ఈ సర్వే నం.239/1లో విక్రయదారుని మిగతా భూమి; 129 చ.గ.ల 3 అంగుళాలు,
దక్షిణం: చోడె అప్పారావు స్టీల్ రీరోలింగ్ మిల్ ప్రహరీ గోడ; 129 గ.ల 3 అంగుళాలు,
తూర్పు: కాకినాడ నుండి పిఠాపురం రోడ్-30 గజాలు (వాస్తవంగా 32 గ. 67 అ.రోడ్),
పడమర: ఈ సర్వే నం.239/1లో విక్రయదారుని మిగతా భూమి; 30 గజాలు.

రిజర్వు ధర : **రూ.16,27,00,000/-**; బయానా :రూ.1,62,70,000/-; వేలం సమయం: మ.12.00 గం.ల నుండి మ.1.00 గం. వరకు.

ఇ-వేలం తేది : **25.09.2017**	ఆస్తుల తనిఖీ : ఏదేని పనిరోజున ఉ.10.00 నుండి సా.4.00 గం. వరకు బయట నుండి మాత్రమే
బయానాతో బిడ్ దరఖాస్తు దాఖలుకు ఆఖరి తేది : 22.09.2017న సా.5.00 గం. వరకు	
బయానా చెల్లింపు	స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM శాఖ, సికింద్రాబాద్, IFSC కోడ్- SBIN0004106తో A/c నం. 32669084199 జమకు "SBI, స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్" పేరున EFT/NEFT/RTGS బదిలీ ద్వారా డిపాజిట్.
బిడ్ గుణాంక మొత్తం	**రూ.1,00,000/-** (రూపాయలు ఒక లక్ష మాత్రమే) (అమ్మకం పూర్తయ్యేంత వరకు ప్రతిదానికి ఐదు నిమిషాల ఆటో టైమ్ ఎక్స్‌టెన్షన్‌తో)

ఇ-వేలం నియమ నిబంధనలు

1) "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "ఏది ఉంటే అది ప్రాతిపదిక"పై ఇ-వేలం 'ఆన్‌లైన్' ద్వారా నిర్వహించబడును. బ్యాంకు యొక్క ఆమోదిత సేవా ప్రొవైడరు M/s. e-Procurement Technologies Ltd (ETL) ద్వారా వెబ్ పోర్టల్ "sbi.auctiontiger.net" వద్ద వేలం నిర్వహించబడును. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్డు ఫారము, ప్రకటన, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నియమ, నిబంధనలు కలిగిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్లు (a) https://sbi.auctiontiger.net, (b) https://tenders.gov.in, (c) https://www.sbi.co.inలలో లభించును.
2) అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానము మరియు సమాచారము మేరకు ఆస్తులపై ఎట్టి బాకీల్లు రుణభారములు లేవు. అయినప్పటికీ తమ బిడ్లు దాఖలు చేయుటకు ముందుగా ఆస్తిని ప్రభావితం చేయు క్లెయిములు/ హక్కులు/ బకాయిలు మరియు వేలము వేయబడుచున్న ఆస్తుల టైటిల్ బాకీల్లు రుణభారములకు సంబంధించిన తమ స్వతంత్ర విచారణలను బిడ్డర్లు తామే స్వయముగా చేసుకొనవలెను. బ్యాంకు తరుపున ఏ విధమైన బాధ్యత లేదా ప్రాతినిధ్యములను ఇ-వేలం ప్రకటన తీర్మానించజాలదు మరియు తీర్మానించగలదని భావించరాదు. బ్యాంకునకు తెలిసిన లేదా తెలియని ప్రస్తుతము ఉన్న, అన్ని భవిష్య బాకీల్లు రుణభారములతో ఆస్తులు విక్రయించబడుచున్నవి. ఏదేని మూడవ పార్టీ క్లెయిములు/ హక్కులు/ బకాయిలకు అధీకృత అధికారి/ సెక్యూర్డు క్రెడిటార్ ఏవిధంగాను బాధ్యులు కాజాలరు.
3) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నిర్దేశించిన నియమ/ నిబంధనలకు లోబడి అమ్మకము జరుగును.
4) ఆస్తి రిజర్వు ధర కంటే తక్కువకు విక్రయించబడదు. అత్యధిక బిడ్డరు అమ్మకం రోజున లేదా తదుపరి పని రోజు లోపు బయానాతో కలుపుకుని అమ్మకం ధరలో 25%ని వెంటనే మరియు అమ్మకం నిర్ధారణ జారీ తేదీ నుండి 15 రోజులలోగా మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయాలి.
5) అవసరమైనచో, ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా అమ్మకం నియమ నిబంధనలలో దేనినైనా మార్పుటకు మరియు ఏ కారణం తెలుపకనే ఇ-వేలం నిలిపివేయు/వాయిదా వేయు/రద్దు చేయు లేదా ఏదేని బిడ్‌ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు పూర్తి హక్కును అధీకృత అధికారి కలిగి ఉన్నారు.
6) ఆస్తిని లాంఛనప్రాయ స్వాధీనంగా మాత్రమే బ్యాంక్ అందజేస్తున్నందున కొనుగోలుదారు వాస్తవిక స్వాధీనం కోసం చర్యలు తీసుకోవాలి.
7) అమ్మకం యొక్క ఇతర నిబంధనలకు సంబంధించిన తదుపరి వివరాలకు లేదా ఏదేని స్పష్టీకరణల కొరకు కాబోవు బిడ్డర్లు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, 5వ అంతస్తు, వెనుక బ్లాక్, HMWSSB కాంపౌండ్, ఖైరతాబాద్, హైదరాబాద్-500004 వారిని సంప్రదించవచ్చును మరియు బ్యాంక్ వారి ఆమోదిత రికవరీ ఏజెంట్, M/s.అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ యార్డ్, కాకినాడ వారిని కూడా సంప్రదించవచ్చును. సెల్ నం.లు. 9494614848, 8341851609 & బ్యాంక్ యొక్క ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s.ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ వారిని కూడా సంప్రదించవచ్చును. సంప్రదించు నం. 079-40230825/826/827/816 నుండి 824, Email ID: support@auctiontiger.net, శ్రీ భాస్కర్ (హైదరాబాద్), మొబైల్ నం. 8341410158, Email ID: bhaskar@auctiontiger.netని ఇ-వేలం విధానంపై ఏదేని సహాకారం కొరకు సంప్రదించవచ్చును.

తేదీ : 30.08.2017
ప్రదేశము : హైదరాబాద్

అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మెలకువలు పాటిస్తే అధికదిగుబడులు

తునిరూరల్: ఈ ఖరీఫ్‌లో రైతుల సాగు నుంచి దిగుబడులు సాధించేందుకు రైతులు మెలకువలు పాటించాలని వ్యవసాయాధికారి శివకుమారి పేర్కొన్నారు. మండలంలో బుధవారం ఎన్ఎస్‌వీ నగరం తేటగుంట గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమానికి హాజరైన అధికారులు వ్యవసాయ క్షేత్రాల్లో పర్యటించి రైతులకు సాగు మెలకువలపై అవగాహన కల్పించారు. కలుపు నివారణలో చేపట్టే పలు అంశాలను రైతులకు వివరించారు.



ఉపాధి హామీ పథకానికి వేతనం ఏది: ఎమ్మెల్యే

పనిచేసిన వారికి వేతనం ఇవ్వడంలేదని మండల సమావేశంలో రగడ



మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేశ్వరి

వై.రామవరం: ఉపాధి పనుల్లో కష్టపడి పనులు చేసిన వారికి డబ్బులు ఇవ్వడం లేదని, ఇంటి వద్ద కూర్చున్న వారికి వేతనాలు అందిస్తున్నారని ఇదేం న్యాయమని మండల ఏజెన్సీ ప్రాంత ఎంపీటీసీలు అధికారులను దుయ్యబట్టారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కర్రా వెంకటలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో కోఆప్షన్ సభ్యుడు ముక్కా పాల్‌రాజు మాట్లాడుతూ బొడ్డగండి పంచాయతీలో ఉపాధి కూలీలకు చెల్లింపులు సక్రమంగా జరపడంలేదన్నారు. జాబ్‌కార్డులు లేనివారికి పని కల్పిస్తున్నారని, గిరిజనుల కష్టానికి ప్రతిఫలం దక్కడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గృహనిర్మాణ శాఖ ద్వారా ఇంత వరకు ఇళ్ల మంజూరు కాలేదని, నిర్మించుకున్న ఇళ్లకు బిల్లులు సకాలంలో అందజేయడంలేదన్నారు. మండల లోతట్టు గ్రామాలకు రహదారులు లేక రవాణా సౌకర్యాలతో గిరిజనుల ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ట్రైకార్ రుణాలు ప్రకటిస్తున్నారే తప్ప అవి పూర్తిగా అమలు కావడంలేదని ఆరోపించారు. వై.రామవరంలో ఆర్టీసీ బస్సు సర్వీసు వేళలు ప్రయాణికులకు అనుకూలంగా లేవన్నారు. అధికారులు గిరిజనుల సమస్యలపై సకాలంలో స్పందించకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు పల్లాల రమణమ్మ, మండల ఉపాధ్యక్షుడు సాదల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు గుడ్ల హేమమణి, కంచం పద్మ, దేవి, వలాల విశ్వమ్మ, ఎంఈవో ప్రసాద్ బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'రేంజ్ అధికారిపై చర్యలు తీసుకోవాలి'

చింతూరు: లక్కవరం అటవీ రేంజ్ అధికారిణిపై అటవీ శాఖాధికారులు తక్షణమే చర్య తీసుకోవాలని గిరిజన సంఘం నాయకుడు సీసం సురేష్ డిమాండ్ చేశారు. లక్కవరం రేంజ్ అధికారిణి దొండగూడెంకు చెందిన గిరిజన రైతులు సాగు చేసుకుంటున్న భూములు స్వాధీనం చేసుకొనే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. దొండగూడెం గ్రామం రెవెన్యూ గ్రామమన్న విషయం ఆ అధికారిణి తెలుసుకోవాలన్నారు. విషయం తెలుసుకోకుండా గిరిజనులకు ప్రభుత్వమే ఇచ్చిన పట్టా భూములని, స్వాధీనం చేసుకోవాలనుకోవడం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు. గిరిజనులను చులకన భావంతో దుర్భాషలాడుతున్నారని సురేష్ ఆరోపించారు. ఈవిషయమై ఉన్నతాధికారులు విచారణ జరిపించి రేంజ్ అధికారిణిపై చర్య తీసుకోవాలని సురేష్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లేలా భద్రయ్య, వేక రాజకుమార్, వేకశంకర్, గ్రామస్థులు సవలం బుచ్చయ్య, మిడియం భద్రయ్య, కారం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వరిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

తొండంగి రూరల్: వరి పంటలో రైతులు సరైన యాజమాన్యపద్ధతులు పాటించాలని వ్యవసాయశాఖాధికారి సౌజన్య పిలుపు నిచ్చా రు. బుధవారం ఎ.కొత్తపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరినాట్లు వేస్తున్న పొలాల వద్దకు వెళ్లి వరినాటే విధా నం, యాజమాన్య పద్ధతుల గురించి వివరిం చారు. దమ్ములో పొటాష్ తదితర రసాయన ఎరువులతో పాటు కంపోస్టు ఎరువు విని యోగించాలన్నారు. ముదిరిన వరినారును చివర్లు తుంచి నాటాలన్నారు. తద్వారా నారు చివరి భాగంలో ఉన్న క్రిమికీటకాలు నశించి నారు ఏపుగా పెరుగుతుందన్నారు. ఒకటి లేదా రెండు పిలకలను నిర్ణీతదూరంలో నాటాలన్నారు. వరినాటేటప్పుడు కాలిబాట వదలాలన్నారు. తద్వారా పంటపై పురుగు మందులు పిచికారీ చేయడం తదితర అవసరాలకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. నాట్లు వేసిన తర్వాత తగు మోతాదులో మాత్రమే రసాయన ఎరువులు వినియోగించాలన్నారు. పచ్చిరొట్ట, కంపోస్టు ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తుల స్వీకరణ

రంపచోడవరం: గిరిజన సంక్షేమశాఖలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఎంపిక కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు యూటీఎఫ్ సబ్ కమిటీ కన్వీనర్ కె.ఆదిరెడ్డి తెలిపారు. ఆసక్తి గల ఉపాధ్యాయులు గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకుల వారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పాముకాటుకు గురైన గిరిజనుడు

పరిస్థితి ఆందోళనకరం

వై.రామవరం: మండలంలోని చామగడ్డకు చెందిన గరికి ముంగయ్య పాము కాటుకు గురై తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. బుధవారం అతడిని 108 అంబులెన్స్‌లో వై.రామవరం సామాజిక ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో రంపచోడవరం ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు ఇన్‌చార్జీ వైద్యుడు గౌతమ్ తెలిపారు.

మధ్యాహ్న భోజన పథకం నాణ్యత పాటించండి

ఎంఈవో ఏవీ శ్రీనువాస్

కోటనందూరు: మధ్యాహ్న భోజన పథకం నాణ్యత పాటించకపోతే చర్యలు తీసుకుంటామని ఎంఈవో ఏవీ శ్రీనివాస్ అన్నారు. బుధవారం కేఏ కొత్తూరు పాఠశాలలో భోజనంను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే మెనునూ సక్రమంగా అందించాలన్నారు. ప్రభుత్వం రేట్లు పెంచిన దృష్ట్యా వారానికి 3గుడ్లు విధిగా పెట్టాలన్నారు. ఎవరి నుంచినైనా ఫిర్యాదు వస్తే సహించేదిలేదన్నారు. అలాగే విద్యార్థులకు మంచి నైపుణ్యంతో కూడిన బోధన అందించాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా వసతులు కల్పిస్తున్న దృష్ట్యా విద్యార్థులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సీఆర్‌పీలు బాబ్జి, శేఖర్, వర హలబాబు, హెచ్ఎం. సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

పొగ రహిత సమాజానికి కృషి చేయాలి: ఎంఈవో



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో తాతాబ్బాయి దొర

రాజవొమ్మంగి: మండలంలోని అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో వంటల తయారీకి గ్యాస్ పొయ్యిలను ఉపయోగించి పొగ రహిత సమాజానికి అందరూ కృషి చేయాలని ఎంఈవో తాతాబ్బాయి దొర అన్నారు. బుధవారం ఎమ్మార్సీ భవనంలో ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈవో తాతాబ్బాయి దొర మాట్లాడుతూ పాఠశాలల నిధుల నుంచి ప్రతి ఒక్కరూ రెండు గ్యాస్ బండలు, స్టవ్, రెగ్యులేటర్, పైపులు కొనుగోలు చేయాలన్నారు. మండలంలో 5,200మంది విద్యార్థులకు 4,700మందికి రూబెల్లా, తట్టు వ్యాక్సిన్ వేశారు, మిగిలిన విద్యార్థులను గుర్తించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యాక్సిన్ వేయించాలన్నారు. పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు ఆధార్ లింక్ చేయించడం, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రీమెట్రిక్ స్కాలర్‌కు దరఖాస్తులు చేయాలన్నారు. నేషనల్ ఎచ్యూవ్‌మెంట్ సర్వే (ఎన్ఏసీ) బృందం తనిఖీల్లో భాగంగా మూడు పాఠశాలలను ప్రమాణికంగా చేసుకుని పరిశీలిస్తారన్నారు. దీనికి అందరూ హెచ్ఎంలు సమగ్ర రికార్డులతో సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ఎడ్మినిస్టేటర్స్ నాగ సుశీల, సూర్యనారాయణ మూర్తి, జడ్పీ హెచ్ఎస్ హెచ్ఎంలు మంగరాజు, దేవుడు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై కూలిన చెట్టు

పోలీసుల సాయంతో తొలగింపు



రహదారిపై పడిన చెట్టును తొలగిస్తున్న పోలీసులు, స్థానికులు

వై.రామవరం: మండలంలో చీడిమానువీధి సమీపాన ప్రధాన రహదారిలో బుధవారం తెల్లవారుజామున భారీ వృక్షం నేలకొరిగింది. నాలుగు రోజులుగా ఎడతెరిపిలేని వానలకు ఒక్కసారిగా చెట్టు కూలిపోవడంతో వై.రామవరం నుంచి ఏలేశ్వరం వైపు వెళ్లే వాహన రాకపోకలకు రెండు గంటలు అంతరాయం ఏర్పడింది. ఎస్ఐ సతీష్‌బాబు, పోలీసు సిబ్బంది, సీఆర్పీఎఫ్ పోలీసులు చెట్టును తొలగింపు చర్యలు చేపట్టారు.

భారీ ఊరేగింపు... గణనాథుల నిమజ్జనం



వినాయక విగ్రహ నిమజ్జనానికి అమ్మవారి శక్తి వేషాలతో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

రాజవొమ్మంగి: గణనాథుల విగ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన విగ్రహాల నిమజ్జనం కార్యక్రమాలు మొదలయ్యాయి. స్థానిక శివాలయం గుడి వీధిలో స్టాలిన్ చిల్డ్రన్స్ ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్త కొరువాడ బాబూరావు ఆధ్వర్యంలో నెలకొల్పిన విఘేశ్వరుని విగ్రహాన్ని బుధవారం ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనానికి తరలించారు. వినాయక విగ్రహాన్ని ట్రాక్టర్ భక్తుల సందర్శనార్థం ఉంచి ఎదురుగా అమ్మవారి శక్తి రూపాలతో మంగళ వాయిద్యాలతో భక్తిశ్రద్ధలతో ఊరేగింపు చేశారు. తొలుత శివాలయం వీధిలో ప్రారంభమైన ఊరేగింపు గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా అల్లూరి జంక్షన్, అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించడంతో పాటు గ్రామంలోని ప్రధాన కూడళ్లల్లో జరిగిన వినాయకుని ర్యాలీని భక్తులు సందర్శించుకున్నారు. అనంతరం వట్టిగడ్డ రిజర్వాయర్‌కు చెందిన కాలువలో విగ్రహన్ని నిమజ్జనం చేశారు.

అధికారంతో టీడీపీ ఓటర్లను ప్రలోభపెడుతోంది

ఎమ్మెల్యే రాజేశ్వరి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేశ్వరి

వై.రామవరం: తెలుగుదేశం పార్టీ అధికార బలంతో ఓటర్లను ప్రలోభపెట్టి డబ్బులు విచ్చలవిడిగా పంచిపెట్టి ఓట్లు గుంజుకుం టుందని రంపచోడవరం ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి ఆరోపించారు. బుధవారం ఆమె వై.రామవరం మండల సమావేశానికి విచ్చేసి పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు డబ్బులు పంపిణీ చేస్తున్నారని, తమ పార్టీకి ఓటు వేయకుంటే పింఛన్లు, రేషన్‌కార్డులు వంటివి రద్దు చేస్తామని ఓటర్లను బెదిరిస్తున్నారన్నారు. నంద్యాల ఉపఎన్నిక టీడీపీ అధికార బలంతోనే నెగ్గిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారాన్ని దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దండంగి వాగుపై గిరిజనుల కష్టాలు

కూలిన వంతెన పునర్నిర్మిస్తాం: ఎస్ఐ





దండంగి వాగుపై వంతెన కూలి పోవడంతో దాటుతున్న జనం

దేవీపట్నం: దండంగి వాగుపై ఎస్ఐ రాజు పలువురి సహకారంతో నిర్మించిన వంతెన కుండపోత వర్షానికి మంగళవారం కూలి పోవడంతో గిరిజనులకు కష్టాలు తప్పలేదు. గిరిజనులు ఎదుర్కొంటున్న కష్టాలు పునరావృతమయ్యాయి. వర్షాకాలంలో వాగు దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవల్సిందే. మండలంలోని 38 గ్రామాలతో ముడిపడి ఉండే ఈవాగుపై నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. ఈవాగు వంతెన కొట్టుకు పోవటంతో ఇంతవరకు గోకవరం, కోరుకొండ, రాజమహేంద్రవరం, సీతానగరం తదితర పట్టణ ప్రాంతాలకు వెళ్లాలంటే రంపచోడవరం తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొండమొదలు, తున్నూరు పంచాయతీ గ్రామాల ప్రజలు ఇందుకూరుపేట వెళ్లాలంటే రెండు రోజుల ప్రయాణంగా మారింది. ఐదు దశాబ్దాలుగా ప్రజలు పలుమార్లు అధికారుల దృష్టికి వంతెన సమస్యను తీసుకెళ్లినా పట్టించుకున్న దాఖలాలు లేవు.

వంతెనను పునర్నిర్మిస్తాం: స్టేషన్ ఎస్సై రాజు

వాగు ఉధృతికి కొట్టుకుపోయిన దండంగి వాగు వంతెనను తిరిగి పునర్నిర్మిస్తామని దేవీపట్నం ఎస్ఐ రాజు తెలిపారు. వంతెన సంఘటన జరిగిన తర్వాత స్పందించిన ఎస్ఐ వాగుపై వంతెన నిర్మాణానికి అవసరమైన రాళ్లను తెప్పించారు. యుద్ధప్రాతిపదికన దీన్ని పునర్నిర్మించనున్నట్టు ఆయన తెలిపారు.

మహిళా మండలి సభ్యులకు అవగాహన



మహిళా మండలి సభ్యులకు అవగాహన కల్పిస్తున్న ఏపీడీ

అడ్డతీగల: అడ్డతీగల మహిళా మండలి సమాఖ్య కార్యాలయ ఆవరణలో ఏపీడీ సత్యం నాయుడు ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్వయం సహాయక సంఘాలు పుస్తక నిర్వహణ, ఉన్నతి, బ్యాంకు లింకేజీ, ఉద్యానవన పంటలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బ్యాంకులో ఏవిధంగా సంఘ సభ్యులకు రుణం కల్పించడానికి సంఘ ప్రతినిధులు కష్టపడుతున్నారో అదేవిధంగా సంబం.ధిత అప్పు సొమ్ములు రికవరీ కూడా అంతేబాధ్యత చేపట్టాలన్నారు. బ్యాంకు అధికారులు సూచించిన సమయంలో బ్యాంకు అప్పులు నూరు శాతం బాకీలు చెల్లించినట్లయితే ఈపథకంలో అధికశాతం రాయితీలు పొంది సంఘం సభ్యులు మరింత బలోపేతం చెందుతారన్నారు. బ్యాంకుల్లో తీసుకున్న అప్పులు సద్వినియోగం చేసి, లాభాలు వచ్చే వ్యాపారాలు చేసేలా అవగాహన కల్పించారు. ఉద్యానవన శాఖ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు వివరించారు. రాయితీలతో మండల సంఘ సభ్యులు వ్యవసాయం సాగించి తక్కువ ఖర్చుతో లాభదాయకమైన పంటలు పండిం చుకోవచ్చన్నారు. పుస్తక నిర్వహణలో బ్యాంకు లావాదేవీలను తూచ నమోదుచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం దుర్గాప్రసాద్, మండల మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

రూ.3.65 కోట్లతో విద్యుత్ స్టేషన్ల నిర్మాణాలు: ఏడీఈ



భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సివిల్ ఏడీఈ కృష్ణమూర్తి

రాజవొమ్మంగి: విద్యుత్ శాఖకు చెంది శిధిలమయిన వాటితో అవసరమయిన చోట్ల నూతన భవనాలను రూ.3.65 కోట్లతో నిర్మిస్తున్నట్లు సివిల్ ఏడీఈ కృష్ణమూర్తి తెలిపారు. రాజవొమ్మంగిలో రూ.18 లక్షలతో చేపడుతున్న నూతన భవన నిర్మాణ పనుల నాణ్యతను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2016-17లో రాజవొమ్మంగి, పెద్దాపురంలో రూ.18 లక్షలతో, రూ.1.80 కోట్లతో సామర్లకోటలో సెక్షన్, టౌన్, ఈఆర్వో కార్యాలయ భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు బొమ్మూరు నుంచి విద్యుత్ స్టేషన్లకు అవసరమైన సామగ్రిని తీసుకునేవారని, ఇక నుంచి సామర్లకోట నుంచి తీసుకునేలా రూ.80 లక్షలతో మినీ స్టోర్ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. జగ్గంపేట సెక్షన్‌లో స్టేషన్ భవనానికి రూ.16 లక్షలు, చింతూరులో రూ.35 లక్షలు, కూనవరంలో రూ.18 లక్షలతో భవనాలు నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. సివిల్ ఏడీఈ వెంట సివిల్ ఏఈ వెంకటేశ్వర్రావు, స్థానిక ఏఈ సుధాకర్, సబ్ ఇంజనీర్ అలీ ఉన్నారు.

2న వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సభ

రంపచోడవరం: మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి 9వ వర్ధంతిని రంపచోడవం లో శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పంతం నానాజీ అధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పీసీసీ జాయింట్ సెక్రెటరీ చుక్కా సంతోష్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్ అందించడం, వృద్ధులకు, వితంతువులకు పింఛన్లు పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుర్రం వెంకటేశ్వర్లుదొర, మాజీ ఎంపీటీసీ సభ్యుడు నక్కా బాలశివరామకృష్ణ, లేబర్ సెల్ ఛైర్మన్ వడ్డాది వెంకటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు గొలితి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో భారీ వర్షం



గంగవరం వైజంక్షన్‌లో భయభ్రాంతులకు గురిచేసిన చెట్టు

గంగవరం: మండలంలోని మంగళవారం రాత్రి నుంచి తెల్లవారుజామున వరకు భారీ వర్షం కురిసింది. దీంతో మండలంలోని పలు కొండవాగులు ఉధృతంగా ప్రవహించాయి. సూరంపాలెం రిజర్వాయర్‌కు జలకళ ఉట్టిపడింది. గంగవరం వై.జంక్షన్‌లో భారీ వృక్షం నేలకొరిగేలా ఉండటంతో ప్రజలను భయభ్రాంతులను గురిచేసింది. ఆ చెట్టుకు పక్కగా పెద్ద విద్యుత్‌లైన్లు ఉండడంతో బుధవారం ఉదయం విద్యుత్, ఆర్అండ్‌బి శాఖల సిబ్బంది ఆ వైర్లను తొలగించి చెట్టును తొలగించారు. మంగళవారం రాత్రి నుంచి గంగవరంలో కొన్ని ప్రాంతాలు విద్యుత్ సరఫరా లేక అంధకారంలో ఉన్నాయి. చెట్టు తొలగిస్తున్న సమయంలో రంపచోడవరం-అడ్డతీగల ప్రధాన రహదారిలో సుమారు రెండు గంటల పాటు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

అంతర పంటలతో అధిక ఆదాయం



జడేరులో అంతర పంటలు పరిశీలిస్తున్న ఆత్మ బీటీఎం బాబూరావు

గంగవరం: పత్తి పంటలో మినుమును అంతర పంటగా వేసినట్లయితే అధికాదాయం పొందవచ్చని ఆత్మ పథకం బీటీఎం బాబూరావు అన్నారు. బుధవారం మండలంలో జడేరులో రైతు గణపతిరావు పత్తి పంటలో అంతర పంటగా సేద్యం చేస్తున్న మినుమును పంటను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర పంటలు వేసుకునే రైతులకు ఆత్మ పథకం ద్వారా ప్రోత్సాహకాలు అందిస్తామని, రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏటీఎంలు మౌనిక, నవజ్యోతి తదితరులు పాల్గొన్నారు.



ఐ.పోలవరం దివ్యాంగులకు ఆర్థికసాయం అందిస్తున్న పశ్చిమబెంగాల్ బృందం

దివ్యాంగుల సంక్షేమ పథకాలు భేష్

ఐ.పోలవరం: దివ్యాంగుల సంక్షేమం కోసం ఏపీ ప్రభుత్వ సంక్షేమపథకాలు అభినందనీయమని పశ్చిమబెంగాల్ బృందం అంది. అన్నపూర్ణ దివ్యాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో దివ్యాంగులకు జరుగుతున్న పథకాల అమలును పరిశీలించేందుకు పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన కోఆర్డినేటర్ రితేష్‌ప్రసాద్, డీపీవోలు సుకాంత్‌ముఖర్జీ, పద్మామెహ్రా, దెబేంద్రనాద్‌మెహతా, రేఖామెహతా, దిపాలీమెహతా బృందం బుధవారం ఐ.పోలవరం మండలంలో పర్యటించింది. ఏపీ ప్రభుత్వం దివ్యాంగులకు అమలుచేస్తున్న సంక్షేమపథకాల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐదుగురు దివ్యాంగులకు రూ.25వేలు చెక్కులను వారు అందించారు. కార్యక్రమంలో అన్నపూర్ణ దివ్యాంగుల సమాఖ్య అధ్యక్షుడు జంపన రామభద్రరాజు, నాయుడు, రాంజీ, ఎం.అప్పారావు, సీహెచ్ లక్ష్మి, గౌరీ పాల్గొన్నారు.

డివిజన్‌లో 85 మిల్లీ మీటర్ల వర్షపాతం

పెద్దాపురం: స్థానిక డివిజన్‌లో గడిచిన 24 గంటల్లో 85.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని బుధవారం ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు తెలిపారు. అత్యధికంగా ప్రత్తిపాడు 47.2 మి.మీ, అత్యల్పంగా కోటనందూరు 1.6 మి.మీ. వర్షపాతం కురిసిందని ఆయన అన్నారు. తుని 2.0, తొండంగి 1.4, ఏలేశ్వరం 5.6, జగ్గంపేట 4.2, కిర్లంపూడి 5.6, పెద్దాపురం 9.0, రంగంపేట 5.2, గండేపల్లి 3.6మి.మీ వర్షపాతం నమోదైంది. శంఖవరం, రౌతులపూడి మండలాలలో వర్షపాతం నమోదు కాలేదని ఆర్డీవో తెలిపారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. రాజమహేంద్రవరం అన్నపూర్ణమ్మపేటకు చెందిన పొన్న సూర్యచంద్రప్రకాశ్(29)బుధవారం తన యజమానితో కలిసి కారు డ్రైవ్ చేసుకుంటూ ముకుందవరం వెళ్తుండగా పల్లకడియం వద్ద ఎదురుగా వచ్చిన వ్యాను ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన సూర్యచంద్రప్రకాశ్‌ను స్థానికులు రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. రంగంపేట సింగంపల్లి మధ్యలో ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడిన రాయుడు గుబ్బాలు (60)ను రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. పరిస్థితి విషమించడంతో అతడు కూడా మృతిచెందాడు.

యువతి హత్య కేసులో ఇద్దరికి రిమాండ్



కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ బి.రాజకుమారి, ఇన్‌సెట్లో మృతురాలు పళ్లాల పద్మ (ఫైల్)

రాజానగరం: కోలమూరులోని పాడుబడిన బావిలో లభ్యమైన యువతి మృతి కేసుకు సంబంధించిన నిందితులను అరెస్టు చేసినట్టు రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా ఎస్పీ బి.రాజకుమారి తెలిపారు. రాజానగరం పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు వివరాలను వెల్లడించారు. రంపచోడవరం మండలం ఆకూరు గ్రామానికి చెందిన పళ్లాల పద్మ (25) కొంత కాలంగా రాజమహేంద్రవరం, కాకినాడ ప్రాంతాల్లో ఉద్యోగం చేస్తూ కుటుంబానికి ఆసరాగా నిలిచింది. ఈ తరుణంలో రాజమహేంద్రవరం సమీపంలోని కోలమూరుకు చెందిన చంద్ర విక్రమాదిత్యతో పరిచయం ఏర్పడింది. ఆదిత్య ఫోన్ నుంచి అనుకోకుండా వెళ్లిన మిస్డ్ కాల్ మూలంగా పద్మతో పరిచయం ఏర్పడింది. ఇది ప్రేమగా మారింది. విక్రమాదిత్య ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా, పద్మ క బోర్డులు రూపొందించే వడ్రంగి వద్ద హెల్పర్నుగా పని చేసేది. ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న వీరిద్దరు కోలమూరులో సహ జీవనం చేస్తున్నారు. ఇద్దరి మధ్య ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో తరచూ గొడవలు జరిగేవి. ఈ నెల 16న కూడా గొడవ జరిగింది. ఆదిత్య పద్మను కొట్టాడు. పద్మ అపస్మార స్థితికి చేరుకోవడంతో మెడకు చున్నీ బిగించి చంపాడు. అనంతరం సాక్ష్యాధారాలు లేకుండా ఉండేలా పద్మ మృతదేహాన్ని ఇంట్లో ఉన్న గోనె సంచిలో మూటకట్టి, మృతదేహం పైకి తేలకుండా ఉండేలా రాళ్లు కట్టి తండ్రి సత్యనారాయణ సహకారంతో అదే రోజు రాత్రి గ్రామంలోని పాడుబడిన పోతురాజు బావిలో పడే శారు. వారం రోజుల తర్వాత మూటపైకి తేలి దుర్వాసన వెదజల్లుతోందని వచ్చిన సమాచారం మేరకు రాజానగరం పోలీసులు సంఘటనా స్థలాన్ని సందర్శించారు. మృతురాలి శరీరంపై ఉన్న దుస్తులు, చేతిపై పద్మ పేరుతో రాసిన పచ్చబొట్టు ఆధారంగా కేసు నమోదు చేశారు. పత్రికల్లో వచ్చిన వార్తల ఆధారంగా మృతురాలి బంధువులు రాజానగరం పోలీసులను సంప్రదించారు. రాజస్థాన్‌కు చెందిన విక్రమాదిత్య ఐదేళ్ల క్రితం ఇక్కడకు వచ్చాడు. కోలమూరులోని చంద్ర సత్యనారాయణ, విజయదుర్గ దంపతులతో పరిచయం ఏర్పరుచుకుని కొడుకుగా చలామణీ అవుతున్నాడు. ఆధార్ కార్డు కూడా చంద్ర విక్రమా దిత్యగా రూపొందించుకున్నాడు. ఈ కేసుకు సంబంధించి తొలుత ఏ విధమైన ఆధారాలు లేకున్నప్పటికి కేసు వివరాలను సకాలంలో ఛేదించిన సీఐ వరప్రసాద్, ఎస్ఐలు రాజేష్, జగన్మోహన్‌ను ఎస్పీ అభినందించారు.

వీఆర్వోలు నిర్మలా కుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విక్రమాదిత్య, సత్యనారాయణలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. సమావేశంలో డీఎస్పీ కె.రమేష్‌బాబు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో పాడైన కోడిగుడ్లు

గండేపల్లి: మండలంలోని పి.సూరంపాలెంలో ఎంపీయూపీ స్కూల్‌లో బుధవారం మధ్యాహ్న పథకంలో మెనూ ప్రకారం పప్పు, కోడిగుడ్లు పెట్టాల్సిఉంది. దీనిలో భాగంగా కోడిగుడ్లు ఉడకబెట్టగా పాడైపోయాయి. దీంతో విద్యార్థులకు కేవలం పప్పుతో మాత్రమే భోజనం పెట్టారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకానికి అందిస్తున్న కోడిగుడ్లు పాడైపోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఏ పదార్థం కూడా నాణ్యత లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.





అన్నదాత సుఖీభవలో ఓ సన్నివేశం

జగ్గంపేటలో సినిమా షూటింగ్

జగ్గంపేట: స్థానిక గుర్రప్పాలెం రహదారిలో ప్రముఖ పారిశ్రామికవేత్త కొత్త భైరవకృష్ణకు చెందిన శ్రీబాలాజీ రైస్ మిల్లులో బుధవారం అన్నదాత సుఖీభవ చిత్రీకరించారు. సినీనటుడు ఆర్.నారాయణమూర్తి సొంత బ్యానర్ స్నేహ చిత్ర పిక్చర్స్ పతాకంపై నిర్మిస్తున్న చిత్రాన్ని రైసుమిల్లు ప్రాంగణంలో పలు సన్నివేశాలు చిత్రీకరించారు. రైతుల పంటకు గిట్టుబాటు ధర లేక ధాన్యం మిల్లుకు తీసుకువస్తే దళారుల శైలిపై షూటింగ్ చేశారు. మిల్లులో పనిచేసే సిబ్బందితోనే చిత్రీకరించారు. షూటింగ్‌లో సినీనటి జగదీశ్వరి, వంగపండు ప్రసాదరావు, డాక్టర్ డి.కోటేశ్వరరావు, వంగపండు సత్యనారాయణ, సీహెచ్ రవికుమార్, రవి అయ్యర్, మోహన్‌ప్రసాద్ పాల్గొన్నారు.



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు జిల్లా విద్యార్థుల ఎంపిక

జగ్గంపేట: రాష్ట్రస్థాయి జూడో పోటీలకు జిల్లా నుంచి 20 మంది విద్యార్థులు ఎంపికైనట్టు కరాటే జూడో మాస్టార్ టీవీవీ రమణ తెలిపారు. బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో రమణ మాట్లాడుతూ విజయవాడలో సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు పోటీలు జరుగుతాయన్నారు. పోటీలకు సుష్మసాయిలక్ష్మి, అమృతవర్షిణి, వర్షిణిప్రియ, జి.రాణి, ఎం.మౌనిక, కె.మహిమవర్షిణి, ఎన్.పద్మశ్రీ, జె.నీలిమ, కె.బేబి సత్య, బి.శ్వేత, జె.వినీల, కె.గంగోత్రి, సీహెచ్ కార్తిక్, కె.క్రాంతికుమార్ రెడ్డి, వి.జగదీశ్వర్‌రెడ్డి, ఆర్.ప్రేమ్‌కుమార్, జెడిఎస్‌ఎస్ రెడ్డి, ఆర్.శివ గణేష్, కె.సందీప్‌కౌశిక్, ఎ.అనిల్‌కుమార్‌రెడ్డి ఎంపికయ్యారన్నారు. ఈసందర్భంగా వీరిని జూడో కోచ్ డీఎంఎం శేషగిరి, హైస్కూల్ హెచ్‌ఎం ఇ.ప్రభాకర్‌శర్మ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ భరతలక్ష్మి, పీఈటీ ఉమావాణి శ్రీ, పీడీ వి.సింహాద్రిరావు, పీఈటీ చిన్నయ్య, నీలకంఠేశ్వరరావు, ఎం.రాఘవ, టీమ్ మేనేజర్ వీరేంద్ర, ఎస్‌ఎస్ కోచర్స్ తేజ, వనిత, మణికుమారి అభినందించారు.

ప్రతి గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నిర్మించాలి: డీఎల్‌పీవో

అమలాపురం రూరల్: ప్రతి గ్రామంలో చెత్తనుంచి సంపద సృష్టించే కేంద్రాలను నిర్మించాలని అమలాపురం డివిజనల్ పంచాయతీ అధికారి దశిక యజ్ఞనారాయణ అన్నారు. రెండునెలల్లో అన్ని పంచాయతీల్లోను సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్ల నిర్మాణం పూర్తిచేయాలని పంచాయతీరాజ్ కమిషనర్ రామాంజనేయులు ఆదేశించినట్టు బుధవారం ఆయన వివరించారు. సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా చెత్తనుంచి సంపద సృష్టించే కేంద్రాల నిర్మాణాలతో గ్రామాలు పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా ఉండడంతోపాటు పంచాయతీల ఆదాయం పెరగడం, భూములు సారవంతం చేయడం, వ్యవసాయానికి అవసరమైన వర్మీ కంపోస్టును సరఫరా చేసేందుకు అవకాశం కలుగుతుందని వివరించారు. పంచాయతీల్లో సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాలను పంచాయతీ కార్యదర్శులు తక్షణం గుర్తించి డ్వామా అధికారులకు సమాచారం అందించాలన్నారు. స్థలాలను గుర్తించిన వెంటనే ఉపాధి హామీపథకం కింద నిర్దేశిత కొలతల్లో షెడ్ల నిర్మాణం డ్వామా ఆధ్వర్యంలో చేపడతారన్నారు. ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ కార్యక్రమం జరిగేలా సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను అమలు చేయాలని సూచించారు. ఆయా షెడ్ల వద్ద నాడెప్ పిట్లు, వర్మీ కంపోస్టు పిట్లు నిర్మించాలన్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు కార్యదర్శులంతా చెత్తనుంచి సంపద సృష్టించే కేంద్రాల నిర్మాణంపై దృష్టిసారించాలని సూచించారు.



దశిక యజ్ఞనారాయణ

ప్రైవేట్ విద్యాసంస్థల్లో అర్హత లేని ఉపాధ్యాయుల శిక్షణ

కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

అమలాపురం టౌన్: ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అర్హతలేని ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారికి సర్టిఫికెట్లు అందించేందుకు కేంద్రప్రభుత్వం నిర్ణయించిందని అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏబీనాయుడు అన్నారు. ఈ అవకాశాన్ని బీఈడీ, డీఎడ్ సర్టిఫికెట్లులేని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. శిక్షణలేని ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడంతోపాటు ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా సర్టిఫికెట్లు అందించాలని కేంద్రం నిర్ణయించడం శుభపరిణామమన్నారు. అమలాపురం విద్యానిధి విద్యాసంస్థల ప్రాంగణంలో బుధవారం అపుస్మా జిల్లాశాఖ సమావేశం జరిగింది. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అర్హతలేని ఉపాధ్యాయులు వారి స్కూల్‌డైస్ కోడ్‌లో కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వెబ్‌సైట్‌లో తమపేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం ఇంటర్ మార్కుల జాబితా, ఆధార్‌కార్డు నెంబర్, విద్యాసంస్థల్లో అపాయింట్‌మెంట్ పొందిన లెటర్‌ను జతచేసి సెప్టెంబరు 2వ తేదీలోపు తమపేర్లను నమోదుచేసుకోవాలని నాయుడు సూచించారు. అర్హతలేని ఉపాధ్యాయులంతా 2019లోపు ఉపాధ్యాయ శిక్షణ తీసుకోవాలని కేంద్రప్రభుత్వం ఆదేశించిందన్నారు. తొలుత కేంద్రప్రభుత్వం ఆగస్టు 31వరకు మాత్రమే గడువు ప్రకటించగా, అపుస్మా రాష్ట్రకార్యవర్గం కమిషనర్ కార్యాలయంతో సంప్రదించడంతో సెప్టెంబరు 2 వరకు పొడిగించిందన్నారు. జూన్ 2018, మార్చి 2019లో పరీక్షలు రాసి ఉత్తీర్ణులై బీఈడ్, డీఎడ్ సమానాంతర సర్టిఫికెట్లను కేంద్రం అందిస్తుందని తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించి దూరదర్శన్ చానల్ ద్వారా శిక్షణ తరగతులు నిర్వహిస్తారు. ఈ అవకాశాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకుని అర్హత సాధించాలని నాయుడు కోరారు. సమావేశంలో అపుస్మా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ రమణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.గోపీనాథ్, సుబ్రహ్మణ్యం, రత్నంరాజు, శ్రీనివాస్, మూర్తి, కృష్ణ పాల్గొన్నారు.



అపుస్మా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏబీ నాయుడు

2న సబ్ జూనియర్ వాలీబాల్ క్రీడాకారుల ఎంపికలు

కాకినాడ స్పోర్ట్స్: జిల్లా వాలీబాల్ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబరు 2న సబ్ జూనియర్స్ విభాగంలో క్రీడాకారుల ఎంపికలు నిర్వహిస్తున్నట్టు సంఘ కార్యదర్శి వై.బంగార్రాజు బుధవారం తెలిపారు. అమలాపురం రూరల్ వన్నెచింతలపూడి జిల్లా పరిషత్ హైస్కూలు ప్రాంగణంలో మధ్యాహ్నం 2 గంటలకు ఎంపికలు ప్రారంభమవుతాయన్నారు. జనవరి 1, 2002 తర్వాత పుట్టిన వారు అర్హులన్నారు. ఎంపికైన జట్టు సెప్టెంబరు 23 నుంచి 26వ తేదీ వరకు ఐ.పోలవరం మండలం కొమరగిరిలో గునిశెట్టి చినబాబు ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరపున పాల్గొంటుందన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఎంపికలకు హాజరుకావాలని, వివరాలకు కె.గణేశ్వరరావును 77805 68160లో సంప్రదించాలని కోరారు.

నిరవధిక పాదయాత్రకు 3నెలల విరామం

• డిసెంబరు 6న అంబేద్కర్ వర్ధంతిలోపు రిజర్వేషన్లు కల్పించాలి • లేకపోతే ప్రత్యక్ష పోరాటం: ముద్రగడ

కిర్లంపూడి: ఛలో అమరావతి నిరవధిక పాదయాత్రను మూడునెలలపాటు వాయిదా వేస్తున్నట్లు మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం అన్నారు. కిర్లంపూడిలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 ఎన్నికల్లో కాపులను బీసీల్లో చేరుస్తానంటూ టీడీపీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రోడ్డెక్కామన్నారు. ప్రభుత్వం వచ్చి మూడేళ్లు దాటినా వారు ఇచ్చిన హామీ అమలు కాలేదన్నారు. డిసెంబరు 6న అంబేద్కర్ వర్ధంతిలోపు ప్రభుత్వం ఇచ్చిన హామీపై తీపి కబురు అందించాలని, లేనిపక్షంలో ప్రత్యక్ష పోరాటానికి దిగుతామన్నారు. ఈ నిరవధిక పాదయాత్రకు స్పందన లేదని చెబుతోందని, దీంతో ఆరు కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రభుత్వానికి నష్టం లేకుండా జరిపామన్నారు. డిసెంబరు 6 తరువాత రిజర్వేషన్లు అమలు చేయకపోతే నిరసన కార్యక్రమాలు తీవ్రంగా ఉంటాయన్నారు. ఉద్యమం నుంచి పక్కకు తప్పుకోవడం జరగదన్నారు.


కిర్లంపూడిలో మీడియాతో మాట్లాడుతున్న ముద్రగడ పద్మనాభం

13 జిల్లాల జేఏసీ నాయకుల సమావేశం: కిర్లంపూడిలో ముద్రగడ పద్మనాభం స్వగృహంలో బుధవారం 13 జిల్లాల జేఏసీ నాయకుల సమావేశం జరిగింది. ఆయన చేపట్టిన ఛలో అమరావతి పాదయాత్రను అడ్డుకోవడంపై చర్చించారు. పార్లమెంటరీ, నియోజకవర్గాలు, మండలాల వారీగా ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రికి వినతిపత్రం ఇద్దామని జేఏసీ నాయకులు తెలిపారు. సభలో పలు జిల్లాల జేఏసీ నాయకులు తోట రాజీవ్, చిన్నిబిల్లి వెంకటరమణ, నరహరశెట్టి నరసింహా రావు, రత్తం సూర్యారావు తదితరులు మాట్లాడారు. ముద్రగడ పద్మనాభం మాట్లాడుతూ పోలీసులు ఎప్పుడు పిలిచినా స్టేషన్‌కు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని వారికి భయపడవద్దని తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు ఆయనకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కల్వకొలను తాతాజీ, నల్లా విష్ణుమూర్తి, తుమ్మలపల్లి రమేష్, గౌతు స్వామి, గుండా వెంకటరమణ, ఆకుల భాగ్యలక్ష్మి, గణేశుల రాంబాబు, లక్ష్మణరావు, గోపు అచ్యుతరామయ్య, చల్లా సత్యనారాయణ, సర్పంచ్ పెంటకోట నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో మరో శిశుమరణం



వై.రామవరం: ఏజెన్సీలో మరో శిశు మరణం సంభవించింది. అడ్డతీగల మండలం రోళ్లగడ్డ గ్రామానికి చెందిన వెలుసూరి పార్వతి తన నాలుగు నెలల పాపకు బుధవారం ఉదయం ఆరోగ్యంగా ఉందని మధ్యాహ్నం ఒక్కసారిగా పెద్దగా అరిచిందని తల్లి పేర్కొంది. దీంతో చిన్నారిని 108 అంబులెన్స్‌లో వై.రామవరం సామాజిక ఆసుపత్రికి తీసుకురాగా, అంతకు ముందే పాప మృతి చెందినట్లు అంబులెన్స్ సిబ్బంది, వైద్యులు తెలిపారు. జ్వరం కాని, అనారోగ్యం కాని లేదని తల్లిదండ్రులు చెపుతున్నారు. దీనిపై ఆసుపత్రి ఇన్‌చార్జి వైద్యుడు గౌతమ్‌ను వివరణ కోరగా 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి వచ్చేసరికి చిన్నారి చనిపోయి ఉందని, తల్లిదండ్రులు ఏ కారణం చెప్పడం లేదన్నారు.

1 నుంచి అండర్-19 జిల్లా పాఠశాల

క్రీడా సమాఖ్య క్రీడాకారుల ఎంపికలు

కాకినాడ స్పోర్ట్స్: జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య అండర్- 19 ఆధ్వర్యంలో సెప్టెంబరు 1 నుంచి వివిధ క్రీడాంశాల్లో క్రీడాకారుల ఎంపికలు నిర్వహిస్తున్నట్టు సమాఖ్య కార్యదర్శి వై.తాతబ్బాయి బుధవారం తెలిపారు. రామచంద్రపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆ రోజు ఉదయం 8 గంటలకు బాస్కెట్‌బాల్, చెస్, టేబుల్‌టెన్నిస్ విభాగాల్లో బాలురు, బాలికల ఎంపికలు జరుగుతాయన్నారు. వి.సీతాపతి కన్వీనరుగా వ్యవహరిస్తారు. 4వ తేదీ ఉదయం 8 గంటలకు కాకినాడలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడా మైదానంలో వెయిట్ లిఫ్టింగ్, బాక్సింగ్, రాజా ట్యాంకు ఆవరణలో రోలర్ స్కేటింగ్ ఎంపికలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తుని శ్రీప్రకాష్‌లో రోప్ స్కిప్పింగ్ ఎంపికలు జరుగుతాయని, వీటికి జావీద్ కన్వీనరుగా వ్యవహరిస్తారన్నారు. 6వ తేదీ ఉదయం 8గంటలకు రంగరాయ వైద్య కళాశాల క్రీడా ప్రాంగణంలో బేస్‌బాల్, లాన్ టెన్నిస్, క్రికెట్, షటిల్, ఫుట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక, 14వ తేదీ ఉదయం 8 గంటలకు రామచంద్రపురం జూనియర్ కళాశాల ప్రాంగణంలో కబడ్డీ, ఖోఖో, హ్యాండ్‌బాల్, వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక, అక్టోబరు 10వ తేదీ ఉదయం 8 గంటలకు రంగరాయ వైద్య కళాశాల క్రీడా మైదానంలో అథ్లెటిక్స్, హాకీ క్రీడాకారుల ఎంపికలు జరుగుతాయని తాతబ్బాయి తెలిపారు. వివరాలకు 92466 97689 నెంబర్లో సంప్రదించాలని కోరారు.

మల్లాంలో ముగిసిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు


మల్లాంలో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల విజేతలకు షీల్డులు బహుకరిస్తున్న దృశ్యం

పిఠాపురం రూరల్: మండలంలోని మల్లాం గ్రామంలో వినాయక యూత్(పవర్‌బాయిస్) ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు బుధవారం రాత్రితో ముగిసాయి. 30 బృందాలు పాల్గొన్న ఈ పోటీల్లో మల్లాం, తిమ్మాపురం జట్లు విన్నర్స్, రన్నర్స్‌గా నిలిచాయి. పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు, షీల్డులను చేబ్రోలు ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ బుర్రా అనుబాబు, మల్లాం సర్పంచ్ కొప్పన శివనాథ్‌లు అందజేశారు. తృతీయస్థానాన్ని వేమవరం జట్టు గెలుచుకోగా పదవతరగతి విద్యార్థులు బహుమతిని అందించారు. బెస్ట్ రైడర్‌గా తిమ్మాపురానికి చెందిన లక్ష్మీనారాయణ, బెస్ట్ డిఫెండర్‌గా వేమవరానికి చెందిన శివ ఎంపికయ్యారు. న్యాయ నిర్ణేతలుగా రఘు, ధర్మ, ప్రసాద్, స్వామి వ్యవహరించగా గ్రామస్థులు మలిరెడ్డి వెంకటరమణ, కొప్పన కొండలరావు, బుర్రా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం


కబడ్డీ పోటీల్లో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం

శంఖవరం: కత్తిపూడి వరసిద్ధి వినాయక యువత ఆధ్వర్యంలో బుధవారం జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. వినాయక చవితిని పురస్కరించుకుని నాలుగు రోజుల పాటు జరిగే ఈ పోటీలను టీడీపీ నాయకులు వెన్నా ఈశ్వరుడు, గౌతు నాగు తదితరులు ప్రారంభించారు. బుధవారం జరిగిన పోటీలో ఎస్.నగర్ పిఠాపురం జట్టు, గొల్లప్రోలు జట్లు తలపడగా 39-25 పాయింట్లతో ఎస్.నగర్ పిఠాపురం జట్టు విజేతగా నిలిచింది. అనంతరం కత్తిపూడి, సామర్లకోట జట్ల మధ్య జరిగిన పోటీల్లో కత్తిపూడి జట్టు జయకేతనం ఎగురవేసింది. ప్రభుత్వ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో మేడిశెట్టి సూర్యకిరణ్, తవ్వల రాజేష్‌కుమార్, పినకా సతీష్, నాయుడు బాబూరావు, వేగిశెట్టి చక్రధర్, కొప్పిశెట్టి బాబులు, మచ్చా కొండ, అవ్వారు చక్రధర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. శంఖవరంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో స్థానిక పల్లపు వీధి జట్టు విజేతగా నిలవగా వీరికి పర్వత రాజబాబు, పర్వత సురేష్ బహుమతులు అందజేశారు.

అందమైన ఆవాసం

● సముద్రం ఒడ్డున ఆకర్షణీయంగా పీతల బొరియలు
● బంగారు హారాల మాదిరి అల్లికలు


సముద్రం ఒడ్డున ఏర్పరచుకున్న బొరియలు

తొండంగిఅర్బన్: ఆవాసం ఏర్పాటు అంత ఆషామాషీ కాదు.. మనిషే కాదు చిన్న జీవి కూడా తన ఆవాసం నిర్మాణంలో కళాత్మకతను ప్రదర్శిస్తుంది. ఊదితే ఎగిరిపోయే చీమలు తమ ఆవాసాలను కోట గోడల్లా నిర్మించుకుంటాయి. చిన్న చిన్న పుల్ల ముక్కలను తీసుకువచ్చి పక్షి తన కలల సౌధాన్ని ఎంతో నేర్పుగా తయారు చేసుకుంటుంది. పిచ్చిక అందమైన గూడు అద్భుతంగా ఉంటుంది. అలాంటి కోవకే చెందుతాయి పీతలు.. పీతల ఆవాసాలు కూడా కళాత్మకంగా ఉంటాయి. బంగారు హారాల రూపులో ఆకర్షిస్తాయి. సముద్రం ఒడ్డుకు వెళితే అలాంటి అందమైన బొరియలు కనపడతాయి. వాటి నిర్మాణంలో కూడా చిన్న పీతలు చాలా ప్రత్యేకతను కనబరుస్తాయి. ఉభయచరజీవి అయిన పీత పుట్టిన వెంటనే తల్లి నుంచి విడిపోయి బయటకు వచ్చి తొలి జీవన పోరాటంలో భాగంగా తను నివసించేందుకు వీలుగా సముద్రపు ఒడ్డున ఏర్పాటు చేసుకున్న చిన్న నివాసమే ఆ అందమైన అల్లికలు.. పీత ఇసుక లోపల ఈ బొరియను ఏర్పాటు చేసుకుంటుంది. ఇసుక లోపల చిన్న కన్నం పెట్టి లోపలి నుంచి ఇసుకను నోట కరచి చిన్న, చిన్న ఉండల రూపంలో బయటకు తెచ్చి పేర్చుకుంటూ వెళ్తుంది. అదీ ఓ క్రమపద్ధతిలో ఏర్పరచుకుంటుంది. కొంతసేపటికి సముద్రపు అలలు వచ్చి వాటిని ఛిద్రం చేస్తాయి. అయినప్పటికీ శ్రమ అనుకోకుండా మళ్లీ బొరియల నిర్మాణానికి పీత శ్రమ మొదలుపెడుతుంది.

కోనసీమలో 'చంటబ్బాయ్' సందడి

● వివిధ ప్రాంతాల్లో షూటింగ్
● తల్లి పాత్రలో సీనియర్ నటి తులసి


సీన్ వివరిస్తున్న దర్శకుడు రామన్‌గౌడ్

అల్లవరం: కోనసీమలోని పలు ప్రాంతాల్లో చంటబ్బాయి సినిమా చిత్రీకరణ జరుగుతోంది. గంగోత్రి స్టూడియోస్ బ్యానర్‌పై ఎస్ఎస్ రెడ్డి నిర్మాణ సారథ్యంలో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సీనియర్ నటి తులసి హీరో తల్లి పాత్ర పోషిస్తున్నారు. కార్తికేయ హీరోగా పరిచయం అవుతుండగా, అలంకృతతో పాటు ఇద్దరు కొత్త హీరోయిన్లు కూడా పరిచయం అవుతున్నారు. రామన్‌గౌడ్ దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కుటుంబ కథ, కామెడీ ఎంటర్‌టైనర్‌గా సినిమా రూపొందుతోందని దర్శకుడు చెప్పారు. కోనసీమలోని బెండమూర్లంక, బోడసకుర్రు వైనతేయనది, పేరూరు, పసుమెల్ల, పెదపట్నంలంక తదితర ప్రాంతాల్లో షూటింగ్ జరుగుతోందని వివరించారు. మరో వారం రోజులపాటు షూటింగ్ జరుపుకుంటుందన్నారు.


హీరోతో నటి తులసి


రిజర్వాయర్‌లో నీరు

వరద ముప్పు

● ఎగువ ప్రాంతాల్లో వర్షాలతో గోదావరికి పోటెత్తుతున్న వరదనీరు
● డొంకరాయ రిజర్వాయర్ నుంచి నీటి విడుదల
● అప్రమత్తమైన అధికారులు
● ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు


పరిస్థితిని సమీక్షిస్తున్న అధికారులు


వంతెన కొట్టుకుపోవడంతో పాట్లు

దేవీపట్నం: ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండడంతో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. నాలుగైదు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో నీటి మట్టం క్రమేపీ పెరుగుతుంది. గోదావరి ఉపనదులైన సీలేరు, కిన్నెరసాని నుంచి భారీ వరద నీరు గోదావరిలోకి వచ్చి చేరడంతో గోదావరి వరద నీటిమట్టంతో పాటు వరదనీటి ప్రవాహస్థాయి కూడా బాగా పెరుగుతోంది. పంటపొలాల్లోకి నీరు చేరడంతో చెరువులను తలపిస్తున్నాయి. గోదావరి నీటి మట్టం పెరగటంతో గోదావరిలో కలిసే సీతపల్లి వాగుకు వరదనీరు పోటెత్తుతోంది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరిలో వరద నీటి మట్టం పెరుగుతోంది. గోదావరికి వరదవస్తే దేవీపట్నం మండలంలో సుమారు 37 గ్రామాలు గోదావరి వరద ముంపునకు గురవుతాయి. గోదావరికి వరదలు సంభవిస్తే గిరిజన గ్రామాల్లోని ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తప్పవు. వరద నీరు పోటెత్తడంతో చాలా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

వంతెన కొట్టుకుపోవడంతో ప్రజల పాట్లు

మండలంలోని దండంగి వాగుపై వంతెన కొట్టుకుపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రోజువారీ కార్యకలాపాలు నిర్వహించేందుకు అవస్థలు తప్పడం లేదు. కొంతమంది తప్పక కష్టం మీద వాగు దాటుతున్నారు. ఇతరుల సాయంతో వాహనాలను కూడా వాగును దాటిస్తున్నారు.

'డొంకరాయి'కి వరదనీరు

డొంకరాయి: సీలేరు నదీ పరివాహక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా డొంకరాయి రిజర్వాయర్‌లోకి భారీగా వరద నీరు చేరుతోంది. దీంతో రిజర్వాయర్‌లో నీటి మట్టం ప్రమాదస్థితికి చేరింది రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటిమట్టం 1037 అడుగులు కాగా బుధవారం సాయంత్రం 6 గంటలకు 1036.9 అడుగుల నీటిమట్టానికి చేరుకుంది. దీంతో చీఫ్ ఇంజనీర్ ఎల్.మోహన్‌రావు, ఎస్ఈ మురళీమోహన్ డ్యామ్ వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మెయిన్ డ్యామ్ 6, 7 నంబరు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి 9 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులకు, పోలీసులకు, రెవెన్యూ యంత్రాంగానికి ముందస్తు సమాచారం అందించినట్లు డొంకరాయి ఈఈ లక్ష్మీ రమేష్ తెలిపారు.

● **అధికారుల అప్రమత్తం**

డొంకరాయి నుంచి విడుదలయ్యే నీరు చింతూరు వద్ద ఉన్న శబరి నదిలో కలుస్తుండడంతో చుట్టుపక్కల గిరిజన తండాల వాసులను ప్రసార మాధ్యమాల ద్వారా అప్రమత్తం చేశారు. వరద ఉధృతి పెరిగి గిరిజన గ్రామాలు ముంపునకు గురైతే గిరిజనులను సురక్షిత ప్రాంతాలకు చేర్చేందుకు సిద్ధమైనట్లు చింతూరు ఐటీడీఏ పీవో చినబాబు తెలిపారు.

గోదావరిలోకి నీరు

ఎటపాక: గోదావరి వరద క్రమేపీ స్వల్పంగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు వచ్చి గోదావరిలో చేరుతోంది. ఎగువన ఉన్న ఇంద్రావతి పరిసర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడంతో భద్రాచలం వద్ద నీటి మట్టం పెరుగుతోంది. దీంతో మండలంలో నెల్లిపాక తోటపల్లి, నందిగామ, రాయనపేట, మురుమూరు తదితర వాగుల్లోకి వరద నీరు పొటెత్తింది. దీంతో గోదావరి


తోటపల్లి వాగులో చేరిన నీరు

పరివాహక ప్రాంతాల్లో మిర్చి సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు అధికారులు కూడా అప్రమత్తమయ్యారు.

1 నుంచి 7వరకు కాకినాడలో

జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

- 29 రాష్ట్రాల నుంచి 2500 మంది రాక
- జేఎన్‌టీయూకే, డీఎస్ఏలో పోటీలు

కాకినాడ స్పోర్ట్స్: జిల్లా బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్టు సంఘ అధ్యక్షుడు, రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘ ఉపాధ్యక్షుడు టి.నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం కాకినాడ జేఎన్‌టీయూకే ఇండోర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అండర్-13, 15బాలురు, బాలికల విభాగాల్లో సింగిల్స్, డబుల్స్ పోటీలు జరుగుతాయన్నారు. పోటీలకు 29 రాష్ట్రాల నుంచి 2500మంది క్రీడాకారులు హాజరవుతున్నారని తెలిపారు. సెప్టెంబరు 1నుంచి 7వరకు జరిగే ఈ పోటీల నిర్వహణ నిమిత్తం కాకినాడ జేఎన్‌టీయూకేలో నాలుగు, డీఎస్ఏలో రెండు కోర్టులు సిద్ధం చేశామన్నారు. 1నుంచి 3వరకు క్వాలిఫైయింగ్ మ్యాచ్‌లు, 4నుంచి 7వరకు మెయిన్ డ్రా ర్యాంకింగ్ క్రీడాకారుల మ్యాచ్‌లు నిర్వహిస్తారన్నారు. విజేతలకు నాలుగు విభాగాల్లో రూ.5లక్షల ప్రైజ్‌మనీ అందిస్తున్నామని తెలిపారు. పోటీల నిర్వహణకు బీఏఐ (బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా)నుంచి 16మంది, రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘం నుంచి 25 మంది సాంకేతిక నిపుణులు హాజరవుతున్నారన్నారు. గతంలో సీనియర్స్, అండర్-19 విభాగాల్లో పోటీలు నిర్వహించామని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి హాజరైన క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. పోటీల నిర్వహణ నిమిత్తం ఏర్పాటు చేసిన కోర్టులను టోర్నమెంట్ కమిటీ ఛైర్మన్, ఏఎస్పీ దామోదర్, పోటీల నిర్వహణా కమిటీ అధ్యక్షుడు టీ.నారాయణ రెడ్డిలు బుధవారం పర్యవేక్షించారు. 1వ తేదీ సాయంత్రం 4 గంటలకు డిప్యూటీ సీఎం నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్ర క్రీడల శాఖా మంత్రి కొల్లు రవీంద్రలు ముఖ్యఅతిథులు పాల్గొని పోటీలను ప్రారంభిస్తారని, గౌరవ అతిథులుగా జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, జడ్పీ ఛైర్మన్ హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జేఎన్‌టీయూకే పీడీ డాక్టర్ జి.శ్యాంకుమార్; ఆర్ఎంసీ పీడీ డాక్టర్ కె.స్పర్జన్‌రాజు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



బ్యాడ్మింటన్ పోటీల ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న టోర్నమెంట్ కమిటీ ఛైర్మన్, ఏఎస్పీ దామోదర్

పెరుగుతున్న గోదావరి

- 2లక్షల 59వేల 283క్యూసెక్కుల ప్రవాహం సముద్రంలోకి



కాటన్ బ్యారేజ్‌నుంచి దిగువకు ప్రవహిస్తున్న వరద ప్రవాహం

ధవళేశ్వరం: గోదావరి పరివాహక ప్రాంతాల్లో కొద్దిరోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలవల్ల వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో గోదావరి ప్రవాహం స్వల్పంగా పెరుగుతోంది. ఎగువ నుంచి ధవళేశ్వరం వచ్చిచేరే ప్రవాహాన్ని అంచనావేస్తూ కాటన్‌బ్యారేజ్ గేట్లనుంచి వరద ప్రవాహాన్ని విడుదలచేయడంతో ధవళేశ్వరంవద్ద గోదావరి నీటిమట్టం నిలకడగా కొనసాగుతోంది. బుధవారం ఉదయం కాటన్‌బ్యారేజ్ 4ఆర్మ్‌లలో ఉన్న మొత్తం 175గేట్లను అర మీటరు మేర పైకిఎత్తి 2లక్షల 59వేల క్యూసెక్కుల ప్రవాహాన్ని దిగువకు విడుదలచేశారు. సాయంత్రానికి అదేస్థాయిలో 2లక్షల 59వేల 283 క్యూసెక్కుల ప్రవాహాన్ని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. దీంతో ధవళేశ్వరంవద్ద గోదావరి నీటిమట్టం 10.80అడుగులుగా నమోదైంది. ఎగువన భద్రాచలంవద్ద గోదావరి నీటిమట్టం 3అడుగులమేర పెరిగి 24.80 అడుగులవద్ద కొనసాగుతోంది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్‌నుంచి వ్యవసాయ అవసరాల నిమిత్తం డెల్టాకాలువలకు 9.700క్యూసెక్కుల ప్రవాహాన్ని విడుదల చేస్తున్నారు.

తూర్పుడెల్టాకు 2.900 క్యూసెక్కులు, మధ్యడెల్టాకు 2.300 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 4.500 క్యూసెక్కుల చొప్పున సాగునీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నీటిమట్టాలివే ఎగువన కాళేశ్వరంవద్ద బుధవారం సాయంత్రానికి నీటిమట్టం 4.70మీటర్లుగా నమోదుకాగా, పేరూరువద్ద 8.40 మీటర్లు, దుమ్ముగూడెంవద్ద 8మీటర్లు, భద్రాచలంవద్ద 24.80 అడుగులు, కూనవరంవద్ద 9.10మీటర్లు, కుంటవద్ద 8.36మీటర్లు, కొయిదా వద్ద 11.72 మీటర్లు, పోలవరంవద్ద 8.19 మీటర్లు, రాజమహేంద్రవరం రైల్వే బ్రిడ్జ్ వద్ద 14 మీటర్లుగా నీటిమట్టం నమోదైంది.

ఏలేశ్వరంలో 'అన్నదాత సుఖీభవ' సినిమా షూటింగ్

ఏలేశ్వరం: జస్టిస్ స్వామినాధన్ కమిటీ సిఫార్సులకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల తలసరి ఆదాయం పెరిగే విధంగా పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలని ప్రముఖ సినీనటుడు, దర్శక నిర్మాతఆర్.నారాయణమూర్తి డిమాండ్ చేశారు. స్నేహచిత్ర పిక్చర్స్ పతాకంపై తానే దర్శకత్వ బాధ్యతలు వహిస్తూ హీరోగా నటిస్తూ నిర్మిస్తున్న అన్నదాత సుఖీభవ అనే సినిమాకు సంబంధించిన పలు సన్నివేశాలు నటుడు నారాయణమూర్తి బుధవారం ఏలేశ్వరం మండల పరిసరాల్లో చిత్రీకరించారు. బ్యాంకులనుంచి రుణాలు మంజూరుకాక, పంటలకు గిట్టుబాటు ధరలేక రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ముఖ్యమంత్రి కార్యాలయంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు, రైతుల ఆత్మహత్యలు పలు సన్నివేశాలకు సంబంధించి ఆయన పట్టణంలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, మున్సిపల్ కార్యాలయం, రైసు మిల్లులు, అరటిమార్కెట్, కూరగాయల మార్కెట్ తదితర ప్రాంతాల్లో షూటింగ్ నిర్వహించారు. ఈ సినిమాలో ఏలేశ్వరం మున్సిపల్ వైస్‌ఛైర్మన్, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు ఫైలా సత్యనారాయణతోపాటు మండలానికి చెందిన పలువురు రైతులు, ప్రజాప్రతినిధులతో కలిసి రైతులు, నాయకులుగా వివిధ పాత్రలు ధరించి షూటింగ్‌లో నటించారు. సినిమా చిత్రీకరణతో మండలంలో సందడి వాతావరణం నెలకొంది. ఈసినిమాకు సంబంధించి కథ, స్క్రీన్‌ప్లే, రచన, సంగీతం, ఫోటోగ్రఫీ, నిర్మాత, దర్శకత్వ బాధ్యతలను తాను వ్యవహరిస్తున్నానని నారాయణమూర్తి తెలిపారు. కెమెరామెన్లుగా సురేష్, శ్రీనివాస్, పాటలు వంగపండు ప్రసాద్‌రావు, గద్దర్, గోరింట వెంకన్న, సుద్దాల అశోక్‌తేజ పాడతారన్నారు. కార్యక్రమంలో సినీనటులు జగదీశ్వరి, రాధయ్య, కృష్ణేశ్వరరావు, లక్ష్మీ ప్రసన్న, ఫణి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి రమేష్, వైస్ ఛైర్మన్ ఫైలా సత్యనారాయణ పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్, రైతులు, నాయకులతో కలిసి సినిమా షూటింగ్‌లో పాల్గొన్న నటుడు ఆర్.నారాయణమూర్తి


రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది

- సినీనటుడు, దర్శక, నిర్మాత నారాయణమూర్తి



అందరికీ అన్నంపెట్టే రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించి రైతులకష్టాల ఇతి వృత్తాంతంతో తాను 32వ చిత్రంగా 'అన్నదాత సుఖీభవ' సినిమా రూపొందిస్తున్నట్లు నటుడు, దర్శక, నిర్మాత ఆర్.నారాయణమూర్తి పేర్కొన్నారు. ఏలేశ్వరంలో సినిమా షూటింగ్‌కు విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో రైతులు కష్టపడి పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లేకపోవడం, బ్యాంకుల నుంచి రుణాలు లభించకపోవడం, అప్పులు తీరేమార్గంలేక రైతులు ఆత్మహత్యలు చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రైతే రాజు, దేశానికి రైతే వెన్నెముక అనే విలువ తగ్గిపోయి రైతు దుఃఖీభవ అనే స్థాయికి పరిస్థితులు దారితీస్తున్నాయన్నారు. రైతుల తలసరి ఆదాయం రూ.50వేలకు పెరిగేలా జస్టిస్ స్వామినాదన్ కమిటీ సిఫార్సులు అమలుచేయాలని, రైతాంగ ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం తీసుకోవలసిన బాధ్యతలపై అన్నదాత సుఖీభవ చిత్రాన్ని నిర్మిస్తున్నానని నారాయణమూర్తి తెలిపారు. సినిమా షూటింగ్‌కు సహకరించిన డిప్యూటీ సీఎం చినరాజప్ప, ఎమ్మెల్యేలు జ్యోతుల, వరుపుల సుబ్బారావు, జడ్పీఛైర్మన్ జ్యోతుల నవీన్, జ్యోతుల చంటిబాబు, ఫైలా సత్యనారాయణ, కొప్పాడ పార్వతి రమేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

'మిస్ ట్రాన్స్‌క్వీన్-2017' విజేత ఎవరు?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017'కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) మాడ్రిడ్(స్పెయిన్)
బి) కౌలాలంపూర్(మలేషియా)
సి) గ్లాస్గో(బ్రిటన్) డి) రోమ్(ఇటలీ)

2. చైనా ఆటగాడు లిన్‌డాన్‌ను ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 పురుషుల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) చెన్‌లాంగ్(చైనా) బి) లీ చోంగ్ వి(మలేషియా)
సి) కిదాంబి శ్రీకాంత్(ఇండియా)
డి) విక్టర్ అక్సెల్‌సన్(డెన్మార్క్)

3. పి.వి.సింధుని ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) సైనా నెహ్వాల్(ఇండియా)
బి) నోజోమి ఒకుహర(జపాన్)
సి) ఇంతియాన్ రచనోక్(థాయ్‌లాండ్)
డి) కరోలినా మారిన్(స్పెయిన్)

4. ప్రపంచ బాక్సింగ్ చరిత్రలోనే 50 మ్యాచ్‌లను అజేయంగా గెలిచిన ఏకైక ఆటగాడు?
ఎ) ఫ్లాయిడ్ మెవెదర్(అమెరికా)
బి) ఏకియోవ్(ఫిలిప్పీన్స్)
సి) కానర్ మెక్‌గ్రెగర్(ఐర్లాండ్)
డి) రాకీ మార్సియానో(అమెరికా)

5. ఇటీవల అమెరికాలోని టెక్సాస్, హూస్టన్ నగరాల్లో వరదలకి కారణమైన హరికేన్?
ఎ) హార్వీ బి) చార్లీ సి) కోర్సన్ డి) కార్లా

6. భారత సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయ మూర్తిగా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) జస్టిస్ అబ్దుల్ నజీర్ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ ఉదయ్ లలిత్ డి) జస్టిస్ నారిమన్

7. ఈశాన్య రాష్ట్రాల చరిత్రలోనే తొలిసారి 100 శాతం కంప్యూటర్ అక్షరాస్యత సాధించిన 'నంగ్‌తాంగ్ తంపక్' గ్రామం ఏ రాష్ట్రంలోనిది?
ఎ) మేఘాలయ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) అసోం డి) మణిపూర్

8. తొలి ఎకో పార్కును జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఏ జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది?
ఎ) కుప్వారా బి) కదువా సి) కార్గిల్ డి) రాజోరి

9. అండర్-17 దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (SAFF) చాంపియన్‌షిప్-2017 విజేత?
ఎ) ఇండియా బి) నేపాల్
సి) ఆఫ్ఘనిస్థాన్ డి) బంగ్లాదేశ్

10. రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఇటీవల రచించిన పుస్తకం?



ఎ) మై మెమొరీస్
బి) ఐ డూ వాట్ ఐ డూ
సి) హోప్ లయన్ డి) ఎమర్జింగ్ ఇండియా

11. జాతీయ క్రీడా దినోత్సవం?
ఎ) ఆగస్టు 28 బి) ఆగస్టు 29
సి) సెప్టెంబరు 1 డి) ఆగస్టు 30

12. ఇటీవల మరణించిన టోని డె బ్రమ్‌కి సంబంధించి సరైనది?
ఎ) మార్షల్ ఐలాండ్స్‌కి చెందిన వ్యక్తి
బి) 2015లో రైట్ లైవ్లీ హుడ్ అవార్డు గ్రహీత
సి) పారిస్ పర్యావరణ ఒప్పందానికి మూలపురుషుడు
డి) పైవన్నీ

13. 101 ఏళ్ల వయసులో ఇటీవల మరణించిన రామనంద సేన్ గుప్తా ఎవరు?
ఎ) సాహితీవేత్త బి) సినిమాటోగ్రాఫర్
సి) మాజీ హాకీ క్రీడాకారుడు డి) టీవీ వ్యాఖ్యాత

14. ఇటీవల భారత్‌లో పర్యటించిన నేపాల్ ప్రధాని?
ఎ) ఖడ్గప్రసాద్ శర్మ ఓలి బి) పుష్పకుమార్ దహల్
సి) షేర్ బహదూర్ దేవ్‌బా డి) రాంభరణ్ యాదవ్

15. ఫోర్బ్స్ పత్రిక-2017కి గాను ప్రకటించిన ఆసియాలో అత్యంత ధనవంతుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) ముకేశ్ అంబానీ బి) జాక్ మా
సి) తదాషి యనాయ్
డి) అల్ వలీద్ బిన్ తలాల్

16. దేశ చరిత్రలోనే తొలిసారి నేషనల్ స్పోర్ట్స్ మ్యూజియాన్ని ఇటీవల ఏ నగరంలో స్థాపించారు?
ఎ) ముంబై బి) న్యూఢిల్లీ
సి) బెంగళూరు డి) చెన్నై

17. ఇన్ఫోసిస్ నూతన చైర్మన్?
ఎ) విశాల్ సిక్కా బి) సంజయ్ భంగర్
సి) నందన్ నీలేకని డి) ఇంద్రానూయి

18. 'గోప్యత పరిమితులతో కూడిన ప్రాథమిక హక్కు'గా తొమ్మిది మంది న్యాయమూర్తులున్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. ఈ ధర్మాసనంలో లేనివారు?
ఎ) జగదీష్‌సింగ్ ఖేహర్, ఎస్.ఎ.బాబ్డే, ఆర్.కె.అగర్వాల్
బి) నారిమన్, ఎ.ఎం.సప్రే, డి.వై.చంద్రచూడ్
సి) మదన్.బి.లోకూర్, ఎన్.వి.రమణ, రణ్‌బీర్‌సింగ్
డి) ఎస్.కె.కౌల్, అబ్దుల్ నజీర్, చలమేశ్వర్

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

19. ఇటీవల ఏ ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకను విధుల నుంచి తొలగించారు?
ఎ) ఐసిజిఎస్ వరుణ బి) ఐసిజిఎస్ రాజధాని
సి) ఐసిజిఎస్ సామ్రాట్ డి) ఐసిజిఎస్ జిజాబాయి

20. దేశంలో అంతర్గత రవాణా కోసం భారతీయ ఎయిర్‌లైనర్ 'విస్తారా'తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్న అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్?
ఎ) ఖతార్ ఎయిర్‌లైన్స్(ఖతార్)
బి) కోరెండన్ డచ్ ఎయిర్‌లైన్స్(నెదర్లాండ్)
సి) బ్లూబర్డ్ ఎయిర్‌వేస్(గ్రీస్)
డి) ఎయిర్ కోర్సికా(ఫ్రాన్స్)

21. రైల్వే బోర్డు నూతన చైర్మన్?
ఎ) సుధా మిశ్రా బి) అతులేష్ జిందాల్
సి) స్మృతి నారాయణ్ కాకరే డి) అశ్వని లోహాని

22. ఒడిశా ప్రభుత్వం అందించే 'బిజూపట్నాయక్ అవార్డు ఫర్ సైంటిఫిక్ ఎక్సలెన్స్'ని 2016కి గాను పొందింది?
ఎ) ప్రొఫెసర్ సి.ఎన్.ఆర్.రావు
బి) ప్రొఫెసర్ దిగంబర్ బెహెరా
సి) ప్రొఫెసర్ మన్నెల్లి లక్ష్మీకాంతం
డి) డాక్టర్ ఎ.మోహన్‌రావు

23. తమిళనాడు నూతన ఉపముఖ్యమంత్రి?
ఎ) టి.వి.దినకరన్ బి) ఒ.పన్నీర్ సెల్వం
సి) జయరామన్ డి) ముత్తుస్వామి

24. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన 'స్వస్థ్ బచ్చే స్వస్థ్ భారత్'ని కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ ఎక్కడ ప్రారంభించాడు?
ఎ) కొచ్చి(కేరళ) బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) పట్నా(బీహార్) డి) మజోలి(అసోం)

25. ధర్మేంద్ర కుమార్ ఏ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా ఎంపికయ్యారు?
ఎ) బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బిఎస్‌ఎఫ్)
బి) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పిఎఫ్)
సి) సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్‌ఎఫ్)
డి) ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటిబిపి)

26. ఇటీవల సైన్యంలో చేరిన LR-SAM క్షిపణి ప్రత్యేకతలు?
ఎ) భారత్ - ఇజ్రాయెల్ సంయుక్త క్షిపణి
బి) ఉపరితలం నుంచి గగనతలం ప్రయోగిస్తారు
సి) 2017 ఆగస్టులో నేవీలో ప్రవేశపెట్టారు
డి) పైవన్నీ

27. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను(e-waste) పాఠశాలల నుంచి తొలగించడానికి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) కేరళ సి) మధ్యప్రదేశ్ డి) గుజరాత్

28. జన్యు పరివర్తన పంటలపై ఇటీవల సూచనలు చేసిన పార్లమెంటరీ కమిటీకి నేతృత్వం వహించింది?
ఎ) రేణుకా చౌదరి బి) శంతను కుమార్
సి) ముకుల్ ముద్గల్
డి) టి.వి.ఎస్.ఎన్ ప్రసాద్

29. లింగ సమానత్వం కోసం 'జండర్' ప్రస్తావన లేకుండా పాస్‌పోర్టులు జారీ చేయాలని నిర్ణయించిన దేశం?
ఎ) మెక్సికో బి) నెదర్లాండ్స్
సి) పోర్చుగల్ డి) కెనడా

30. భారత విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మాస్వరాజ్ తొలి 'విదేశీభవన్'ను ఏ నగరంలో ప్రారంభించారు?
ఎ) ముంబై బి) అహ్మదాబాద్
సి) చెన్నై డి) బెంగళూరు

31. ఆర్మీ నియామకాల్లో స్వలింగ సంపర్కులకు నిషేధం విధిస్తూ ఆగస్టు 25న ఉత్తర్వులు జారీ చేసిన దేశం?
ఎ) ఐర్లాండ్ బి) నైజీరియా సి) ఫ్రాన్స్ డి) అమెరికా

32. స్వలింగ సంపర్కుల కోసం తొలిసారిగా గురుగ్రాం (హర్యానా)లో నిర్వహించిన 'మిస్ ట్రాన్స్‌క్వీన్-2017' విజేత?



ఎ) నటాషా బి) తొలాయ్
సి) రవీణ డి) లటిసియ

33. ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ 2016 గణాంకాల ప్రకారం అతి తక్కువ పర్యాటకులు సందర్శించిన దేశం?
ఎ) ఫిజి బి) నేరు సి) ఆఫ్ఘనిస్థాన్ డి) తువాలు

34. 2017 ఆగస్టు 31న నిర్వహించనున్న హిందూ మహాసముద్ర దేశాల సమావేశానికి ఆతిథ్యం ఇస్తున్న నగరం?
ఎ) సింగపూర్ సిటీ బి) కొలంబో
సి) బ్యాంకాక్ డి) న్యూఢిల్లీ

35. నేపాల్ - భారత్ మధ్య ఏ నదిపై వంతెన నిర్మాణానికి భారత్ ఆమోదం తెలిపింది?
ఎ) మోచి నది బి) తమూర్ నది
సి) అరుణ్ నది డి) కనకయ్ నది

36. షాంఘై కేంద్రంగా బ్రిక్స్ దేశాలు ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ తన తొలి ప్రాంతీయ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేసింది?
ఎ) ఫోర్టలెజా(బ్రెజిల్) బి) సోచి(రష్యా)
సి) హంగ్జౌ(చైనా)
డి) జోహన్నెస్‌బర్గ్(దక్షిణాఫ్రికా)

37. 2017 ఆగస్టు 26న కేంద్రం ఏ దేశం నుంచి బంగారం, వెండి దిగుమతులను పూర్తిగా నిషేధించింది?
ఎ) జపాన్ బి) దక్షిణాఫ్రికా
సి) దక్షిణ కొరియా డి) కజకిస్థాన్

38. బెల్జియం గ్రాండ్‌ప్రి-2017 ఫార్ములావన్ విజేత?
ఎ) సెబాస్టియన్ వెటెల్ బి) లూయిస్ హామిల్టన్
సి) డేనియల్ రికార్డో డి) నికో రోజ్‌బర్గ్

39. 'జాట్'లను ఒబిసి జాబితాలో చేర్చి ఇటీవల ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. 2017 అక్టోబరులో భారత్-అమెరికా సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) సూర్యకిరణ్ బి) యుద్ధ అభ్యాస్
సి) ఏకువీరన్ డి) వజ్ర

సమాధానాలు

1) సి	7) డి	13) బి	20) ఎ	27) బి	34) బి
2) డి	8) డి	14) సి	21) డి	28) ఎ	35) ఎ
3) బి	9) ఎ	15) బి	22) బి	29) డి	36) డి
4) ఎ	10) బి	16) బి	23) బి	30) ఎ	37) సి
5) ఎ	11) బి	17) సి	24) ఎ	31) డి	38) బి
6) బి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) డి
		19) ఎ	26) డి	33) డి	40) బి

JOBS ఉద్యోగాలు

ఎఎస్ఆర్‌బి

అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఎఎస్ఆర్‌బి)- ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సహకారంతో **స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, లోయర్ డివిజన్ క్లర్క్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 173

పోస్టుల వారీ ఖాళీలు: స్టెనోగ్రాఫర్ 95, క్లర్క్ 78

అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత + స్టెనోగ్రఫీ పరిజ్ఞానం + టైపింగ్ నాలెడ్జ్ ఉండాలి.

వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. స్టెనో అభ్యర్థులకు ప్రొఫెషనల్ ఎఫిషియెన్సీ టెస్ట్ కింద నిమిషానికి 80 పదాల వేగంతో 10 నిమిషాల డిక్టేషన్ టెస్ట్ ఉంటుంది. అభ్యర్థులు ఇంగ్లీష్ మేటర్‌ను 50 నిమిషాల్లో, హిందీ మేటర్‌ను 65 నిమిషాల్లో కంప్యూటర్‌మీద ట్రాన్స్‌స్క్రైబ్ చేయాలి. క్లర్క్ పోస్టుకు కంప్యూటర్ మీద నిముషానికి 35 ఇంగ్లీష్ పదాలు/ 30 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.

అడ్మిషన్ సర్టిఫికెట్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 14

సిబిటి నిర్వహించే తేదీ: అక్టోబరు 29

దరఖాస్తు ఫీజు: రూ.200(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మన్/ మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25

వెబ్‌సైట్: www.asrb.org.in, www.icar.org.in

ఐఐఐటి

చిత్తూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

ఆఫీసర్ - ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్

అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + 10 నుంచి 12 ఏళ్ల అనుభవం ఉండాలి. ఎక్స్ సర్వీస్‌మన్‌కు ప్రాధాన్యం ఉంటుంది.

గర్ల్స్ & బోయ్స్ హాస్టల్ - కేర్ టేకర్స్ & సూపర్‌వైజర్స్

అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం + కనీసం రెండు నుంచి మూడేళ్ల అనుభవం ఉండాలి

ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ ఫర్ గర్ల్స్

అర్హత: ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ + బాలికలకు స్పోర్ట్స్ & ఫిజికల్ యాక్టివిటీస్ నిర్వహించడంలో కనీసం 5 నుంచి 7 ఏళ్ల అనుభవం ఉండాలి.

ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి

ఇమెయిల్: recruitment@iiits.in

వెబ్‌సైట్: www.iiits.ac.in

ఎన్‌టిపిసి

ఎన్‌టిపిసి లిమిటెడ్ ఆధ్వర్యంలోని రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్- **మెడికల్ కన్సల్టెంట్స్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

ఖాళీలు: 5

పోస్టులు: జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ 2, స్పెషలిస్ట్స్ (సర్జరీ 1, ఇఎన్‌టి 1, ఆర్థోపెడిక్స్ 1)

కాంట్రాక్ట్ వ్యవధి: ఆరు నెలలు

అర్హత - వేతనం: సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసినవారికి నెలకు రూ.75,000; ఎంబిబిఎస్ + సంబంధిత విభాగంలో పీజీ డిప్లొమా పూర్తి చేసినవారికి నెలకు రూ.63,000; ఎంబిబిఎస్ (జిడిఎంఒ) ఉత్తీర్ణులైనవారికి నెలకు రూ.53,000 చెల్లిస్తారు.

ఇంటర్వ్యూ: సెప్టెంబరు 13న

వేదిక: Dhanwantari Hospital, NTPC Ltd, Jyothinagar(PO), Railway Station: Ramagundam, Bus Station: Godavarikhani, Dt. Peddapalli

ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి.

ఇ-మెయిల్: adhocrcstps@ntpc.co.in

నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?

ద్రవ పదార్థాలు

1. ద్రవ ప్రియ కొల్లాయిడ్‌కు ఉదాహరణ?
ఎ) పాలు బి) బంక సి) పొగమంచు డి) రక్తం
2. జెల్ తయారీలో ఉపయోగించే సూత్రం?
ఎ) సస్పెన్షన్ బి) సినారసిస్
సి) స్టెనోసిస్ డి) అస్మోసిస్
3. కొల్లాయిడ్ సోల్ అంటే?
ఎ) నిజ ద్రావణం బి) అవలంబన ద్రావణం
సి) విజాతి సోల్ డి) సజాతి సోల్
4. పొగమంచు కొల్లాయిడ్ విధానం?
ఎ) గాలిలో విస్తరించిన ద్రావణం
బి) గాలిలో విస్తరించిన గాలి
సి) గాలిలో విస్తరించిన ఘనం
డి) ద్రావణంలో విస్తరించిన ఘనం
5. ఫొటో కెమికల్ స్మాగ్ దేని ఉత్పత్తి?
ఎ) పెరాక్సైడ్ నైట్రేట్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్ డి) ఓజోన్
6. నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?
ఎ) ఆహార తయారీ
బి) సుగంధలేపన సి) రంగు తయారీలో
డి) ఫార్మాస్యూటికల్
7. వర్షం నీటి కన్నా నదీ జలాలు కఠినంగా ఎందుకుంటాయి?
ఎ) నది ఎల్లప్పుడూ ప్రవహిస్తుంది
బి) నది సోడియం క్లోరైడ్‌ను కలిగి ఉంటుంది
సి) నది కాల్షియం, మెగ్నీషియం లవణాలను కలిగి ఉంటుంది డి) పైవన్నీ
8. పేపర్ మీద వేలిముద్రలను కనగొనడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) సిల్వర్ నైట్రేట్ బి) నిక్‌హైడ్రిన్
సి) యూనివర్సల్ గ్రేపొడర్ డి) ఏదీకాదు
9. ఇంజక్షన్‌ను స్టెరిలైజేషన్ చేయడానికి ఉపయోగించే పద్ధతి?
ఎ) ఆల్కహాల్‌లో కొద్దిసేపు నిల్వ ఉంచాలి
బి) నీటిలో వేడి చేయాలి
సి) ప్రెషర్ కుక్కర్‌లో వేడి చేయాలి డి) ఏదీకాదు
10. కింది వాటిలో నీటి శుద్ధ స్థితి ఏది?
ఎ) వర్షం నీరు బి) బావి నీరు
సి) కుళాయి నీరు డి) స్వేదన జలం
11. నీటిలోని ఆక్సిజన్ ఎన్ని Mg/liter కన్నా తక్కువ ఉండరాదు?
ఎ) 4 బి) 2 సి) 5 డి) 2
12. నూనె కలిపిన కాస్టిక్ సోడా ద్రావణాన్ని వేడి చేయగా వచ్చే పదార్థాన్ని దేని తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) ఇంధనం బి) ఎరువులు
సి) సబ్బులు డి) ప్లాస్టిక్
13. ప్రభుత్వం సరఫరా చేసే నీటిని సాధారణంగా శుద్ధి చేసే పద్ధతి?
ఎ) క్లోరినేషన్ బి) అంశిక స్వేదనం
సి) వడపోత డి) డికాంటేషన్
14. చక్కెర కిణ్వన ప్రక్రియలో ఏర్పడే ప్రధాన ద్రవం?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథేన్ డి) బ్యూటేన్
15. రాకెట్ ఇంధనాన్ని మండించడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) లెడ్ ఫెరాక్సైడ్ బి) మెగ్నీషియం ఆక్సైడ్
సి) అమ్మోనియం పర్‌క్లోరేట్
డి) పొటాషియం క్లోరేట్
16. మంచు ముక్కలు గాలిలో కన్నా నీటిలో త్వరగా కరగడానికి కారణం?
ఎ) నీరు గాలి కన్నా ఎక్కువ బరువైనది
బి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో తక్కువ
సి) నీరు, మంచు సంఘటనం సమానం
డి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో ఎక్కువ
17. ఆర్ధ్రతను కొలిచే పరికరం?
ఎ) థర్మామీటర్ బి) హైడ్రోమీటర్
సి) హైగ్రోమీటర్ డి) బారోమీటర్
18. చల్లని నీటిలో పూర్తిగా రూపాంతరం చెందనిది?
ఎ) బెంజోయికామ్లం బి) చక్కెర
సి) వంటసోడా డి) కాస్టిక్‌సోడా
19. పెట్రోల్ వల్ల కలిగే మంటలను ఆర్పేందుకు నీటిని ఉపయోగించరు ఎందుకు?
ఎ) నీటి చల్లదనం కన్నా మంటలు అధికంగా ఉంటాయి
బి) నీరు, పెట్రోల్ రసాయనికంగా చర్య జరుగుతుంది
సి) నీరు, పెట్రోల్ ఒకదానితో ఒకటి కలిసిపోయి పై పొరలోని పెట్రోల్ మండుతుంది
డి) ఏదీకాదు
20. నీరు మరిగే స్థానం?
ఎ) ఎల్లప్పుడూ 100°C
బి) వాతావరణ పీడనంపై ఆధారపడి ఉంటుంది
సి) సాపేక్ష ఆర్ద్రతపై ఆధారపడుతుంది
డి) సాంద్రతపై ఆధారపడుతుంది
21. వాతావరణం కలిగి ఉండే నీటిఆవిరి పరిమాణం కింది వాటిలో దేనిపై ఆధారపడుతుంది?
ఎ) ఉష్ణోగ్రత పెరిగితే నీటి పరిమాణం పెరుగుతూ ఉంటుంది
బి) ఉష్ణోగ్రత తగ్గితే ఆవిరి పరిమాణం తగ్గుతుంది
సి) ఉష్ణోగ్రతపై ఆధారపడదు డి) ఏదీకాదు

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

22. శరీరంపై మరుగుతున్న నీరు పడినప్పుడు కంటే వేడి నీటి ఆవిరి వల్ల ఎక్కువ బొబ్బలు ఎందుకు వస్తాయి?
ఎ) నీటి ఆవిరి శరీరంలోకి తొందరగా చొచ్చుకొని పోతుంది
బి) నీటి ఆవిరి అధిక ఉష్ణోగ్రతలను కలిగి ఉంటుంది
సి) నీటి ఆవిరికి వేడి నీటి కంటే శక్తి అధికం
డి) నీటి ఆవిరి అధిక పీడనాన్ని కలిగి ఉంటుంది
23. అరచేతిలో 'ఈథర్' ద్రావణం పోసినపుడు చల్లగా ఉండటానికి కారణం?
ఎ) ఈథర్ చల్లని ద్రావణం కనుక
బి) భాష్పీభవనం చెందుతుంది
సి) స్వేద రంధ్రాలను చేరుతుంది
డి) అరచేతిలో కందెనగా మారడం వల్ల
24. ఒక వ్యక్తి సముద్రపు నీటిలోకి ప్రవేశించగానే చల్లదనం పొందిన భావనకు గురవుతాడు. ఎందుకు?
ఎ) ఉష్ణ సంవహన ప్రవాహాలు
బి) శరీరంలో ఉష్ణ లవణాలు పేరుకుపోవడం
సి) దేహంపై నీరు భాష్పీభవనం వల్ల
డి) భూమికి, సముద్ర నీటికి మధ్య ఉష్ణోగ్రతల భేదం
25. థర్మో ఫ్లాస్కులో చల్లని లేదా వేడి ద్రవాలు చాలాసేపటి వరకు అలాగే ఉండటానికి కారణం?
ఎ) థర్మో ఫ్లాస్కులో రెండుగోడల నిర్మాణాలు అధమ ఉష్ణ వాహకంగా పనిచేస్తాయి
బి) ఈ రెండు గోడల నిర్మాణాలకు లోపలి భాగం సిల్వర్ పూత ఉంటుంది
సి) రెండు గోడల నిర్మాణాల మధ్య శూన్య ప్రదేశం ఉంటుంది డి) బి, సి
26. ఒక నదిలో ప్రయాణిస్తున్న నౌక సముద్రానికి చేరిన వెంటనే...
ఎ) కొద్దిగా పైకి లేస్తుంది
బి) కొద్దిగా మునుగుతుంది
సి) అదేవిధంగా కొనసాగుతుంది డి) ఏదీకాదు
27. సముద్రపు సాంద్రత దేనిలో పెరుగుతుంది?
ఎ) సముద్రపు లోతు, లవణీయత తగ్గుతూ ఉంటే
బి) సముద్రపు లోతు, లవణీయత పెరుగుతూ ఉంటే
సి) సముద్రపు లోతు పెరిగి లవణీయత తగ్గుతూ ఉంటే
డి) లవణీయత, సముద్రపు లోతు పెరుగుతూ ఉంటే
28. కింది ద్రవాల్లో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
ఎ) నీరు బి) పాదరసం సి) ఈథర్ డి) ఆల్కహాల్
29. ఘనీభవించిన సరస్సులో చేపలు జీవించి ఉండటానికి కారణం?
ఎ) చేపల రక్తం వేడిగా ఉంటుంది
బి) మంచు కింద భాగంలోని నీరు ఘనీభవనం చెందదు
సి) మంచు ఒక మంచి ఉష్ణవాహకం
డి) ఏదీకాదు


వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

30. రెండు పాదరస బిందువులను కలపగా ఒక పెద్ద బిందువుగా మారడానికి కారణం?
ఎ) కనిష్ఠ ఘనపరిమాణం
బి) గరిష్ఠ తలతన్యత
సి) కనిష్ఠ తలతన్యత వైశాల్యం
డి) గరిష్ఠ ఘనపరిమాణం
31. ఘనీభవించిన సరస్సు పైభాగంలో -15°C ఉష్ణోగ్రత ఉంటే కింది పొరల్లో ఉండే ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 0°C బి) 4°C సి) -15°C డి) -7.5°C
32. శీతల ప్రదేశాల్లో ఉపయోగించే థర్మామీటర్‌లో పాదరసం కన్నా ఆల్కహాల్ ద్రావణాన్ని తీసుకోవడానికి కారణం?
ఎ) ఆల్కహాల్ ఉత్తమ ఉష్ణవాహనం
బి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం తక్కువ
సి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం ఎక్కువ
డి) ఏదీకాదు
33. 97% సముద్రపు నీరు, 3% శుద్ధమైన నీరు ఉండే లవణం?
ఎ) జలావరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) శిలావరణం డి) వాతావరణం
34. నీరు అనేది ఒక?
ఎ) ఒక మూలకం బి) ఒక ద్రవం
సి) ఒక మిశ్రమం డి) ఒక సంయోగ పదార్థం
35. నీటిలో ఆక్సిజన్ ఎంత శాతం ఉంటుంది?
ఎ) 86% బి) 96% సి) 21% డి) 100%
36. చెమట ఎక్కువగా పట్టేస్థితి?
ఎ) వేడి అధికంగా ఉండి, గాలిలో తేమ ఉండటం
బి) వేడి అధికంగా ఉండి గాలి పొడిగా ఉండటం
సి) వేడి తక్కువగా ఉండి గాలిలో తేమ ఉండటం
డి) వేడి తక్కువగా ఉండి గాలి పొడిగా ఉండటం
37. వార్షిక గ్లోబల్ ఇన్నోవేషన్ బారోమీటర్‌లో ఇండియా స్థానం?
ఎ) 3 బి) 4 సి) 5 డి) 6
38. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం?
ఎ) ఏప్రిల్ 7 బి) మే 7
సి) ఆగస్టు 7 డి) సెప్టెంబరు 6
39. ఇండియాలో చమురు శుద్ధి కర్మాగారాల సంఖ్య?
ఎ) 19 బి) 18 సి) 17 డి) 16
40. వాటర్ గ్యాస్ అంటే?
ఎ) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్
బి) కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్
సి) అల్యూమినియం హైడ్రేట్ డి) ఏదీకాదు
41. అనిమోమీటర్ ద్వారా దేన్ని లెక్కించవచ్చు?
ఎ) సముద్ర స్థాయిపైన ఎత్తుని బి) గాలి తేమను
సి) సముద్రపు లోతు డి) గాలి వేగాన్ని
42. వెంచురీ మీటర్ ద్వారా దేన్ని లెక్కిస్తారు?
ఎ) ప్రవాహిరేటు బి) గాలివేగం
సి) సాంద్రత డి) ఆర్ద్రత
43. మేఘాలు ఏర్పడటానికి కింది వాటిలో ఏది అవసరం లేదు?
ఎ) వాతావరణంలోని దుమ్ము కణాలు
బి) నీరు ఆవిరి కావడం సి) నీరు గడ్డకట్టడం
డి) గాలి
44. ద్రవ నైట్రోజన్‌లో దీర్ఘ అపరిశుద్ధమైనది?
ఎ) ద్రవ హీలియం బి) ద్రవ ఆక్సిజన్
సి) ఘన కార్బన్ డై ఆక్సైడ్ డి) ద్రవ హైడ్రోజన్
45. వేసవి ద్రవంగా పిలిచే పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) గాలియం డి) రేడియం

సమాధానాలు

1) బి	8) బి	15) సి	23) బి	31) ఎ	39) ఎ
2) బి	9) ఎ	16) డి	24) సి	32) సి	40) ఎ
3) సి	10) ఎ	17) సి	25) డి	33) ఎ	41) డి
4) ఎ	11) ఎ	18) ఎ	26) ఎ	34) డి	42) ఎ
5) డి	12) సి	19) సి	27) డి	35) ఎ	43) సి
6) సి	13) ఎ	20) బి	28) బి	36) ఎ	44) డి
7) సి	14) బి	21) ఎ	29) బి	37) డి	45) సి
		22) సి	30) సి	38) ఎ	

స్కాలర్‌షిప్

నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపిటి), హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్(హెచ్‌బిసిఎస్‌ఇ) ఉమ్మడిగా నిర్వహిస్తున్న నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్‌కు ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు.

విభాగాలు: ఆస్ట్రానమీ, బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్
అర్హత: నవంబరు 30 నాటికి ఇంటర్ లోపు చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు
వయసు: 1998 జూలై 1 నుంచి 2003 జూన్ 30 మధ్య జన్మించి ఉండాలి
విభాగం: జూనియర్ సైన్స్
అర్హత: నవంబరు 30 నాటికి పదోతరగతి లోపు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: 2003 జనవరి 1 నుంచి 2004 డిసెంబరు 31 లోపు జన్మించి ఉండాలి.
ఈ ప్రోగ్రామ్‌లో అయిదు స్టేజ్‌లు ఉంటాయి. మొదటి స్టేజ్‌ని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపిటి) నిర్వహిస్తుంది. మిగిలినవాటిని హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బిసిఎస్‌ఇ) నిర్వహిస్తుంది.
స్టేజ్ 1 - ఫస్ట్ స్టెప్ టు ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ 2018 ఎగ్జామ్స్: నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ ఇన్ ఆస్ట్రానమీ (ఎన్ఎస్ఇఏ), బయాలజీ (ఎన్ఎస్ఇబి), కెమిస్ట్రీ(ఎన్ఎస్ఇసి), జూనియర్ సైన్స్ (ఎన్ఎస్ఇజెఎస్), ఫిజిక్స్(ఎన్ఎస్ఇపి)
పరీక్ష తేదీలు: ఎన్ఎస్ఇజెఎస్ ఎగ్జామ్ నవంబరు 19న, మిగతావన్నీ నవంబరు 26న
ఎన్‌రోల్‌మెంట్‌నకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ప్రతి సబ్జెక్టులో అర్హత పొందిన మొదటి 300 మందిని స్టేజ్ 2కు అనుమతిస్తారు.
స్టేజ్ 2 ఎగ్జామ్స్: ఇండియన్ నేషనల్ ఒలింపియాడ్స్ ఇన్ ఆస్ట్రోనమీ, బయాలజీ, కెమిస్ట్రీ, జూనియర్ సైన్స్, ఫిజిక్స్(ఐఎన్ఎఒ, ఐఎన్‌బిఒ, ఐఎన్‌సిహెచ్ఒ, ఐఎన్‌జెఎస్ఒ, ఐఎన్‌పిహెచ్ఒ)
స్టేజ్ 3: ప్రతి సబ్జెక్టులో ఓరియంటేషన్ కం సెలెక్షన్ క్యాంప్ నిర్వహిస్తారు. ఇందులో అర్హత పొందినవారిని స్టేజ్ 4 కింద ప్రి డిపార్చ్యూర్ ట్రైనింగ్‌కు పంపుతారు. తదుపరి స్టేజ్ 5 ఉంటుంది.
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.iapt.org.in
olympiads.hbcse.tifr.res.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింద పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

• పీజీ డిప్లొమా
విభాగాలు: క్లవుడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ
కాలవ్యవధి: 24 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగం: ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్
కోర్సు వ్యవధి: 24 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి

జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు

• బిగ్ డేటా అనలిటిక్స్
కోర్సు కాలవ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
• ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1, ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కోర్సుల కాల వ్యవధి: 12 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

వీఆర్వో ఇంట్లో చోరీ

రౌతులపూడి: గ్రామంలో ఉంటున్న ఎం.కొత్తూరు గ్రామానికి చెందిన వీఆర్వో ఎం.శివరామకృష్ణ ఇంట్లో మంగళవారం చోరీ జరిగింది. అర్ధరాత్రి సమయంలో జరిగిన చోరీలో బీరువాలోని రూ.26,830తో పాటు బంగారు వస్తువులు దోచుకుపోయారు. ఈ చోరీపై అన్నవరం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు వీఆర్వో తెలిపారు.

ఘనంగా గణేష్ నిమజ్జనాలు

ప్రత్తిపాడు: మండలంలోని పలు గ్రామా ల్లో పలుచోట్ల బుధవారం గణేష్ నిమజ్జనోత్సవాలు, అన్నదానాలు నిర్వహించారు. ధర్మవరంలో జరిగిన అన్నదానంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




లింగంపర్తిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు. టీడీపీలోకి వైసీపీ నాయకులను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

తనపై నిరాధార ఆరోపణలు మానుకోవాలి

ఎమ్మెల్యే వరుపుల

ఏలేశ్వరం: తాను టీడీపీలోకి చేరిన తరువాత ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే దివంగత పర్వత చిట్టిబాబు అనువర్గాన్ని అణగదొక్కుతున్నారంటూ కొందరు ఆరోపణలు చేయడం తగదని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు తెలిపారు. బుధవారం లింగంపర్తి గ్రామంలో తన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల టీడీపీ వీడి వైసీపీలో చేరిన కొందరు నాయకులు ఏనాడూ గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోరుతూ తనను కలిసిన దాఖలాలు లేవన్నారు. అయినా దలే చిట్టిబాబు వంటి పలువురు నాయకులు పర్వత చిట్టిబాబు వర్గానికి చెందిన పాత టీడీపీ నాయకులను పట్టించుకోకుండా అభివృద్ధిలో పక్షపాత వైఖరి అవలంబిస్తున్నారంటూ అవాస్తవ ప్రకటనలు చేయడం మానుకోవాలన్నారు. పర్వత చిట్టిబాబు సోదరుడు రాజబాబుతో పాటు పాత, కొత్త టీడీపీ నాయకులందరినీ కలుపుకుని సమన్వయంతో తన వెంటనే తిప్పుకుంటూ అభివృద్ధి పనులు భాగస్వామ్యం కల్పిస్తున్న విషయాన్ని గుర్తించి మాట్లాడాలన్నారు.

టీడీపీలోనే కార్యకర్తలకు గౌరవం: తెలుగుదేశం పార్టీలోనే కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు, గౌరవం ఉంటుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల అన్నారు. మంగళవారం లింగంపర్తి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. మండల కమిటీ అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ టీడీపీ 35 డివిజన్లలో గెలుపొందడం ఖాయమన్నారు. భద్రవరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బందిల అంకాలుతో పాటు జిగటాపు వెంకటేశ్వరావు, జిగటాపు సూరిబాబు తదితర పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు, గొల్లపల్లి బుజ్జి, పైలా సుభాస్‌చంద్రబోస్, కాశెపు వీరబాబు, ఎస్‌జివి సుబ్బరాజు, సూతి బూరయ్య, బేరి అరవిందకుమార్, బస్వా ప్రసాద్, కాశెపు సురేష్, బీశెట్టి వెంకటరమణ, కర్రి సుబ్బారావు, రెడ్డి బాబులు, బుద్దా సూర్యప్రకాశ్ తదితర పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



సీఎం సహాయక నిధిని అందిస్తున్న ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు

ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

శంఖవరం: ప్రజల కష్టనష్టాలలో చంద్రబాబు అండగా ఉంటున్నారని ప్రత్తిపాడు శాసనసభ్యుడు వరుపుల సుబ్బారావు అన్నారు. బుధవారం కత్తిపూడి గ్రామానికి చెందిన నానపరెడ్డి సత్యనారాయణకు సీఎం సహాయక నిధి నుంచి మంజూరైన రూ.40 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో అన్నవరం దేవస్థాన పాలక మండలి సభ్యులు పర్వత రాజబాబు, టీడీపీ నాయకులు పర్వత సురేష్, వెన్నా ఈశ్వరుడు(శివ), గౌతు నాగు, రౌతులపూడి జడ్పీటీసీ చెన్నాడ సత్తిబాబు, ఉపసర్పంచి గౌతు దొరబాబు, సాధనాల లక్ష్మీబాబు, కంచిబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా లక్ష దీపార్చన

శంఖవరం: వైష్ణవమాన్యం కాలనీలో గణపతి నవరాత్రులను పురస్కరించుకుని బుధవారం లక్ష దీపార్చన గావించారు. అధిక సంఖ్యలో మహిళలు పలు ఆకృతులలో దీపాలను అలంకరించారు. పూజారి రాంపల్లి బ్రహ్మానందశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు చెక్కపల్లి కోటేశ్వరరావు, కర్రి రమేష్, సురేష్, త్రిమూర్తులు, అరటా బాబూరావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ సమస్యను పరిష్కరించరూ..

రౌతులపూడి: సినిమా సెంటర్‌లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలంటూ ప్రయాణికులు కోరుతున్నారు. కొన్ని సంవత్సరాలుగా ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారంటున్నారు. ఉదయం, సాయంత్రం వేళలో ట్రాఫిక్ మరింత అధికంగా ఉంటోందని పలువురు వాహనదారులు అంటున్నారు. క్వారీ మెటల్ తరలించే భారీ వాహనాలు తిరుగుతుండడంతో తరచూ ట్రాఫిక్ నిలిచిపోతోంది. కాకినాడ, తుని, రాజమండ్రి తదితర ప్రాంతాలకు వెళ్లాలంటే రౌతులపూడి మీద నుంచే వెళ్లాల్సి ఉంటుంది. రోడ్డు ఆక్రమణలు కూడా ట్రాఫిక్‌కు సమస్యకు ప్రధాన కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లపై సమావేశం

ప్రత్తిపాడు: చింతలూరు గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లపై బుధవారం సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి బీసీ కార్పొరేషన్ ఈడీ ఎం.జ్యోతి, ఎంపీడీవో వి.రామకృష్ణ, ఏపీఎం సుశీలగ్రేస్, టీడీపీ నాయకుడు జింకల పకీర్ పాల్గొన్న సమావేశంలో రాబోయే గాంధీ జయంతి నాటికి మండలంలో పెండింగ్‌లో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్డు పూర్తి చేయాలని కోరారు. పోతులూరులో తహసీల్దార్ కె.నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో వ్యక్తిగత మరుగుదొడ్లపై ఇంటింటికి తిరిగి సమీక్షించారు.



చింతలూరులో ఐకేపీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం దృశ్యం



రైతులకు లింగాకర్ష బుట్టల సామగ్రి పంపిణీ చేస్తున్న ఏపీఎం నాగేశ్వరరావు

రైతుల సంక్షేమానికి రిలయన్స్ సామాజిక సేవ

ప్రత్తిపాడు: రైతుల సంక్షేమానికి రిలయన్స్ సంస్థ పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు రిలయన్స్ ఫౌండేషన్ ఏపీఎం బర్రె నాగేశ్వరరావు చెప్పారు. మండలంలోని చింతలూరు, పోతులూరు గ్రామాల్లో చిక్కుడు, కాకర రైతాంగానికి ఇంటిగ్రేటెడ్ సెన్స్‌లో భాగంగా లింగాకర్షక బుట్టలతో పాటు ఎరువులు, రసాయనాలు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు సేనాపతి రాజబాబు, పెంటకోట బాలాజీ, కొప్పన సుబ్బారావు, గంటా గంగబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం

ప్రత్తిపాడు: మండలంలోని ధర్మవరం గ్రామంలో బుధవారం నియోజకవర్గ లిబరేషన్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న బుగతా బంగార్రాజు మాట్లాడుతూ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు ఉధృతంగా నిర్వహించాలని కోరారు. ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో లిబరేషన్ నాయకులు మానుకొండ లచ్చబాబు తదితరులు పాల్గొన్నారు.



చింతలూరులో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న బంగార్రాజు

• సినిమా గైడ్

ఏలేశ్వరం:
వెంకటసూర్య — ఆనందో బ్రహ్మ
జయశ్రీ — అర్జున్‌రెడ్డి

కత్తిపూడి:
సత్యనారాయణ — వివేకం, నేనే రాజు నేనే మంత్రి

రౌతులపూడి:
శ్రీమహాలక్ష్మి — గురు

కాండంతొలచు పురుగు నివారణకు చర్యలు

మామిడికుదురు: ప్రస్తుతం సార్వాపంటను కాండంతొలచు పురుగు, ఉల్లికోడు ఉధృతి ఎక్కువగా ఉందని, దీని నివారణకు చర్యలు తీసుకోవాలని పి.గన్నవరం వ్యవసాయ ఉపసంచాలకులు బి.నాగకుమార్ తెలియజేశారు. ఈదరాడ, ఆదుర్రు గ్రామాల్లోని వరిపొలాలను బుధవారం ఏడీఏ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంప్లెక్స్, భాస్వర సంబంధిత ఎరువులు ఏవీ కూడా పైపాటుగా వేయకూడదని, దమ్ములో మాత్రమే వేయాలని సూచించారు. కాండంతొలచుపురుగు నివారించడానికి పిలకల దశలో మోనోక్రోటోపాస్ 1.6మిల్లీలీటర్లు, చిరుపొట్టదశలో అయితే ఎకరానికి కార్బొఫ్యూరాన్ 3జి గుళికలు పది కిలోలు వేసుకోవాలని సూచించారు. ఉల్లికోడు నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు పదికిలోలు లేదా పోరెట్ 10జి 5కిలోలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్‌పీవీ ఉషారాణి, ఏఈవో పి.కృష్ణయ్య, బీటీఎం ఎన్‌వీడీవీ ప్రసాద్, ఎంపీఈవోలు ఆర్.శివ, కె.వేణు తదితరులు పాల్గొన్నారు.

పందుల పట్టివేత

జగ్గంపేట: గ్రామంలో స్వైర విహారం చేస్తున్న పందులను సర్పంచ్ కొలిపే ప్రసన్నరాణి ఆదేశాల మేరకు పారిశుధ్య సిబ్బంది పట్టుకుని గ్రామానికి దూరంగా విడిచిపెట్టారు. ఎక్కడెక్కడ పందులు ఎక్కువగా సంచారిస్తున్నాయో గమనించి వాటిని పట్టుకున్నారు. విషయం తెలిసిన పందుల పెంపకందారులు వెంటనే తమ పందులను పట్టుకునే పనుల్లో నిమగ్నమయ్యారు. పందుల వేటపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



జోరుగా సారా అమ్మకాలు

బహిరంగంగా అమ్ముతున్న వైనం

జగ్గంపేట రూరల్: గ్రామాల్లో సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. గ్రామరహదారులపై బహిరంగంగానే అమ్మేస్తున్నారు. ప్రస్తుతం మద్యం దుకాణాలు ఊరు శివారున ఏర్పాటు చేయడం, బెల్టుషాపులు నియంత్రించడంతో మద్యంబాబులు ఇబ్బందిపడుతున్నారు. మందుకు అలవాటు పడిన వారు సారా కోసం ఎగబడుతున్నారు. జగ్గంపేట మండలంలోని గొల్లలగుంట, గుర్రప్పాలెం, కొత్తూరు, రాజపూడి, గోవిందపురం, మామిడాడ తదితర ప్రాంతాల్లో సారా విక్రయాలు జోరుగా ఉన్నాయి. గ్రామాల నుంచి మద్యం షాపులకు వచ్చేవారి సంఖ్య కూడా తగ్గింది. సారాకు బానిసలై ఆరోగ్యాలు పాడు చేసుకోవడమే కాకుండా కష్టపడిన డబ్బంతా తాగడానికి ఖర్చు చేస్తున్నారు. దీంతో కుటుంబాలు రోడ్డున పడు తున్నాయి. సారా నిర్మూలనకు ఎక్సైజ్ శాఖాధికారులు ఎన్ని చర్యలు తీసుకున్నా, అవగాహన కల్పించినా వ్యాపారుల తీరు మారడంలేదు. సారా తయారీ, విక్రయం కేసుల్లో పట్టుబడి శిక్ష అనుభవించిన వారు కూడా మళ్లీ సారా తయారుచేసి అమ్మకాలు చేస్తున్నారు. గ్రామాల్లో బెల్టు షాపులు నియంత్రించినట్టు సారా అమ్మకాలు అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



ఆందోళన చేస్తున్న వైసీపీ నాయకులు

బ్యాంకు రుణాల కోసం వైసీపీ నాయకుల ఆందోళన

గోకవరం: ప్రభుత్వం నుంచి వివిధ కార్పొరేషన్ల ద్వారా మంజూరైన రుణాలను బ్యాంకులు వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని డిమాండు చేస్తూ బుధవారం వైసీపీ నాయకులు డీసీసీబీ బ్యాంకు ముందు ధర్నా చేపట్టారు. వైసీపీ నాయకులు మాట్లాడుతూ కార్పొరేషన్ల ద్వారా వచ్చిన రుణాలను ఎటువంటి నిబంధనలు లేకుండా లబ్ధిదారులకు సక్రమంగా అందించాలన్నారు. పలు బ్యాంకులు డిపాజిట్లు చేయాలని లబ్ధిదారులపై ఒత్తిడి తేవడం తగదన్నారు. డిపాజిట్లు చెల్లించే సొమ్ము లబ్ధిదారులకు ఉంటే రుణాల కోసం బ్యాంకులు చుట్టూ కాళ్ళు అరిగేలా ఎందుకు తిరుగుతారని వారు మండిపడ్డారు. ప్రభుత్వ రాయితీలతోపాటు బ్యాంకులు పూర్తిస్థాయిలో రుణాలివ్వాలన్నారు. బ్యాంకులు తమ లక్ష్యాలను పూర్తి చేసుకునే ధోరణి విడనాడి అర్హులకు రుణాలను అందజేసి వారితో యూనిట్లు నెలకొల్పాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని బ్యాంకు మేనేజర్‌కు ఆందోళనకారులు అందజేశారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి ఇండియన్, ఎస్‌బీఐ, ఎస్‌బీహెచ్ బ్యాంకు మేనేజర్లకు కూడా వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు వరసాల ప్రసాద్, ముత్యం నాని, కర్రి సూరారెడ్డి, దాసరి ధర్మరాజు, మంగరాతి శ్రీను, బొర్రా రాజేష్, పల్లెల రామకృష్ణ, బదిరెడ్డి రెడ్డియ్య, బాతు ఆనంద్, గోపిశెట్టి వాసు, మైపాల పండు, వడ్లపాటి శివ, బదిరెడ్డి గణపతి, దేశాల స్వామి, పెరవలి దొర, మాగాపు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

తుప్పల్లో ట్రాన్స్‌ఫార్మర్లు





గండేపల్లి మండలం మల్లేపల్లి, నీలాద్రిరావుపేటలో తుప్పల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

గండేపల్లి: మండలంలోని మల్లేపల్లి పాత పంచాయతీ పక్కన, నీలాద్రి రావుపేటలోని శ్రీకిరణ్ స్కూల్ పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు తుప్పలు అలుముకున్నాయి. విద్యుత్ సరఫరాలో ఏ సమస్యలు వచ్చినా సిబ్బంది ట్రాన్స్ ఫార్మర్ల వద్దకు వెళ్లాలంటే వెనకడుగు వేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పొదలు, తుప్పలు ఉండడంతో భయపడుతున్నారు. దీంతో విద్యుత్ సరఫరాలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాత్రి సమయాల్లో మాత్రం సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్ జోలికి వెళ్లడంలేదు. దీనిపై అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద తుప్పలు, పొదలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

రూ.21 లక్షలతో వీరవరం జడ్పీ హై స్కూల్ అభివృద్ధి

కిర్లంపూడి: మండలంలోని వీరవరంలో జడ్పీ హైస్కూల్‌కు రూ.21లక్షలతో అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్టు కాకినాడ ఎంపీ తోట నరసింహం అన్నారు. బుధవారం వీరవరం జడ్పీ హైస్కూల్‌లో వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. హెచ్‌ఎం రామకృష్ణ అధ్యక్షతన సభ జరిగింది. తొలుత సీపీఎఫ్ బృందం కార్పొరేట్ సామాజిక బాధ్యత ద్వారా సుమారు రూ.21 లక్షలతో పాఠశాల అభివృద్ధి పనులను ఎంపీ తోట ప్రారంభించారు. సీపీఎఫ్ బృందం ఎం.సు పోర్టు, సురాసక్, ఇతపాంగ్, పీఆర్వో సుబ్బారావు, పీఎఫ్‌ఆర్ కిషోర్, సివిల్ ఇంజనీర్ ఆదిత్య పాల్గొన్నారు. ఉపసర్పంచ్ తోట వెంకటాచలం ఆధ్వర్యంలో గురువులకు వీడ్కోలు సభకు ఎంపీ తోట ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఎంపీ తోట మాట్లాడుతూ వీరవరం జడ్పీ పాఠశాలలో చదువుకున్నానని, తాను చదువుకున్న పాఠశాలకు ఎమ్మెల్యే, మంత్రి, ఎంపీగా ఎనలేని అభివృద్ధికి కృషి చేశానన్నారు. అందులో భాగంగానే రూ.21 లక్షలతో పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకున్నామన్నారు. అనంతరం గురువులను ఎంపీ తోట సత్కరించారు. కార్యక్రమంలో డీసీ చైర్మన్ తోట వేణు గోపాల రావు, పీహెచ్‌సీ చైర్మన్ తోట బాలు, సోమన్న, ఎంఈవో జోసెఫ్, తోట దొరబాబు, తోట అయ్యన్న, తిరుమలశెట్టి బాపిరాజు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



ఎంపీ తోటను కలిసిన థాయ్‌లండ్ బృందం

అడ్డుకొండ భూములపై స్టే రద్దు చేయించాలి

రైతు కూలీ సంఘం రాష్ట్ర నేత కర్నాకుల

జగ్గంపేట: మండలంలోని మల్లిశాలలో సర్వే నెంబరు 353లోగల 575 ఎకరాల అడ్డుకొండ భూములపై న్యాయస్థానం మంజూరు చేసిన స్టే రద్దుపరిచేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర నేత కర్నాకుల వీరాంజనేయులు అన్నారు. బుధవారం రంగవల్లినగర్‌లో జరిగిన సదస్సులో కర్నాకుల మాట్లాడుతూ ఈ భూమిని 2002లో అప్పటి కలెక్టర్ గోపాలకృష్ణద్వివేది ప్రభుత్వ పోరంబోకుగా స్పష్టం చేశారన్నారు. జగ్గంపేట తహసీల్దార్‌గా గతంలో పనిచేసిన ఒక అధికారి ఏలేటి భూములకు అనుకూలంగా ఈభూములపై పొజిషన్ సర్టిఫికెట్ జారీ చేశారన్నారు. సర్టిఫికెట్ ఆధారంగా ఏలేటి భూ స్వాములు న్యాయస్థానాన్ని ఆశ్రయించారని స్టే పొందినట్టు వెల్లడించారు. స్టే రద్దు పరచాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న కర్నాకుల వీరాంజనేయులు

కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కర్నాకుల రామలింగేశ్వర రావు, పైడిమళ్ల నాగరాజు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

గండేపల్లి: మండలంలోని నీలాద్రిరావుపేటకు చెందిన సానిపోయిన అప్పారావు మనుమరాలు ఉలికి స్వర్ణకుమారి అదృశ్యమైంది. తొమ్మిదో తరగతి చదువుతున్న స్వర్ణకుమారి ఈనెల 25న ఇంటి నుంచి బయటకు వెళ్లి రాకపోవడంతో చుట్టుపక్కల ఆచూకీకోసం గాలించినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఏఎస్‌ఐ పౌల్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెట్రోలియం పైపులైన్ల ఏర్పాటుపై సమావేశం

జగ్గంపేట: మండలంలోని రాజపూడి పంచాయతీలో బుధవారం పెట్రోలియం, ఖనిజ ఉత్పత్తుల రవాణా నిమిత్తం పైపులైన్ ఏర్పాటుపై రైతులతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ ఎల్.శివమ్మ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో అధికారులు మాట్లాడుతూ ఒడిశా రాష్ట్రం పారాదీప్ నుంచి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాల మీదుగా హైదరాబాద్‌కు భూ గర్భ పైపులైను ద్వారా రవాణా చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జగ్గంపేట మండలం కాండ్రేగుల, గుర్రప్పాలెం, గొల్లలగుంట, మన్యంవారిపాలెం, రాజపూడి, వెంగయ్యమ్మపురం, మల్లిశాల గ్రామాల్లో పొలాల మీదుగా పైపులైన్ వెళుతుందని వివరించారు. రైతులు అంగీకరించారు. నష్ట పరిహారం ఎంత ఇస్తారనే దానిపై సరైన స్పష్టత లేకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ముండ్రు యర్రబాబు, సర్పంచ్ నంగన సత్యనారాయణ, అత్తులూరి రఘు, పులిశెట్టి ముత్యాలరావు, రైతులు పాల్గొన్నారు.





దాతలను సన్మానిస్తున్న చిత్రం

పాఠశాలకు సామగ్రి అందజేత

గోకవరం: మండలంలోని గుమ్మళ్ళదొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పలువురు బుధవారం వివిధ రకాల సామగ్రిని అందజేశారు. ఐఓసీఎల్ ఆయిల్ ప్లాంట్ నిర్వాహకులు సుమారు రూ.60వేలు విలువ గల ట్రీగార్డ్స్, స్పోర్ట్స్ మెటీరియల్ అందజేశారు. గ్రామ సర్పంచ్ భీశెట్టి సోమాయమ్మ సుమారు రూ.15వేలే విలువగల రెండు బీరువాలను బహూకరించారు. అనంతరం దాతలను పాఠశాల ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ పెంటిమేని చిన్ని, ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్.ఉషారాణి తదితరులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఐఓసీఎల్ ఆయిల్ ప్లాంట్ మేనేజర్ శివశంకర్ మండల్, ఇన్‌చార్జి మేనేజర్ వెంకటరత్నం, ఫైనాన్స్ మేనేజర్ అరుణకుమారి, గ్రామస్థులు పెనికేటి అచ్చిరాజు, ఏగి సత్తిబాబు, చదరం శ్రీను, అబ్బిరెడ్డి రామభద్రం తదితరులు పాల్గొన్నారు.

'అధికారుల సూచనలు పాటించండి'

గోకవరం: అధికారుల సూచనలు పాటించి రైతులు అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ అధికారులు సూచించారు. మండలంలోని మల్లవరంలో బుధవారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి పి.పద్మలత మాట్లాడుతూ వంద శాతం రాయితీతో కంది విత్తనాలను ఇస్తామన్నారు. అనంతరం పచ్చిపురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మోతి వెంకటపద్మనాభుడు, ఎంపీటీసీలు రాజు, అర్జునరావు, ఎంపీఈవో అమ్మాజీ, స్థానిక రైతులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

జగ్గంపేట

స్క్రీన్-1	జయ జానకి నాయక
స్క్రీన్-2	వివేకం
రాజవేణి	వీఐపీ 2
కృష్ణవేణి	నేనే రాజు నేనే మంత్రి
వెంకటరత్నం	మన్మథయుద్ధం
శ్రీ నాగేశ్వరా	అర్జున్‌రెడ్డి

ఘనంగా వినాయక నిమజ్జనం

జగ్గంపేట/గండేపల్లి: గ్రామాల్లో వినాయక నిమజ్జన వేడుకలు బుధవారం పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. గండేపల్లి మండలం మల్లేపల్లిలో అనపరాజుపేట, నీలికుండీలపేటలో గణపతిని ట్రాక్టర్‌పై ఊరేగింపుగా తీసు కెళుతూ బాణాసంచా, కోలాటం, తీన్‌మార్ నృత్యాలు చేపట్టారు. భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. అనంతరం పుష్కర కాలువలో నిమజ్జనం చేశారు.





మీకు తెలుసా?

వేడి నీటికన్నా చల్లటి నీరు బరువుగా ఉంటుంది.



ఔనా!

మనుషుల్లో లాగానే..పిల్లులు, శునకాల్లోనూ ఎడమ చేతివాటం, కుడి చేతివాటం ఉంటాయి.

సూక్తి

అస్తమించిన సూర్యుడు తిరిగి ఉదయించినట్లే. పోరాడి ఓడినవాడు తిరిగి గెలుస్తాడు.

ప్రపంచం నిదురోయింది ఇలా..

తుంపరలు తుంపరలుగా వర్షం పడుతున్న వేళ.. మెత్తని పరుపుపై... నులివెచ్చని దుప్పటి కప్పుకుని పడుకుంటే... ఆ సుఖమే వేరు కదూ! చరిత్రలోకి తొంగి చూస్తే.. మంచాలు ఉండవు, పరుపులు కానరావు. 'గచ్చు' కూడా కనిపించదు. కటిక నేలపైనే కంటి నిండా నిద్రపోయేవారు. ఆనాటి ఆదిమ మానవుడి నుంచి.. ఈనాటి ఆధునిక మానవుడి వరకు ఎలా నిద్రించారో ఓ సారి చూద్దామా!

ప్రారంభం

క్రీ.పూ. 10000



ఈ కాలంలో ఎక్కువ శాతం గుహల్లో నివసించేవాళ్లు. నేల పైన జంతువుల చర్మం వేసుకుని నిద్రించేవారు

క్రీ.పూ. 3600



ఈజిప్షియన్లు కర్రతో చేసిన మంచాలపై పడుకునేవారు.

క్రీ.పూ. 3400



పర్షియన్లు 'వాటర్ బెడ్స్'ను ఉపయోగించేవారు. వీటిని గొర్రె చర్మంతో తయారు చేసేవారు.

క్రీ.పూ. 27



ఈ కాలంలో ఉన్ని లేదా పక్షుల ఈకలతో రూపొందించిన విలాసవంతమైన బెడ్స్ వచ్చాయి. రోమన్లు వీటిపైనే నిద్రించేవారు.

క్రీ.శ. 1300

మొదటిసారిగా 'మాట్రస్' అనే పదం ఈ కాలంలోనే వాడారు. 'మాత్రహ్' అనే అరబిక్ పదం నుంచి 'మాట్రస్' వచ్చింది.

యూరోపియన్లు గడ్డితో తయారుచేసిన 'ఫ్యాబ్రిక్ పరుపు'లపై కునుకు తీసేవారు.

1500 (పునరుజ్జీవన కాలం)



18వ శతాబ్దం



ఇదే కాలంలో కాటన్ పరుపులు వచ్చాయి. ప్రజలు వాటిని ఉపయోగించడం అలవాటు చేసుకున్నారు. అమెరికాలో కాటన్ ఉత్పత్తి పెరిగింది ఈ సమయంలోనే.

1865



'కాయిల్ స్ప్రింగ్ మాట్రస్' ప్రజలకు అందుబాటులోకి వచ్చింది ఈ కాలంలోనే. 'సామ్యూల్ పీ కిటిల్' ఈమాట్రస్‌పై పేటెంట్ హక్కులు పొందాడు.

1879

థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచానికి 'బల్బు'ను పరిచయం చేసిన సంవత్సరం. ఈ ఆవిష్కరణతో అమెరికా సగటు పౌరుని నిద్ర దాదాపు మూడు గంటలు తగ్గింది.

1950



విలాసవంతమైన పరుపులు వచ్చిన కాలం. కన్జ్యూమర్ మార్కెట్‌లోకి ఇవి విరివిగా రావడంతో అందరినీ ఆకట్టుకున్నాయి

1970

స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం తొలిసారిగా 'స్లీప్ రీసెర్చ్ సెంటర్'ను ప్రారంభించింది.

1960



మోడ్రన్ వాటర్ బెడ్స్ వాడటం మొదలైంది.

1990



నాసా 'విస్కో ఎలాస్టిక్ ఫోమ్' పరుపుల స్ఫూర్తితో, 'మెమొరీ ఫోమ్ మాట్రస్'లు రూపొందాయి.

ప్రస్తుతం

2012



ఎక్కువ లేయర్లతో సాఫ్ట్ కుషన్‌తో, ఎంతో సౌకర్యంగా ఉండే విలాసవంతమైన పరుపులు అందుబాటులోకి వచ్చాయి.

పదాలు కనుక్కోండి

L	E	A	F	Y	E	Y	P	N
Y	O	A	Y	E	K	L	E	C
C	R	U	E	K	A	D	N	R
E	A	T	L	R	R	L	W	I
I	N	U	L	U	T	O	O	S
P	G	M	O	T	F	C	R	P
C	E	N	W	R	E	D	B	W
E	L	P	P	A	P	M	A	J
B	C	H	A	N	G	E	Q	K

YELLOW PIE BROWN RAKE ORANGE	COLD CRISP AUTUMN RED	LEAF CHANGE APPLE TURKEY

చెప్పగలరా?

ఉడతలో ఉన్నా కానీ మిడతలో లేను
వాద్యంలో ఉన్నా కానీ వాదంలో లేను
మంచిలో ఉన్నా కానీ కంచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : ఉద్యమం
జంతర్‌మంతర్ : 1. ఉమ్మడి 2. శ్రీకారం 3. సారూప్యం 4. మెరుపు



టంగ్ ట్విస్టర్స్

1. Excited executioner exercising his excising powers exces-sively.
2. Pail of ale aiding ailing Al's travails.
3. Double bubble gum, bubbles double.
4. Salty broccoli, salty broccoli, salty broccoli

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. మ్మఉడి ▸ ....
2. శ్రీరంకా ▸ ....
3. రూసాప్యం ▸ ....
4. రుపుమె ▸ ....

ఏం జరగబోతోంది?

పూర్తి మెజార్టీ వచ్చినా..
మేయర్ పీఠంపై తొలగని సందిగ్ధం

కోర్టు నిర్ణయం కోసం ఎదురుచూపులు చూడాల్సిందే!

ఆంధ్రజ్యోతి,కాకినాడ: విషయం ఏమైనా గాని, ఎట్టకేలకు కాకినాడ నగరపాలక సంస్థకు ఎన్నికలు జరిగాయి. ఫలితం కోసం వేచి చూడాల్సిన పరిస్థితి. శుక్రవారం మధ్యాహ్నంలోపు సందిగ్ధానికి తెర తొల గనుంది. ఓటర్లు ఏ పార్టీకి మొగ్గు చూపారో లెక్క తేలుతుంది.విజయం ఎవరిదో స్పష్టమవుతుంది. నంద్యాల ఉప ఎన్నిక ప్రభావం ఇక్కడ ఉంటుందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా వైసీపీ కేడర్ దీనిపై మల్లగుల్లాలు పడుతుండగా, విజయం తమదే అని టీడీపీ కేడర్ విశ్వాసంతో ఉంది నగర పాలక సంస్థలో మేయర్ కుర్చీలో కూర్చోవాలంటే 50 డివిజన్‌లకు తగ్గకుండా ఎన్నికలు జరగాలి. కాని ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కోర్టు ఆంక్షల నడుమ 48 డివిజన్‌లకే ఎన్నికలు జరిగాయి. పెండింగ్‌లో పడిన 2, 48 డివిజన్‌ల ఎన్నికలు జరిగితేనే మేయర్ కుర్చీలో ఎవరు కుర్చుంటారో తెలుస్తుంది. సెప్టెం బరు 1న 48 డివిజన్‌ల ఫలితాలు విడుదలవు తాయి.మెజార్టీ స్థానాలు టీడీపీకి వచ్చినా, వైసీపీకి వచ్చినా పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసే అవకాశం లేదు. దీనిపై హైకోర్టు నిర్ణయం తీసుకో వాల్సి ఉంది

ఏం జరగబోతుంది

ఫలితాలు వచ్చాక ఏం జరగబోతుందని నగర ఓటర్లు సందిగ్ధంలో ఉన్నారు.పెండింగ్ రెండు డివిజ న్‌లకు ఎన్నికలు సకాలంలో జరగడానికి కోర్టు అంగీకరిస్తుందా, లేక వాయిదా వేస్తోందా అనే మీమాంసలో ఉన్నారు. కార్పొరేషన్‌కు 48 డివిజన్‌లు ఎన్నికలు పూర్తయ్యాక విషయాన్ని తమకు తెలియజే యాలని ధర్మాసనం జిల్లా యంత్రాగాన్ని ఇది వరకే ఆదేశించింది. అఫిడవిట్ దాఖలు చేయాలని సూచిం చింది. ఈ మేరకు యంత్రాంగం ఇప్పటికే ప్రభుత్వ న్యాయవాది ద్వారా బుధవారం కోర్టుకు అఫిడవిట్ దాఖలు చేసిందని సమాచారం. జిల్లా యంత్రాంగం దాఖలు చేసిన అఫిడవిట్ ను పరిశీలించాక కోర్టు తదుపరి నిర్ణయం ప్రకటించాల్సి ఉంది. సకాలంలో నిర్ణయం వస్తే వచ్చే నెలలో మిగిలిన రెండు డివిజన్ లకు ఎన్నికలు జరగనున్నాయి

రెండు డివిజన్‌లో ఏ పార్టీ విజయం సాధించినా..

కోర్టు నిర్ణయం వెలువడి, మిగిలిన రెండు డివిజ న్‌లకు ఎన్నికలు చేసుకోవచ్చునని ఆదేశాలిచ్చాక, ఎన్నికలు జరిగితే ఏ పార్టీ విజయం సాధించినా మెజార్టీ స్థానాల బట్టి మేయర్ ఎవరో తేలిపోతుంది. 50 డివిజన్‌లకు మెజార్టీ స్థానాలు ఏ పార్టీకి వస్తా యో ఆ పార్టీ కార్పొరేషన్‌లో పాలక వర్గం ఏర్పాటు చేస్తుంది. ఒక వేళ మెజార్టీ విషయంలో టీడీపీకి కొంత అనుకూలత ఉంది. కాకినాడ రూరల్, అర్బన్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ రవికిరణ్ వర్మకు కార్పొరేషన్‌లో కో-ఆప్షన్ అర్హత ఉన్నందున ఈ మూడు ఓట్లు టీడీ పీకే లభించనున్నాయి. మిత్రపక్షం బీజేపీ ఉంది.. ఇంకా ఇండిపెండెంట్లలో టీడీపీ రెబెల్స్ గెలిచే అవకాశాలు ఉన్నాయనే వాదనలతో మేయర్ స్థానం టీడీపీకే లాభించే అవకాశం ఉందని రాజకీయ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఓటు గల్లంతు..

మనస్థాపంతో ఒకరి ఆత్మహత్యాయత్నం

జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధితుడు

కాకినాడ క్రైం: దశాబ్దాలుగా నగరంలో నివసిస్తూ నిస్వార్ధంగా ప్రజలకు సేవలు అందించే నాయకుడిని ఎన్నుకుందామని ఓటర్లు ఎన్నో కలలు కంటారు. అయితే ఈ నెల 29న జరిగిన నగర పాలక సంస్థ ఎన్నికల్లో సుమారు 20వేల ఓట్లు గల్లంతు అవ్వడంతో ఓటు హక్కు వినియోగించుకోలేదన్న బాధ బాధిత ఓటర్లను కలిచివేసింది. దాంతో చాలా మంది మనస్థాపానికి గురయ్యారు. ఇందుకు కారణం నగరంలోని డివిజన్లను మార్పులు, చేర్పులు చేయడమే. దాంతోఓటర్లు గత ఎలక్షన్‌లలో ఓటు వేసిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లడం, అక్కడ కాదని తెలిసి మరో కేంద్రానికి వెళ్ళేందుకు తికమక పడిండి కొందరైతే ఏకంగా ఓటే గల్లంతు అవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన వారు మరికొందరు.ఈ నేపధ్యంలో ఓటు గల్లంతై తీవ్ర మన స్థాపానికి గురైన ఓ వ్యక్తిబుధవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడి కాకినాడప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ సంజయ్‌నగర్‌కు చెందిన 29ఏళ్ల సకల నానాజీ తనభార్య దీపికను తీసుకుని మంగళవారం ఓటు వేసేందుకు సాంబ మూర్తి నగర్ 1వ వీధిలోని మున్సిపల్ఎలిమెంటరీ స్కూల్‌లో ఉన్నపోలింగ్ కేంద్రానికి వెళ్లారు. దీపిక ఓటువేసి బయటకు వచ్చింది. నానాజీ ఆధార్‌కార్డు చూపించినా అసలు అతని పేరు ఓటరు లిస్టులో లేకపోవడంతో నిరాశకు గురై తనభార్యను తీసుకుని ఇంటికి వెనుదిరిగాడు. అనంతరం అతనిలో తనలో తాను మదన పడి ఓటు హక్కు వినియోగించుకోలేదన్న బాధతో తీవ్రమనస్థాపానికి గురయ్యాడు. దాంతో మంగళవారం అర్ధరాత్రి అతనిభార్య వాడే మాత్రలు అధిక మోతాదులో వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్ర అస్వస్థతకు గురైన అతన్ని కుటుంబీకులు జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతున్నాడు. పోర్టు పోలీసులు కేసు న మోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేపే విడుదల

(ఒకటోపేజీ తరువాయి)

కోసం డిమాండ్ చేసిన నేతల పరిస్థితి అయోమయంలోపడు తుంది. బలం సరిపోకపోయినా, టీడీపీని ఇబ్బందిపెట్టే ఉద్దేశ్యంతోనే మిత్రపక్షం బీజేపీ నేతలు వ్యవహరించాల్స అప్రదను మూట గట్టుకోవాల్సి వస్తుంది.

బెట్టింగులు జోరు..

టీడీపీ మేయర్ పీఠాన్ని దక్కించుకుంటుందని.. 30 సీట్లు విడిగా టీడీపీకి వస్తాయని కాకినాడలో రియల్ ఎస్టేట్ వ్యాపారి ఒకరు రూ 50 లక్షలు పందానికి సిద్ధమైనట్లు చెప్తున్నారు. రాజమహేంద్రవరం, తుని, పిఠాపురం, పెద్దాపురం, సామర్లకోట, అనపర్తి, రావులపాలెం, రాయవరం, రామవరం, మహేంద్రవాడ, పసలపూడి, మండపేట, బిక్కవోలు తదితర ప్రాంతాలకు చెందిన పలువురు కాకినాడ ఎన్నికలపై జోరుగా పందేలు కాస్తున్నారు. భీమవరం, తణుకుల నుంచి కూడా బెట్టింగ్ రాయుళ్ల కాకినాడలోనే మకాం వేశారు. అయితే వైసీపీ తరఫున బెట్టింగులు వేయడానికి ఎవరూ ముందుకురాకపోవడంతో.. టీడీపీ సీట్ల మెజార్టీపై బెట్టింగులు కడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

హెల్మెట్ పెట్టాల్సిందే

- రేపటి నుంచి అమలుకు సన్నాహాలు
- ప్రభుత్వ ఉద్యోగులు సైతం హెల్మెట్ వాడకపోతే చర్యలు
- కళాశాల విద్యార్థులు బాధ్యత తీసుకోవాలి
- ప్రభుత్వ శాఖాధిపతులు, ప్రిన్సిపాల్స్‌కు లేఖలు



సామర్లకోట: రోడ్డు ప్రమాదాల వలన జరిగే మానవ నష్టం తీర్చలేనిది. హెల్మెట్ నిండు జీవితాలను నిలబెట్టుతుంది. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాల్సిందిగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఎవరికి మినహాయింపులు లేవు. ప్రభుత్వ ఉద్యోగులు హెల్మెట్‌లు వాడి అందరికి ఆదర్శంగా నిలువకపోతే చర్యలు తప్పవు. కళాశాల విద్యార్థులు విధిగా హెల్మెట్‌ను వాడాలి. లైసెన్సులు లేకపోతే జైలుకు పోవడమే అన్న భయాన్ని ఇప్పటికే రవాణాశాఖ కలుగజేసింది. హెల్మెట్ వినియోగానికి సంబంధించి ఎంతో కాలంగా రవాణాశాఖ అవగాహన కార్యక్రమాలు చేపడుతుంది. గత రెండు సార్లు అమలు చేయడానికి దగ్గరగా వచ్చి కొంత సమయం ఇవ్వాల్సి వచ్చింది. ఈసారి నూటికి నూరుశాతం అమలు చేయడం జరుగుతుందని జిల్లా రవాణాశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకే

ప్రజలు ప్రాణాలు కాపాడాలన్న లక్ష్యంతో హెల్మెట్ అమలుకు శ్రీకారం చుట్టడం జరిగింది. ప్రధానంగా రాజానగరం నుంచి వాకలపూడి లైట్‌హౌస్ ఏడీబీ రోడ్డులో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఏటా పలువురు మృత్యువాతకు గురవుతున్నారు. అలాగే రావులపాలెం వద్ద ఈతకోట మొదలుకొని తుని వరకు జాతీయ రహదారి విస్తరించి వుండడమే గాక కత్తిపూడి నుంచి 215 జాతీయ రహదారి రాజోలు వరకు విస్తరించి ఉండడంతో ప్రమాదాల రహదారిగా మారింది. అటు పోలీసు, ఇటు రవాణాశాఖ అధికారులు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టడంలో భాగంగా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కార్యాచరణలోనికి దిగారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా యువత వాహనాలు నడిపితే జైలు శిక్షలు సైతం కఠినంగా అమలు చేయాలని నిర్ణయించి తల్లిదండ్రులలో ప్రత్యేక ఆలోచనలకు శ్రీకారం చుట్టారు. ఓవర్‌లోడ్ విషయంలో కూడా వాహనదారులు భయపడుతున్నారు. హెల్మెట్ తప్పనిసరి వాడకాన్ని కూడా పోలీసు రవాణాశాఖ ప్రతిష్టాత్మకంగా తీసుకొని సెప్టెంబర్ 1 నుంచి చర్యలు చేపట్టనున్నారు. ఇదిలా ఉండగా జాతీయ రహదారులపై పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు సేఫ్టీ ఆడిటింగ్ ప్రక్రియ చేపట్టనున్నారు. ఇందుకోసం ఆరు టీములను క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేయనున్నారు. సుమారు 30 మంది సిబ్బంది రోడ్డు మీదనే ఉండి ప్రమాదాలకు గురవు తున్న పరిస్థితులపై అధ్యయనం చేయనున్నారు. హెల్మెట్‌ను తప్పనిసరి చేయడానికి 10 టీమ్‌లను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయనున్నారు. రవాణా, పోలీస్ అధికారులతో కూడిన ఈ టీమ్‌లు వేర్వేరుగా పనిచేస్తే అంతగా ఫలితాలు రావని భావించి రెండు శాఖల అధికారులు కలసి పనిచేయడానికి నూరుశాతం ఫలితాలు రాబట్టేందుకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేపట్టింది.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.




వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.



మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చి పుచ్చుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

వినాయకుడికి ప్రత్యేక పూజలు



అంబాజీపేట: తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న శ్రీలక్ష్మీగణపతిని తమలపాకులతో అలంకరించిన దృశ్యం



ముమ్మిడివరం : అన్నంపల్లిలో సిద్ధివినాయకుడికి లక్ష గరిక పూజ చేస్తున్న అర్చకులు

జాతీయస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో మనోళ్ల ప్రతిభ

నేషనల్ కబడ్డీ, వాలీబాల్ జట్లలో మడికి, జొన్నాడ విద్యార్థులు

ఆలమూరు: జాతీయ స్థాయి స్టూడెంట్ ఒలింపిక్స్ పోటీలలో జిల్లాకు చెందిన విద్యార్థులు గోల్డ్, సిల్వర్ మెడల్స్‌తో రాణించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కబడ్డీ పోటీలలో అండర్-19లో గోల్డ్‌మెడల్, సాధించారు. అలాగే వాలీబాల్ అండర్-28లో గోల్డ్‌మెడల్, అండర్-22, అండర్-17లలో సిల్వర్ మెడల్స్ గెలుపొందారు. గోల్డ్‌మెడల్ సాధించిన కబడ్డీ పోటీల జట్టులో ఆలమూరు మండలం మడికికి చెందిన అల్లంపల్లి బాలమురళీ, కొత్తపల్లి దుర్గారావులు పాల్గొన్నారు. గతంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో విశేష ప్రతిభకనబరచడంతో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికచేసిన విషయం తెలిసిందే. రాష్ట్రజట్టులో పాల్గొన్న వీరు మహారాష్ట్ర ఔరంగాబాద్‌లో జరిగిన జాతీయ కబడ్డీ స్టూడెంట్ ఒపింపిక్స్ పోటీల్లో ఫైనల్ పోటీల్లో హరియానా జట్టుతో తలపడారు. హరియానా జట్టుపై విజయం సాధించడంతో గోల్డ్‌మెడల్ సాధించారు. జట్టు విజయంలో బాలమురళీ, దుర్గారావు జాతీయస్థాయిలో పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించడంలో కీలకపాత్ర పోషించారు. అలాగే వాలీబాల్ అండర్-28లో రాష్ట్రానికి గోల్డ్ మెడల్, అండర్-22, అండర్-17లలో సిల్వర్ మెడల్స్ లభించాయి. రాష్ట్రస్థాయి జట్టులో ఆలమూరు మండలం జొన్నాడకు చెందిన నార్గాని దుర్గారావు, ఆనం దుర్గామణికంఠ మెడల్స్ సాధించిన జట్టులో ప్రతిభకనబరిచారు. గోల్డ్‌మెడల్స్ సాధించిన విద్యార్థులను ఎంపీపీ కొత్తపల్లి ధనలక్ష్మి, జెడ్పీటీసీ దండంగి మమత, మడికి, జొన్నాడ సర్పంచ్‌లు గుత్తుల సీతామహాలక్ష్మి, చాపల రూతియ్య అభినందించారు.



దుర్గారావు, బాలమురళీ



దుర్గారావు, మణికంఠ



జాతీయస్థాయి కబడ్డీ రాష్ట్ర విన్నర్స్ జట్టు

పేదలు ఆక్రమించిన భూముల క్రమబద్ధీకరణ

కాకినాడ(ఆంధ్రజ్యోతి): జిల్లాలో వివిధ ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని నివాసం ఉంటున్న పేదలు ఆ భూములను క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభత్వం ఈనెల 24న జీవో 388జారీ చేసింది. దీంతో అర్హులైన వారు సదరు భూమిలో నివసిస్తున్నట్లు ఇంటి పన్ను రసీదు లేదా కరెంటు బిల్లు లేదా కుళాయి పన్నురశీదు, ఆధార్ కార్డు జత పరిచి ఈనెల డిసెంబర్ 21లోగా మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. సదరు ఆక్రమణ భూమి 500చదరపు గజాలు వరకు క్రమబద్ధీకరించడానికి అవకాశం ఉంది. జీవో ప్రకారం జనవరి 1, 2014 నాటికి అభ్యంతరం కానీ, ప్రభుత్వ భూమిలో ఇళ్లు నిర్మించుకున్న వారు మాత్రమే ఈ పథకంలో అర్హులు. భూమి లేని నిరుపేదలు ఉన్న చదరపు గజాలు ఆక్రమించుకుంటే అటువంటి భూమి ఉచితంగా క్రమబద్ధీకరిస్తారు. అధిక ఆదాయం గలవారు 2013 నాటికి ఆక్రమించుకున్న భూమి విలువపై 7.5శాతం రుసుము చెల్లించి క్రమబద్ధీకరించుకోవచ్చు. 101 చదరపు గజాలు నుంచి 250 చదరపు గజాలు వరకు దారిద్ర్యపు రేఖకు దిగువన, ఎగువన ఉన్న వారు సదరు భూమిపై 15శాతం రుసుము చెల్లించి క్రమబద్ధీకరించుకోవచ్చు. 251 నుంచి 500 చదరపు గజాలు వరకు అభ్యంతరం లేని ఆక్రమణలను భూమి విలువపై 30శాతం రుసుము చెల్లించి క్రమబద్ధీకరించుకోవచ్చు. 2014 జనవరి 1తరువాత ఈ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్నవారికి క్రమబద్ధీకరణ చేయరు. అర్హులకు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి వీలు ఉంది.



సిద్ధివినాయకునికి దూర్వార్చన పూజ నిర్వహిస్తున్న పండితులు

సిద్ధివినాయకునికి వైభవంగా లక్షదూర్వార్చన

అయినవిల్లి: అయినవిల్లి సిద్ధివినాయక ఆలయంలో లక్షదూర్వార్చన వైభవంగా నిర్వహించారు. బుధవారం స్వామివారికి ప్రీతిపాత్రమైన రోజు కావడంతో అధికసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. సిద్ధివినాయకుడికి దేవాదాయశాఖ ఆధ్వర్యంలో తెల్లవారుజామున అభిషేకాలు, పూజాకార్యక్రమాలు నిర్వహించారు. పండితులు సిద్ధివినాయకునికి లక్ష దూర్వార్చన పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజించిన గరికను భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. క్యూలైన్లు భక్తులతో కిటకిటలాడాయి. గణపతి నవరాత్రుల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో మడిపల్లి వేంకటేశ్వరబృందం, రావులపాలెం లలిత బుర్రకథ బృందంచే బుర్రకథ నిర్వహించారు. కాకినాడ పెండెం భాగవతార్‌చే హరికథ నిర్వహించారు. చామకూర సత్తిబాబు అండ్ బ్రదర్స్‌చే భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. భక్తులకు అభిషేక మండపాలు, క్యూలైన్లు, హోమశాల, అన్నప్రసాద వితరణ వద్ద ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వివిధ ఆలయాలనుంచి వచ్చిన కార్యనిర్వహణాధికారులు, సిబ్బంది సేవలందించారు.

వైభవంగా గణపతి హోమం



లక్ష్మీ గణపతిని దర్శించుకుంటున్న మంత్రి మల్లాడి సతీమణి ఉదయలక్ష్మి

యానాం: గణపతి నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా పిళ్లయ్యార్ స్వామి (లక్ష్మీగణపతి) వివిధ వాహనాలపై భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం ఉదయం ఆలయ కమిటీ, గురుదత్త బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కిరణ్‌శర్మ, మానేపల్లి కృష్ణమూర్తి శివాచార్య నేతృత్వంలో గణపతి హోమం వైభవంగా జరిగింది. మంత్రి మల్లాడి కృష్ణారావు సతీమణి ఉదయలక్ష్మి,

శేషవాహనంపై ఊరేగిన పిళ్లయ్యార్ స్వామి

ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గురుదత్త బ్రాహ్మణ సేవా సంఘం ఉత్సవదారులుగా ఉన్న శేష వాహనంపై స్వామివారు ఊరేగారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. కార్యక్రమంలో కాపగంటి ఉమాశంకర్, బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



శేషవాహన సేవలో పాల్గొన్న బ్రాహ్మణ సేవా సంఘం, ఆలయ కమిటీ ప్రతినిధులు

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు 'విద్యాంజలి' విద్యార్థుల ఎంపిక



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు, పీఈటీ సత్యనారాయణ

కాకినాడ స్పోర్ట్స్: కాకినాడలోని జిల్లా క్రీడా మైదానంలో జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 28న నిర్వహించిన జిల్లాస్థాయి యోగా పోటీల్లో విద్యాంజలి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్టు అకడమిక్ డైరెక్టర్ ఎం.జయబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 8నుంచి 11 ఏళ్ల కేటగిరీలో 6వ తరగతి విద్యార్థి ఎస్కే సల్మాన్ ఆరిఫ్ రజత పతకం సాధించగా 5వ తరగతి విద్యార్థులు ఎం.నిఖిలేష్, ఎ.గాయిత్రీదేవి 4వ స్థానంలో నిలిచారు. 11 నుంచి 14 ఏళ్ల కేటగిరీలో 8వ తరగతి విద్యార్థి కె.సాయివరుణ్ కాంస్య పతకం సాధించగా 7వ తరగతి విద్యార్థి ఒ.యువరాజు 4వ స్థానంలో నిలిచాడు. 35 ఏళ్లు పైబడిన కేటగిరీలో పాఠశాల పీఈటీ జి.సత్యనారాయణ రజత పతకం సాధించాడు. వీరంతా చిత్తూరు జిల్లా తిరుపతిలో సెప్టెంబరు 9న జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను, పీఈటీని పాఠశాల కార్యదర్శి వి.సంధ్య అభినందించారు.



క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు

విషయ పరిజ్ఞానం ద్వారా ఉపాధి అవకాశాలు

ఆదర్శ్‌లో పైథాన్ ప్రోగ్రామ్ వర్క్‌షాపు

గొల్లప్రోలు రూరల్: అన్ని అంశాల్లో విషయ పరిజ్ఞానం పెంచుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ బుర్రా అనుబాబు తెలిపారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని కళాశాలలో ఆవరణలో పైథాన్ కంప్యూటర్ ప్రోగ్రామ్‌పై నిర్వహించిన జాతీయ వర్క్‌షాపును ఆయన బుధవారం ప్రారంభించారు. విద్యార్థులకు అన్ని విషయాలపై అవగాహన పెంచాలనే లక్ష్యంతో ఇటువంటి వర్క్‌షాపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తుమ్మల ధర్మరాజు మాట్లాడుతూ ప్రసుత్తం జావా ప్రోగ్రామ్‌తోపాటు పైథాన్ వినియోగం అధికమవుతున్నదని చెప్పారు. ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ నెట్‌వర్కింగ్ రిసెర్చిపర్సన్ జి.సతీష్ పైథాన్ ప్రోగ్రామింగ్‌పై కీలక ఉపన్యాసం చేశారు. వర్క్‌షాపులో పాల్గొన్న విద్యార్థులకు బుర్రా అనుబాబు, అనూరాధలు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కంప్యూటర్‌సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వైవీఎన్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న అనుబాబు, అనూరాధలు

చేపలు, మాంసం విక్రయాలపై నిషేధం

గొల్లప్రోలు: పట్టణంలో డయేరియా, జ్వరాలు, ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం నుంచి చేపలు, మాంసం విక్రయాలపై నిషేధం విధించారు. నగరపంచాయతీ ఇన్‌చార్జి కమిషనరు ఎం.రామ్మోహన్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకరనారాయణ మాంసం దుకాణాలను పరిశీలించారు. శుభ్రత లేకుండా విక్రయాలు జరిపినా, నిల్వమాంసం విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకూ విక్రయాలు జరపవద్దని ఆదేశించారు. అనంతరం చేపల విక్రయాలను నిలిపివేశారు.

జైగణేష్‌స్వామికి పట్టువస్త్రాలతో అలంకారం



అయ్యప్పస్వామి గుడి వద్ద.. పట్టువస్త్రాలతో జైగణేష్ స్వామి మిరపకాయల వీధిలో..

పిఠాపురం: పట్టణంలోని కోటగుమ్మం సెంటర్‌లోని జైగణేష్‌స్వామిని పట్టువస్త్రాలతో అలంకరించారు. జైగణేష్ దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామిని విశేషంగా అలంకరించారు. గణపతి హోమం, పూర్ణాహుతి జరిగాయి. అర్చకుడు మైలవరపు రామకృష్ణ ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు నిర్వహించగా ఆలయకమిటీ చైర్మన్ కొడిగుడ్డి మాణిక్యాలరావు(పెదబాబు), కార్యనిర్వహణాధికారి సీహెచ్‌వీ రమణమూర్తి, ధర్మకర్తల మండలి సభ్యులు రామోజు సత్యనారాయణమూర్తి, నల్లా గోవింద, కొత్త నాగేశ్వరరావు, రేపాక దత్తు, శీరం రామజోగి, నందిగ్రామం పద్మజ పాల్గొన్నారు.

చవితి పందిర్ల వద్ద ప్రత్యేక పూజలు

పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో చవితి పందిర్ల వద్ద నిలిపిన వినాయకులకు ప్రత్యేక పూజలు జరిగాయి. నవరాత్రి కమిటీల ఆధ్వర్యంలో విశేషపూజలు, గరికపూజలు నిర్వహించారు. కమిటీలు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం



చెందుర్తిలో రహదారులు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వర్మ

గొల్లప్రోలు రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యానిస్తున్నట్టు పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామంలో ఎస్‌డీఎఫ్, పంచాయతీ, ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ64.30లక్షలతో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు అవసరమయిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. నూరు శాతం సీసీ రోడ్లను నిర్మించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో గొల్లప్రోలు ఎంపీపీ బవిరిశెట్టి సత్యఅనంతలక్ష్మిరాంబాబు, జడ్పీటీసీ సభ్యుడు మడికి ప్రసాద్, సర్పంచ్ సాగిరాజు ఉదయలక్ష్మి సత్యనారాయణరాజు, పినకా వెంకట్రావు, ఎంపీడీవో విజయథామస్, చెందుర్తి సొసైటీ అధ్యక్షుడు బవిరిశెట్టి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక సాగుపై అవగాహన కల్పించాలి

పిఠాపురం: పంటల సాగులో మెలకువలు, అధునాతన సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని వ్యవసాయశాఖ సహాయ సంచాలకురాలు జీవీ పద్మశ్రీ అధికారులకు సూచించారు. పట్టణంలోని వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ కార్యాలయంలో మూడు రోజులు పాటు జరుగుతున్న ఎంపీఈవోల శిక్షణ తరగతుల రెండో రోజున ఏడీ పంటల సాగుకు సంబంధించిన పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎరువులు, పురుగుల మందుల వినియోగం తగ్గించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. సమావేశంలో వ్యవసాయాధికారులు సుధామాధురి, సత్యనారాయణ, గంగాధర్, ఎంపీఈవోలు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీఈవోల శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న వ్యవసాయశాఖ ఏడీ

సాగును లాభసాటిగా మార్చాలన్నదే లక్ష్యం



గొల్లప్రోలులో రైతులకు ట్రాక్టరు అందజేస్తున్న ఎమ్మెల్యే వర్మ

గొల్లప్రోలు: పంటలసాగును మరింత లాభసాటిగా మార్చి రైతులు నిత్యం చిరునవ్వుతో ఉండేలా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. గొల్లప్రోలులో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతు రథం పథకం ద్వారా మంజూరయిన ట్రాక్టర్లను రైతులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గానికి సబ్సిడీపై 40ట్రాక్టర్లు మంజూరయ్యాయని తెలిపారు. టూ వీల్ డ్రైవ్ ట్రాక్టర్లకు రూ.1.50లక్షలు, ఫోర్‌వీల్ డ్రైవ్ ట్రాక్టర్లకు రూ.2లక్షలను సబ్సిడీగా అందజేస్తున్నామని చెప్పారు. ఎంపీపీ బవిరిశెట్టి సత్యఅనంతలక్ష్మిరాంబాబు, జడ్పీటీసీ సభ్యుడు మడికి ప్రసాద్, నగరపంచాయతీ చైర్మన్ శీరం మాణిక్యం, వైస్‌చైర్మన్ పడాల రాంబాబు, నాయకులు కడారి బాబ్జి, గుండ్ర సుబ్బారావు, ఉలవకాయల దేవేంద్రుడు, మల్లిపూడి వీరబాబు, వ్యవసాయశాఖ ఏడీ పద్మశ్రీ, వ్యవసాయాధికారిణి ఎస్.సుధామాధురి తదితరులు పాల్గొన్నారు.

'అర్హులందరికి గృహాలు నిర్మిస్తాం'



అర్హులకు మంజూరు ఉత్తర్వులు అందజేస్తున్న ఎమ్మెల్యే వర్మ

గొల్లప్రోలు రూరల్: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి దశలవారీగా గృహాల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. గొల్లప్రోలు మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో 425మందికి మంజూరయిన రూ6.37 కోట్లు హౌసింగ్ రుణాలకు సంబంధించిన మంజూరు ఉత్తర్వులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద, బలహీన, అట్టడుగు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారందరూ సొంత గృహాలు కలిగిఉండాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమన్నారు. ఆర్థికంగా ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో గతంలో ఎన్నడూ లేని విధంగా గృహాలు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, హౌసింగ్ ఈఈ ఆది సుబ్రహ్మణ్యం, డీఈఈ కేవీ సత్యనారాయణ, ఏఈ ఎన్వీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'ఆపదలో ఉన్నవారికి ఆసరాగా నిలుస్తాం'

గొల్లప్రోలు రూరల్: ఆపదలో ఉన్న కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉండి ఆసరా కల్పిస్తామని కృష్ణవంశీ ఫౌండేషన్, మాలమహానాడు నాయకులు తెలిపారు. గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామంలో ఇటీవల మరణించిన మాలమహానాడు నాయకుడు చవల నాగభూషణం కుటుంబాన్ని వారు బుధవారం సాయంత్రం పరామర్శించి కృష్ణవంశీ ఫౌండేషన్ ద్వారా ఆర్థికసహాయంతో పాటు 100కిలోల బియ్యాన్ని అందజేశారు. వారికి భవిష్యత్తులో ఏ అవసరమొచ్చినా తాము వెన్నంటి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా నాయకుడు, వర్మ యూత్ ప్రతినిధి ఎన్.ప్రకాష్, లింగం శివ, నాగేంద్ర, నాగార్జున, అజయ్, శ్రీనుబాబు, సతీష్, రమేష్, డీవన్ రాజు, వర్మ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



ఆర్థికసహాయం, 100కిలోల బియ్యం అందజేస్తున్న మాలమహానాడు, కృష్ణవంశీ ఫౌండేషన్ ప్రతినిధులు

ప్రజాసంక్షేమానికి పెద్దపీట: ఎమ్మెల్యే వర్మ



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం రూరల్: అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యాన్నిస్తోందని ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా 625మందికి రూ.9.37కోట్లు హౌసింగ్ రుణాలు మంజూరయ్యాయి. తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్దిదారులకు ఆయన మంజూరు ఉత్తర్వులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ముంజవరపు విజయలత, జడ్పీటీసీ సభ్యుడు బర్ల అప్పారావు, ఆత్మ చైర్మన్ ఎలుబండి రాజారావు,మండలంలోని ప్రజాప్రతినిధులు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

త్వరితగతిన ఇళ్లనిర్మాణాలు పూర్తి చేయాలి

అర్హులకు ఎమ్మెల్యే వర్మ విజ్ఞప్తి



అనుమతి పత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వర్మ

కొత్తపల్లి: ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకంలో ఇళ్లు మంజూరైన అర్హులు త్వరితగతిన తమ నిర్మాణాలు పూర్తిచేసుకోవాలని పిఠాపురం ఎమ్మెల్యే వర్మ విజ్ఞప్తి చేశారు. మండలానికి ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకంలో ఇళ్లు మంజూరయిన వారికి బుధవారం ఆయన అనుమతి పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన లబ్ధిదారుల సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగించారు. ఈ పథకంలో లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.1.5లక్షలను మంజూరు చేస్తుందన్నారు. రుణాన్ని తిరిగి చెల్లించాల్సిన అవసరంలేదన్నారు. త్వరగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని మహిళలను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యవతి, వైస్ ఎంపీపీ అనిశెట్టి సత్యానందరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు బత్తుల చైతన్యరాజేష్‌కుమార్, హౌసింగ్ డీఈఈ సత్యనారాయణ, ఏఈఈ డీవీరాజు ఎంపీడీవో పాటంశెట్టి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

పిఠాపురం:

పూర్ణా	ఫిదా
అన్నపూర్ణ	లై
వెంకటేశ్వర	--
శివదుర్గ	లై
శ్రీసత్య	నేనేరాజు నేనేమంత్రి

మత్స్యకారుడి మృతి

కొత్తపల్లి: వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన అమీనాబాద్‌లో బుధవారం చోటుచేసుకుంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. గ్రామానికి చెందిన సూరాడ రాజు ఇంజన్ బోటుపై అదేగ్రామానికి చెందిన కోడ పోలీసు(50), సోడె కాశియ్య, చొక్కా మసేను, మల్లే దేముడు, డి.గంగరాజు, సూరాడ రాంబాబు బుధవారం తెల్లవారుజామున సముద్రంలోకి వేటకు వెళ్లారు. ఆ సమయంలో కెరటాల ఉధృతికి బోటు తిరగబడింది. దీంతో కోడ పోలీసు ఊపిరాడక చనిపోయినట్టు గ్రామస్థులు తెలిపారు.



మత్స్యకారుడి మృతదేహం వద్ద విలపిస్తున్న దృశ్యం

కిత్తనచెరువులో పశు వైద్య శిబిరం

ఉప్పలగుప్తం: కిత్తనచెరువులో బుధవారం భీమనపల్లి పశువైద్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యాధికారి మేడిద నారాయణరావు 128 పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చారు. వర్షాకాలంలో పశువులకు వచ్చే వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది సోమేశ్వరవర్మ, సాధనాల సత్యనారాయణ, సర్పంచ్ జల్లి ముత్యాలమ్మ పాల్గొన్నారు.

నిధుల వినియోగంలో అలసత్వం తగదు

- ముున్సిపల్ ప్రతిపక్ష నేత చెల్లుబోయిన శ్రీనివాసరావు
- కౌన్సిల్ సమావేశం దృష్టికి పలు సమస్యలు

అమలాపురం టౌన్: అధికారులు సకాలంలో నిధులను సద్వినియోగం చేయకపోవడం వల్ల మురుగుపోతున్నాయని మున్సిపల్ ప్రతిపక్షనేత చెల్లుబోయిన శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తంచేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో పాటు వివిధ రకాల నిధులు వెనక్కి మళ్లిపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అమలాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం చైర్మన్ చిక్కాల గణేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ గణేష్ మాట్లాడుతూ నిధులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేందుకు కౌన్సిలర్లు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 2018 జనవరి ప్రథమార్థం నాటికి పట్టణాన్ని పూర్తిస్థాయిలో సుందరీకరించాలని అన్నారు. ఆధునికీకరిస్తున్న గడియార స్తంభంను కూడా అప్పటికే పూర్తిచేసి ప్రారంభిస్తామన్నారు. హార్టికల్చర్ ఆధ్వర్యంలో పట్టణంలోని డివైడర్లను పచ్చదనంతో నింపేవిధంగా ఇప్పటికే చర్యలు చేపట్టామని వివరించారు. పట్టణానికి స్వచ్ఛభారత్‌లో భాగంగా తీసుకొస్తున్న కమ్యూనిటీ టాయిలెట్లను దేవస్థానాలకు మాత్రమే పరిమితం చేయకుండా ముఖ్యకూడళ్లలో ఏర్పాటుచేయాల్సిన ఆవశ్యకతను ప్రతిపక్ష కౌన్సిలర్ వాసంశెట్టి సత్యం సమావేశం దృష్టికి తెచ్చారు. దీనిపై చైర్మన్ మాట్లాడుతూ సులభ్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలకు అవరోధాలు ఎదురవుతున్నందున నూతన టెక్నాలజీలో రూపొందించిన టాయిలెట్లను అన్ని ప్రాంతాల్లో ఏర్పాటుచేసేవిధంగా ఇప్పటికే ప్రణాళికను రూపొందించామని, ఎవరూ కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా వీటిని ఏర్పాటుచేయనున్నట్టు వివరించారు. పట్టణంలోని గోపాలకృష్ణగోఖలే మున్సిపల్ ప్రాథమిక పాఠశాల, పుచ్చలపల్లి సుందరయ్య మున్సిపల్ పాఠశాలల విద్యార్థులకోసం రూ.2.75 లక్షలతో ఆటవస్తువులను ఏర్పాటుచేయనున్నట్టు చెప్పారు. పట్టణంలో దీర్ఘకాలికంగా ఉన్న పందుల సమస్యను పరిష్కరించేందుకు చైర్మన్ తీసుకున్న చొరవను కౌన్సిలర్ దేవరపల్లి శాంతికుమార్‌తోపాటు సభ్యులంతా అభినందించారు. అదేవిధంగా పట్టణంలో ఉన్న ట్రాఫిక్ సమస్యను పూర్తిగా నియంత్రించాలని శాంతికుమార్ కోరారు. ప్రధాన రహదారుల వెంబడి ఆక్రమణలను తొలగించాలని సూచించారు. చైర్మన్ గణేష్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణకు ఇప్పటికే డీఎస్పీ ప్రసన్నకుమార్‌తో చర్చించామని, త్వరలోనే ప్రణాళిక ప్రకారం ట్రాఫిక్ సమస్యను పరిష్కరించనున్నట్టు వెల్లడించారు. పట్టణంలో విద్యుత్ సమస్య పరిష్కారానికి 72 విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేసేందుకు ప్రతిపాదించి ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని చెల్లుబోయిన శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 10వ వార్డులో ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు రూ.10 లక్షలతో నిర్మిస్తున్న డ్రైన్ పనుల్లో అక్రమాలు జరుగుతున్నా ఇంజనీరింగ్ అధికారులు పట్టించుకోవడంలేదని కౌన్సిలర్ సత్యం ఆగ్రహం వ్యక్తంచేశారు. ఓ దశలో ఇంజనీరింగ్ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. అమలాపురం నల్లవంతెన దిగువన ఉన్న ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలకు మాజీమంత్రి డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు పేరు పెట్టేందుకు సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. తొలుత పురపాలకసంఘానికి మేనేజర్‌గా వచ్చిన శ్రీధర్‌ను సభ్యులకు పరిచయం చేశారు. అనంతరం పదోన్నతి పొందిన మున్సిపల్ కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజును అభినందించారు. సమావేశంలో వైస్‌చైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, కౌన్సిలర్లు ఆశెట్టి ఆదిబాబు, జంగా స్వర్ణకనకదుర్గ, దున్నాల దుర్గ, సరిదే నాగరాజకుమారి, సునీత, యాళ్ల నాగసతీష్, చెల్లుబోయిన శ్రీదేవి, బండారు సత్యనారాయణ, వెలిగట్ల రామలక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశం నిర్వహిస్తున్న చైర్మన్ గణేష్


సమస్యలపై మాట్లాడుతున్న శ్రీనివాస్

గ్రూపు-4పై అవగాహన సదస్సు

అమలాపురం టౌన్: గ్రూపు-4 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల కోసం తొలుత సెప్టెంబరు 3న అవగాహన సదస్సు నిర్వహించేందుకు నిర్ణయించామని, కారణాంతరాల వల్ల సదస్సును 8వ తేదీకి వాయిదా వేసినట్టు ప్రకటించారు. పూలే-అంబేద్కర్ యూత్, ఎస్సీ, బీసీ ఎంప్లాయీస్, పీవీ రావు మెమోరియల్ సొసైటీ, కోనసీమ పీఈటీ అసోసియేషన్ తదితరుల ఆధ్వర్యంలో సెప్టెంబరు 8న అమలాపురం అంబేద్కర్ సామాజిక భవనంలో గ్రూపు-4 నమూనా పరీక్ష-అవగాహన సదస్సు, బ్యాంకు పరీక్షలపై సదస్సు నిర్వహిస్తున్నట్లు వివరించారు. నిరుద్యోగ యువతీయువకులు సదస్సుకు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిభావంతులైన అభ్యర్థులకు ఉచిత స్టడీమెటీరియల్ అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. గెడ్డం ప్రదీప్, యిళ్ల సత్యనారాయణ, ఏజేఎస్ రాజ్‌కుమార్, రమేష్, గోసంగి బంగార్రాజు, దాసరి పటేల్‌బాబు, నేరేడుమిల్లి సత్యనారాయణ, తాడి శేఖర్, జల్లి శ్రీనివాస్, పోతుల సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

నేడు నల్లా సూర్యచంద్రరావు వర్ధంతి

అమలాపురం టౌన్: కాపు రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ నల్లా సూర్యచంద్రరావు 5వ వర్ధంతిని గురువారం నిర్వహిస్తున్నట్టు పోరాట సమితి వ్యవస్థాపకుడు నల్లా విష్ణుమూర్తి తెలిపారు. నల్లవంతెన దిగువన బైపాస్ రోడ్డులోని నల్లా సూర్యచంద్రరావు ఘాట్ వద్ద వర్ధంతి కార్యక్రమాలు జరుగుతాయని అభిమానులు, బంధుమిత్రులు హాజరుకావాలని విష్ణుమూర్తి కోరారు.

గణపతికి ప్రత్యేక పూజలు

అమలాపురంటౌన్: కురసాలవారి వీధిలో గణపతి నవరాత్రులను పురస్కరించుకుని నిత్యం విశేష పూజలు నిర్వహిస్తున్నారు. స్థానిక యువకులు ఆధ్వర్యంలో గణపతి పందిరిలో లడ్డూ వేలంపాట బుధవారం నిర్వహించారు. కోనసీమ డీజిల్ మెకానిక్ అసోసియేషన్ అద్యక్షుడు సుందరనీడి వెంకటేశ్వరరావు రూ.15,500కు లడ్డూను దక్కించుకున్నారు. వెంకటేశ్వరరావు స్వామివారి లడ్డూను అందుకున్నారు. అనంతరం అఖండ అన్నసమారాధన నిర్వహించారు. గణపతిని పురవీధుల్లో ఊరేగించి బోడసకుర్రు వైనతేయ నదిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో కోడూరి బాబి, భావిశెట్టి నాగబాబు, కలిగినీడి సత్తిబాబు, బండారు రమేష్, చిక్కాల రవికాంత్, కురసాల బాబి, కంచిపల్లి నాయుడు, మంచిగంటి రమేష్, వాకపల్లి దుర్గబాబు పాల్గొన్నారు.


బండారులంకలో గణపతి లడ్డూలను దక్కించుకున్న భక్తులు

అమలాపురం రూరల్‌లో..

బండారులంక వీరభద్రపురంలో శ్రీ ఉమారామలింగేశ్వర సామాజిక భవనంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. స్వామివారికి భక్తులు సమర్పించిన ఆరు లడ్డూలకు బుధవారం వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన ప్రముఖులు లడ్డూలను వేలంలో దక్కించుకున్నారు. అనంతరం అఖండ అన్నసమారాధన జరిగింది. ఆయా కార్యక్రమాల్లో కొండా నేతాజీ అప్పలరాజు, బట్టువాసు, లక్కింశెట్టిహనుమంతరావు, కాశిన దివ్యసత్యమూర్తి, జాన తాతారావు లడ్డూలను దక్కించుకున్నారు. అనంతరం స్వామివారి ఊరేగింపు నిర్వహించి వైభవంగా నిమజ్జనం చేశారు. శ్రీలక్ష్మీగణపతి యువజన సంఘం ప్రతినిధులు కొండా భాస్కరరావు, గుమ్మిడి రాజు, మాజీ ఎంపీపీ ఊటుకూరి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, పిల్లి పల్లయ్య, కాశిన సుబ్రహ్మణ్యం, మావూరి భూపాలం, గుమ్మిడి లక్ష్మీనారాయణ, కాశిన బసవరాజు, ఇనుమర్తి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను పారదర్శకంగా నిర్వహించాలి

అమలాపురం రూరల్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం కింద జరుగుతున్న పనులను పూర్తి పారదర్శకతతో చేపట్టాలని ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు సిబ్బందికి సూచించారు. ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీలో భాగంగా బుధవారం ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి అధికారులకు అమలాపురం మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఈశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు వందరోజుల పని కల్పించడంలో క్షేత్రసహాయకులు కృషిచేయాలని కోరారు. తద్వారా మెటీరియల్ కాంపోనెంట్‌లో మరెన్నో అభివృద్ధి పనులు చేసుకునే అవకాశముంటుందని వివరించారు. అనంతరం ఏపీవో పేరాబత్తుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద 2016 ఆగస్టు నుంచి 2017 జూన్ నెలాఖరునాటికి మండలంలో 1150 పనులు చేపట్టి పూర్తిచేయనున్నట్లు వివరించారు. ఈ పనులకు సంబంధించి రూ.4.17 కోట్లు ఖర్చుచేశామన్నారు. ఉపాధి హామీకూలీలకు వేతనం కింద రూ.3.44 కోట్లు చెల్లించగా, మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.73 లక్షలు ఖర్చు చేశామన్నారు. గ్రామాలవారీగా తిరిగే సామాజిక తనిఖీ బృందాలకు ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సదస్సులో జడ్పీటీసీ అధికారి జయవెంకటలక్ష్మి, ఎంపీడీవో అంబటి శారారాణి, ఏపీఎం సింహాచలం, సర్పంచ్ నడింపల్లి ఉదయబాబు, ఎంపీటీసీ సభ్యుడు యెరుబండి వెంకటేశ్వరరావు, ఎస్ఆర్‌పీ మాధవరావు పాల్గొన్నారు.

ఐశ్వర్య లక్ష్మీహోమం

అల్లవరం: అల్లవరం మండలం డి.రావులపాలెం బాలగణపతి ఆలయంలో వైఖానస ఆగమ మహదాచార్య సుదర్శనం వెంకటజనార్దనాచార్యులు ఆధ్వర్యంలో కమిటీ పర్యవేక్షణలో లక్ష గరికపూజ, గణపతి హోమం, ఐశ్వర్య లక్ష్మీహోమాలు నిర్వహించారు. బాలగణపతి ఆలయంలో సామూహిక పూజలు నిర్వహించారు. దేవగుప్తం, యెంట్రికోనల్లో గణేష్ విగ్రహాలను ఊరేగించారు. అనంతరం గణేష్ విగ్రహాలను గోదావరి నదీపాయల్లో నిమజ్జనం చేశారు. అమలాపురం పరిసర ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన గణేష్ విగ్రహాలను బోడసకుర్రు వద్ద వైనతేయ నదిలో నిమజ్జనం చేశారు.


వినాయకుడిని దర్శించుకుంటున్న భక్తులు

- సినిమా గైడ్

అమలాపురం

శ్రీవెంకటపద్మావతి
స్క్రీన్-1 వివేకం
స్క్రీన్-2 వీఐపీ-2
గణపతి ప్రేమించే పనిలో ఉన్నా..
రమా నేనే రోజు నేనే మంత్రి
శేఖర్ స్క్రీన్-1 అర్జున్‌రెడ్డి
స్క్రీన్-2 దర్శకుడు
శ్రీలలిత లై
వెంకటరామ జయ జానకి నాయక
వెంకటరమణ ఫిదా

ఆకట్టుకున్న సంగీత కచేరీ

ఉప్పలగుప్తం: గణపతి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా గొల్లవిల్లి బాలభక్త గణపతి ఆలయం వద్ద ఆలిండియా రేడియో కళాకారుడు చిక్కం కృష్ణమూర్తి భాగవతార్ ఆధ్వర్యంలో సంగీత కచేరి జరిగింది. ఈ కచేరిలో గణపతి భక్తిగీతాలు ఆలపించారు. కృష్ణమూర్తి భాగవతార్‌ను ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. చిక్కం నాగబాబు కీబోర్డు పైన, కొమ్మన సూరిబాబు డోలు వాయిద్యంతోను సహకరించారు.

రూ.25 వేలు పలికిన లడ్డూ

అమ్మన్న అగ్రహారంలో లక్ష్మీగణపతి సిద్ధివినాయక ఆలయం వద్ద బుధవారం గణపతి లడ్డూ వేలం వేశారు. కాండ్రేగుల ప్రసాద్ రూ.25 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. అనంతరం యువత ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం జరిగింది. కార్యక్రమంలో దొంగ సత్యనారాయణ, విత్తనాల చిన్న, దొంగ కరణం పాల్గొన్నారు.


సంగీత కచేరీ నిర్వహిస్తున్న దృశ్యం

అమలాపురంలో రెడీమేడ్ టాయిలెట్లు

పలు చోట్ల ఏర్పాటుకు సన్నాహాలు

అమలాపురం టౌన్: జిల్లాలోనే తొలిసారిగా అమలాపురం పురపాలక సంఘంలో రెడీమేడ్ టాయిలెట్లు ఏర్పాటు చేయనున్నారు. పురపాలక సంఘం ఆవిర్భావం నుంచి ఇంతవరకు పట్టణంలో ఎక్కడా సులభ్‌కాంప్లెక్స్‌ల నిర్మాణం చేపట్టలేకపోయారు. పాలకులు, అధికారులు మారిపోతున్నా ఎప్పటికప్పుడు సులభ్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలు ప్రతిపాదనలకే పరిమితమయ్యాయి. ప్రస్తుత పాలకవర్గ చైర్మన్ చిక్కాల గణేష్ ఆధ్వర్యంలో తొలిసారిగా అమలాపురం పట్టణంలో సర్క్యులర్ బజార్ వెనుక భాగాన సులభ్‌కాంప్లెక్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కొన్నిరోజులు పనులు జరిగిన తర్వాత స్థానికులు కోర్టును ఆశ్రయించడంతో సులభ్‌కాంప్లెక్స్ నిర్మాణపనులు నిలిచిపోయాయి. పట్టణంలో ఎక్కడ సులభ్‌కాంప్లెక్స్‌లు నిర్మించాలన్న ఇదే పరిస్థితి ఏర్పడుతుందని భావించిన పాలకవర్గం రెడీమేడ్ టాయిలెట్లపై దృష్టి సారించింది. ఇప్పటివరకు విజయనగరం, విశాఖపట్నం కార్పొరేషన్లలో మాత్రమే రెడీమేడ్ టాయిలెట్లను వినియోగిస్తున్నారు. తొలిసారిగా అమలాపురం పట్టణానికి రెడీమేడ్ టాయిలెట్లు తీసుకొచ్చేందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకున్నట్టు చైర్మన్ చిక్కాల గణేష్, కమిషనర్ సీహెచ్ వీవీఎస్ బాపిరాజు బుధవారం తెలిపారు.

వెంకటేశ్వరస్వామి దేవస్థానం నుంచి ప్రారంభం

అమలాపురంలో ప్రసిద్ధి పొందిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద నుంచే రెడీమేడ్ టాయిలెట్ల ఏర్పాటును ప్రారంభించనున్నారు. పట్టణంలో 7వ వార్డు పరిధిలో ఉన్న దేవస్థానం వద్ద టాటా స్టీల్ రెడీమేడ్ డబుల్ యూనిట్ నెస్ట్-ఇన్-టాయిలెట్ పురుషులు, మహిళలకు వేర్వేరుగా ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఒక్కో యూనిట్‌కు రూ.1,99,500 చొప్పున కేటాయిస్తూ పురపాలక సంఘం సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. తొలివిడతలో దేవస్థానం వద్ద వాటిని ఏర్పాటుచేయనున్నారు.



రెడీమేడ్ టాయిలెట్లు

ప్రధాన కూడళ్లలో ఏర్పాటుకు నిర్ణయం

పట్టణంలోని ముఖ్య కూడళ్లలో రెడీమేడ్ టాయిలెట్లు ఏర్పాటు చేయనున్నట్లు చైర్మన్ గణేష్ తెలిపారు. ఫైబర్‌తో తయారుచేసిన టాయిలెట్లు ఒక్కరోజు వ్యవధిలోనే బిగించి వినియోగంలోకి తీసుకొచ్చే అవకాశముంది. టాయిలెట్ పైభాగంలో నీటిని నిల్వచేసుకునే సింటెక్స్ ట్యాంకులు ఏర్పాటు చేస్తారు. పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రధాన ఆలయాలు, ముఖ్యకూడళ్లలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా రెడీమేడ్ టాయిలెట్లు ఏర్పాటుచేస్తామని, అందుకు కౌన్సిలర్లు సహకరించాలని చైర్మన్ కోరారు.

సకాలంలో హౌసింగ్ బిల్లులు



లబ్ధిదారులతో మాట్లాడుతున్న పీడీ వీరేశ్వరప్రసాద్

ఉప్పలగుప్తం: గృహాలు నిర్మించుకున్నవారికి దశలవారీగా సత్వరమే బిల్లులు చెల్లింపు జరుగుతుందని గృహనిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జి.వీరేశ్వరప్రసాద్ హామీనిచ్చారు. గొల్లవిల్లి, భీమనపల్లి గ్రామాల్లో బుధవారం ఆయన గృహనిర్మాణాలను పరిశీలించారు. మండలంలో 856 గృహాలు మంజూరుకాగా, ప్రస్తుతం 349 నిర్మాణంలో ఉన్నట్టు గృహనిర్మాణ సంస్థ ఏఈ ఎన్.ప్రసాదరావు వివరించారు. అయితే నిర్మాణాలు ప్రారంభించిన గృహాలను త్వరితగతిన పూర్తిచేయాలని పీడీ విజ్ఞప్తి చేశారు. మిగిలిన గృహాలను త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సర్పంచ్‌లు అరిగెల నానాజీ, ఆకేటి అనంతలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు ఈ.రామసూర్యారావు, పి.నాగేశ్వరరావు, గ్రామరెవెన్యూ అధికారులు నాగులపల్లి పల్లంరాజు, పి.బాలాజీ, గృహనిర్మాణ సంస్థ డీఈఈ ఇసుకపట్ల రామచంద్రరావు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలి

ఆర్డీవో గణేష్‌కుమార్

అల్లవరం: ప్రధానమంత్రి ఆవాస్‌యోజన ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తిచేయాలని అమలాపురం ఆర్డీవో జి.గణేష్‌కుమార్ అన్నారు. అల్లవరంలో ప్రధానమంత్రి ఆవాస్‌యోజన ఇళ్ల నిర్మాణాలను బుధవారం ఆయన పరిశీలించారు. అల్లవరం మండలానికి 551 ఇళ్లు మంజూరుకాగా, 62శాతం 344 ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించామని హౌసింగ్ ఏఈ డీవీ ప్రసాదరాజు తెలిపారు. ప్రతి బుధవారం గ్రౌండింగ్ డే సందర్భంగా అధికారుల బృందం ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులకు పలు సూచనలు చేసింది. ఎంపీడీవో వి.శాంతామణి, తహసీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ సత్యనారాయణ, గృహనిర్మాణ సిబ్బంది పాల్గొన్నారు.



ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఆర్డీవో

చిట్టిబాబు కుటుంబానికి పరామర్శ

అమలాపురం టౌన్: ఆర్డీవో కార్యాలయంలో తహసీల్దార్‌గా పనిచేసే నక్కా చిట్టిబాబు ఇటీవల మృతిచెందగా, హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు బుధవారం ఆయన ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట ఆర్డీవో జి.గణేష్‌కుమార్, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసా ఎస్ దివాకర్, ఎంఆర్ఐ కేశవదాసు రాంబాబు ఉన్నారు.



పరామర్శిస్తున్న రాజప్ప

నేడు జోనల్ స్థాయి క్విజ్, సాంస్కృతిక పోటీలు

అమలాపురం టౌన్: పర్యాటక శాఖ నిర్వహించే జోనల్ స్థాయి క్విజ్, ఇతర సాంస్కృతిక పోటీలను గురువారం అమలాపురం ఎస్‌కేబీఆర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ వక్కలంక కృష్ణమోహన్ తెలిపారు. ఇప్పటికే కళాశాల స్థాయిలో జరిగిన పోటీల్లో విజేతలైన వారు డివిజన్‌స్థాయిలో జరిగే పోటీలకు హాజరుకావాలని విజ్ఞప్తిచేశారు. కోఆర్డినేటర్‌గా డాక్టర్ కె.దయాసాగర్‌బాబు వ్యవహరిస్తారు.

నేడు ఈవోపీఆర్‌డీలతో డీపీవో సమీక్ష

ఈదరపల్లిలోని డీఎల్‌పీవో కార్యాలయం వద్ద డివిజన్ స్థాయి ఈవోపీఆర్‌డీలతో వివిధ అభివృద్ధి పనులపై జిల్లా పంచాయతీ అధికారి కుమార్ సమీక్ష నిర్వహించనున్నట్టు డీఎల్‌పీవో యజ్ఞనారాయణ తెలిపారు. గురువారం మధ్యాహ్నం జరిగే సమావేశానికి ఈవోపీఆర్‌డీలంతా విధిగా హాజరుకావాలని కోరారు.

లోయర్ కౌశిక డ్రైన్ పనులు అడ్డగింత

అల్లవరం: రెవెన్యూ, డ్రైన్స్ అధికారులు జోక్యం చేసుకుని మొగళ్లమూరి, గోడిలంక సరిహద్దు ప్రాంతంలో లోయర్ కౌశిక డ్రైన్ ఆక్రమణలను తొలగించాలని రైతులు డిమాండ్ చేశారు. డ్రైన్ తవ్వకాలు జరగకుండా అడ్డుకున్నారు. కొబ్బరిచెట్లను ఎటువంటి నోటీసు ఇవ్వకుండా తొలగించారని, డ్రైన్ నీటి ప్రవాహానికి అడ్డంకిగా నిర్మించిన అక్రమ కట్టడాలు తొలగించాలని అధికారులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోలేదని రుద్రరాజు బాబుతోపాటు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఆక్రమణల తొలగింపులో రెవెన్యూ, డ్రైన్స్ అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారని బాబు ధ్వజమెత్తారు. పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని, చర్యలు లేవన్నారు. ఆక్రమణలు తొలగించకుంటే లోయర్ కౌశిక డ్రైన్ తవ్వకాలు జరగకుండా అడ్డుకుంటామన్నారు. రూ.1.20 కోట్ల వ్యయంతో 70శాతం మేర తవ్వకాలు జరిగిన లోయర్ కౌశిక డ్రైన్ మొగళ్లమూరి-గోడిలంక సరిహద్దు ప్రాంతంలో ఆక్రమణలు తొలగించకపోవడంతో పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల తీరును నిరసిస్తూ బుధవారం డ్రైన్ తవ్వకాల పనులను అడ్డగించారు.



పనులను అడ్డుకున్న రైతులు

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

అధికారులు బిజీబిజీ

అమలాపురంరూరల్: ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనుల సమీక్షలతో అన్ని స్థాయిల అధికారులు బిజీబిజీగా గడిపేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి పది గంటల వరకు టెలీ కాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్, ఉన్నతాధికారుల సమీక్షలతో పలువురు అధికారులు అందుబాటులో లేకుండా గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి అమలుచేస్తున్న ఎన్టీఆర్ గృహనిర్మాణపథకం, ఐఎస్‌ఎల్ నిర్మాణాలపై జిల్లా ఉన్నతాధికారులు ప్రధానంగా దృష్టి సారించారు. దీంతో రోజువారీ అభివృద్ధిపై రాష్ట్రస్థాయినుంచి జిల్లాస్థాయి వరకు వివిధ రకాల సమీక్షలు, కాన్ఫరెన్స్‌లతో మండలస్థాయి అధికారులు బిజీబిజీగా గడిపేస్తున్నారు. రాత్రి వేళల్లో భోజనం చేస్తూ మరీ టెలికాన్ఫరెన్స్‌లో అధికారులు పాల్గొంటున్నారంటే వారి పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

నేడు డివిజన్‌స్థాయిలో జిల్లాస్థాయి అధికారులకు సమీక్ష

అమలాపురం ఆర్డీవో కార్యాలయంలో గురువారం వివిధ అభివృద్ధిపనులపై జిల్లాస్థాయి నుంచి మండల స్థాయి అధికారుల వరకు కలెక్టర్ కార్తికేయమిశ్రా సమీక్ష నిర్వహిస్తారు. ప్రధానంగా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన అధికారులతో ఓ ప్రజాప్రతినిధి ఉదయం 8.30 గంటలకు కార్యాలయంలో సమీక్ష ప్రారంభిస్తారు. అనంతరం 9 గంటలకల్లా ఆర్డీవో కార్యాలయంలో జరిగే సమీక్షకు వీరంతా హాజరుకావల్సి ఉంది. ఉదయం విభాగంలో జేసీ ఎ.మల్లికార్జున, జేసీ-2 రాధాకృష్ణలు రెవెన్యూ, సివిల్ సప్లయిస్, సర్వే, ల్యాండ్ రికార్డ్స్, డ్వామా, డీఆర్‌డీఏ, ఎస్సీ, బీసీ మైనార్టీ కార్పొరేషన్ రుణాలు, గృహనిర్మాణం, మీకోసం ఇలా ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాలపై సమీక్షిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టర్ కార్తికేయమిశ్రా కన్వర్జెన్సీ సమావేశం నిర్వహిస్తారు. అమలాపురం మండలానికి మొన్నటివరకు ఆర్డీవో జి.గణేష్‌కుమార్ ప్రత్యేకాధికారిగా ఉండేవారు. ఇటీవల ఆయనను నియోజకవర్గ ప్రత్యేకాధికారిగా నియమించారు. ప్రస్తుతం పశుసంవర్ధకశాఖ సహాయసంచాలకుడు డాక్టర్ ఎ.విశ్వేశ్వరరావు ప్రత్యేకాధికారిగా ఉన్నారు. ఐఎస్‌ఎల్ నిర్మాణాలకు ఉద్యానశాఖ ఏడీఏను దత్తత అధికారిగా నియమించారు. ఇక గృహనిర్మాణాల బాధ్యతను ఆర్డీవో చూస్తున్నారు. ఉప్పలగుప్తం ప్రత్యేకాధికారిగా ఉద్యానశాఖ ఏడీఏ పనిచేస్తుండగా ఐఎస్‌ఎల్‌ను జిల్లా పంచాయతీ అధికారి, గృహనిర్మాణాలను మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ చూస్తున్నారు. గృహనిర్మాణాలు చూసే అధికారే అల్లవరం మండల ఐఎస్‌ఎల్ నిర్మాణాలకు దత్తత అధికారిగా నియమించారు.

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం

జోరుగా సారా అమ్మకాలు

జగ్గంపేట రూరల్: గ్రామాల్లో సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. గ్రామరహదారులపై బహిరంగంగానే అమ్మేస్తున్నారు. ప్రస్తుతం మద్యం దుకాణాలు ఊరు శివారున ఏర్పాటు చేయడం, బెల్టుషాపులు నియంత్రించడంతో మద్యంబాబులు ఇబ్బందిపడుతున్నారు. మందుకు అలవాటు పడిన వారు సారా కోసం ఎగబడుతున్నారు. జగ్గంపేట మండలంలోని గొల్లలగుంట, గుర్రప్పాలెం, కొత్తూరు, రాజపూడి, గోవిందపురం, మామిడాడ తదితర ప్రాంతాల్లో సారా విక్రయాలు జోరుగా ఉన్నాయి. గ్రామాల నుంచి మద్యం షాపులకు వచ్చేవారి సంఖ్య కూడా తగ్గింది. సారాకు బానిసలై ఆరోగ్యాలు పాడు చేసుకోవడమే కాకుండా డబ్బంతా తాగడానికి ఖర్చు చేస్తున్నారు. దీంతో కుటుంబాలు రోడ్డున పడు తున్నాయి

విధులకు గైర్హాజరైతే చర్యలు తప్పవు

ఏడీ రామకోటేశ్వరరావు

బిక్కవోలు: సిబ్బంది విధులకు సక్ర మంగా హాజరుకాకపోతే చర్యలు తప్పవని రాయవరం ఏరియా ఆసుపత్రి ఏడీ డాక్టర్ ఎం.రామకోటేశ్వరరావు హెచ్చరించారు. బుధవారం ఆయన బలభద్రపురం పశువుల ఆస్పత్రి సబ్‌సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు వెటర్నరీ అసిస్టెంట్ వై.ఆర్‌కే పరమహంస విధులకు సక్రమంగా హాజరు కావటం లేదని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై ఏడీ మాట్లాడుతూ విధులకు హాజరు కాని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఏడీ రైతులకు తెలిపారు. ఏడీ వెంట బిక్కవోలు పశువైద్యుడు డాక్టర్ జయభారత్ రెడ్డి తదితరులు ఉన్నారు.


బలబద్రపురం ఆస్పత్రిలో విచారణ జరుపుతున్న ఏడీ

నేడు జి దొంతమూరులో గణపతి హోమం, లక్షపత్రి పూజ

రంగంపేట: మండలంలోని జి దొంతమూరు గ్రామంలోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద గణపతి నవరాత్రుల సందర్భంగా గురువారం గణపతి హోమం, లక్షపత్రి పూజ నిర్వహిస్తున్నట్టు జటప్రోలు వెంకటేశ్వర్లు తెలిపారు.


స్థానిక సబ్‌స్టేషన్‌కు వేసిన పెన్సింగ్

సబ్ స్టేషన్‌కు వైర్ పెన్సింగ్

రంగంపేట: రంగంపేట విద్యుత్ సబ్‌స్టేషన్ భద్రత కోసం బార్బడ్ వైర్ పెన్సింగ్ వేశారు. ఇటీవల స్టేషన్‌కు ఆధునీకరణంలో భాగంగా స్టేషన్‌లో మెటల్ వేసి యార్డును తయారు చేశారు. పాడైపోయిన బ్రేకర్ల స్థానంలో కొత్తవి నిర్మించారు. వేసవి కాలంలో సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌పార్మర్ల ఎర్తలు వేడి ఎక్కకుండా వాటిని నీటి సరఫరా చేసే విధంగా పైపు లైన్లు ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌పార్మర్లను దింపుకోవటానికి, పంపుకోవటానికి ప్రత్యేకంగా దిమ్మ నిర్మించారు. సబ్‌స్టేషన్ ఆధు నీకరణలో భాగంగా పలు చర్యలు చేపట్టారు. ఇందుకోసం ప్రత్యేక నిధులు అందించారు. ఈ పనులు కూడా విద్యుత్ ఎస్ఈ కార్యాలయం నుంచి చేపట్టినట్టు సిబ్బంది తెలిపారు.

సొమ్ములు చెల్లించినా కానరాని వెలుగులు

ట్రెజరీ బ్యాన్‌తో బ్యాంక్‌కు చేరని వైనం

అనపర్తి : అనపర్తి పంచాయతీ వీధి దీపాలకు సంబంధించిన బిల్లులు చెల్లించక పోవడంతో వీధి దీపాలకు విద్యుత్‌శాఖ అధికారులు నెల రోజుల క్రితం కరెంట్ నిలుపుదల చేశారు. అయితే బకాయి పడిన సొమ్ములలో కొంత మొత్తాన్ని పంచాయతీ అధికారులు ట్రెజరీ ద్వారా చెల్లింపులు జరిపారు. అయితే ట్రెజరీలో బ్యాన్ ఉండటంతో ఆ సొమ్ములు బ్యాంకుకు చేరుకోవక పోవడంతో విద్యుత్‌ను పునరుద్ధరించలేదు. విద్యుత్ దీపాలు లేక అనపర్తివాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుక్కల బారిన పడి అనేక మంది ఆసుపత్రి పాలవుతున్నారు. దొంగతనాలు కూడా పెరిగాయని, రాత్రి సమయంలో ఇంటికి తాళాలు వేసి బయటకు వెళ్లాలంటే భయంగా ఉందని గ్రామస్థులు వాపోతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై అనపర్తి పంచాయతీ కార్యదర్శి జగ్జీవన్‌రావును వివరణ కోరగా విద్యుత్ కనెక్షన్లు తొలగించిన వారం రోజుల్లోనే రూ.6.40లక్షల చెక్కును ట్రెజరీకి అందజేశామని తెలిపారు. అయితే ట్రెజరీ బ్యాన్ ఉండటంతో సొమ్ములు బ్యాంక్‌కు చేరకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు.


విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో అందకారంలో అనపర్తి మెయిన్‌రోడ్


అంగన్‌వాడీ కేంద్రాలకు కూరగాయల పంపిణీ చేస్తున్న దృశ్యం

అంగన్ వాడీ కేంద్రాలకు కూరగాయల పంపిణీ

బిక్కవోలు: తొస్సిపూడి గ్రామంలోని చెత్త సంపద కేంద్రం వద్ద గ్రామ సర్పంచ్ ద్వారంపూడి సూరారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అంగన్‌వాడీ సెంటర్లలోని విద్యార్థులకు వండి పెట్టడానికి కాయగూరలు, ఆకుకూరలు పంపిణీ చేశారు. న్యూట్రి గార్డెన్‌లో తోటకూర , గోంగూర, పాలకూర, బీర బెండ, పొట్ల ఆనప, చిక్కుడు మొదలైన కూరలు పండిస్తున్నట్టు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ , గ్రామ కార్యదర్శి , వీఆర్వోలు పాల్గొన్నారు.

దానాలలో అన్నదానం మిన్న: ఎమ్మెల్యే


బిక్కవోలులో అన్నదానం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే.

బిక్కవోలు: అన్ని దానాలలో అన్న దానం మిన్న అని అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా స్థానిక లక్ష్మీగణపతి ఆలయంలో బుధవారం భక్తులకు ఆయన సతీమణి మహాలక్ష్మీతో కలిసి అన్నదానంను ప్రారంభించారు. ఉత్సవాలలో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ప్రతీ రోజూ అన్నదానం చేస్తున్న ఉత్సవ కమిటీని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చాగంటి సాయి బాబారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు పల్లివాసు, బిక్కవోలు పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు టి.సురేష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కొంకుదురులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న సభ్యులు

రెడ్డి వధూవరుల పరిచయ వేదికను విజయవంతం చేయండి

బిక్కవోలు: అర్తమూరులో సెప్టెంబర్ 3 వతేదీన నిర్వహించనున్న రెడ్డి వధూవరుల పరిచయ వేదికను విజయవంతం చేయాలని పెందుర్తి రెడ్డి అసోసియేషన్ అధ్యక్షుడు తాడి భీమారెడ్డి విజ్ఞప్తి చేశారు. కొంకుదురులో ఆయన రెడ్డి సామాజిక వర్గంతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం పరిచయ వేదికకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొవ్వూరి వేణుగోపాల రెడ్డి, అర్తమూరు రెడ్డి సంక్షేమ సంఘ అధ్యక్షులు కె వీరెడ్డి, సత్తి నాగిరెడ్డి, వెలగల సత్యనారాయణరెడ్డి, పడాల గంటారెడ్డి, సత్తి ఉమామహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు త్వరలో టెండర్ల ఖరారు

సామర్లకోట: సామర్లకోట-పెద్దాపురం రోడ్డు విస్తరణ పనులకు టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప బుధవారం ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. సుమారు ఎనిమిది కిలోమీటర్ల పొడవుగల ఈ రోడ్డులో విస్తరణలో భాగంగా అవరోధంగా ఉన్న చెట్లను కూల్చివేసే పనులను దాదాపు పూర్తి చేశారు. విద్యుత్ స్తంభాలు రోడ్డు విస్తరణకు అనుగుణంగా మార్పు చేసేందుకు సామర్లకోట, పెద్దాపురం మున్సిపాలిటీలు సమకూర్చున్న నిధులకు చెంది ఇప్పటికే ఉన్నతాధికారులతో ఒక నిర్ణయానికి వచ్చారు.



ఎర్రకాలువలో వృద్ధుడి మృతదేహం

అనపర్తి : అనపర్తిలోని ఎర్రకాలువలో చిన్నకార్ల స్టాండ్ సమీపంలో బుధవారం వృద్ధుడి మృతదేహం వెలుగు చూసింది. కాలువ ఒడ్డున ఉన్న వృద్ధుడు తెల్ల చొక్కా, తెల్ల పంచె ధరించి సుమారు 70 సంవత్సరాల వయస్సు కలిగి ఉన్నాడు. ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెంది ఉంటాడని స్థానికులు భావిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకునే సరికి మృతదేహం కాలువలో కొట్టుకుపోయింది. చీకటి పడటంతో ఉదయాన్నే మృతదేహాన్ని వెలికి తీయనున్నట్టు పోలీసులు తెలిపారు.

• సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ	లై
సత్యగౌరి	వివేకం

రైజింగ్ హ్యాండ్స్ పర్ హోప్ ఆధ్వర్యంలో చేయూత

అనపర్తి : కేన్సర్‌తో బాధపడుతున్న యువకునికి అనపర్తికి చెందిన రైజింగ్ హాండ్స్ పర్ హోప్ ఆధ్వ ర్యంలో చేయూత అందించారు. కేన్సర్‌తో బాధపడుతున్న కోరుమిల్లి ప్రశాంత్‌కు సంస్థ ప్రతినిధులు సూరంపాలెం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల సహకారంతో రూ.29వేలు సేకరించారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల చేతుల మీదుగా సొమ్మును కళాశాల ప్రిన్సిపాల్ రమేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిరెడ్డి, రాజేష్, శ్రీకాంత్, లాహ్య, సౌందర్య, మోహన్, కిరణ్, సూర్య, శ్రీను, పావని, చాందిని తదితరులు పాల్గొన్నారు.


విరాళాన్ని ప్రిన్సిపాల్‌కు అందజేస్తున్న విద్యార్థులు

గెలుపోటములపై అభ్యర్థుల అంచనాలు

నాగమల్లితోట జంక్షన్: కార్పొరేషన్ ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు గెలుపోటములపై అభ్యర్థులు అంచనాల్లో మునిగి తేలుతున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓట్లు ఎన్ని, పోలైన ఓట్లు ఎన్ని అంటూ లెక్కలు మొదలు పెట్టారు. పోలైన ఓట్లతో పోలింగ్ కేంద్రంలో ఉన్న బూత్‌ల వారీగా ఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు రావచ్చు అంటూ సామాజికవర్గాల ఓట్లు సైతం ఎలా వేసుకుంటారనే చర్చలో అభ్యర్థులంతా గెలుపోటములపై తర్జనభర్జన పడుతున్నారు. గెలుపు ఖాయం అనుకున్న అభ్యర్థులంతా ధీమాగా ఉంటే అనుమానంగా ఉన్న అభ్యర్థులు టెన్షన్‌లో ఉన్నారు.



గ్రాండ్ పేరెంట్స్‌ను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ శిరీష

రవీంద్రభారతి స్కూలులో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే

భానుగుడి: వెంకట్‌నగర్‌లోని రవీంద్రభారతి స్కూలులో గ్రాండ్ పేరెంట్స్ డే ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడమే విద్యా సంస్థ ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. విద్యార్థులకు సరికొత్త విధానాలతో పాత విలువలను తెలియజేస్తున్నామన్నారు. తల్లిదండ్రులు దైవసమానులని, వారికి జన్మనిచ్చిన వారు ఇంకా గొప్పవారన్నారు. గ్రాండ్ పేరెంట్స్‌ను వృద్ధాశ్రమాలకు పంపకుండా వారు ఆశించే స్వచ్ఛమైన ప్రేమ అందించాలని కోరారు. పలువురు విద్యార్థినీ, విద్యార్థులు తమ గ్రాండ్ పేరెంట్స్ కోసం వినూత్న ప్రదర్శనలు చేసి పలువురిని మెప్పించి అసలు కన్నా వడ్డీ ముద్దు అని నిరూపించారు. గ్రాండ్ పేరెంట్స్‌కి వివిధ ఆటల పోటీలు నిర్వహించి తమ మనవలు, మనవరాళ్ళు మురిసిపోయేలా బహుమతులు అందజేయడమే కాకుండా వారి విలువైన సలహాలను కూడా పిల్లందరికీ చెప్పించారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ ఊర్వశి, ఈస్ట్, వెస్ట్ జోనల్ ఇన్‌చార్జి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





మంత్రి అఖిలప్రియ, ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డిలతో కరచాలనం చేస్తున్న సీబీసీఎన్‌సీ చైర్మన్ డాక్టర్ ముత్తాబత్తుల రత్నకుమార్

మంత్రి అఖిలప్రియతో పలువురి భేటీ

కాకినాడ (ఆంధ్రజ్యోతి): మైనారిటీలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉందని, అందుకే నంద్యాలలో ముస్లింలు, క్రైస్తవులు బ్రహ్మానందరెడ్డికి పట్టంకట్టారని సీబీసీఎన్‌సీ చైర్మన్ డాక్టర్ ముత్తాబత్తుల రత్నకుమార్ పేర్కొన్నారు. విజయవాడలో ఉన్న మంత్రి అఖిలప్రియ, ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డిలను బుధవారం ఆయన కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎయిడెడ్ విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సకాలంలో పరిష్కారమయ్యేట్టు చొరవ చూపాలని మంత్రి, ఎమ్మెల్యేలను ఆయన కోరారు.

టీ పొడి కంపెనీలో అధికారుల తనిఖీలు



నాగమల్లితోట జంక్షన్: స్థానిక మెజిస్ట్రేట్ వీధిలోని బొంబాయి టీ పొడి కంపెనీలో ఆహార భద్రతా నియంత్రణ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ కంపెనీలో రెడ్‌రోజ్ లేబుల్‌తో టీ పొడి ప్యాక్, లూజు టీ పొడి అమ్మకాలు చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. సొంత కంపెనీ అమ్మకాలుగా గుర్తించినట్టు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా సహాయ ఆహార భద్రతా నియంత్రణాధికారి వి.నాగేశ్వరావు విలేకరులతో మాట్లాడుతూ తమ శాఖ కమిషనర్ సుజతాఖర్మా ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వారం పాటు కాఫీ, టీ పొడుల కంపెనీలు, దుకాణాలపై దాడులు కొనసాగిస్తామన్నారు. బొంబాయి టీ కంపెనీలో నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు జరుగుతున్నట్టు గుర్తించామన్నారు. అలాగే కాఫీ, టీ పొడిలలో ఏమైనా కల్తీ చేస్తున్నారా అనే అంశంపై శాంపిల్స్ తీసి హైదరాబాద్ ల్యాబ్‌కు పంపిస్తున్నామన్నారు. రిపోర్టులు వచ్చిన తర్వాత కల్తీ చేసినట్టు నిర్ధారణ అయితే తగిన చర్యలు చేపడతామన్నారు. తనిఖీల్లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పాండురంగారావు, సిబ్బంది పాల్గొన్నారు.

నాలుగు నెలల్లో సామాజిక భవనం నిర్మించాలి



ఇంద్రపాలెంలో సామాజిక భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

ఇంద్రపాలెం (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంలో శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సామాజిక భవనానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.50 లక్షలు మంజూరు చేశారని ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి తెలిపారు. కాకినాడ ఎంపీ తోట నరసింహం ఎంపీ నిధుల నుంచి రూ.15 లక్షలు మంజూరు చేశారన్నారు. ఇప్పటికే రూ.1.50 కోట్లతో సామాజిక భవనం నిర్మాణం చేపట్టామని, అవి సరిపోకపోవడంతో నిధుల విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్ళగా నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేశారన్నారు. దీనికి సంబంధించి ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే బుధవారం సమీక్షించారు. మరో నాలుగు నెలల్లో నిర్మాణాన్ని పూర్తిచేసి సమీపంలోని ఆరు గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నామన్నారు. ఇప్పటివరకు చేపట్టిన భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మట్టా ప్రకాష్‌గౌడ్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

కొవ్వాడ (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ-రేపూరు మార్గంలో రూ.50 లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని కాంట్రాక్టరుకు సూచించారు. నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని, గ్రామాల్లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మట్టా ప్రకాష్‌గౌడ్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పంచాయతీ కార్మికుడు మృతి



కాకినాడ క్రైం:
విద్యుత్ స్తంభం ఎక్కి పనిచేస్తున్న ఓ పంచాయతీ కాంట్రాక్టు కార్మికుడు ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... కాకినాడ రూరల్ మండలం వాకలపూడికి చెందిన కొవ్వూరి సుబ్రహ్మణ్యం (40) పంచాయతీలో కాంట్రాక్టు ఎలక్ట్రీషియన్‌గా ఏడుళ్లుగా పని చేస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా బుధవారం స్తంభం ఎక్కి విద్యుత్ అంతరాయాన్ని సరిచేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ విద్యుతాఘతానికి గురై కిందపడి తీవ్ర గాయాలపాలయ్యాడు. దీనిని గమనించిన స్థానికులు అతడిని 108 అంబులెన్స్‌లో జీజీహెచ్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. స్థానికులు, బంధువులు జీజీహెచ్‌కు చేరుకుని సుబ్రహ్మణ్యం మృతికి విద్యుత్ అధికారులే బాధ్యత వహించి అతడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఆందోళన చేపట్టారు. సర్పవరం పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. సుబ్రహ్మణ్యానికి భార్య అనంతలక్ష్మి, 10 నెలల వయసు కల కుమారుడు శశాంత్ ఉన్నారు.

గెలుపుపై ఎవరి లెక్కలు వారివే

భానుగుడి: కార్పొరేషన్ ఎన్నికల్లో విజయంపై ఎవరి లెక్కలు వారు వేసుకుంటున్నారు. తమకు అనుకూలంగా ఉన్న అంశాలు ఏమిటి, ప్రతికూలంగా ఉన్న అంశాలు ఏమిటి.. ఏవి కలిసొస్తాయి, ఏవి నష్టం చూకూరుస్తాయి... మొత్తానికి తమకు విజయం దక్కుతుందా అనే వాటిపై అభ్యర్థులు, కార్యకర్తలు లెక్కలు వేసుకుంటున్నారు. మంగళవారం జరిగిన పోలింగ్ సరళి ఎంతవరకు విజయానికి సహకరిస్తుందని అని కూడా చర్చించుకుంటున్నారు. ఉదాహరణకు 4,5,6,7,8,9 డివిజన్లనే తీసుకుందాం. 4వ డివిజన్‌లో బీజేపీ, వైసీపీ మధ్య ప్రధాన పోటీ. నగరంలో అతి తక్కువ పోలింగ్ ఇక్కడ జరిగింది. దాంతో విజయం ఎవరివైపు ఉంటుందనేది ఆయా పార్టీల కార్యకర్తలు, అభిమానుల మధ్య చర్చనీయాంశం అయింది. ఈ డివిజన్‌లో క్లాస్ ఓటింగ్ ఎక్కువ అని ప్రచారంలో ఉంది. మాస్ ఓటింగ్ కూడా ఉంది. అయితే ఓ వర్గాలు ఎక్కువగా ఓటింగ్ చేసారనేది చర్చ. క్లాస్ ఓటింగ్ ఎక్కువగా జరిగితే తమకు లాభిస్తుందని ఒక పార్టీ, మాస్ ఓటింగ్ ఎక్కువగాజరిగే తమకు అనుకూలంగా వస్తుందని మరొక పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అంచనా వేస్తున్నారు. మాకు క్లాస్‌లోను, మాస్‌లోను ఓటింగ్ శాతం ఉంది. అందుకే తమకు అనుకూలమైన తీర్పుగా ఓటర్లు ఇచ్చి ఉంటారని రెండు పార్టీల నాయకులు ఎవరికి వారు అంచనాలకు వస్తున్నారు.

5వ డివిజన్‌లో కూడా బీజేపీ, వైసీపీ మధ్య ప్రధాన పోటీ. ఈ డివిజన్ పరిధిలోకి పేర్రాజుపేట, ఆనంద థియేటర్ వెనుక వీధి, ఎస్పీ ఆఫీసు ఎదురు వీధి, ఆర్ఎంసీ మెన్స్ హాస్టల్ ఎదురుగా గల ఏరియా, పద్మప్రియ, శ్రీప్రియ థియేటర్ల ప్రాంతం వస్తాయి. బీజేపీ అభ్యర్థి ఆర్ఎంసీ మెన్స్ హాస్టల్ సమీప ఏరియాకు సంబంధించిన వారు. వైసీపీ అభ్యర్థిది పేర్రాజుపేట. ఏ ప్రాంతం నుంచి ఎక్కువ ఓటింగ్ జరిగితే అది ఆ అభ్యర్థికి లాభం చేకూరుస్తుందని అంచనా వేస్తున్నారు.

6వ డివిజన్ ఎస్టీ రిజర్వేషన్. టీడీపీ అభ్యర్థి నూకాలమ్మ మాన్యంకు చెందిన వారైతే వైసీపీ అభ్యర్థి చిన్న మార్కెట్ భరతమాత గుడి సెంటర్ సమీపంలో ఉన్న వారు. వీరు కూడా తమకు ఏ ఏరియా నుంచి ఎంత ఓటింగ్ అనుకూలంగా పోల్ అయిందనే విషయంపైనే విజయవకాశాలు ఉంటాయని అంచనా వేస్తున్నారు.

7వ డివిజన్‌లో టీడీపీ, వైసీపీ, బీఎస్పీ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఈ ముగ్గురూ కూడా రేచర్లపేటకు చెందిన వారు. పేటలో ఎక్కువ ఓటింగ్ జరిగి ఇతర ప్రాంతాల నుంచి కూడా తమకు పోల్ అయితే అది విజయానికి చేరుస్తుందని అంచనా వేసుకుంటున్నారు.

8వ డివిజన్‌లో టీడీపీ, వైసీపీ, ఇండిపెండెంట్ అభ్యర్థి పోటీలో ఉన్నారు. టీడీపీ అభ్యర్థి అక్షర స్కూల్ ప్రాంతానికి చెందినవారు. వైసీపీ అభ్యర్థి డైరీఫారం సెంటర్ సమీపంలో ఉంటారు. ఇండిపెండెంట్ అభ్యర్థి సాంబమూర్తినగర్‌కు చెందిన వారు. ఈ డివిజన్‌కు సంబంధించి రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అందులో సాంబమూర్తినగర్ తుఫాన్ బిల్డింగ్ పోలింగ్ కేంద్రం ఒకటి. ఇక్కడ 2,600 ఓట్లకు సుమారు 1600 ఓట్లు పోలయ్యాయి. ఇందులో ఏ పార్టీకి ఎన్ని ఓట్లు వస్తాయో. 2వ పోలింగ్ కేంద్రాన్ని కొత్త కాకినాడ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో ఎన్ని ఓట్లు పోలవ్వుతాయో అంశంపైనే విజయం ఆధారపడి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

9వ డివిజన్‌లో బీజేపీ, వైసీపీ అభ్యర్థుల మధ్య ప్రధాన పోటీ ఉంది. ఇండిపెండెంట్ అభ్యర్థి చివరి దశలో పోటీ నుంచి తప్పుకుని బీజేపీకి మద్దతుగా ప్రచారం చేశారు. ఇండిపెండెంట్ తప్పుకోవడంతో తమకే లాభిస్తుందని ఇరు పార్టీల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అంచనా వేసుకుంటున్నారు. శుక్రవారం ఈవీఎంలను తెరిచేవరకు అంతా సస్పెన్స్. ఆ రోజు మధ్యాహ్నం ఫలితాలు వెలువడే వరకు ఎవరి ఊహాగానాలు వారివి.



వర్షాల కురుస్తుండడంతో దోమల ప్రభావం పెరిగింది. ఈ దోమల వల్ల ప్రజలు వివిధ వ్యాధుల బారిన పడుతున్నారు. జిల్లాలో డెంగీ వ్యాధి తీవ్రతరం అయినట్టు వైద్య ఆరోగ్య శాఖ గుర్తించింది. డెంగీ, చికున్ గున్యా, స్వైన్‌ఫ్లూ వంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించింది. సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై తగు మార్గదర్శకాలను జారీ చేసింది. గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, అవసరమైన మందులను కూడా సిద్ధంగా ఉంచాలని ఆదేశించింది. ఈ క్రమంలో జిల్లావాసులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ మహమ్మారి బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. ఉదయం మాత్రమే సంచరించే డెంగీ కారక దోమలు పెరగకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. నీటి నిల్వ లేకుండా చెత్తకు తావివ్వకుండా జాగ్రత్తపడాలి.



దోమకు చెలగాటం.. మనిషికి డెంగీ సంకటం

జిల్లాలో పరిస్థితి ఇదీ..

ప్రతి వర్షాకాలంలో జిల్లాలో ఈ వ్యాధి విజృంభిస్తోంది. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం, మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెంది ఈ వ్యాధికి కారణమవుతుంది. జిల్లాలో ప్రతి సంవత్సరం వందల మంది ఈ వ్యాధిబారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో, జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాల్ల డెంగీ ప్రబలిన దాఖలాలున్నాయి.

టైగర్ దోమ ప్రత్యేకతలు

ఎడిస్ ఈజిప్టై దోమ కొన్ని ప్రత్యేక లక్షణాలు కలిగి ఉంటుంది. పులికి ఉన్నట్టుగా ఒంటిమీద చారలుంటాయి. ఇది మురుగు నీటికంటే మంచి నీటి నిల్వలలోనే జీవించి గుడ్లు పెట్టడానికి ఇష్టపడుతుం ది. పెద్దగా ఎగరలేదు. రోజంతా ఎగిరినా వంద గజాలకు మించి ప్రయాణం చేయలేదు. పగలు కుట్టి రాత్రి నిద్రపోతుంది. అందులోనూ సాయంత్రం ఐదుగంటల నుంచి ఆరుగంటల లోపు మాత్రమే ఎక్కువగా కుడుతుంది. ఇంటిచుట్టు పక్కల నిల్వ నీరుంటే దానిలో కిరోసిన్, ఆయిల్ చల్లడం ద్వారా దోమలార్వాలను మట్టుపెట్టవచ్చు. తద్వారా వాటి నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

డెంగ్యూ జ్వరం అంటే ఏమిటి..?

మెదడువాపు వ్యాధికి కారణమైన 'ఆర్బోవైరస్' జాతి టైగర్ రకానికి చెందిన 'ఎడిస్ ఈజిప్టై' అనే దోమ వాహకంగా వచ్చే జ్వరాన్ని డెంగ్యూజ్వరం అంటారు. ఈ వ్యాధికి ఏడిస్ జ్వరం, బోగట్ జ్వరం, బ్రేక్‌బోన్ జ్వరం, డాండీ జ్వరం, సోలార్ జ్వరం, స్టిఫ్‌నెక్ జ్వరం అనే పేర్లున్నాయి. ఈ జ్వరాన్ని కలిగించే దోమ పగలు మాత్రమే కుడుతుంది. అయిదే పగలు కుట్టే దోమలన్నీ ఏడిస్ దోములు కాదు. ప్రపంచ వ్యాప్తంగా ఏటా 5-10 కోట్ల మంది డెంగ్యూ భారినపడుతున్నారు. ప్రపంచంలో నూటికి 40 మంది డెంగీ జ్వరం రాగల పరిస్థితుల్లో జీవిస్తున్నారు. ఆగస్టు, నవంబర్ మధ్యలో ఎక్కువ సంఖ్యలో రోగులు నమోదవుతున్నారు.

నాలుగు దశలు

ఈ వ్యాధి లక్షణాలను నాలుగు దశలుగా విభజించారు. అందులో మొదటి దశ హఠాత్తుగా తీవ్రమైన జ్వరం, తలనొప్పి, నుదుటి మధ్యలో నొప్పి కనుగుడ్ల వెనుక నొప్పి, కొద్దిగా గొంతునొప్పి, కీళ్ల, కండరాల్లో తీవ్రమైన నొప్పి, చర్మం పై పొక్కులు రావడం, ఆకలి మందగించడం, రుచి తెలియకపోవటం, మలబద్దకం, వాంతులు, వికారం, నీరసం ఉంటాయి.

● రెండో దశలో మొదటి దశలోని లక్షణాలతో పాటు చిగుళ్ల నుంచి రక్తం, నోటి దగ్గర నుంచి మలద్వారం దాకా రక్తం కారటం, తెల్ల రక్తకణాలలో ప్లేట్‌లెట్స్ తగ్గిపోవడం వంటి మొదలైన ప్రమాదకరమైన లక్షణాలుంటాయి. జ్వరం మొదట్లో రెండు మూడు రోజులు వచ్చి తగ్గి, రెండు రోజుల తర్వాత మరలా తీవ్రంగా రావచ్చు.

కొద్దిపాటి జాగ్రత్తలతో జ్వరాలకు దూరం

పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణే ప్రధాన ఆయుధం

ఈ రెండు దశలు అందరిలో ఇలా స్పష్టంగా తెలియకపోవచ్చు. జ్వరం తగ్గిపోతున్న దశలో ముఖంమీదకాని, కాళ్ల మీద కాని, చాతిమీద కాని ఎర్రని దద్దులు రక్తం కదములు కట్టినట్లు వస్తాయి. సకాలంలో గుర్తించలేకపోతే పొట్టలోనూ, మెదడులోనూ, శరీరంలోనూ రక్తస్రావం అయి ప్రాణాప్రాయం కావచ్చు. నూటికి ఒక్కరికి ఈ వ్యాధి రెండు మూడు దశల్లోకి వెళ్లవచ్చు.

● మూడో దశలో పై రెండు దశల లక్షణాలతోపాటు రక్తప్రసరణ వ్యవస్థ దెబ్బతిని మతిస్థిమితం తప్పటం, కలవరింతలు, అపస్మారకం మొదలైన లక్షణాలు ఉంటాయి. ఈ లక్షణాల సముదాయాన్ని డెంగ్యూ షాక్ సిండ్రోమ్ అంటారు. దీపి వలప నోగిలో నరకతనోటే తగ్గిపోవటం. స్పృహ తప్పటం, ఒళ్లు చల్లబడటం, నాటి అంద కపోవటం ప్రమాదం పూర్తిస్థాయికి చేరుతుంది.

● నాలుగో దశలో రక్తస్రావంతో షాక్‌లోకి పోవచ్చు. ప్రాణాప్రాయం జరగవచ్చు. జ్వరం వచ్చిన వారిలో 200 మందిలో ఐదుగురు చనిపోయే ప్రమాదం ఉంది.

వ్యాధి నిర్ధారణ

మలేరియా అయితే చలి, వణుకు ఉంటాయి. జ్వరం తీవ్రంగా వచ్చి అంత వేగంగా తగ్గుతుంది. జ్వరం లేనపుడు రోగి మామూలుగా ఉంటాడు. టైఫాయిడ్ అయితే జ్వరం రోజురోజుకి కొద్దికొద్దిగా పెరుగుతుంది డెంగ్యూలో జ్వరం, ఒళ్లు నొప్పులు తీవ్రంగా ఉంటాయి.

వైద్య పరీక్షలు

● రక్త పరీక్షలు డెంగీని నిర్ధారించగలవు. సాధారణంగా ఆరోగ్యవంతులకు ప్లేట్‌లెట్ కణాలు 1.50లక్షల నుంచి నాలుగు లక్షల మధ్య ఉండాలి. వీటి సంఖ్య లక్షల్లో పడిపోతే డెంగీ అని అనుమానించాలి.

● సంపూర్ణ రక్తపరీక్ష ప్రతీరోజూ చేయించాలి. తెల్ల రక్తకణాల సంఖ్య ప్లేట్‌లెట్ కణాల సంఖ్య చూసుకొంటూ ఉండాలి.

●డబ్ల్యూబీసీ(తెల్ల రక్త) కణాల సంఖ్య తగ్గితే రోగజీవులను ఎదుర్కొనే యంత్రాంగం దెబ్బతింటుంది. సీరం తీసుకొని చేసే కిట్ పద్ధతి వచ్చింది.

డెంగీ నివారణ..

● ప్రస్తుత పరిస్థితుల్లో దోమ కాటు నివారణ చర్యలే సరయిన పరిష్కారం. దోమల నివారణ, దోమల నివారణ చర్యలన్నీ చేపట్టాలి.

● ఇంత వరకు డెంగీకి వ్యాక్సిన్ లేదు.

● ఎయిర్ కూలర్లు, పూలకుండీలలో నీళ్లు వారానికొక సారి పారపోయాలి.

● బయట పెట్టిన, పగిలిపోయిన తొట్లు, రోళ్లు, టైర్లు, తపేలాలు, టెంకాయ చిప్పలు, డబ్బాలలో నీళ్ల నిల్వ ఉండకుండా చూడాలి.

● నీటి తొట్ల మీద, ఓవర్ హెడ్ ట్యాంకుల మీద, మంచినీళ్ల బిందెల మీద, గ్లాసుల మీద నీళ్లలో దోమలు గుడ్లు పెట్టకుండా మూతలు పెట్టుకోవాలి.

● నిల్వ నీళ్లు ఇంట్లో ఉన్నా, వీధుల్లో ఉన్నా వారానికో సారి వెళ్లబెట్టాలి.

● మురికి నీరు ఉండే చోట్ల ట్రాక్టర్ల నుంచి తీసివేసిన మడ్డి ఆయిల్‌కు ఇసుక కలిపి చల్లాలి.

● మంచినీళ్ల నిల్వ ఉండే చోట్లలో గంబూజియా చేపలను వదలాది. ఈ చేపలు దోమల గుడ్లు, లార్వా ప్యూపాలను తినేస్తాయి.

● వీధుల్లో మెషీన్‌తో ఫ్యూమిగేషన్ చేసినప్పుడు కిటికీలు, తలుపులూ తెరచి ఉంటే ఆ మందు ఇళ్లలోనికి వచ్చి దోమలను తరిమేస్తాయి.

●ఆల్ అవుట్, మస్కిటో కాయిల్స్, ఒడోమాస్ పూత మందు లాంటివి వాడటం సురక్షితం అని నిర్ధారణ ఇంత వరకు లేదు. వాటికి బదులుగా నిప్పుల్లో వేపాకు వేసి పొగపెట్టినా ఇంట్లోంచి దోమలు పారిపోతాయి.

● కిటికీలకు ప్లాస్టిక్ దోమతెరలు బిగించుకోవాలి.

● డెంగీకి నిర్దిష్ట వైద్యం లేదు. నివారణే అతి ముఖ్యం. అందులోనూ దోమలు కుట్టకుండానూ, చుట్టు పక్కల పెరగకుండానూ చూసుకోవటం చాలా అవసరం.

● దోమ తెరలు వాడటం మంచిది. దోమ తెరకొనలేని వారు రెండు పాత చీరలను ఒకదాని మీద ఒకటి వేసి కుట్టి దోమ తెరగా మార్చుకోవచ్చు.


● దోమల నియంత్రణ వలన డెంగీనే కాక, మలేరియా, మెదడువాపు, చికెన్ గున్యా, బోదకాలు వ్యాధులను కూడా నివారించవచ్చు.

తీవ్రత ప్రకారం రకాలు

1. అన్ డిఫరెన్షియేటెడ్ ఫీవర్ - ఇతర సాధారణ జ్వరాల్లాగే ఉంటుంది.
2. డెంగ్యూ హెమరెజిక్ ఫీవర్- అంతర్గత అవయవాల్లో రక్త స్రావం అవుతుంది.
3. డెంగ్యూ హెమరెజిక్ షాక్ - అవయవాల్లో అంతర్గత రక్త స్రావంతో పాటు, బీపీ పడిపోయి షాక్‌లోకి వెళ్లడం.

పగటి పూట జాగ్రత్త

ఏ వ్యాధి విషయంలో అయినా చికిత్స కంటే నివారణ ఎంతో మేలు, డెంగ్యూకు కారణమయ్యే టైగర్‌దోమ రాత్రి పూట కాకుండా పట్టపగలే స్వైర విహారం చేస్తుంది. నిల్వ నీటిలో సంతానోత్పత్తి చేసుకుంటుంది. ఈ ప్రక్రియకు పది రోజుల వ్యవధి పడుతుంది. కాబట్టి ఇల్లు, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా ఒకరోజు నీటిని పూర్తిగా ఖాళీ చేసి డ్రై డేగా పాటించాలి. ఇంట్లోని మూలల్లో, చీకటి ప్రదేశంలో, చల్లని ప్రదేశంలో ఎడిస్ ఎజిప్టై విశ్రాంతి తీసుకుంటుంది. కాబట్టి ఇల్లంతా వెలుతురు, పూర్వరశ్మి పర్చుకునేలా చూసుకోవాలి. అదే సమయంలో బయటి నుంచి దోమలు రాకుండా కిటికీలకు మెష్ అమర్చుకోవాలి.



రక్త ఫలకికల(ప్లేట్‌లెట్స్) ప్రాముఖ్యం

ఒక ఘనపు మిల్లీలీటరు రక్తంలో సుమారు లక్షా ఇరవై ఎనిమిది వేల నుంచి నాలుగున్నర లక్షల వరకు రక్త ఫలకికలు (ప్లేట్‌లెట్లు) ఉంటాయి. ఇవి రక్తం గడ్డకట్టడానికి చాలా అవసరం. కనీసం పది వేల రక్తఫలకికలు శరారానికి అవరం. అంతకంటే ఈ సంఖ్య తగ్గితే రక్తం గడ్డకట్టే స్వభావం తగ్గిపోయి శరీరంలో ఏ భాగం నుంచనా రక్త_స్రావమయ్యే స్వభావం పెరగుతుంది.



ఈ రక్త ఫలకికలు ఎముక మజ్జ నుంచి తయారవుతాయి. వీటి జీవితకాలం నాలుగు నుంచి ఐదు రోజులు మాత్రమే. అందుకనే వీటి సంఖ్య ప్రతి ఆరు గంటలకు మారిపోతుంది. తగ్గడం కానీ, పెరగడం కానీ ప్రతీ ఆరు గంటలకు అంచనా వేయొచ్చు. ప్లేట్‌లెట్లు నిల్వ ఉంచిన రక్తంలో ఉండ వు. చనిపోతాయి. అందుకనే రక్తదానం జరిగిన వెంటనే మిగిలిన రక్తకణాల నుంచి వేరుచేసి రోగికి ఎక్కిస్తారు. ఆలస్యం జరిగిన కొద్దీ సంచిలోని ప్లేట్‌లెట్స్ చనిపోతాయి. 450 మిల్లీలీటర్ల సంచి నుంచి 50 మిల్లీలీటర్ల పరిమాణం గల ప్లేట్‌లెట్స్‌ను విడదీస్తారు.

నేడు ఐడియల్ కళాశాలలో పర్యాటక దినోత్సవ వేడుకలు

కార్పొరేషన్: సామర్లకోట రోడ్డులో గల ఐడియల్ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డి.బలరామరాజు తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని కళాశాలల విద్యార్థులకు నన్నయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రాష్ట్ర పర్యాటక అథారిటీ పోస్టర్ పెయింటింగ్, పేపర్ ప్రజంటేషన్, టూరిజం ఫొటోగ్రఫీ, క్విజ్ అంశాలలో పోటీలు నిర్వహిస్తామన్నారు. గెలుపొందిన ఐదు టీమ్‌లను ఎంపిక చేసి నన్నయ విశ్వవిద్యాలయంలో జరిగే పోటీలకు పంపిస్తామని ప్రిన్సిపాల్ చెప్పారు.

2న గురుపూజోత్సవం

కార్పొరేషన్: భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మదర్‌థెరిసా వలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబరు 2వ తేదీ ఉదయం 9 గం టలకు గాంధీభవన్‌లో గురుపూజా మహోత్సవం నిర్వహించనున్నట్టు ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ జి.రాజు తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తమ ఉపాధ్యాయులకు, వివిధ రంగాల్లో నిష్ణాతులైన గురువులకు అవార్డులు ప్రదానం చేస్తారన్నారు.

పోలింగ్ ఏజెంట్ల పాస్‌ల జారీపై అందని సమాచారం

కార్పొరేషన్: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ఓట్లు లెక్కింపు పరిశీలనకు అనుమతించే అభ్యర్థుల తరపున పోలింగ్ ఏజెంట్ల పాస్‌ల జారీపై అధికారులు ఎటువంటి సమాచారం అందించట్లేదని కాంగ్రెస్ నాయకులు మచ్చా అప్పాజీ, ఆకుల వెంకటరమణ, అల్లాడి ప్రసాద్ ఆరోపించారు. అభ్యర్థితో పాటు ఒక ఏజెంట్‌ను అనుమతిస్తారా, డివిజన్ పరిధిలోని బూత్‌ల సంఖ్యను పరిగణనలోకి తీసు కుంటారా, ఇందుకు ఏయే ఫారాలు పూర్తి చేయాలి వంటి విషయాలపై సమాచారం ఇవ్వట్లేదన్నారు.

జీఎస్టీపై అవగాహన పెంచుకోవాలి

చార్టెడ్ అక్కౌంటెంట్ ఫల్గుణకుమార్



కార్పొరేషన్: కేంద్ర ప్రభత్వం కొత్తగా ప్రవేశపెట్టిన గూడ్స్ సర్వీస్ ట్యాక్స్‌పై అవగాహనతో వ్యాపారస్తులు లావాదేవీలు నిర్వహించి సమస్యలను అధిగమించవచ్చని ప్రముఖ చార్టెడ్ అక్కౌంటెంట్ ఇ.ఫల్గుణకుమార్ పేర్కొన్నారు. క్రెడయ్ కాకినాడ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సిటీ ఇన్ హోటల్ కాన్ఫరెన్స్ హాలులో హాలులో జరిగిన జీఎస్టీ అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. స్థిరాస్తి లావాదేవీల్లో జీఎస్టీ చట్టం అనేక రకాలుగా పన్ను మదింపు సూచించిందన్నారు. సరైన అవగాహనతో ప్రతి చిన్న లావాదేవీని ఈ పన్ను పరిధిలోకి తెచ్చినప్పుడే అటు వ్యాపారస్తులు, ఇటు వినియోగదారులకు పన్ను భారం తగ్గుతుందన్నారు. ఏ ఆస్తి విక్రయమైనా ఆదాయపు పన్ను పరిధిలోకి వస్తుందంటే పన్ను భారాన్ని మినహాయించుకోవడానికి ఈ చట్టం కొన్ని మినహాయింపులు ఇచ్చిందన్నారు. ప్రతిఫలంతో నివాసయోగ్య గృహ నిర్మాణం, విక్రయానికి ముందే కుటుంబసభ్యులకు భాగ పరిష్కారంగా, బహుమతిగా ఇవ్వడం, ఆస్తి అభివృద్ధికి వెచ్చించడం వంటి విషయాల్లో పన్ను మినహాయింపు కలిగించిందన్నారు. నివాస అపార్టుమెంట్లు, వ్యాపార సముదాయాలు నిర్మించి విక్రయించేవారు 10 రకాల పన్ను విషయాలను పరిశీలించి అమలు చేయాల్సి ఉందన్నారు. జీఎస్టీ విధానం వల్ల ఇంజనీర్లు, బిల్డర్లు, వ్యాపారవేత్తలు, చట్టానికి లోబడి విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కొత్త పన్నును వినియోగదారులే భరించాల్సిన విషయంతో పాటు ప్రభుత్వ సేవలకు కూడా జీఎస్టీ వర్తింపజేసిన విషయాన్ని వివరించారు. కొత్త పనుల అమలుకు కేంద్రం కొంత సమయాన్ని కల్పించినప్పటికీ త్వరలోనే వాటిని కూడా అమల్లోకి తీసుకొస్తామన్నారు. చట్టం తెలుసుకోకుండా లావాదేవీలు సాగించడం సాధ్యం కాదని, పూర్తి అవగాహన కల్పించుకోవాలన్నారు.

సదస్సులో క్రెడాయ్ కాకినాడ శాఖ అధ్యక్షుడు చంద్రశేఖర్, రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు గారపాటి రాయుడు, కార్యదర్శి ఎ.కృష్ణమోహన్, కోశాధికారి పురం రాంబాబు, ఉపాధ్యక్షుడు వీఎస్ ప్రసన్న, సంయుక్త కార్యదర్శి విజయకృష్ణ, సలహా కమిటీ సభ్యులు గ్రంధి సుబ్బారావు, ఎస్ఎస్ఎ బలరాం, గుడా డైరెక్టర్ గట్టి సత్యనారాయణ, రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షుడు ఉదయభాను పాల్గొన్నారు.

మెజారిటీపై జోరుగా పందాలు

కార్పొరేషన్: టీడీపీకి కంచుకోటగా ఉన్న దుమ్ములపేట, పర్లోవపేటలలో ఆ పార్టీకి వచ్చే మెజారిటీపై అభిమానులు లక్షల్లో పందాలు కాస్తున్నారు. నగరపాలక సంస్థ పరిధిలో ఎన్నికలు జరిగిన 48 డివిజన్లలో అత్యధికంగా 12, 10 డివిజన్‌లలోనే ఓట్లుపడ్డాయి. 12వ డివిజన్ పరిధిలో 7470 మంది ఓటర్లకు గాను 5095 మంది ఓటు వేశారు. 10వ డివిజన్‌లో 6557 మంది ఓటర్లకుగాను 5042 మంది ఓటు వేశారు. ఈ రెండు డివిజన్లలో టీడీపీకి ఎక్కడ అత్యధికంగా మెజారిటీ వస్తుందనేది ఆసక్తికరంగా మారింది. మొత్తం మీద ఈ డివిజన్లలోనే అధికంగా మెజారిటీ లభించగలదని అంచనా వేస్తున్నారు.

నగరం... నిర్మానుష్యం

నాగమల్లితోట జంక్షన్: కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ పూర్తవ్వడంతో నగరం నిర్మానుషంగా మారింది. అభ్యర్థులప్రచార జోరు, ఊరేగింపులు, మైకుల గోల, డప్పుల సందడితో మార్మోగిన నగరం ప్రశాంతంగా ఉంది. దీంతో ప్రజలు ఊపిరిపీల్చుకుంటున్నారు. అలిసిపోయిన కార్యకర్తలు సైతం విశ్రాంతి తీసుకోవడంతో రోడ్లపై జనసంచారం కనిపించలేదు.



సదస్సులో మాట్లాడుతున్న జేఎన్టీయూకే రెక్టార్ ప్రభాకరరావు

గ్యాస్ ఆధారిత దహనవాటిక ప్రారంభం

కార్పొరేషన్: రోటరీ బరియల్ గ్రౌండ్ ట్రస్టు ఆధ్వర్యంలో రూ.50 లక్షలతో నూతనంగా ఏర్పాటుచేసిన గ్యాస్ ఆధారిత దహనవాటికను రోటరీ అంతర్జాతీయ ట్రైనర్ వడ్లమాని రవి బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని ఇజ్జపురెడ్డి నగరపాలక సంస్థ హిందూ శ్మశానవాటికలో ఈ దహనవాటికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ గ్యాస్ ఆధారిత దహనవాటికల వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు వాతావరణ కాలుష్యం నిలువరించేందుకు వీలవుతుందన్నారు. రోటరీ క్లబ్ పూర్వ గవర్నర్ డాక్టర్ ఎస్‌వీఎస్ రావు మాట్లాడుతూ ఈ నూతన విధానం వల్ల కలప వినియోగం తగ్గి చెట్లను నరికే సమస్య తగ్గుతుందన్నారు. తద్వారా చెట్ల ను కూడా రక్షించినవారమవుతామన్నారు. గతంలో రోటరీ, రోటరీ సెంట్రల్, రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో రూ.2.5 కోట్లతో శ్మశానవాటికను ఆధునికీకరించినట్టు రోటరీ బరియల్ గ్రౌండ్ ట్రస్టు చైర్మన్ ఎల్.సత్యనారాయణ (టిక్కు) తెలిపారు. పోలీసు, రైల్వే, జీజీహెచ్ విభాగాల నుంచి ఏడాదికి సుమారు 400 మృతదేహాలు వస్తుంటాయని, వాటికి సేవాభావంతో అంత్యక్రియలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ వ్యయాన్ని అంతా ట్రస్టు భరిస్తోందన్నారు. అనాధ మృతదేహాలకు అంత్యక్రియల నిమిత్తం బాదం మాధవరావు రూ.లక్ష, వడ్లమాని రవి రూ.10,116 విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కాకినాడ శాఖ అధ్యక్షుడు చోడవరపు మూర్తి, కార్యదర్శి నామన రమేష్, రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షుడు ఉదయభాను, వై.వెంకటేష్. ముంజులూరి విశ్వేశ్వరరావు, జీకే శ్రీనివాస్, వీరభద్రారెడ్డి, ఎస్.సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



దహన వాటిక వివరాలను వెల్లడిస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు


మహిళలు స్వీయరక్షణార్థం న్యాయపరమైన హక్కులపై అవగాహన

జేఎన్టీయూకే: ప్రతీ మహిళ స్వీయ రక్షణకై న్యాయపరమైన హక్కులపై అవగాహనపెంపొందించుకోవాలని జేఎన్టీయూకే రెక్టార్ ప్రొఫెసర్ బి.ప్రభాకరరావు కోరారు. వర్శిటీలోని సెనేట్ హాలులో ఉమెన్ ఎంపవర్‌మెంట్ గ్రీవెన్సెస్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో 'స్వీయ రక్షణకై చట్టాలపై శాస్త్రీయ అవగాహన' అంశంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రెక్టార్ ప్రభాకరరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వీవీ సుబ్బారావు, యూసీ ఈకే ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీవీఆర్ ప్రసాదరాజు పాల్గొనగా జిల్లా 5వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వెంకటేశ్వరరావు, కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేష్, సీనియర్ అడ్వకేట్ మహ్మద్ జవహర్ ఆలీ రిసోర్సుపర్సన్లుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా రెక్టార్ మాట్లాడుతూ మహిళలు నిర్భ య చట్టంపై అవగాహన కలిగి ఉండాలని జూడో, కరాటే శిక్షణ పొందాలన్నారు. జవహర్ ఆలీ మాట్లాడుతూ భగవంతుని దృష్టిలో మహిళలే గొప్పవారని, ఆడ శిశువుల కన్నా మగ శిశువుల మరణాలే అధికంగా సంభవిస్తున్నాయన్నారు. సదస్సులో వర్శిటీ డైరెక్టర్లు ప్రొఫెసర్ పూర్ణానందం, ప్రొఫెసర్ శ్రీనివాస్‌కుమార్, ప్రొఫెసర్ ఎం.రామలింగరాజు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

ఆనంద్	అర్జున్‌రెడ్డి
అంజని	ఆనందో బ్రహ్మ
గీత్	జంటిల్‌మెన్ (హిందీ)
సంగీత్	లై
దేవీస్క్రీన్1	నేనే రాజు నేనే మంత్రి
దేవీస్క్రీన్ 2	ఫిదా
దేవీస్క్రీన్ 3	వివేకం
శ్రీప్రియ	వీఐపీ-2
పద్మప్రియ	వివేకం
సీ1	జయ జానకి నాయక
సీ2	జయ జానకి నాయక
మయూరి	వీఐపీ-2
సత్యగౌరి	గౌతమ్‌నంద
తిరుమల	అర్జున్‌రెడ్డి
వీర్‌కమల్	జయ జానకి నాయక
లక్ష్మి	వివేకం

'ఆదిత్య'లో ఘనంగా 'లుమినాన్స్-2017



ప్రతాప్‌నగర్ (కాకినాడ): స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వ ర్యంలో లుమినాన్స్-2017 జరిగింది. ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ కో-ఆర్డినేటర్ బీఈవీఎల్ నాయుడు మాట్లాడుతూ బీబీఏ ప్లస్ చదువుతున్న విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు మార్కెటింగ్, ఫైనాన్స్ అంశాల్లో డిబేట్, పవర్ పాయింట్ ప్రజంటేషన్, క్విజ్ పోటీలు నిర్వహించారు. విశ్వవిద్యాలయ పాఠ్య ప్రణాళికతో పాటు విద్యార్థులకు ఉపయోగపడే ఆధునిక వ్యాపార ధోరణలను అందుకునే రీతిలో విద్యను అందిస్తున్నామన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ధర్మేంద్ర మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్‌ల తీరు తెన్నులు, బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాల్లో మారుతున్న పరిస్థితులను విద్యార్థులు తెలుసుకుంటే ఆర్థిక పురోగతి సాధనకు ఉపయోగపడుతుందన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ విభాగం అధ్యాపకులు, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎంఆర్ వ్యాక్సిన్

కాకినాడ (ఆంధ్రజ్యోతి): భావితరాలు ఆరోగ్యంగా ఉండటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక వైద్య, ఆరోగ్య కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని డీఎంహెచ్‌వో డాక్టర్ కె.చంద్రయ్య తెలిపారు. చిన్నారుల్లో వ్యాధి నిరోధక సామర్థ్యం పెంపొందించి, అంటు రోగాల నుంచి కాపాడటానికి మీజిల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్ ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 1న జిల్లా వ్యాప్తంగా ప్రారంభించిన వ్యాక్సినేషన్ విజయవంతంగా సాగుతోందని, మరింత బలోపేతం చేసే క్రమంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వ్యాక్సిన్ సిద్ధం చేశామన్నారు. ప్రతీ చిన్నారికి ఈ వ్యాక్సిన్ వేయించాలని ఆయన తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.



యండమూరులో ఉచిత వైద్యశిబిరం

కరప: యండమూరు గ్రామంలో బుధవారం హోప్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కాకినాడ రూరల్ సీఐ వి.పవన్‌కిషోర్ ప్రారంభించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి సుమారు 200 మంది వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. హోప్ ఆసుపత్రి వైద్యులు జె.శ్రీవిద్య, ఆర్.స్వాతి, బాలాజీ, ఆచార్య ప్రజలకు సేవలందించారు. మాజీ సర్పంచ్ మారెళ్ల వెంకటరమణ, గ్రామస్తులు ఎస్.వెంకట్రావు, జి.శ్రీనివాసు, ఎం.సత్యనారాయణ, ఎం.అశోక్, సిద్ధు పాల్గొన్నారు.

కాకినాడ కార్పొరేషన్‌లో బ్రాహ్మణులకు
కో-ఆప్షన్ పదవి కేటాయించాలి

ఎమ్మెల్యే అనంతలక్ష్మికి బ్రాహ్మణ సంఘ నాయకుల వినతి



ఎమ్మెల్యే అనంతలక్ష్మికి వినతిపత్రం అందజేస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

కరప: కాకినాడ కార్పొరేషన్‌లో బ్రాహ్మణ సామాజికవర్గానికి ఒక కో-ఆప్షన్ పదవి కేటాయించాలని కోరుతూ పలువురు బ్రాహ్మణ నాయకులు బుధవారం ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మికి వినతిపత్రమందజేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు వైవీ జగన్నాథరావు, ప్రధాన కార్యదర్శి డీహెచ్‌వీ సాంబశివరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై నమ్మకంతో కార్పొరేషన్ ఎన్నికల్లో బ్రాహ్మణ సామాజికవర్గం టీడీపీకి మద్దతుగా ప్రచారం చేసిందన్నారు. ప్రత్యక్ష ఎన్నికలో పోటీచేసే అవకాశం ఇవ్వకపోయినా తామంతా ఏకతాటిపై నిలిచి టీడీపీకి పూర్తి మద్దతు తెలిపామన్నారు. రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం పరోక్షంగా రిటైర్డ్ జడ్జి అవధానుల సంజీవరావుకు కో-ఆప్షన్ సభ్యుడిగా అవకాశం ఇచ్చిందన్నారు. చిలకలూరిపేట పురపాలక సంఘంలో బూరుగుపల్లి రామకృష్ణకు, నరసరావుపేట పురపాలక సంఘంలో కోట ప్రసాద్‌లకు కో-ఆప్షన్ పదవులిచ్చి బ్రాహ్మణ సామాజికవర్గానికి సముచిత న్యాయం చేసిందన్నారు. ఈ సంప్రదాయాన్ని కొనసాగించే దిశగా టీడీపీ ప్రభుత్వం కాకినాడ కార్పొరేషన్‌లో కూడా ఒక కో-ఆప్షన్ సీటును బ్రాహ్మణులకు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బ్రాహ్మణ సంఘం నాయకులు యల్లాజోశ్యుల గోపీకృష్ణశర్మ, యాతగిరి పరశురామ్, శ్రీపాద కృష్ణమోహన్, తిప్పాభొట్ల శివరామయ్యశర్మ, పోలాప్రగడ సత్యనారాయణమూర్తి, ముళ్లపూడి మహాలక్ష్మి, మాదిరాజు శ్రీనివాసు, కలగ ప్రభాకరం, గుడిపాటి బంగారం, భమిడిపల్లి వెంకటరమణమూర్తి, మామిళ్లపల్లి అయ్యప్ప, గుడిపాటి ఫణికుమార్ తదితరులున్నారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు వేళంగి విద్యార్థుల ఎంపిక

కరప: వేళంగిలోని మెర్లాస్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పి.సత్యసాయికృష్ణ, ఎంవీఎస్ఎన్ గంగాధర్ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయుడు బి.వెంకటశివప్రసాద్ తెలిపారు. గత సోమవారం కాకినాడ ఎంఎస్ఎన్ చార్టీస్ క్రీడా మైదానంలో జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపికల్లో వీరిద్దరూ ఎంపికయ్యారన్నారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సత్యసాయికృష్ణ, గంగాధర్‌లను, వారికి తర్ఫీదునిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు పి.గోవిందరాజులు, ఎల్.సతీష్‌లను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మెర్ల వీరయ్యచౌదరి, డాక్టర్ బొండా వెంకన్నరావు, బొడ్డు భాస్కరరామన్, సర్పంచ్ కొప్పిశెట్టి చంద్రకుమారి, విద్యా కమిటీ చైర్మన్ ఎం.అశ్విని, స్టాఫ్ సెక్రటరీ పి.శ్రీనివాసకుమార్, ఎన్‌సీసీ ఆఫీసర్ వెలుగుబంట్ల వీర వెంకటరమణమూర్తి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

గొర్రిపూడిలో వినాయక నిమజ్జనం



కరప: మండలంలోని గొర్రిపూడిలో బుధవారం వినాయకుల నిమజ్జనం జరిగింది. గ్రామంలో సుమారు 30 వినాయక మండపాలను నెలకొల్పగా వాటిలో 15 మండపాల నుంచి గణనాథులను నిమజ్జనం చేశారు. పిల్ల, పెద్ద అంతా కలిసి గణపతి బప్పా మోరియా అంటూ ముఖాలకు రంగులద్దుకుని, జెండాలను కట్టుకుని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. బాణసంచా కాల్పులు, డప్పు వాయిద్యాల నడుమ తుల్యభాగ డ్రెయిన్‌లో వినాయక ప్రతిమలను నిమజ్జనం చేశారు. ఎంపీటీసీ సభ్యుడు వాసంశెట్టి సత్యవతీశ్రీనివాస్, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు కేతా వెంకటరమణ, కేతా బసవేశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

సమాచారం ఇవ్వని పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని వినతి

కరప: సమాచార హక్కు చట్టం కింద కోరిన సమాచారాన్ని ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని వేళంగి గ్రామానికి చెందిన సానా వెంకటరమణ అధికారులను కోరాడు. గత జూన్ 22న వేళంగి గ్రామానికి సంబంధించిన సమాచారం కోరగా సంబంధిత అధికారి పూర్తిస్థాయిలో ఇవ్వలేదని ఆరోపించారు. అదేమని ప్రశ్నిస్తే మరలా దరఖాస్తు చేసుకోమని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని వెంకటరమణ ఆవేదన వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టాన్ని అపహాస్యం చేస్తున్న సదరు అధికారిపై లోకాయుక్తాలో కేసు వేస్తానని, సమాచార కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తానని తెలిపాడు.

పలువురు పోలీసులకు స్థానచలనం

యానాం: పుదుచ్చేరి వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న 82 మంది పోలీసులకు స్థానచలనం కల్పిస్తూ హెడ్ క్వార్టర్స్ ఎస్పీ కొండా వెంకటేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో ఇద్దరు ఎస్ఐలు, ఎనిమిది మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 72 మంది కానిస్టేబుళ్లు ఉన్నారు. పుదుచ్చేరిలో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు పోసియ్య, చింతా శేషారావులు యానాం, సంగాడి శ్రీనివాసరావు గ్రాండ్ బజార్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

● సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	వివేకం
శ్రీవీరేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
సత్య (నీలపల్లి)	జయ జానకి నాయక
దేవీమహల్(తాళ్లరేవు)	రారండోయ్ వేడుక చూద్దాం

యానాం సమాచారం

WELCOME TO YANAM



కాలేజీయేట్ డైరెక్టర్ వైఎల్ఎన్ రెడ్డితో సమావేశమైన బీజేపీ నాయకులు

కళాశాలలో అవినీతిపై విచారణ జరిపించాలి

యానాం: స్థానిక ప్రభుత్వ కళాశాలలో వివిధ కార్యక్రమాల నిర్వహణలో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపించాలని బీజేపీ యానాం శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు యానాం వచ్చిన కాలేజియేట్ డైరెక్టర్ వైఎల్ఎన్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. యూజీసీ, రూసా నిధులను సరైన రీతిలో ఉపయోగించట్లేదని, పనులకు సంబంధించి ఎటువంటి తీర్మానాలు ఆమోదించట్లేదని, అనవసర పనులకు నిధులు వినియోగిస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపించారు. విద్యార్థి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదని, పీజీ విద్యార్థులకు నెట్ క్లాసులు, కెరీర్ గైడెన్స్, సెమినార్లు నిర్వహించట్లేదని వివరించారు. కళాశాలలో జరుగుతున్న అవినీతికి సంబంధించి ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని నాయకులు కనకాల రామదాసు, గుత్తుల రామారావు, పెసల వీరవెంకటేష్, కాశీ బుద్దాజీ, సబ్బతి శ్రీనివాసరావు, టి.హరిబాబు తదితరులు కోరారు.

పథకాలు, రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న దవులూరి

యానాం: యానాం నియోజకవర్గంలోని రైతులకు వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న అవగాహన సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు కోరారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు శివశంకర్ మురుగన్ అధ్యక్షతన బుధవారం జరిగిన సదస్సుకు పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలు, రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. నాగార్జున విశ్వవిద్యాలయానికి చెందిన పలువురు శాస్త్రవేత్తలు వరినాట్లు, విత్తనాలు, యంత్రాల వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు కిట్లు పంపిణీ చేశారు. కాగా వ్యవసాయ శాఖ అధికారులు రైతుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తున్నారని రైతు మాగాపు సుబ్బారావు ఆరోపించాడు. ఈ మేరకు గవర్నర్‌కు కూడా ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలిపాడు. రైతులకు సకాలంలో ఇవ్వాల్సిన క్రిమి సంహారక మందులు, తదితర వాటిపట్ల అధికారులు అలసత్వం వహించడంతో తాము నష్టపోతున్నామని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకుని సకాలంలో రైతులకు సౌకర్యాలు, సబ్సిడీ అందించాలని సుబ్బారావు డిమాండ్ చేశారు.

ఎంఎన్‌బీఈఐ బృందం పర్యటన



యానాం: ఉమా ఎడ్యుకేషనల్, టెక్నికల్ సొసైటీ నిర్వహిస్తున్న వికలాంగుల సమాజ ఆధార పునరావాస కార్యక్రమాలను చూసేందుకు కో-ఆర్డినేటర్ ఎంఆర్ రితీష్‌కుమార్ ఆధ్వర్యంలో మజిహిర నేషనల్ ఇనిస్టిట్యూట్ (ఎంఎన్‌బీఈఐ) బృందం బుధవారం యానాం వచ్చింది. తొలుత ఆయన మానసిక వికలాంగుల పాఠశాలను సందర్శించారు. సొసైటీ సలహాదారు, యూనిట్ హెడ్ నున్న రామకృష్ణారావు దివ్యాంగులకు సంస్థ తరపున చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. సీబీఆర్ ప్రాజెక్టు ద్వారా యానాంలో 39 వికలాంగ సంఘాలుగా చేశామన్నారు. వారికి వికలాంగుల చట్టాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వృత్తి విద్య, కంప్యూటర్ శిక్షణ ఇచ్చారు. బేటీ బచావో బేటీ పడావో నిర్వహిస్తున్నారు. 0-18 సంవత్సరాల లోపు ఆపదలో ఉన్న బాలబాలికల కోసం చైల్డ్‌లైన్ ప్రాజెక్టు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం బృందం సభ్యులు సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామజోగిని కలిసి పుదుచ్చేరి ప్రభుత్వం వికలాంగులకు అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ 80 శాతం వికలాంగులు లబ్ధి పొందుతున్నారన్నారు. ప్రాజెక్టు సమన్వయకర్త ఎస్ఏ నాయుడు, సీబీఆర్ సిబ్బంది కె.శ్రీదేవి, నూకరత్నం, చైల్డ్‌లైన్ సమన్వయకర్త బి.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

గాయపరిచిన వ్యక్తులపై కేసు నమోదు

ఆత్రేయపురం: ఒక వ్యక్తిని గాయపరిచిన ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ జేమ్స్ రత్నప్రసాద్ తెలిపారు. ఆత్రేయపురం మండలం అంకంపాలెం బ్రాందీషాపులో పనిచేస్తున్న బీర లూదర్ మంగళవారం రాత్రి బ్రాందీషాపు మూసివేసి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో ర్యాలికి చెందిన ఐదుగురు వ్యక్తులు దాడిచేసి గాయపరిచారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ జేమ్స్ రత్నప్రసాద్ తెలిపారు.



ప్రమాదభరితంగా ఏటిగట్టు రోడ్డు

ఆలమూరు: ఏటిగట్టు రోడ్డు.. చినుకు పడిందంటే నడవడానికి కూడా ఇబ్బందికరంగా మారుతుంది. ఆలమూరు మండలం జొన్నాడ నుంచి పొట్టిలంక వరకు ఇదే పరిస్థితి. లంక భూములలో రైతులు వాణిజ్య పంటలు విరివిగా సాగు చేస్తారు. ఈ పంటలను ప్రతీరోజు మార్కెట్‌కు తరలిస్తారు. అయితే ఏటిగట్టుపై ఉన్న ఈ పరిస్థితిలో రైతులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. వర్షం పడిందంటే గోతుల్లో నీరు నిలిచిపోయి వాహనాలు రాకపోకలకు అసౌకర్యంగా మారుతుంది. లంక భూములలో పండించిన కూరగాయలను మడికి కూరగాయల మార్కెట్‌కు తరలించడానికి రైతులు నానా అవస్థ పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏటిగట్టురోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

6న మండల పరిషత్ సమావేశం

ఆత్రేయపురం: ఆత్రేయపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో జేఏ ఝాన్సీ పేర్కొన్నారు. సెప్టెంబరు 6న ఉదయం 10గంటలకు ఎంపీపీ వాకలపూడి వెంకటకృష్ణారావు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు సమావేశానికి హాజరుకావాలని కోరారు.

ఉచిత పశు వైద్యశిబిరం

ఆత్రేయపురం: ఆత్రేయపురం మండలం వెలిచేరు, వద్దిపర్రు లంక గ్రామాల్లో ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. వెలిచేరు పశువైద్యాధికారి యు.ముఖేష్ ఆధ్వర్యంలో 808 పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేశారు. వ్యాధులు వచ్చినపుడు తక్షణం పశువైద్యుని సలహా మేరకు మందులు వాడాలన్నారు. సీజన్‌లో పశువులకు వ్యాధులు ప్రబలకుండా వైద్యసదుపాయం అందజేశారు. కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు కనకరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

• సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	అర్జున్ రెడ్డి
అక్షర-2	వివేకం
పద్మశ్రీ	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి

ప్రమాదాల నివారణకు ప్రత్యేక ప్రణాళిక

డీఎస్పీ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై సర్వే

ఆలమూరు: జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాల నివారణకు పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. దీనిలో భాగంగా ఆలమూరు మండలం పరిధిలో జొన్నాడ నుంచి పొట్టిలంక వరకు ఉన్న జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాల వివరాలు సేకరణపై బుధవారం రామచంద్రపురం డీఎస్పీ ఎన్.బీ.మురళీకృష్ణ ఆధ్వర్యంలో సర్వే జరిగింది. మండపేట రూరల్ సీఐ కె.లక్ష్మణరెడ్డి, ఆలమూరు ఎస్ఐ పి.దొరరాజు, మండపేట వెహికల్ ఇన్స్‌పెక్టర్, ఇంజనీరింగ్ విద్యార్థులు జొన్నాడ నుంచి పొట్టిలంక వరకు సర్వే నిర్వహించారు. ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించారు. దీనిలో లంక గ్రామాల ప్రజలు నేరుగా హైవేపైకి రావడం ముఖ్యంగా హైవే నిబంధనలు సక్రమంగా పాటించకపోవడం వల్ల జరుగుతున్నాయని, అందువలన ప్రమాదాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని డీఎస్పీ మురళీకృష్ణ సూచించారు. ఈ ప్రాంతంలో జాతీయ రహదారికి ఒక వైపు కాలువ ఉండటం వల్ల మరోపక్క గ్రామాల పరిధిలో సర్వీసు రోడ్డు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ మేరకు జాతీయరహదారి పక్కన ఆక్రమణలు పూర్తిస్థాయిలో తొలగించి రోడ్డు ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు చాలా వరకు తగ్గించవచ్చునని ఆమేరకు జాతీయరహదారి అధికారులతో ఆయన ఫోన్‌లో సంభాషించారు. సర్వీసు రోడ్డు ఉండటం వల్ల నేరుగా జాతీయ రహదారిపైకి వెళ్లవలసిన అవసరం ఉండదని దీంతో ప్రమాదాలు తగ్గుతాయని చెప్పారు. రోడ్డుపై గోతులు లేకుండా చర్యలు చేపట్టాలని డీఎస్పీ సూచించారు.



ప్రమాదాల నివారణపై చర్చిస్తున్న డీఎస్పీ

జాబ్‌మేళా

ఆత్రేయపురం: రక్షా సెక్యూరిటీ సర్వీసెస్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో జేఏ ఝాన్సీ తెలిపారు. వెలుగు ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామన్నారు. 19 నుంచి 30ఏళ్లలోపు నిరుద్యోగ యువకులు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఆగస్టు 31న ధవళేశ్వరం క్వాయర్ బోర్డులో ఉదయం 9గంటలకు జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు. ఉత్తీర్ణులైన యువకులను రక్షా సెక్యూరిటీ సంస్థలో రూ.12వేలు జీతం అందిస్తున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



ఆలమూరులో పండ్లు అలంకరణతో అనంత పద్మనాభస్వామి మట్టి ప్రతిమ

ఆకట్టుకున్న పద్మనాభస్వామి అలంకరణ

ఆలమూరు: గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలమూరు వినాయక ఆలయం వద్ద జరుగుతున్న ఉత్సవాలలో అనంత పద్మనాభస్వామిని పువ్వులు, పండ్లతో అలంకరించారు.అనంతపద్మనాభస్వామి మట్టి విగ్రహాన్ని రూపొందించారు. ఈ విగ్రహానికి వివిధ రకాల పండ్లు, పూవ్వులతో ఆలయ కమిటీ సభ్యులు చేసిన అలంకరణ విశేషంగా ఆకట్టుకుంది. ఈసందర్భంగా అనంతపద్మనాభస్వామి వారికి శాస్త్రోక్తంగా వేదపండితులు అంగర వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామిని దర్శించుకోవడానికి అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

వరదలపై అధికార యంత్రాంగం అప్రమత్తం

ఆత్రేయపురం: వరదప్రభావం ఉండే ప్రాంతాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యారు. బుధవారం గౌతమీ, వశిష్ఠ ఏటిగట్లను తహసీల్దార్ వరదా సుబ్బారావు పరిశీలించారు. వద్దిపర్రు ఏటిగట్టును పరిశీలించి పంటకాల్వలకు వెళ్లే సైఫాన్, స్లూయిస్‌లను ఆయన పరిశీలించారు. ఫ్లడ్‌స్టోర్స్‌లో సామగ్రిని తనిఖీ చేశారు. ఈయనవెంట ఆర్ఐ పద్మ పాల్గొన్నారు.



వద్దిపర్రులో స్లూయిస్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

రాజేశ్వరరావు సేవలు ప్రశంసనీయం

ఆలమూరు: మండల విద్యాశాఖాధికారిగా ఐ.రాజేశ్వరరావు సేవలు ప్రశంసనీయమని పలువురు కొనియాడారు. రాజేశ్వరరావు పదవీ విరమణ సందర్భంగా ఆలమూరు శ్రీసిద్దార్థ స్కూల్‌లో బుధవారం ప్రయివేట్ స్కూల్స్ యాజమాన్యం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రయివేట్ స్కూల్స్ యాజమాన్య సంఘం నాయకులు సిద్దార్థ ముల్లారావు, శ్రీవిద్యా బొబ్బా ఆదినారాయణ, షిర్డిసాయి ఉమారాణి, శ్రీలక్ష్మి మట్టా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఆలమూరు ఎంఈవో రాజేశ్వరరావును సన్మానిస్తున్న ప్రయివేట్ స్కూల్ యాజమాన్యం

అయ్యప్పకు పంచామృతాభిషేకం

ఆత్రేయపురం: ప్రసిద్ధిచెందిన అయ్యప్ప ఆలయాల్లో బుధవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. వేకువజామున స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం పంచామృతాభిషేకం నిర్వహించారు. వినాయకచవితి సందర్భంగా ముఖ్య ప్రాంతాల్లో నెలకొల్పిన వినాయకుని మందిరాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ర్యాలిలో వినాయకుని ఊరేగించారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పవిత్రనదుల్లో నిమజ్జనం చేశారు. వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయం, ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయాలు కిటకిటలాడాయి.



ర్యాలిలో వినాయకుని ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం



వద్దిపర్రు పాఠశాలలో విద్యార్థులకు కార్డులు, బెల్టులు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు దాతల చేయూత

ఆత్రేయపురం: ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు దాతలు సహాయ సహకారాలు అందిస్తున్నారు. వద్దిపర్రు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఐడెంటిటీ కార్డులు, బెల్టులు దాతలు అందించారు. అమరావతిలో సెక్రటరియేట్‌లో పనిచేస్తున్న సెక్షన్ ఆఫీసర్ వీరవల్లి పద్మారావు విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యాభివృద్ధికి కృషిచేస్తున్న దాతను ఉపాధ్యాయులు అభినందించారు.



రహదారులు అస్తవ్యస్తం

ఆత్రేయపురం: గ్రామీణ రహదారులు అస్తవ్యస్తంగా మారాయి. వర్షం పడితే రహదారులపై ప్రయాణం నరకప్రాయంగా మారుతుంది. గత కొన్నేళ్లనుంచి రహదారులు నిర్మించకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడింది. నార్కెడుమిల్లిలోని రహదారులు అస్తవ్యస్తంగా మారాయి. బీసీపాలెం వెళ్లే రహదారి బురదమయంగా ఉంది. గత కొన్నేళ్ల నుంచి స్థానికులు ఆందోళన చెందుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. అంకంపాలెం ఇసుక ర్యాంపునకు వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా మారింది. అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించి రహదారులు నిర్మించాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.

ఏడిద సీతానగరం పంటకాల్వలో గుర్తుతెలియని శవం

మండపేట: మండలంలోని ఏడిద మోదుకూరు, సీతానగరం రోడ్డులో ఉన్న పంటకాల్వలో బుధవారం గుర్తుతెలియని శవాన్ని స్థానికులు గుర్తించారు. కాల్వలో శవం అడ్డుబడి ఉండడంతో సమాచారాన్ని మండపేట రూరల్ పోలీసులకు అందించారు. గుర్తుతెలియని శవానికి స్థానిక వైద్యులు శవపంచనామా నిర్వహించారు. మృతుడి శరీరంపై నీలం రంగు లుంగి ధరించి ఉన్నాడు. కేసును మండపేట రూరల్ స్టేషన్ ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మెరుగైన సేవలందిస్తున్నాం

సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరి



మండపేట: పట్టణంలోని సామాజిక ఆరోగ్యకేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడారు. తమ కేంద్రానికి ప్రభుత్వం ఏడాదికి 360 డెలివరీ కేసులు లక్ష్యంఇవ్వగా ఏప్రిల్ నుంచి ఆగస్టు నెలాఖరుకు ఐదునెలల వ్యవధిలోనే 360 డెలివరీ కేసులు చేసి లక్ష్యాన్ని అధిగమించామని ఆమె తెలిపారు. ఆసుపత్రికి నిత్యం 300నుంచి 400 మంది వరకు ప్రజలు వైద్యపరీక్షలకు వస్తుంటారన్నారు. ప్రమాదకరమైన డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి కేసులు నమోదైన దాఖలాలు లేవన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు రోగులకు అందుబాటులో ఉంచడంతోపాటు ఎన్టీఆర్ వైద్యసేవలు కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవలలో బాగంగా ఇప్పటివరకు ప్రారంభించిన కొద్దిరోజులలోనే 14కేసులు చేశామని ఆమె వెల్లడించారు. ప్రతినెల 30కు పైగా డెలివరి కేసులు చేస్తున్నామన్నారు. ఇక అన్నిరకాల వైద్యసేవలు పిల్లల వైద్యులు, దంతవైద్యులు, గైనిక్, ఎముకలు డాక్టర్, ఈఎన్టీ వైద్యులు, మత్తు డాక్టర్ కూడా అందుబాటులో ఉన్నారన్నారు. 24గంటల వైద్యసేవలను అందించటంలో తమ ఆసుపత్రి వైద్యులు అందుబాటులో ఉంటు న్నారన్నారు. పట్టణంతోపాటు చుట్టుపక్కల నుంచి కూడా ఇక్కడకు వైద్యం కోసం ప్రజలు వస్తున్నారన్నారు. పాము కాటుమందులు, కుక్కకాటు వ్యాక్సిన్ వంటివి అందుబాటులో ఉన్నాయన్నారు. తమకు వచ్చే రోజువారీ ఓపిలో మామూలు జ్వరాలు మినహా మరేమి రావడం లేదన్నారు. పట్టణంలో చాలమంది వరకు ఇక్కడే వైద్యసేవలు పొందుతున్నారన్నారు. సామాన్యులు ఎవరూ ప్రైవేటు అసుపత్రులను ఆశ్రయించడం లేదన్నారు. తమ వద్దకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యపరీక్షలతోపాటు వారికి అవసరమైన సేవలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. పట్టణంలో తర్వాణీపేటలో డెంగ్యుకేసు కాకినాడలో నమోదు కాగా అక్కడ వీధిలో తమ వైద్యసిబ్బంది ఇంటింటా సర్వే నిర్వహించగా ఎటువంటి జ్వరాలు లేవని తేలిందన్నారు. ప్రజలు ముఖ్యంగా వానాకాలంలో కాచిచల్లార్చిన మంచినీరును వినియోగించుకోవాలని పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలని ఆమె కోరారు.

మాచరమట్లలో చంద్రన్న సంచార శిబిరం



కపిలేశ్వరపురం: మండలంలోని మాచర పంచాయతీ శివారు మాచరమట్లలో బుధవారం చంద్రన్న సంచార శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డి. దీపిక బీపీ, షుగర్, తదితర వ్యాధులకు సంబంధించి 36 మందికి వైద్యపరీక్షలు చేశారు. అవసరం మేరకు ఉచితం గా మందులు అందజేశారు. కార్యక్రమంలో శిబిరం కో ఆర్డినేటర్ రవీంద్ర, ఫార్మాసిస్ట్ బాబి, ఎల్‌టీ సుబ్బారావు, హెల్త్ అసిస్టెంట్ టి. రామకృష్ణారావు, ఏఎన్ఎం మంగతాయారు, సిబ్బంది పాల్గొన్నారు.

● సినిమా గైడ్

మండపేట	
సత్యశ్రీ	లై
రాజారత్న	జయ జానకి నాయక
రాజారత్న మినీ	లై
అంబికా	జయ జానకి నాయక
సప్తగిరి	నేనే రాజు నేనే మంత్రి
సప్తగిరి మినీ	నేనే రాజు నేనే మంత్రి
కృష్ణ	...
విజయమహల్	ఫిదా
కపిలేశ్వరపురం	
అంగర:శ్రీభీమేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
శ్రీవెంకట మాణిక్యాంబ	లై

సబ్‌ట్రెజరీల రేషనలైజేషన్‌పై ప్రతిపాదన

రాయవరం: జిల్లాలో 19 సబ్ ట్రెజరీ కార్యాలయాలు ఉండగా సబ్ ట్రెజరీల రేషనలైజేషన్ చేసే ప్రతిపాదన ప్రభుత్వం పరిశీలనలో ఉందని బుధవారం జిల్లాఖజానా అధికారి (టీడీవో) పీవీభోగారావు తెలిపారు. రాయవరం సబ్ ట్రెజరీకార్యాలయంలో ఆయన మాట్లాడారు. రేషనలైజేషన్ చేయాల్సిన సబ్ ట్రెజరీల వివరాలు ఇప్పటికే ప్రభుత్వానికి పంపినట్టు చెప్పారు. ఒక్కొక్క సబ్‌ట్రెజరీ కార్యాలయం పరిధిలో రెండు నుంచి నాలుగు మండలాలు ఉండగా, సబ్ ట్రెజరీలో మూడు మండలాలు ఉంటే పరిపాలన పరమైన సౌలభ్యం ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లాలో ఉద్యోగులకు రూ.150 కోట్లు, పెన్షనర్లకు రూ.70కోట్లు ప్రతినెలా వేతనాల రూపంలో చెల్లిస్తామన్నారు. ట్రెజరీలను ఆన్‌లైన్‌తో అనుసంధానం చేయడం వల్ల ప్రతిరోజు ఎన్ని రిసిప్ట్స్ వస్తున్నాయి, ఎన్నిచెల్లింపులు జరుగుతున్నాయి అనేవిషయం ఆర్థిక శాఖకు తెలుస్తుందన్నారు.

రాయవరం సబ్‌ట్రెజరీ కార్యాలయం తనిఖీ

రాయవరం ఉపఖజానా కార్యాలయాన్ని జిల్లాఖజానా అధికారి(డీటీవో) పీవీ భోగారావు తనిఖీచేశారు. రాయవరం సబ్ ట్రెజరీ ద్వారా అందుతున్న సేవలు సంతృప్తికరంగా ఉన్నాయా అనే అంశాన్ని ఆరాతీశారు. తొలుతగా ఆయన సబ్‌ట్రెజరీ కార్యాలయంలో పలు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎస్టీవో ఎవీఎన్‌పీఆర్‌వీ ప్రసాద్, సోమయాజులు, సిబ్బంది ఉన్నారు.



రికార్డులను తనిఖీ చేస్తున్న డీటీవో భోగారావు

కాపులను బీసీల్లో చేర్చద్దంటూ నిరసన



మాచరలో చెంబు, బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

కపిలేశ్వరపురం: కాపులను బీసీల్లో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ మండలంలోని మాచరలో బుధవారం బీసీ కులస్థులు, మహిళలు చెంబు, బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. గౌడ, శెట్టిబలిజ సంఘం రాష్ట్ర కార్యదర్శి వాసంశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఉద్యమనేత పెద్దింశెట్టి వెంకటేశ్వర్రావు ముఖ్య అతిథిగా మాట్లాడారు. మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ బీసీలు ఓట్లు వేస్తేనే రెండు సార్లు విజయాన్ని సాధించారని అలాంటి బీసీలకు అన్యాయం జరుగుతుందని తెలిసి కూడా కాపులను బీసీల్లో కలపాలని డిమాండ్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దర్శక నిర్మాత జి. ఆదిశేషగిరిరావు కూడా ఇదే విషయమై డిమాండ్ చేస్తున్నారని దీనివల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందని ఆయనకు తెలియదా అని అన్నారు. మీ సోదరుని కుమారుడు మహేష్‌బాబు సినిమాలన్నింటినీ ఇకపై బీసీ సంఘాల ప్రజలంతా బాయ్‌కట్ చేయనున్నట్టు తెలిపారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన కాపులను బీసీల్లో కలపడం వల్ల విద్య, ఉద్యోగం, రాజకీయ అవకాశాల్లో, కేంద్రంలో వచ్చే ఓబీసీ రిజర్వేషన్లలో బీసీలు పూర్తిగా నష్టపోతారన్నారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ కాపులను బీసీల్లో చేర్చితే బీసీలకు తినడానికి తిండి, తాగడానికి నీళ్ల కూడా దొరకని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. బీసీలకు జరిగే అన్యాయాన్ని పోస్టుకార్డు ద్వారా వివరిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పంపించాలని వారు కోరారు. కార్యక్రమంలో బీసీ నాయకులు వనుం సుబ్బారావు, కుడుపూడి పట్టాభిరామయ్య, మేడిశెట్టి పెదశ్రీను, గుడాల వెంకటరమణ, బీసీ కులస్థులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఆర్మీ రిక్రూట్‌మెంట్‌కు ప్రత్యేక శిక్షణ

కపిలేశ్వరపురం: వచ్చే నెల 6 నుంచి 17 వరకు విజయనగరం రాజీవ్‌గాంధీ స్పోర్ట్స్ స్టేడియం నందు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహిస్తామని ఏపీ యువజన సర్వీసుల శాఖ ప్రకటించింది. సెట్రాజ్ ఆధ్వర్యంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి 30 రోజులపాటు యువతకు ప్రత్యేక శిక్షణ ఇస్తారన్నారు. రిక్రూట్‌మెంట్ ర్యాలీకి హాజరయ్యే అభ్యర్థులకు ఈనెల 31న అమలాపురం టీటీడీసీలోను, సెప్టెంబర్ 1న రాజమహేంద్రవరం టీటీడీసీ క్వాయర్‌బోర్డు ధవళేశ్వరం వద్ద, 4న రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు, 5న కాకినాడ జిల్లా క్రీడా స్టేడియం నందు ఎంపికలు జరుగుతాయన్నారు. 10వ తరగతి, ఆపై చదువుకున్న అభ్యర్థుల మార్కుల ఆధారంగా ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో వివిధ విభాగాల కింద ఎంపిక చేస్తారని 17ఏళ్ల 6 నెలల నుంచి 23 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారు (1-10-2017) దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

రేపు ఉచిత ధ్యాన శిబిరం

కపిలేశ్వరపురం: మండలంలోని పడమరఖండ్రిక సూర్య చంద్రరైస్‌మిల్లు సమీపంలో ఏర్పాటు చేసిన గణపతి పందిట్లో సెప్టెంబర్ 1న ఉచిత ధ్యాన శిబిరం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఆరోజు రాత్రిగం 8 నుంచి 10 వరకు ధ్యానంపై అవగాహన కల్పిస్తామన్నారు. ధ్యాన శిబిరంలో మండపేటకు చెందిన ధ్యాన గురువు లక్ష్మి శిక్షణ ఇస్తారని, ఆసక్తిగల వారు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.



పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న సీడీపీవో

పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలి

కపిలేశ్వరపురం: పౌష్టికాహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించాలని ఐసీడీఎస్ సీడీపీవో బి. విజయశ్రీ అన్నారు. బుధవారం మండలంలోని వెదురుమూడి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సెక్టార్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆహార వైవిధ్యంపై అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. చిన్నారులకు పంపిణీ చేసే పౌష్టికాహారంలో పోషక విలువలపై కార్యకర్తలకు వివరించారు. అనంతరం చిన్నారుల హాజరుశాతం, రికార్డులు, తదితర అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎన్‌కె. దుర్గామణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీల్లో క్షీణిస్తున్న పారిశుధ్యం



మండపేట: మండలంలోని పంచాయతీలో పారిశుధ్యం పడకేసింది. వ్యాధుల భయంతో ప్రజలు వణికిపోతున్నారు. వైరల్‌జ్వరాలతో బాధపడుతున్నారు. కాలుష్యపు నీరు, పరిసరాలు పరిశుభ్రత లేకపోవడం కారణంగా వ్యాధులు విజృంభిస్తున్నాయి. జనావాసాల మధ్య పందులు తిరుగుతున్నాయి. మురుగునీరు దిగే దారికూడా లేదు. పారిశుధ్య సిబ్బంది కొరత, పంచాయతీలలో కంపోస్టుయార్డులకు స్థలం లేకపోవడం వల్ల పంచాయతీ రహదారులపైనే చెత్తను వేస్తున్నారు. పంచాయతీల్లో పారిశుధ్యం అధ్వానంగా కనిపిస్తోంది. పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా ఉండకపోవడం వల్ల పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ సరిగ్గా లేదు. ఐదు పంచాయతీలను ప్రత్యేకాధికారులు పర్యవేక్షిస్తుండగా మరో ఏడు పంచాయతీలకు పాలకవర్గాలు ఉన్నాయి. మండలస్థాయి అధికారుల పర్యవేక్షణ కూడా కరువుతోంది. ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శులు పనిచేసే చోట ఉండేలా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యంపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.



మండపేట మండలం ద్వారపూడిలో బంగారమ్మకాలనీలో వాననీటి మధ్య శిథిల భవనంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం

\- మండపేట

సిద్ధివినాయకునికి లక్ష గరికపూజ

ముమ్మిడివరం: గణపతి నవరాత్రుల మహోత్సవాలు సందర్భంగా ముమ్మిడివరం మండలం అన్నంపల్లి లోని సిద్ధి వినాయకునికి బుధవారం లక్ష గరికపూజ నిర్వహించారు. ఉదయం గణపతికి విశేషపూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం అనంతరం లక్ష గరికపూజ నిర్వహించారు. ఆలయ పురోహితులు పుల్లాభొంతుల పవన్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో జగతా రామకృష్ణ, బళ్ల ఆదినారాయణమూర్తి, ఇందుగుల వెంకటప్పనాయుడు, ఇందుగుల సత్యనారాయణ, ఇందుగుల కాశీఈశ్వరరావు, జగతా వెంకటేశ్వరరావు, ఇందుగుల రాము, ఇందుగుల ఈశ్వరరావు, రాయపురెడ్డి ఏడుకొండలు, బళ్ల వెంకటసత్యనారాయణ పాల్గొన్నారు.



ర్యాగింగ్‌కు
పాల్పడితే చర్యలు: సీఐ

ఐ.పోలవరం: విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు తీసుకుంటామని ముమ్మిడివరం సీఐ కేటీటీవీ రమణారావు హెచ్చరించారు. ఐ.పోలవరం వీఏఎస్‌ఎన్‌ఆర్ జూనియర్ కళాశాలలో బుధవారం ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు బుద్ధిగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. సదస్సులో ఎస్ఐ టి.క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుల పరామర్శ



ఐ.పోలవరం: మాతృవియోగంతో బాధపడుతున్న వైసీపీ కార్యకర్తలు రేవు సౌరెడ్డి, శ్రీనులను బుధవారం వైసీపీ నాయకులు పరామర్శించారు. ఐ.పోలవరం గ్రామానికి చెందిన రేవు జయమ్మ ఇటీవల మృతిచెందారు. వైసీపీ కన్వీనర్ పిన్నమరాజు శ్రీనురాజు తదితరులు జయమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పిన్నమరాజు శ్రీనురాజు, దంగుడుబియ్యం శ్రీనివాసరావు, విత్తనాల శ్రీనివాసరావు, మోర్త చిన్న, పండు విజయకుమార్, పితాని రామకృష్ణ, కొర్లపాటి ప్రసాద్, పులపకూర వెంకట్రావు, వంగలపూడి సుబ్బారావు, రేవు యజ్ఞశ్రీ పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం

తాళ్లరేవు: యానాం నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిల్స్‌ను నీలపల్లి ఎక్సైజ్ చెక్‌పోస్టు సీఐ లక్ష్మీతులసి ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి బుధవారం పట్టుకున్నారు. ఎక్సైజ్ అధికారుల వివరాల ప్రకారం ఆత్రేయపురం మండలం, వాడపల్లికి చెందిన పైడికొండల వెంకటరావు అయిదు మద్యం బాటిల్స్‌ను మోటారు బైక్‌పై అక్రమంగా తరలిస్తున్నాడు. వేమగిరి గ్రామానికి చెందిన వాసంశెట్టి కామరాజు మూడు మద్యం బాటిల్స్‌ను అక్రమంగా తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారులు దాడిచేసి పోలేకుర్రు జాతీయ రహదారి జైజంక్షన్ వద్ద పట్టుకున్నారు. నిందితులను తాళ్లరేవు ఎక్సైజ్ కార్యాలయానికి తరలించగా తాళ్లరేవు సీఐ ఐ.నాగవల్లి కేసు నమోదు చేసి ఎని మిది మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకుని, మోటారుబైక్‌ను సీజ్ చేశారు. ఇద్దరు వ్యక్తులను రిమాండు కోసం కోర్టుకు తరలించినట్టు తెలిపారు.

కౌన్సిలర్ల నిరసనలతో
నగర పంచాయతీ సమావేశం

ముమ్మిడివరం: ముమ్మిడివరం నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం కౌన్సిలర్ల నిరసనల మధ్య కొనసాగింది. చైర్‌పర్సన్ చెల్లి శాంతకుమారి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సమావేశంలో తొలుత వైసీపీ ఫ్లోర్‌లీడర్ జనిపెల్ల రమేష్‌బాబు మాట్లాడుతూ తన వార్డులో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయడం లేదంటూ నిరసన తెలిపి సమావేశం నుంచి వాకౌట్ చేశారు. వైసీపీ కౌన్సిలర్ కాశి బాలమునికుమారి నగర పంచాయతీలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు రూ.2.25 కోట్లు ఖర్చులపై వివరాలను ఇవ్వాలంటూ పట్టుబట్టారు. సబ్‌ప్లాన్ నిధులకు సంబంధించి జీవో కాపీ, 13వ వార్డుకు సంబంధించిన సబ్ ప్లాన్ నిధుల ఖర్చుల వివరాలు ఇవ్వాలని కమిషనర్ పి.రవివర్మ, చైర్‌పర్సన్ శాంతకుమారిలు తెలిపినా మొత్తం 20 వార్డుల్లో జరిగిన సబ్‌ప్లాన్ నిధుల ఖర్చుల వివరాలు ఇవ్వాలని ఆమె పట్టుబట్టారు. మొత్తం వార్డుల వివరాలు ఇవ్వడం కుదరదని, కార్యాలయంలోకి వచ్చి ఆ నిధుల ఖర్చుల వివరాలను పరిశీలించుకోవచ్చునని వారు సూచించారు. తాను ఎస్సీ కౌన్సిలర్‌నని, సబ్‌ప్లాన్ నిధుల ఖర్చుల వివరాలన్నీ తెలుసుకోవల్సిన అవసరముందని చైర్‌పర్సన్ పోడియం ఎదుట బైఠాయించారు. దీంతో కమిషనర్ సబ్‌ప్లాన్ నిధులకు సంబంధించి ప్రభుత్వ జీవో కాపీని ఆమెకు అందించారు. దీనిపై ఆమె సంతృప్తిచెందక సమగ్ర వివరాలు ఇవ్వాలని భీష్మించి సమావేశం ముగిసేవరకు పోడియం ఎదుటే కూర్చుండిపోయి తన నిరసన తెలిపారు. రెగ్యులర్ ఏఈ బదిలీపై వెళ్లిపోవడంతో కాంట్రాక్టు పద్ధతిపై గ్రాడ్యుయేట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న బి.పూర్ణచంద్ర కుమార్ కాంట్రాక్టు కాలం ముగిసినా అతనిచే కార్యాలయంలో పనులు చేయించడంపై బాలమునికుమారి అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అంచనాలు రూపొందించిన 1వ వార్డులో మోటార్ రిపేరు ఖర్చులు, 18వ వార్డులో మంచినీటి పైపులైన్ మరమ్మతులు, 14వ వార్డులో సీసీ రోడ్డు పొడిగింపు పనులు తీర్మానాలపై బాలమునికుమారి అభ్యంతరం వ్యక్తంచేశారు. జీఈగా పనిచేసిన పూర్ణచంద్రకుమార్ ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల ఖర్చులు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం తదితర పనుల్లో అవకతవకలకు పాల్పడినట్టు అనుమానాలున్నాయని, అతనిచే పనులు చేయించేటప్పుడు ముందుగా కౌన్సిల్ ఆమోదం ఎందుకు తీసుకోలేదని ఆమె నిలదీశారు. దీనిపై కమిషనర్ రవివర్మ గ్రాడ్యుయేట్ ఇంజనీర్‌తో ఎందుకు పనులు చేయించవల్సివచ్చిందో వివరణ ఇచ్చినా అందుకు ఆమె సంతృప్తి చెందలేదు. 5వ వార్డులో డ్రైన్ నిర్మాణం చేపట్టి ఆరునెలలు అవుతున్నా ఇంకా పూర్తికాకపోవడం పట్ల ఆ వార్డు కౌన్సిలర్ ములపర్తి బాలకృష్ణ తీవ్ర నిరసన వ్యక్తంచేశారు. 9వ వార్డులో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులకు సంబంధించి రోడ్డు నిర్మాణపనులు తీసుకున్న కాంట్రాక్టర్ ఇంతవరకు పనులు ప్రారంభించలేదని, అతనిపై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ సలాది రమాదేవి ఫిర్యాదుచేశారు. 19వ వార్డులో డ్రైనేజీలో పూడికతీయడంలేదని కౌన్సిలర్ యల్లమిల్లి సీతాలక్ష్మి ఆవేదన వ్యక్తంచేశారు. 7వ తీర్మానంగా వీధిదీపాల నిర్వహణకు సంబంధించి పదిమందికి, డేటా ఎంట్రీఆపరేటర్లు ఇద్దరికి, మంచినీటి సరఫరా నిర్వహణకు 11మంది కాంట్రాక్టు సిబ్బందికి జీతాలు పెంపునకు సంబంధించిన తీర్మానాన్ని కౌన్సిలర్ బాలకృష్ణ, జగతా గోవిందరావులు అభ్యంతరం వ్యక్తంచేశారు. సమావేశంలో వివిధ నిధుల నుంచి పనులకు చెల్లింపు, సిబ్బంది జీతభత్యాలు, విద్యుత్‌చార్జీలు, ఇతర ఖర్చులకు సంబంధించి ఒకటో పద్దునుంచి రూ.1,12,586, రెండవ పద్దునుంచి రూ.4,79,856 చెల్లింపు బిల్లులను సమావేశం ఆమోదించింది. సమావేశంలో వైస్‌చైర్‌పర్సన్ దివి మహాలక్ష్మి, ఉద్యోగులు పాల్గొన్నారు.



చైర్‌పర్సన్ పోడియం వద్ద బైఠాయించిన కౌన్సిలర్

విశ్వజన కళా మండలి
40 వసంతాల వేడుకలు

ఐ.పోలవరం: హైదరాబాద్ రవీంద్రభారతిలో సెప్టెంబరు 7న విశ్వజన కళామండలి 40 వసంతాల వేడుకలు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు తెలిపారు. ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా అధ్యక్షుడు వడ్డి ఏడుకొండలు అధ్యక్షతన టి.కొత్తపల్లిలో బుధవారం సమావేశం జరిగింది. 40 వసంతాల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరవుతున్నట్టు తెలిపారు. సమావేశంలో జిల్లా సెక్రటరీ యడ్ల సురేష్‌కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు పరమట సుబ్బలక్ష్మి, మెండి కమల, రేవు శ్రీను, పండు మురళి, మచ్చా నాగబాబు, మోకా రామారావు పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాలకు
రుణమాఫీ జమచేయాలి

తాళ్లరేవు: రైతుల బ్యాంకు ఖాతాలకు మూడవ విడత రుణమాఫీను జమ చేయాలని వైసీపీ నాయకుడు చిట్టూరి వెంకటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ రైతుల ఖాతాలకు జమయితే పెట్టుబడులకు ఉపయోగపడుతుందని అన్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం:ఎమ్మెల్యే

కాట్రేనికోన: విద్యతోనే ప్రపంచాన్ని శాసించే సత్తా ఏర్పడుతుందని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. బుధవారం పల్లంకుర్రు పంచాయతీ పరిధిలో సాపేవారిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 22 మంది విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు నాగిడి నాగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు, సర్పంచ్ ఇసుకపట్ల అమ్మాజీ, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, బోనం సూరిబాబు, ఇసుకపట్ల రాంబాబు, తానింక శ్రీనివాస్, కాశి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.సునీల్ పాల్గొన్నారు.



విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దాట్ల

'ఉపాధి హామీ పథకాన్ని
నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం'

తాళ్లరేవు: ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధానాన్ని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు విరమించుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి కమిడి సత్య శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం తాళ్లరేవు లయన్స్ క్లబ్ హాలులో టేకుమూడి ఈశ్వరరావు అధ్యక్షతన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లావర్కుషాపు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి మధ్యాహ్న భోజనం పథకం, అంగన్‌వాడీలను ప్రవేటు సంస్థలకు అప్పగించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఉపాధి కూలీలకు పే స్లిప్‌లు ద్వారా పోస్టాఫీసుల ద్వారానే వేతనాలను అందివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, వల్లు రాజబాబు, దుప్పి అదృష్టదీపుడు, మందనక్క తనుకురాజు, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.



సమావేశంలో మట్లాడుతున్న జిల్లాకార్యదర్శి

సీపీఎస్ విధానం రద్దు చేయాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఐ.పోలవరం: ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానం రద్దుచేయాలని ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సీపీఎస్ ఉద్యోగులు సెప్టెంబరు 1న విజయవాడలో జరపతలపెట్టిన మిలియన్‌మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఐ.పోలవరం జడ్పీ పాఠశాల ఆవరణలో బుధవారం జరిగిన కార్యక్రమంలో మిలియన్ మార్చ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యూటీఎఫ్ అధ్యక్షుడు రేవు అప్పలస్వామి, ఎస్‌టీయూ ప్రతినిధి యు.వెంకట్రావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దంగుడుబియ్యం నారాయణరావు, పాఠశాల హెచ్‌ఎం పి.పాపారావు, ఎంవీఆర్ కృష్ణ, ఏజీ కృష్ణ, స్వామి, రామవేంద్రరావు పాల్గొన్నారు.

రుణమాఫీ అమలుచేయడంలో
ప్రభుత్వం విఫలం:వైసీపీ

కాట్రేనికోన: రైతులకు మూడో విడత రుణమాఫీ సకాలంలో వారి బ్యాంకుఖాతాల్లో జమ చేయడంలో టీడీపీ ప్రభుత్వం విఫలమైందని ముమ్మిడివరం నియోజకవర్గ వైసీపీ కోఆర్డినేటర్ పితాని బాలకృష్ణ ఆరోపించారు. రైతు పక్షపాతిగా గొప్పలు చెప్పుకునే టీడీపీ ప్రభుత్వ విధానాలను ఆయన ఎండగట్టారు. బుధవారం వైసీపీ మండల అధ్యక్షుడు నల్లా నరసింహమూర్తి అధ్యక్షతన స్థానిక ఆకొండి వ్యాసమూర్తి కల్యాణమండపంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. టీడీపీ ప్రభుత్వం మూడున్నరేళ్ల పాలనలో అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. వైసీపీ కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఏడిద చక్రపాణిరావు, పెయ్యల చిట్టిబాబు, పాలెపు ధర్మారావు, ముదునూరి శ్రీనురాజు, అక్కల శివరామ్, చీకురుమిల్లి ఓం నమశ్శివాయ, మోకా చంద్ర నాగరత్నం, గంటి వెంకటసుధాకర్, సంసాని నాగేశ్వరరావు, తృపటపల్లి నాగభూషణం, ర్యాలి వీరబాబు, యనమదల మహేశ్వరరావు, కముజు శ్రీనివాసరావు, కొప్పూరి బులిరాజు, కొప్పిశెట్టి జ్యోతి, బొమ్మిడి శ్రీనివాసరావు, వంకా ఏడుకొండలు, మట్టపర్తి వెంకటేశ్వరరావు, మోకా అప్పాజీ, చక్రి, గోనెమడతల వీరభద్రయ్య, సంగాని వీరబాబు, గెద్దాడ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పితాని బాలకృష్ణ

పితాని బాలకృష్ణ పరామర్శ

కాట్రేనికోన: కుండలేపుకు చెందిన వరసాల సూర్యప్రకాష్ ఇటీవల మరణించారు. ఆయన కుటుంబ సభ్యులను ముమ్మిడివరం వైసీపీ కోఆర్డినేటర్ పితాని బాలకృష్ణ బుధవారం పరామర్శించారు. కార్యక్రమంలో వైసీపీ అధ్యక్షుడు నల్లా నరసింహమూర్తి, ఏడిద చక్రపాణిరావు, పెయ్యల చిట్టిబాబు, దంగేటి మంగారావు, గోనెమడతల వీరభద్రయ్య, పిల్లి గోపి, సబ్బతి బాల, బి.ప్రసాద్, వి.గుణవేణి, కె.భరత్, వి.అనీల్, బళ్లవెంకన్నబాయి పాల్గొన్నారు.

• సినిమా గైడ్

ముమ్మిడివరం:

శ్రీవెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	లై

పోలీసుల దాడిలో వ్యక్తి అరెస్టు

పెద్దాపురం: స్థానిక ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ పరిధిలో బుధవారం పోలీసులు దాడి చేసి సారా కలిగియున్న అభియోగంపై ఒకరిని అరెస్టు చేశారు. సీఐ పి.నాగభూషణం కథనం ప్రకారం పెద్దాపురం మండలం వడ్లమూరు గ్రామానికి చెందిన దెయ్యాల శ్రీనును అరెస్టు చేశారు. అతని నుంచి 30 లీటర్ల సారాని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని స్థానిక మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా 15 రోజుల రిమాండ్ విధించారు. దాడుల నుంచి రంగంపేట ముకుం దవరం గ్రామానికి చెందిన గుత్తుల జగదీశ్వరరావు పరారీ అయినట్టు పోలీసులు తెలిపారు. ఈ దాడులలో ఎస్‌ఐలు ఎన్. కృష్ణప్రసాద్, పి.నాగసుబ్రహ్మణ్యం, పి.సూర్యరాంబాబు సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు సత్వరం పూర్తి చేయాలి

ఉపముఖ్యమంత్రి చినరాజప్ప

పెద్దాపురంనియోజకవర్గానికి మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని, ఇప్ప టికే ప్రారంభమైన పనులను పూర్తి చేయాలని ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో అధికారులు,ప్రజాప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిన్న బ్రహ్మదేవం, అనూరు, కొండపల్లి, జి.రాగంపేట, వడ్లమూరు గ్రామాల్లో గృహ నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామాల సర్పంచ్‌లు లబ్ధిదారుల జాబితా తయారు చేసి అందజేయాలని రాజప్ప పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 11 గ్రామాలలో మంజూరైన 2176 వ్యక్తిగత మరుగుదొడ్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. సామర్లకోట నుంచి పెద్దాపురం బైపాస్ రోడ్డు వరకు జరుగుతున్న రోడ్డు వెడల్పు నిర్మాణానికి ఆటంకాలు తొలగించాలని రాజప్ప పేర్కొన్నారు. రోడ్డుకు పక్కగా ఉన్న విద్యుత్ స్తంభాలను, ట్రాన్స్ ఫార్మర్లను తొలగించేందుకు వీలుగా వెంటనే టెండర్లు పిలవాలని పేర్కొన్నారు. ఈ విషయంలో ఆర్అండ్‌బీ అధికారులు చొరవ తీసుకుని రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయలన్నారు. మహారాణి కళాశాల ఎదురుగా నిర్మిస్తున్న ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చే యాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పలు గ్రామాలకు సంబంధించిన పనుల విషయంలో రెవెన్యూ, పబ్లిక్ హెల్త్. హౌసింగ్, ఆర్అండ్‌బీ, విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ సూరిబాబురాజు, ఎంఆర్‌వో గోగుల వరహాలయ్య, పంచాయతీ రాజ్ డీఈ హరినాధరావు, పెద్దాపురం, సామర్లకోట పట్టణ అధ్యక్షుడు రంధి సత్యనారాయణ, అడబాల కుమారస్వామి, ఎంపీపీ మోర్తా, మన్యం చంద్రరరావు, గుడా డైరెక్టర్ ఎలిశెట్టి నాని, పెద్దాపురం మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొరిపురి రాజు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాజప్ప

2న తిరుపతిలో గీతా పారాయణం

పెద్దాపురం రూరల్ మండలంలోని తిరుపతి శృంగార వల్లభ స్వామి దేవస్థానంలో ఈ నెల 2న భగవద్గీత ప్రచార సమితి ఆధ్వ ర్యంలో గీతాపారాయణం నిర్వహించనున్నట్టు సమితి కన్వీనర్ పచ్చిపాల ప్రసాదరావు (గోరింట ప్రసాద్) తెలిపారు. సమితి వ్యవస్థాపకుడు మల్లిఖార్జున స్వామి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ రత్నప్రశాంంతి

సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి: ఏడీఏ

పెద్దాపురం రూరల్ : రైతులు పంటల సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని ఏడీఏ ఎం.రత్నప్రశాంతి పేర్కొన్నారు. మండలంలోని జె.తిమ్మాపురంలో బుధవారం ఆత్మ పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన క్షేత్ర పాఠశాల కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రైతులు ఎప్పటికప్పుడు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. రైతు ముత్యాల పాపారావు వ్యవసాయ క్షేత్రంలో రైతులకు ఆమె పలు సూచనలు తెలియచేశారు. వరి సాగులో పొలంబడికి నాలుగు సూత్రాలను రైతులకు వివరించారు. ఆరోగ్యవంతమైన పైరును పెం చడం, మిత్ర పురుగులను సంరక్షించడం, క్రమం తప్పకుండా పైరును పరిశీలించడం, రైతులకు సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించడం మొదలయిన విషయాలను వివరించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ సీఆర్‌పీ ప్రసాద్ ఇంగువ కషాయం, నీమాస్త్రం, అగ్ని అస్త్రం తయారు చేసే విధానంపై రైతులకు అవగాహన కలించారు. ఈ కార్యక్రమంలో ఆత్మా బీటీఎం ఊబా రంజని, ఏటీఎం సీహెచ్ నాగబాబు, అభ్యుదయ రైతులు మట్టపర్తి రాంబాబు, ఆట్రు వీరవెంకట్రావు, జాస్తి పెద వీర్రాజు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు త్వరలో టెండర్ల ఖరారు

● హోంమంత్రి



సామర్లకోట:సామర్లకోట-పెద్దాపురం రోడ్డు విస్తరణ పనులకు టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప బుధవారం ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. సుమారు ఎనిమిది కిలోమీటర్ల పొడవుగల ఈ రోడ్డులో విస్తరణలో భాగంగా అవరోధంగా ఉన్న చెట్లను కూల్చివేసే పనులను దాదాపు పూర్తి చేశారు. విద్యుత్ స్తంభాలు రోడ్డు విస్తరణకు అనుగుణంగా మార్పు చేసేందుకు సామర్లకోట, పెద్దాపురం మున్సిపాలిటీలు సమకూర్చనున్న నిధులకు చెంది ఇప్పటికే ఉన్నతాధికారులతో ఒక నిర్ణయానికి వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి దీనికి అదనంగా నిధులు కేటాయించి విద్యుత్ శాఖకు చెల్లించేలా హోంమంత్రి రాజప్ప చర్యలు చేపట్టారు. దీనికి సంబంధించి రెండు మున్సిపాలిటీల కమిషనర్లు, ఆర్అండ్‌బీ అధికారులతో బుధవారం హోంమంత్రి సమీక్షించారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొని ఆటో డ్రైవర్ మృతి

పెద్దాపురం రూరల్ : పెద్దాపురం మండలంలోని సీబీ దేవం మర్రిపూడి రహదారిలో విద్యుత్ స్తంభాన్ని ఢీకొని ఆటో డ్రైవర్ మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మర్రిపూడి గ్రామానికి చెందిన పిల్లి భద్ర (35) సీబీ దేవం గ్రామానికి సరుకు తీసుకువచ్చి తిరిగి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో రహదారికి పక్కగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని అదుపు తప్పి బలంగా ఢీ కొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

● సినిమా గైడ్

సామర్లకోట:

జయలక్ష్మి1	ఆనందో బ్రహ్మ
జయలక్ష్మి2	జయ జానకీనాయక
సత్యకృష్ణ	అర్జున్‌రెడ్డి
విఘ్నేశ్వర	---

పెద్దాపురం:

లలిత	వివేకం
శ్రీలలిత	జయ జానకీనాయక
అరుణ	లై
వీరభద్ర	నేనే రాజు నేనే మంత్రి

'ఉద్యమాలతో తెలుగును రక్షించుకుందాం'

పెద్దాపురం: ప్రమాదపుటంచున ఉన్న తెలుగు భాషను ఉద్యమాల ద్వారా రక్షి ంచుకోవాలని సాహితీ స్రవంతి జిల్లా గౌరవ అధ్యక్షుడు వుయ్యపు హనుమంతరావు అన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో బుధవారం జరిగిన తెలుగు భాషా దినోత్సవంలో ఆయన ప్రసంగించారు. భవిష్యత్తులో విద్యాభివృద్ధికి ఉపాధి ఉన్నతికి ఇంగ్లీష్ భాష అవసరమనే భావం అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్ర ప్రదేశ్‌లో చొప్పించే ప్రయత్నం జరుగుతుందన్నారు. తెలుగు భాషను రక్షించుకోవడానికి ఉద్యమ బాట పట్టాలని పిలుపు నిచ్చారు. సాహితి స్రవంతి పట్టణ అధ్యక్షుడు జోస్యుల కృష్ణబాబు మాట్లాడుతూ ఏ భాష అయినా 30 శాతం మంది మాట్లాడటం మానివేస్తే అది కనుమరుగైపోతుందని, ఈ ప్రమాదం తెలుగుభాషకు పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో కాకినాడ సాహితి స్రవంతి అధ్యక్షుడు మార్ని జానకీరాం, తెలుగు పండితులు పేపకాయల ప్రసాద్, యూటీఎఫ్ నాయకులు రాంకుమార్, గ్రంథాలయాధికారి సలాది సత్యనారాయణ, చల్లా విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు కార్యక్రమంలో డి.కృష్ణ, అమృత, నమ్రత, తెలుగుభాష ఔన్నత్యంపై గీతాలు ఆలపించారు.


గిడుగు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సభ్యులు

చర్మకారుల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలి

సామర్లకోట: చర్మకారుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని చర్మకారుల సం క్షేమ సంఘం వ్యవస్థాపక అధ్య క్షుడు వేళంగి శ్యామ్ డిమాండ్ చేశారు. జిల్లా చర్మకారుల సంక్షేమ సంఘం సమావేశం బుధవారం పెన్షన్ లైన్ రోడ్డులోని కల్యాణమండపం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల చర్మకారులకు, డప్పు, చెప్పు కళాకారులకు నెలకు రూ.2వేలు పింఛను ఇస్తామని ప్రకటించినప్పటికీ, నేటికి కార్యరూపం దాల్చలేదన్నారు. ప్రభుత్వం పేదవారికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో లిడ్‌క్యాప్ సంస్థకు ఛైర్మన్‌ను నియమించకపోవ డంతో చర్మకార వృత్తిలో ఉన్న పేదలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించి దళితుల ఐక్యతకు దెబ్బతీసే విధంగా వ్యవహరించడం విచారకరమన్నారు. ఈ సమావేశంలో సనమండ వీరాస్వామి, జి.లక్ష్మీనారాయణ, నేదూరి దుర్గ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న వేళంగి శ్యామ్ తదితరులు

గుర్తు తెలియని మృతదేహం

సామర్లకోట: సామర్లకోట గోదావరి కాలువలో బుధవారం రాత్రి సుమారు 45 సంవత్సరాలు నిండిన మహిళ మృత దేహాన్ని సామర్లకోట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జి.మేడపాడు ఎగువ ప్రాంతాల నుంచి కాల్వలో నీటి ప్రవాహానికి తెలియాడుతూ సామర్లకోట లాకుల సమీపానికి చేరుకోవడంతో పోలీసులు ఒడ్డుకు చేర్చి మహిళ మృత దేహాన్ని ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.


రోడ్డుపై సంచరిస్తున్న వీధి కుక్కలు

కుక్కలు బాబోయ్ కుక్కలు

పెద్దాపురం రూరల్ : మండల పరిధిలోని గ్రామాల్లో కుక్కలు యథేచ్ఛగా వీధుల్లో సంచరించడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ముఖ్యంగా పెద్దాపురం నుంచి కాండ్రకోట గ్రామం వెళ్లే ప్రధాన రహదారిలో పరిస్థితి భయాందోళన కలిగిస్తోంది. ఆ రహదారిలో ప్రయాణించాలంటేనే ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వాహనాలపై వెళ్లే వారిని దాడి చేస్తున్నాయి. చిన్నారులను బయటకు పంపాలంటేనే భయమేస్తోందని తల్లిందండ్రులు వాపోతున్నారు. పైగా రాత్రి సమయాల్లో వీధుల్లోకి వచ్చి అరవడంతో ప్రజలు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ఇటీవల కుక్కల భారిన పడి తీవ్రంగా గాయపడ్డారు. తక్షణమే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

హోంమంత్రి చినరాజప్ప పరామర్శ



సామర్లకోట: మండల ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు రాము బాబ్జి కుటుంబ సభ్యులను హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప బుధవారం పరామర్శించారు. బాబ్జి సతీమణి ఉష ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. ఈ సందర్భంగా హోంమంత్రి బాబ్జి అతని కుటుంబ సభ్యులు దనీషా, సూరిబాబు, వీరబాబు తదితరులను పరామర్శించి సానుభూతి తెలిపారు. సీనియర్ కౌన్సిలర్ మన్యం చంద్రరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అడబాల కుమారస్వామి, ఎస్‌సీ, ఎస్‌టీ విజిలెన్స్ మానటరింగ్ సెల్ సభ్యుడు బడుగు శ్రీకాంత్ భీమేశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కంటే జగదీష్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కంచి మహా సంస్థానంలో కలెక్టర్ పూజలు

సామర్లకోట: కంచి మహా సంస్థానంలో బుధవారం కలెక్టర్ కార్తికేయ మిశ్రా ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అత్యంత గోప్యంగా కలెక్టర్ మిశ్రా సామర్లకోటకు ఒక ప్రయివేటు వాహనంలో చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతిశాస్త్రితో కొద్దిసేపు ఆంత రంగికంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు గణపతి శాస్త్రి చేతుల మీదుగా తీర్థప్రసాదాలు స్వీకరించి శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు.


కంచి మహా సంస్థానంలో కలెక్టర్

గణనాధుడికి వైభవంగా గరికపూజ



మామిడికుదురు: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా అప్పనపల్లిలో ఏర్పాటు చేసిన గణనాధునికి గరికపూజ, గణపతి హోమాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. సిద్ధివినాయక ఫ్యాన్సీ వర్తక సంఘం ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. స్వామివారికి నిర్వహించిన గరిక పూజలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

● మినీ ఇంటర్వ్యూ



గణపతి నవరాత్రులకు అనుమతి తప్పనిసరి

భీమరాజు, ఎస్ఐ(అంబాజీపేట)

● మండలంలో ఎన్ని మందిరాలు ఏర్పాటు చేశారు?

మండలంలో సుమారు 66 చోట్ల గణపతి మందిరాలను ఏర్పాటు చేశారు. దీనికి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఆయా కమిటీ సభ్యులకు సూచించాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అనుమతి తీసుకోని వారిపై చర్యలు తీసుకొంటాం.

● దొంగలను అరికట్టేందుకు ఏం చర్యలు తీసుకొంటున్నారు?

దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశాం. ఇళ్ళను వదలి ఇతర ప్రాంతాలకు వెళ్ళే వారు ఇంటి పక్కన ఉన్న వారికి, స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి.

● ట్రాఫిక్ నియంత్రణకు ఏం చర్యలు తీసుకొంటున్నారు?

ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బందిని నియమించి చర్యలు తీసుకొంటున్నాం. సాయంత్రం సమయాలలో దుకాణదారులు సహకరించి ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేయాలి.

● ఈవ్ టీజింగ్‌పై ఏం చర్యలు తీసుకొంటున్నారు?

మండలంలో ఈవ్ టీజింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకొంటున్నాం. పలు కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి ర్యాగింగ్ వలన కలిగే నష్టాలను వివరిస్తున్నాం.

నియోజకవర్గ అభివృద్ధికి రూ.12కోట్ల నిధులు



చంద్రన్నబాట నిధులు మంజూరు పత్రాన్ని డీఈ చంటిబాబుకు అందజేస్తున్న ఎమ్మెల్యే పులపర్తి

పి.గన్నవరం రూరల్: నియోజకవర్గ అభివృద్ధికి రూ.12 కోట్ల నిధులు మంజూరైనట్టు ఎమ్మెల్యే పులపర్తి నారాయణ మూర్తి పేర్కొన్నారు. బుధవారం ఆయన నివాసంలో మాట్లాడుతూ చంద్రన్నబాట ద్వారా నియోజకవర్గానికి రూ.1.47 కోట్ల నిధులు మంజూరైనట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధులతో నియోజకవర్గంలోని శివారు ప్రాంతాల అభివృద్ధి నిమిత్తం వినియోగిస్తామన్నారు. నియోజకవర్గంలో భూగర్భ డ్రైనేజీల నిమిత్తం రూ.3.75కోట్ల నిధులు మంజూరైనట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ నిధులను పి.గన్నవరంలో వినియోగిస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.

బాలయోగి కాలనీలో రహదారుల అభివృద్ధికి ప్రణాళికలు: పి.గన్నవరం శివారు బాలయోగికాలనీ అభివృద్ధి నిమిత్తం రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. కాలనీలో కొంతభాగం పల్లపు ప్రాంతం కావడంతో మురుగు నీరు నిల్వ ఉంటుందని, డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. హైస్కూలు రోడ్డులో రహదారి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి రూ.70 లక్షలు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేతోపాటు పంచాయతీరాజ్ డీఈఈ కె.చంటిబాబు, ఏఈఈ సత్యనారాయణ, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు పులపర్తి రవిబాబు తదితరులు పాల్గొన్నారు.



శానిటరీ నాప్‌కిన్స్‌పై జీఎస్టీ ఎత్తివేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న మహిళా ఉపాధ్యాయులు

జీఎస్టీని ఎత్తివేయాలి

పి.గన్నవరం రూరల్: పి.గన్నవరం యూటీఎఫ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళలు, బాలికలు ఉపయోగించే శానిటరీ నాప్‌కిన్స్‌పై జీఎస్టీ ఎత్తివేయాలని తహసీల్దార్ డి.సునీల్‌బాబుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కె.సుజాతరాణి, బి.విట్టితల్లి, సీహెచ్ అన్నపూర్ణ, సి.పద్మావతి, కె.గంగాభవాని, జి.రాణి, జి.వరలక్ష్మి, కె.వెంకటలక్ష్మి, జి.రజనీ, జీఎస్ వాణి తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపు సీజ్

అంబాజీపేట: అంబాజీపేట అమలాపురం రహదారి పక్కన ఉన్న శ్రీ గాయత్రి వైన్ షాపును బుధవారం అమలాపురం ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. బెల్ట్‌షాపులకు మద్యం విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో మాచవరంలో బెల్ట్‌షాపు నిర్వహిస్తున్న దుకాణంపై దాడి చేశారు. దాని నిర్వాహకుడి నుంచి వివరాలు సేకరించగా అంబాజీపేటలోని శ్రీగాయత్రి వైన్స్ షాపు వద్ద నుంచి తెచ్చినట్లు ఎక్సైజ్ అధికారులకు వివరించారు. దీంతో సీఐ కె.గిరిధర్, ఎస్ఐ ఎన్.వి.రమణమూర్తి ఆధ్వర్యంలో గాయత్రి షాపును సీజ్ చేశారు. బెల్ట్‌షాపు నిర్వాహకుడి నుంచి మద్యాన్ని స్వాధీనం చేసుకొన్నట్లు సీఐ తెలిపారు.



అయినవిల్లిలో వేదవిద్వత్ సభ జరుగుతున్న దృశ్యం



గంగలకుర్రులో నిర్వహించిన లక్ష్మీగణపతి హోమంలో పాల్గొన్న ఎస్ఐ భీమరాజు

వేదఘోషతో మార్మోగిన అయినవిల్లి

అయినవిల్లి: అయినవిల్లి సిద్ధివినాయకుని ఆలయం వేదఘోషతో మార్మోగింది. బుధవారం చవితి ఉత్సవాల్లో భాగంగా శ్రీ మ్మేశ్వరస్వామి సన్నిధిలో గుళ్లపల్లి దత్తాత్రేయ ఘనాపాఠి అధ్యక్షతన శ్రీవిష్ణుభట్ల సుబ్రహ్మణ్య ఘనాపాఠి ఆధ్వర్యంలో వేద విద్వత్‌సభ జరిగింది. వేదపండితులను ఆలయ కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ, చైర్మన్ రావిపాటి సుబ్బరాజులు సత్కరించారు. కార్యక్రమంలో సిద్ధివినాయక దేవస్థానం వేదపండితులు కప్పగంతుల సూర్యనారాయణశర్మ, ప్రధానార్చకులు అయినవిల్లి సూర్యనారాయణమూర్తి, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

వీరేశ్వరస్వామి చైర్మన్ పూజలు: అయినవిల్లి సిద్ధివినాయకుని సన్నిధిలో మురమళ్ల వీరేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ పూజలు నిర్వహించారు. బుధవారం వీరేశ్వరస్వామి ఆలయ చైర్మన్ జంపన భీమరాజు కుటుంబ సమేతంగా వినాయకుని దర్శించుకుని పూజలు చేశారు. కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ వారిని సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు.



సిద్ధివినాయకుని సన్నిధిలో వీరేశ్వరస్వామి ఆలయ చైర్మన్ పూజలు చేస్తున్న దృశ్యం

● అంబాజీపేట

సీపీఎస్ మిలియన్ మార్చ్‌కు యూటీఎఫ్ మద్దతు

రాజోలు: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజోలు మండలశాఖ యూటీఎఫ్ కార్యాలయంలో అధ్యక్షుడు ఉండవల్లి శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 1వ తేదీన జరగబోయే సీపీఎస్ మిలియన్ మార్చ్‌కు మద్దతు తెలిపారు. సీపీఎస్ మిలియన్‌మార్చ్‌కు ఉపాధ్యాయులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండలశాఖ గౌరవ అధ్యక్షుడు చింతా దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి కడలి రామ్‌కుమార్, మట్టపర్తి నరసింహరావు, జీఎస్‌వీఎస్ మూర్తి, జి.బృహస్పతి, ఎం.సుబ్బారావు, రేకపల్లి నాగేశ్వరరావు, బిళ్ల రాచయ్య, గటిగంటి శ్రీనివాస్, కె.ఏసుబాబు, జీవీ భాస్కరరావు, వైవీఎస్ ప్రసాద్, కేవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తమలపాకుల అలంకరణలో గణపతి

అంబాజీపేట: తహసీల్దార్ కార్యాలయం వద్దనున్న శ్రీలక్ష్మీగణపతిని తమలపాకులతో ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు మర్ల శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో స్వామివారిని సుందరంగా అలంకరించారు. ఆలయంలో మహిళా భక్తుల ఆధ్వర్యంలో లలితాపారాయణం ఆలపించారు. మండలంలో ఏర్పాటు చేసిన గణపతి మందిరాలలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. మండలంలోని గంగలకుర్రు పాత పంచాయతీ వద్ద నెలకొల్పిన సిద్ధివినాయక పందిరి వద్ద లక్ష్మీగణపతి హోమం, గరికపూజ నిర్వహించారు. ఈ పూజలలో ఎస్ఐ రుద్రరాజు భీమరాజు, నీటి సంఘం అధ్యక్షుడు గుంటూరి మురళీకృష్ణంరాజు, చిక్కం ఏసు, వంగా రామకృష్ణ తదితరులు ప్రత్యేక పూజలను నిర్వహించారు.



ఉపాధ్యాయుల డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేస్తున్న నాయకులు

4న జరిగే ధర్నాను

విజయవంతం చేయాలి

పి.గన్నవరం రూరల్: ఎస్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబరు 4వ తేదీన డీఈవో కార్యాలయం నుంచి చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో తరలిరావాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీ శేఖర్ పేర్కొన్నారు. పి.గన్నవరంలో బుధవారం ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షుడు కొలిశెట్టి దుర్గారావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు సంవత్సరాలుగా నిలిచిన పండిట్, పీఈటీ అప్‌గ్రేడేషన్, ప్రమోషన్లను చేపట్టాలని, వేసవి సెలవుల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జీఎస్ఎం నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి కె.గోపాలకృష్ణ, నేరేడుమిల్లి సత్యనారాయణ, సీహెచ్ రాంబాబు, పోల్నాటి నాగప్రసాద్, అరిగెల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

తాటిపాక:

శ్రీలక్ష్మి	జయ జానకి నాయక
పద్మప్రియ	నేనే రాజు నేనే మంత్రి
వెంకటేశ్వర	వివేకం
శ్రీనివాస	అర్జున్‌రెడ్డి

అంబాజీపేట:

వీరభద్ర	దువ్వాడ జగన్నాథం

వర్షాలు కురుస్తుండడంతో దోమల ప్రభావం పెరిగింది. ఈ దోమల వల్ల ప్రజలు వివిధ వ్యాధుల బారిన పడుతున్నారు. జిల్లాలో డెంగీ వ్యాధి తీవ్రతరం అయినట్టు వైద్య ఆరోగ్య శాఖ గుర్తించింది. డెంగీ, చికున్ గున్యా, స్వైన్‌ఫ్లూ వంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించింది. సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై తగు మార్గదర్శకాలను జారీ చేసింది. గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, అవసరమైన మందులను కూడా సిద్ధంగా ఉంచాలని ఆదేశించింది. ఈ క్రమంలో జిల్లావాసులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ మహమ్మారి బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. ఉదయం మాత్రమే సంచరించే డెండీ కారక దోమలు పెరగకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. నీటి నిల్వ లేకుండా చెత్తకు తావివ్వకుండా జాగ్రత్తపడాలి.



దోమకు చెలగాటం.. మనిషికి డెంగీ సంకటం

జిల్లాలో పరిస్థితి ఇదీ..

ప్రతి వర్షాకాలంలో జిల్లాలో ఈ వ్యాధి విజృంభిస్తోంది. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం, మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెంది ఈ వ్యాధికి కారణమవుతుంది. జిల్లాలో ప్రతి సంవత్సరం వందల మంది ఈ వ్యాధిబారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో, జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాల్ల డెంగీ ప్రబలిన దాఖలాలున్నాయి.

టైగర్ దోమ ప్రత్యేకతలు

ఎడిస్ ఈజిప్టై దోమ కొన్ని ప్రత్యేక లక్షణాలు కలిగి ఉంటుంది. పులికి ఉన్నట్లుగా ఒంటిమీద చారలుంటాయి. ఇంది మురుగు నీటికంటే మంచి నీటి నిల్లలలోనే జీవించి గుడ్లు పెట్టడానికి ఇష్టపడుతుం ది. పెద్దగా ఎరగలేదు. రోజంతా ఎగిరినా వంద గజాలకు మించి ప్రయాణం చేయలేదు. పగలు కుట్టి రాత్రి నిద్రపోతుంది. అందులోనూ సాయంత్రం ఐదుగంటల నుంచి ఆరుగంటల లోపు మాత్రమే ఎక్కువగా కుడుతుంది. ఇంటిచుట్టు పక్కల నిల్వ నీరుంటే దానిలో కిరోసిన్, ఆయిల్ చల్లడం ద్వారా దోమలార్వాలను మట్టుపెట్టవచ్చు. తద్వారా వాటి నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

డెంగ్యూ జ్వరం అంటే ఏమిటి..?

మెదడువాపు వ్యాధికి కారణమైన 'ఆర్బోవైరస్' జాతి టైగర్ రకానికి చెందిన 'ఎడిస్ ఈజిప్టై' అనే దోమ వాహకంగా వచ్చే జ్వరాన్ని డెంగీ్యజ్వరం అంటారు. ఈ వ్యాధికి ఏడీస్ జ్వరం, బోగట్ జ్వరం, బ్రేక్‌బోన్ జ్వరం, డాండీ జ్వరం, సోలార్ జ్వరం, స్టిఫ్‌నెక్ జ్వరం అనే పేర్లున్నాయి. ఈ జ్వరాన్ని కలిగించే దోమ పగలు మాత్రమే కుడుతుంది. అయిదే పగలు కుట్టే దోమలన్నీ ఏడీస్ దోములు కాదు. ప్రపంచ వ్యాప్తంగా ఏటా 5-10 కోట్ల మంది డెంగ్యూ భారినపడుతున్నారు. ప్రపంచంలో నూటికి 40 మంది డెంగీ జ్వరం రాగల పరిస్థితుల్లో జీవిస్తున్నారు. ఆగస్టు, నవంబర్ మధ్యలో ఎక్కువ సంఖ్యలో రోగులు నమోదవుతున్నారు.

నాలుగు దశలు

ఈ వ్యాధి లక్షణాలను నాగులు దశలుగా విభజించారు. అందులో మొదటి దశ హఠాత్తుగా తీవ్రమైన జ్వరం, తలనొప్పి, నుదుటి మధ్యలో నొప్పి కనుగుడ్ల వెనుక నొప్పి, కొద్దిగా గొంతునొప్పి, కీళ్లు, కండరాల్లో తీవ్రమైన నొప్పి, చర్మం పై పొక్కులు రావడం, ఆకలి మందగించడం, రుచి తెలియకపోవటం, మలబద్ధకం, వాంతులు, వికారం, నీరసం ఉంటాయి.

● రెండో దశలో మొదటి దశలోని లక్షణాలతో పాటు చిగుళ్ల నుంచి రక్తం, నోటి దగ్గర నుంచి మలద్వారం దాకా రక్తం కారటం, తెల్ల రక్తకణాలలో ప్లేట్‌లేట్స్ తగ్గిపోవడం వంటి మొదలైన ప్రమాదకరమైన లక్షణాలుంటాయి. జ్వరం మొదట్లో రెండు మూడు రోజులు వచ్చి తగ్గి, రెండు రోజుల తర్వాత మరలా తీవ్రంగా రావచ్చు. ఈ రెండు దశలు అందరిలో ఇలా స్పష్టంగా తెలియకపోవచ్చు. జ్వరం తగ్గిపోతున్న దశలో ముఖంమీదకాని, కాళ్ల మీద కాని, చాతిమీద కాని ఎర్రని దద్దులు రక్తం కదుములు కట్టినట్లు వస్తాయి. సకాలంలో గుర్తించలేకోపోతే పొట్టలోనూ, మెదడులోనూ, శరీరంలోనూ రక్తస్రావం అయి ప్రాణాప్రాయం కావచ్చు. నూటికి ఒక్కరికి ఈ వ్యాధి రెండు మూడు దశల్లోకి వెళ్లవచ్చు.

● మూడో దశలో పై రెండు దశల లక్షణాలతోపాటు రక్తప్రసరణ వ్యవస్థ దెబ్బతిని మతిస్థిమితం తప్పటం, కలవరింతలు, అపస్మారకం మొదలైన లక్షణాలు ఉంటాయి. ఈ లక్షణాల సముదాయాన్ని డెంగ్యూ షాక్ సిండ్రోమ్ అంటారు. దీపి వలప నోగిలో నరకతసోటే తగ్గిసోవటం. స్పృహ తప్పటం, ఒళ్లు చల్లబడటం, నాటి అందకపోవటం ప్రమాదం పూర్తిస్థాయికి చేరుతుంది.

● నాలుగో దశలో రక్తస్రావంతో షాక్‌లోకి పోవచ్చు. ప్రాణాప్రాయం జరగవచ్చు. జ్వరం వచ్చిన వారిలో 200 మందిలో ఐదుగురు చనిపోయే ప్రమాదం ఉంది.

కొద్దిపాటి జాగ్రత్తలతో జ్వరాలకు దూరం

పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణే ప్రధాన ఆయుధం

వ్యాధి నిర్ధారణ

మలేరియా అయితే చలి, వణుకు ఉంటాయి. జ్వరం తీవ్రంగా వచ్చి అంత వేగంగా తగ్గుతుంది. జ్వరం లేనప్పుడు రోగి మామూలుగా ఉంటాడు. టైపాయిడ్ అయితే జ్వరం రోజురోజుకి కొద్దికొద్దిగా పెరుగుతుంది డెంగ్యూలో జ్వరం, ఒళ్లు నొప్పులు తీవ్రంగా ఉంటాయి.

వైద్య పరీక్షలు

● రక్త పరీక్షలు డెంగీని నిర్ధారించగలవు. సాధారణంగా ఆరోగ్యవంతులకు ప్లేట్‌లెట్ కణాలు 1.50లక్షల నుంచి నాలుగు లక్షల మధ్య ఉండాలి. వీటి సంఖ్య లక్షల్లో పడిపోతే డెంగీ అని అనుమానించాలి.

● సంపూర్ణ రక్తపరీక్ష ప్రతీరోజూ చేయించాలి. తెల్ల రక్తకణాల సంఖ్య ప్లేట్‌లెట్ కణాల సంఖ్య చూసుకొంటూ ఉండాలి.

●డబ్ల్యూబీసీ(తెల్ల రక్త) కణాల సంఖ్య తగ్గితే రోగజీవులను ఎదుర్కొనే యంత్రాంగం దెబ్బతింటుంది. సీరం తీసుకొని చేసే క్లిట్ పద్ధతి వచ్చింది.

డెంగీ నివారణ..

● ప్రస్తుత పరిస్థితుల్లో దోమ కాటు నివారణ చర్యలే సరయిన పరిష్కారం. దోమల నివారణ, దోమల నివారణ చర్యలన్నీ చేపట్టాలి.

● ఇంత వరకు డెంగీకి వ్యాక్సిన్ లేదు.

● ఎయిర్ కూలర్లు, పూలకుండీలలో నీళ్ల వారానికోకసారి పారపోయాలి.

● బయట పెట్టిన, పగిలిపోయిన తొట్లు, రోళ్లు, టైర్లు, తపేలాలు, టెంకాయ చిప్పలు, డబ్బాలలో నీళ్ల నిల్వ ఉండకుండా చూడాలి.

● నీటి తొట్ల మీద, ఓవర్ హెడ్ ట్యాంకుల మీద, మంచినీళ్ల బిందెల మీద, గ్లాసుల మీద నీళ్లలో దోమలు గుడ్లు పెట్టకుండా మూతలు పెట్టుకోవాలి.

● నిల్వ నీళ్లు ఇంట్లో ఉన్నా, వీధుల్లో ఉన్నా వారానికోసారి వెళ్లబెట్టాలి.

● మురికి నీరు ఉండే చోట్ల ట్రాక్టర్ల నుంచి తీసివేసిన మడ్డి ఆయిల్‌కు ఇసుక కలిపి చల్లాలి.

● మంచినీళ్ల నిల్వ ఉండే చోట్లలో గంబూజియా చేపలను వదలాది. ఈ చేపలు దోమల గుడ్లు, లార్వా ప్యూపాలను తినేస్తాయి.

● వీధుల్లో మెషీన్‌తో ఫ్యూమిగేషన్ చేసినప్పుడు కిటికీలు, తలుపులూ తెరచి ఉంటే ఆ మందు ఇళ్లలోనికి వచ్చి దోమలను తరిమేస్తాయి.

●ఆల్ అవుట్, మస్కిటో కాయిల్స్, ఒడోమాస్ పూత మందు లాంటివి వాడటం సురక్షితం అని నిర్ధారణ ఇంత వరకు లేదు. వాటికి బదులుగా నిప్పుల్లో వేపాకు వేసి పొగపెట్టినా ఇంట్లోంచి దోమలు పారిపోతాయి.

● కిటికీలకు ప్లాస్టిక్ దోమతెరలు బిగించుకోవాలి.

● డెంగీకి నిర్దిష్ట వైద్యం లేదు. నివారణే అతి ముఖ్యం. అందులోనూ దోమలు కట్టుకుండానూ, చుట్టు పక్కల పెరగకుండానూ చూసుకోవటం చాలా అవసరం.

● దోమ తెరలు వాడటం మంచిది. దోమ తెరకొనలేని వారు రెండు పాత చీరలను ఒకదాని మీద ఒకటి వేసి కుట్టి దోమ తెరగా మార్చుకోవచ్చు.


● దోమల నియంత్రణ వలన డెంగీనే కాక, మలేరియా, మెదడువాపు, చికెన్ గున్యా, బోదకాలు వ్యాధులను కూడా నివారించవచ్చు.

తీవ్రత ప్రకారం రకాలు

1. అన్ డిఫరెన్షియేటెడ్ ఫీవర్ - ఇతర సాధారణ జ్వరాల్లాగే ఉంటుంది.
2. డెంగ్యూ హెమరెజిక్ ఫీవర్- అంతర్గత అవయవాల్లో రక్త స్రావం అవుతుంది.
3. డెంగ్యూ హెమరెజిక్ షాక్ - అవయవాల్లో అంతర్గత రక్త స్రావంతో పాటు, బీపీ పడిపోయి షాక్‌లోకి వెళ్లడం.

పగటి పూట జాగ్రత్త

ఏ వ్యాధి విషయంలో అయినా చికిత్స కంటే నివారణ ఎంతో మేలు, డెంగ్యూకు కారణమయ్యే టైగర్‌దోమ రాత్రి పూట కాకుండా పట్టపగలే స్వైర విహారం చేస్తుంది. నిల్వ నీటిలో సంతానోత్పత్తి చేసుకుంటుంది. ఈ ప్రక్రియకు పది రోజుల వ్యవధి పడుతుంది. కాబట్టి ఇల్లు, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా ఒకరోజు నీటిని పూర్తిగా ఖాళీ చేసి డ్రై డేగా పాటించాలి. ఇంట్లోని మూలల్లో, చీకటి ప్రదేశంలో, చల్లని ప్రదేశంలో ఎడిస్ ఎజిప్టై విశ్రాంతి తీసుకుంటుంది. కాబట్టి ఇల్లంతా వెలుతురు, పూర్యరశ్మి పర్చుకునేలా చూసుకోవాలి. అదే సమయంలో బయటి నుంచి దోమలు రాకుండా కిటికీలకు మెష్ అమర్చుకోవాలి.



రక్త ఫలకికల(ప్లేట్‌లెట్స్) ప్రాముఖ్యం

ఒక ఘనపు మిల్లీలీటరు రక్తలో సుమారు లక్షా ఇరవై ఎనిమిది వేల నుంచి నాలుగున్నర లక్షల వరకు రక్త ఫలకికలు (ప్లేట్‌లెట్లు) ఉంటాయి. ఇవి రక్తం గడ్డకట్టడానికి చాలా అవసరం. కనీసం పది వేల రక్తఫలకికలు శరారానికి అవరం. అంతకంటే ఈ సంఖ్య తగ్గితే రక్తం గడ్డకట్టే స్వభావం తగ్గిపోయి శరీరంలో ఏ భాగం నుంచనా రక్త్రస్రావమయ్యే స్వభావం పెరగుతుంది.



ఈ రక్త ఫలకికలు ఎముక మజ్జ నుంచి తయారవుతాయి. వీటి జీవితకాలం నాలుగు నుంచి ఐదు రోజులు మాత్రమే. అందుకనే వీటి సంఖ్య ప్రతి ఆరు గంటలకు మారిపోతుంది. తగ్గడం కానీ, పెరగడం కానీ ప్రతీ ఆరు గంటలకు అంచనా వేయొచ్చు. ప్లేట్ టెట్లు నిల్వ ఉంచిన రక్తంలో ఉండ వు. చనిపోతాయి. అందుకనే రక్తదానం జరిగిన వెంటనే మిగిలిన రక్తకణాల నుంచి వేరుచేసి రోగికి ఎక్కిస్తారు. ఆలస్యం జరిగిన కొద్దీ సంచిలోని ప్లేట్‌లెట్స్ చనిపోతాయి. 450 మిల్లీలీటర్ల సంచి నుంచి 50 మిల్లీలీటర్ల పరిమాణం గల ప్లేట్‌లెట్స్‌ను విడదీస్తారు.

విద్యుత్ వైర్లపై పడ్డ చెట్టు... సరఫరాకు అంతరాయం

రామచంద్రపురం: పట్టణ పరిధిలో మంగళవారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి చెట్ల పడిపోయి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. స్థానిక మెయిన్‌రోడ్డులోని హెచ్‌పీ గ్యాస్ గొడౌన్‌కు సమీపంలో ఉన్న ఒక పెద్దచెట్టు 11కేవీ విద్యుత్ వైర్లపై పడటంతో వైర్ల తెగిపోయాయి. ఈవిధంగా పలుప్రాంతాల్లో జరగటంతో మంగళవారం రాత్రి ఒంటిగంట నుంచి బుధవారం మధ్యాహ్నం 3గంటల వరకూ పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

● మినీ ఇంటర్వ్యూ



అన్ని వర్గాలకు అందుబాటులో గ్రంథాలయం

వీధి లక్ష్మయ్య, శాఖా గ్రంథాలయాధికారి

●గ్రంథాలయంలో ఎన్ని పుస్తకాలు ఉన్నాయి?
సమారుగా 30వేల పుస్తకాలున్నాయి.

●పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలున్నాయా?
విద్యార్థులకు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు ఎన్ని ఉన్నాయి.

●ఏఏ రకాల పుస్తకాలున్నాయి?
ఆధ్యాత్మిక గ్రంథాలు, పిల్లలకు ఉపయోగపడే బాలసాహిత్యం, శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు, మహిళలకు ఉపయోగపడే పుస్తకాలు ఇంకా అనేక రకాల పుస్తకాలున్నాయి.

●భవనం ఏమేరకు సరిపోతోంది?
భవనం శిథిలావస్థకు చేరడంతో నూతన భవనాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం రాజకోట మున్సిపల్ స్కూల్‌లో గ్రంథాలయాన్ని నడుపుతున్నాము.

● కె.గంగవరం

గంగవరంలో లక్ష్మీగణపతి హోమం

కె.గంగవరం: కె.గంగవరంలోని గణపతి నవరాత్రులు సందర్భంగా లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. స్థానిక అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న గణపతి నవరాత్రి పూజల్లో భాగంగా బుధవారం హోమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు కొమాళ్ళపల్లి రామ సుబ్బారావు, వేదపండితులు డి.రవిశర్మ ఆధ్వర్యంలో శైవాగమ విధానంలో గణపతి ఆరాధన, గణపతి పూజ, మహాన్యాస పారాయణ, స్వామికి విశేష అభిషేకాలు, లక్ష్మీ గణపతి హోమం, నవగ్రహ ఆరాధన పూర్ణాహుతి నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ నల్లూరి వెంకట తిరుపతి రాయుడు, స్థానిక సౌభాగ్యలక్ష్మి రైస్‌మిల్లు, గ్రామ ప్రజలు సహకారంతో కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.



గంగవరంలో హోమం చేస్తున్న భక్తులు

భారీగా అన్నసమారాధన





అన్నదానం చేసిన బళ్ళ సురేష్ దంపతులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్, అన్నసమారాధనను ప్రారంభిస్తున్న చైర్మన్ గోపాల్‌బాబు

రామచంద్రపురం: గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మేహేంద్ర మేదర్ల సంఘం ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ ఎస్ఆర్‌కే రాజగోపాల్‌నరసరాజు ప్రారంభించారు. బుధవారం స్థానిక మెయిన్‌రోడ్డులో ఉన్న ఆలయం వద్ద మేదర్ల సంఘం నాయకులు నిర్వహించిన అన్నసమారాధనలో సుమారు ఆరు వేల మంది భక్తులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన బళ్ళ సురేష్ దంపతులను చైర్మన్ గోపాల్‌బాబు, వార్డు కౌన్సిలర్ అల్లం శ్రీనివాస్‌లు దుశ్శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు.

నేటితో ముగియనున్న లబ్ధిదారుల వాటా చెల్లింపు గడువు

రాజమహేంద్రవరంసిటీ: ప్రధాన మంత్రి ఆవాస్‌యోజనా పథకంలో భాగంగా రాజమహేంద్రవరంలో అందరికీ ఇళ్లు గృహ నిర్మాణం పథకానికి ఎంపికైన లబ్ధి దారులు చెల్లించాల్సిన వాటా గడువుతేదీ గురువారం(ఈనెల 31) తో ముగుస్తుందని రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ విజయరామరాజు తెలిపారు. అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా నగరంలో 4.200మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని, వారిలో చాలా మంది వారికి కేటాయించిన కేటగిరిలో లబ్ధిదారుని వాటా డిమాండ్ డ్రాఫ్టురూపంలో నగరపాలక సంస్థకు చెల్లించారని చెప్పారు. ఇంకా చెల్లించకుండా ఉన్నవారు ఈరోజు సాయంత్రం 5గంటలలోపు కమిషనర్ నగరపాలక సంస్థ రాజమహేంద్రవరం పేరిట డీడీని తీసి నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్‌కు అందజేయాలని సూచించారు. ఎంపికైన సమాచారం తెలుసుకున్న లబ్ధిదారులు వారు చెల్లించాల్సిన వాటాను డీడీ ద్వారా చెల్లించకపోతే ఎంపిక రద్దవుతుందని, ఈఅవకాశాన్ని లబ్ధిదారులువినియోగించుకోవాలన్నారు..

దాత ఆశయాన్ని నిలబెట్టాలి



పుస్తకాలను అందజేస్తున్న ప్రిన్సిపాల్ సూర్యనారాయణ

రామచంద్రపురం: విద్యా దాత శ్రీకృత్తివెంటి పేర్రాజుపంతులు ఆశయాలకు అనుగుణంగా విద్యను అభ్యసించాలని శ్రీకృత్తివెంటి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.సూర్యనారాయణ అన్నారు. ఆ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయన పెదబాలశిక్ష పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి

రాజమహేంద్రవరం సిటీ: తోలత్‌స్కూల్ సమీపంలో ముగ్గురు యువకులు ఘర్షణ పడుతుండగా మధ్యలోకి వెళ్లి వారించే ప్రయత్నం చేసిన వ్యక్తిపై దాడి చేశారు. ఈ సంఘటన బుధవారం చోటు చేసుకుంది. సుబ్బారావుపేటకు చెందిన విజయ్ రోడ్డుపై నడిచి వెళ్తుండగా తోలత్ స్కూల్ సమీపంలో ముగ్గురు యువకులు ఘర్షణ పడుతున్నారు. ఆ సమయంలో వారిని విడదీసేందుకు మధ్యలోకి వెళ్లిన విజయ్‌పై వారు దాడి చేయడంతో అతడు గాయపడ్డాడు. దీంతో స్థానికులు అతడిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్సవాల్లో లౌడ్ స్పీకర్లపై కొరడా

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన వాటిలో హెచ్చు శబ్దాన్ని ప్రసరింపజేసే లౌడ్ స్పీకర్లపై నగరపాలక సంస్థ కొరడా ఝుళిపించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న ఉత్సవాల్లో విపరీతమైన శబ్దంతో కూడిన డీజే స్పీకర్ల వినియోగంపై స్థానిక ప్రజల నుంచి కార్పొరేషన్‌కు ఫిర్యాదులు వెళ్లడంతో కమిషనర్ విజయరామరాజు వెంటనే స్పందించారు. అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన లౌడ్ స్పీకర్లను వెంటనే తొలగించాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను ఆదేశించారు. దీంతో రంగంలోకి దిగిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది నగరంలోని పలు ప్రాంతాల్లో అనుమతి లేకుండా ఉత్సవాల్లో ఏర్పాటు చేసిన హెచ్చు శబ్దం వచ్చే లౌడ్ స్పీకర్లను వెంటనే తొలగించి స్వాధీనం చేసుకున్నారు. కార్పొరేషన్ సిబ్బంది వస్తే లౌడ్ స్పీకర్లను స్వాధీనం చేసుకుంటారని, అందువల్ల ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఏ ఉత్సవాలనైనా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కమిషనర్ విజయరామరాజు ఉత్సవ కమిటీలకు సూచించారు.

ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ

రామచంద్రపురం: ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న శిక్షణ పొందని ఉపాధ్యాయులందరికీ దూరవిద్య ద్వారా విద్యార్హత పొందడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, మోడరన్ విద్యాసంస్థల అధినేత జీవీ.రావు తెలిపారు. శిక్షణ పొందని ఉపాధ్యాయులకు 2019నాటికి తప్పనిసరిగా కావలసిన విద్యార్హతులు డీఎల్‌ఈడీనీ జాతీయ సార్వత్రిక విద్యాపీఠంకు చెందిన సార్వత్రిక దూరవిద్యద్వారా పొందాలని ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నట్టు ఆయన చెప్పారు. ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారందరూ తప్పనిసరిగా ఈశిక్షణ పొందాలన్నారు. శిక్షణ పొందేందుకు ఉపాధ్యాయులు వారి వివరాలను పాఠశాల విద్యా కమిషనర్ వైబ్‌సైట్‌లో ఈనెల 31వ తేదీలోగా నమోదు చేసుకోవాలన్నారు. శిక్షణ పొందని ఉపాధ్యాయులందరూ సర్వీస్ సర్టిఫికేట్, ఇంటర్ ధ్రువీకరణపత్రం, ఇంటర్ హాల్‌టికెట్ ఇతర సమాచారాన్ని వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 2019 నాటికి శిక్షణ పొందని ఉపాధ్యాయులను తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో శిక్షణ తప్పనిసరిగా తీసుకోవాలని జీవీ రావు సూచించారు.

ఆహ్లాదంగా కిట్స్ ఫ్రెషర్స్‌డే వేడుకలు

ద్రాక్షారామ: రామచంద్రపురం మండలం అంబికపల్లి అగ్రహారం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్‌డే వేడుకలు ఆహ్లాదంగా జరిగాయి. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డేవిడ్ మండేపూడి అధ్యక్షత వహించారు. విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య సాన్నిహిత్యం పెంపొందడానికి ఈకార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యాకప సిబ్బంది పాల్గొన్నారు..

ఆర్టీసీ రాయితీలను ఉపయోగించుకోండి

కె.గంగవరం: ప్రజలకు ఆర్టీసీ ఇస్తున్న రాయితీలను ఉపయోగించుకోవాలని పేకేరు సర్పంచ్ డాక్టర్ నామాల గోపీకృష్ణ అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రామచంద్రపురం డిపో అధికారులు వనితా కార్డులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆర్టీసీ ప్రతినిధి రాయుడు మాట్లాడుతూ ఆర్టీసీ ప్రయాణం సురక్షితం అన్నారు. సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక రాయితీ, విద్యార్థులకు ఇస్తున్న బస్‌పాస్‌లు గురించి వివరించారు. ప్రజలు పాల్గొన్నారు.

వర్షపాతం వివరాలు

రాజమహేంద్రవరం అర్బన్: రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో వర్షపాతం వివరాలిలా ఉన్నాయి. ఆలమూరు మండలంలో 19.2 మిల్లీమీటర్లు, కడియం మండలంలో 25.4 మిల్లీమీటర్లు, రాజమహేంద్రవరం రూరల్ మండలంలో 13.6 మిల్లీమీటర్లు, రాజమహేంద్రవరం అర్బన్ మండలంలో 12.2 మిల్లీమీటర్లు, సీతానగరం మండలంలో 11.0 మిల్లీమీటర్లు, కోరుకొండ మండలంలో 6.2 మిల్లీమీటర్లు, గోకవరంలో 7.0మిల్లీమీటర్లు, రాజానగరం మండలంలో 5.4 మిల్లీమీటర్లు వర్షపాతం వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు.

● సినిమా గైడ్

రామచంద్రపురం:

అన్నపూర్ణ	లై
రాజగోపాల్	పటేల్ సర్
కిషోర్	---
సూర్య స్క్రీన్-1	నేనే రాజు నేనే మంత్రి
సూర్య స్క్రీన్-2	ఫిదా

ద్రాక్షారామ:

శివరంజని	వాసుకి
శ్రీలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
సూర్య	లై

3న వినాయక నిమజ్జనం

దివాన్‌చెరువు: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఉత్సవ వినాయకుని నిమజ్జనం సెప్టెంబరు 3వ తేదీన జరుపుతున్నామని లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీలోని రామవులు మార్కెట్ యార్డు శ్రీవరసిద్ధి వినాయక కమిటీ బుధవారం తెలిపింది. 3వ తేదీ ఉదయం నుంచి కరీంనగర్ తీన్‌మార్ తప్పెడుగుళ్ల తదితర విన్యాసాలతో స్వామివారి ఊరేగింపు ప్రారంభమవుతుందన్నారు. ఊరేగింపు అనంతరం ఉత్సవ వినాయకుని నిమజ్జనం పవిత్ర గోదావరి నదిలో నిర్వహిస్తామని చెప్పారు. భక్తులు విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అలాగే సెప్టెంబరు నెల 10వ తేదీ ఆదివారం అన్న సమారాధన జరుగుతుందని కమిటీ వివరించింది.

ఇసుక అక్రమ రాశులు!

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా
అధికార ర్యాంపుల్లో తగ్గినా
అనాధికార ర్యాంపుల్లో బరితెగింపు
పరిస్థితులు చూసి మరికొంతమంది
రవాణాకు సిద్ధపడుతున్న వైనం
పట్టించుకోని పాలకులు, అధికారులు

సీతానగరం: మండలంలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. గోదావరి సమయం కావడంతో అధికారులు ఇసుక ర్యాంపులను మూసివేశారు. అయినా యథేచ్ఛగా ఇసుక రవాణా కొనసాగుతూనే ఉంది. అధికారక ఉచిత ర్యాంపులైన ముగ్గుళ్ల, వంగలపూడి తగ్గినా అనధికార ర్యాంపులు సీతానగరం, మునికూడలి, కాటవరం గ్రామాల్లో విచ్చలవిడిగా యథేచ్ఛగా రవాణా కొనసాగుతూనే ఉంది. సీతానగరం ర్యాంపులోను మునికూడలి కాటవరం ర్యాంపులలో ఎక్స్‌కవేటర్‌తో ఇసుక లోడింగ్ చేసి మరీ ఇసుక రవాణా చేస్తున్నారు. లారీ ఇసుక రూ.30వేల నుంచి రూ.40వేల వరకు జరుగుతోంది. చాలా చోట్ల ఇసుక నిల్వలు ఉంచుకుని లోడింగ్ చేస్తున్నారు. సీతానగరం ర్యాంపు నుంచి రాత్రి పగలు యథేచ్ఛగా రవాణా జరుగుతుండగా మునికూడలి, కాటవరం గ్రామాల్లో రాత్రిపూట రవాణా జరుగుతోంది.


గోదావరి పాయలో లారీలో ఇసుక లోడింగ్ చేస్తున్న కూలీలు

ఇసుక అక్రమ రవాణ అంశాన్ని సోమవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తగా ఎవ్వరికీ అనుమతులులేవని ఇసుక రవాణా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కానీ ఎక్కడా కఠినమైన చర్యలు తీసుకుంటున్న దాఖలాలు కానరావడంలేదు. పగటిపూట కూడా యథేచ్ఛగా రవాణా సాగుతోంది. అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మా సొంత భూమిలో ఇసుక తొలగించుకుంటామంటే అనుమతులు లేవంటున్నారు. ఈ అక్రమ ఇసుక రవాణా ఇలాగే కొనసాగితే తాము కూడా మా సొంత భూముల్లో ఇసుక తరలించుకుంటామని కొందరు బహిరంగంగానే చెబుతున్నారు.

సీతానగరం పోలీసులు దాడులు చేసి అప్పుడప్పుడు వాహనాలు పట్టుకుంటున్నా ఇసుక అక్రమ రవాణా కొనసాగడం పట్ల పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇసుక రవాణాలు అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారని, అరికట్టలేక చేతులెత్తేసారని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఈ ఇసుక అక్రమ రవాణాకు అలవాటు పడిన వ్యాపారం మరొక వ్యాపారం చేయలేక దౌర్జన్యంగాను, నిర్భయంగా తమ పనులు కానిచ్చేస్తున్నారు. దాడులు జరుగుతున్నా ఇసుక రవాణా ఆగకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది.


గోదావరి పాయలోంచి
ఇసుక రవాణా చేస్తున్న వాహనం


గోదావరి పాయలో ఇసుక తవ్వకానికి
సిద్ధంగా ఉన్న ఎక్స్‌కవేటర్

ఎమ్మార్ టీకాలు వేసిన చిన్నారుల వివరాలను ఆధార్‌తో జతపరచండి

వైద్య ఆరోగ్య శాఖకు ఆదేశాలు

దివాన్‌చెరువు: జిల్లాలో ఇంతవరకూ మీజిల్స్, రూబెల్లా టీకాలు వేసిన చిన్నారుల వివరాలను ఆధార్ నెంబర్లతో జతపరచి వెంటనే ఆ సమాచారాన్ని అందించవలసినదిగా జిల్లావైద్య ఆరోగ్యశాఖ సూచించినట్టు తెలిసింది. తాజాగా అందిన ఈ ఆదేశాలతో సంబంధిత ఉద్యోగులు ఈ వివరాలు సేకరణపై దృష్టి సారించినట్టు సమాచారం. ప్రభుత్వ ఆదేశాలు మేరకు తొమ్మిదో నెల నుంచి 15 ఏళ్లలోపు వయస్సు గల చిన్నారులకు జిల్లాలో మీజిల్స్, రూబెల్లా (ఎమ్మార్) టీకాలు వేస్తున్న విషయం విధితమే. ఈ నెలలో ప్రారంభమైన ఈ కార్యక్రమం ప్రభుత్వ సూచన మేరకు 5వారాలపాటు కొనసాగుతుంది. కాగా ఇప్పటికే జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు అంగన్‌వాడీ కేంద్రాలలోని చిన్నారులకు వైద్య శాఖ ద్వారా ఎమ్మార్ టీకాలు వేశారు. ఇంతవరకూ ఎమ్మార్ టీకాలు వేసిన చిన్నారులు ఆధార్‌నెంబర్లను నిర్ణీత యాప్‌లో పొందుపరచవలసి ఉంటుంది. ఈ విషయంలో ఏఎన్ఎంలు తమ పరిధిలో గల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాలల అధిపతులతో సమన్వయం చేసుకొని వారి సహకారంతో ఎమ్మార్ టీకాలు వేయించుకున్న చిన్నారులు ఆధార్ నెంబర్లను నమోదు చేయాల్సి ఉంటుంది. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలలో ఎమ్మార్ టీకాలు వేసిన చిన్నారులు ఆధార్ నెంబర్లను సంబంధిత అంగన్‌వాడీ కార్యకర్తలు నుంచి ఏఎన్ఎంలు సేకరించి వాటిని పొందుపరచవలసి ఉంటుంది. సాధ్యమైనంత త్వరగా ఈ కార్యక్రమాన్ని పూర్తిచేసి, ఇంకా ఎమ్మార్ టీకాలు వేయించుకోవలసిన చిన్నారులను సాంకేతిక విజ్ఞానం సహాయంతో గుర్తించేందుకు సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి సిబ్బందిని కోరినట్టు సమాచారం.

గుర్మీత్ సింగ్‌కు ఉరిశిక్ష విధించాలి

రాజానగరం: ఆధ్యాత్మిక సేవల పేరుతో భక్తులపై అత్యాచారాలకు పాల్పడిన గుర్మీత్ సింగ్‌కు ఉరిశిక్ష విధించాలని కోరుకొండ శ్రీకృష్ణచైతన్య సంఘం అధ్యక్షుడు కళ్యాణ అప్పారావు డిమాండ్ చేశారు. ఈ విధమైన బాబాలు, స్వామీజీలు హిందువులను అప్రతిష్ట పాలు చేస్తున్నారన్నారు. ఇటువంటి స్వామీజీలను ప్రభుత్వాలు కూడా ఉపేక్షించకూడదన్నారు. ప్రస్తుతం కోర్టు విధించిన తీర్పు చాలదని ఉరి తీయాలని పేర్కొన్నారు.

'ఆధునికీకరణ'తో చెట్ల నరికివేత



సీతానగరం: ఒక పక్క పలు కార్యక్రమాల పేరుతో పచ్చని చెట్లను నరికేస్తుంటే ప్రజలలో మొక్కలు నాటే కార్యక్రమంపై మక్కువ ఎలా ఉంటుందని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఒక పక్క ప్రభుత్వం పచ్చదనం, పరిశుభ్రత, వనం-మనం, కోటిమొక్కల కార్యక్రమం, ఇంటింటికి మొక్కలు పేరుతో మొక్కలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం ఎంతోఖర్చుతో పలు కార్యక్రమాలు చేపడుతుంటే మరొక పక్క వివిధ ఆధునీకరణ పనులలో భాగంగా చిగురిస్తున్న చెట్లను, మొక్కలను కొట్టిపారేస్తున్నారు. చంద్రబాబు పర్యటన సందర్భంగా డిగ్రీ కళాశాల, ఏటిగట్టు వెంబడి చెట్లను నరికిపారేయగా ప్రస్తుతం విద్యుత్ లైన్ల ఆధునీకరణ పేరుతో ఉన్న చెట్లను నరికేస్తున్నారు. చిన్న స్థంబాలను తీసివేసి పొడవైన స్థంబాలను వేస్తూ దారి పొడవున ఉన్న చెట్లను నరికేస్తున్నారు. చెట్లను నిర్లక్ష్యంగా నరికివేయడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఆదర్శనీయులు విద్యాదాతలు : అక్కు వీసీ

దివాన్‌చెరువు: గోదావరి జిల్లాలో అనేకమంది విద్యాదాతలు ఉన్నారని, వారిని నన్నయ విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఆదికవి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి జి.మణికొండకు అమ్మా చారిటబుల్ ట్రస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ స్థాపకుడు మాచారి నాగమృత్యుంజయశర్మ రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈసహాయన్ని విద్యార్థికి వీసీ పంపిణీచేశారు. అనంతరం మాట్లాడుతూ పౌరోహిత్యం చేసుకుంటూ వచ్చిన సంపాదనలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శర్మ అభినందనీయుడన్నారు. నన్నయ విద్యార్థులు కూడా భవిష్యత్‌లో మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. తాను మరో ఇద్దరు నన్నయ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించనున్నట్టు అమ్మ అసోసియేషన్ వ్యవస్థాపకుడు మృత్యుంజయ శర్మ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నన్నయ విశ్వవిద్యాలయం డీన్‌లు ఆచార్య ఎస్.టేకి, అధ్యాపకులు తరపట్ల సత్యనారాయణ, తలారి వాసు, వరప్రసాద్, లక్ష్మీనరసమ్మ, అసోసియేషన్ ప్రతినిధులు సి.సత్యగాంధీ, వి.సుందరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేస్తున్న వీసీ ముత్యాలనాయుడు

క్రీడలతోనే దేశానికి కీర్తి ప్రతిష్టలు


పుష్పగుచ్ఛంతో సీఐను
అభినందిస్తున్న నిర్వాహకులు

రాజానగరం: క్రీడలు దేశానికి కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేస్తా యని రాజానగరం సీఐ కె.వర ప్రసాదరావు పేర్కొన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలో పరిజెల్లిపేట గ్రామంలో తలపెట్టిన బుధవారం నాటి కబడ్డీ క్రీడా పోటీలను సీఐ ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ ఉండమట్ల రాజాబాబు అధ్యక్షతన జరిగిన సభలో సీఐ మాట్లాడుతూ మారు మూల గ్రామంలో జిల్లాస్థాయి కబడ్డీ క్రీడాపోటీలను నిర్వ హించడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాం తాల నుంచే క్రీడాకారులు పుట్టుకొస్తారన్నారు. గ్రామీ ణ ప్రాంత క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణిం చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్ఐ జగన్మో హన్, క్రీడాపోటీలు నిర్వాహకులు దొరబాబు, ఎన్.సుబ్బారావు, పి.సత్తిబాబు, ఎ.శ్రీను, పి.శ్రీను పాల్గొన్నారు.

అన్నమాచార్య కీర్తనల పోటీలు

గోదావరి సిటీ: రోటరీ న్యూజెనరేషన్ యూత్ యాక్టివిటీస్ సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా వై.జంక్షన్ ఆనం రోటరీ హాల్‌లో అన్నమాచార్యకీర్తన పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ పోటీల్లో సబ్‌జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో ఎల్‌కేజీ నుంచి డిగ్రీ వరకు 140మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రముఖ సంగీత విద్వాంసులు టీవీ రామచంద్రరావు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ పోటీల్లో విజేతలకు వచ్చే నెల 9వ తేదీ శనివారం బహుమతి ప్రదానం జరుగుతుందని రోటరీ కార్యదర్శి పట్టపగలు ప్రకాశ్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి రోటేరియన్ ఎన్.సాయిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోదండ రామాలయంలో సుందరకాండ పారాయణం

స్వామివారికి ప్రత్యేకపూజలు



కోదండరామాలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

కోరుకొండ: స్థానిక ఆర్యవైశ్య కోదండరామాలయం వద్ద బుధవారం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు ఇరగవరపు కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, అర్చనలు నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి ఆలయ సన్నిధిలో ఉభయ వేదాంత పండితులు కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణ భక్తిప్రపత్తులతో జరిగింది. అనంతరం స్వామివారికి సహస్ర తులసీదళముతలో అర్చన, అమ్మవారికి సహస్ర కుంకుమార్చన నిర్వహించారు. తదుపరి సేవాకాలం తీర్థప్రసాద గోష్టి జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ కటకం అన్నపూర్ణ, మండల ఉపాధ్యక్షుడు మదినీడి లక్ష్మణరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు బొండాడ గొల్లారావు, కొల్లేపల్లి వరహాలరావు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గిడుగు పురస్కారం అందుకున్న డాక్టర్ గూటం స్వామి

గోదావరి సిటీ: ప్రముఖ కవి తెలుగు భాషాభివృద్ధి సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గూటం స్వామికి గిడుగు రామ్మూర్తి పంతులు భాషాసేవా పురస్కారం సీఎం చంద్రబాబు నుంచి అందుకున్నారు. మంగళవారం సాయంత్రం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి కార్యక్రమంలో పురస్కారం అందజేశారు. డాక్టర్ గూటం స్వామి 15ఏళ్లుగా తెలుగు భాషా వికాసం గురించి విశేష కృషి చేస్తున్నారు. కవుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా మన సాహిత్యాన్ని కళాశాల హైస్కూల్ స్థాయి విద్యార్థులకు పరిచయం చేయడానికి సెమినార్లు నిర్వహిస్తున్నారు. పురస్కార గ్రహీతను శ్రీరంగపట్నం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.నరసింహారెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ మద్దాల ఏసురాజు, సాహితీవేత్తలు డాక్టర్ అరిపిరాల నారాయణరావు, న్యూజెళ్ల శ్రీనివాస్ అభినందించారు.

• సినిమా గైడ్

సీతానగరం:
గీతా బాలాజీ : నక్షత్రం
రామదుర్గ : పటేల్ సార్
కోరుకొండ:
రామకృష్ణ : నేనే రాజు నేనే మంత్రి, జయ జానకీ నాయక

విద్యార్థులు శారీరక, మానసిక దృఢత్వం కలిగి ఉండాలి

అక్కు రిజిస్ట్రార్ అశోక్

దివాన్‌చెరువు: విద్యార్థులు శారీరక, మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ అశోక్ అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో బుధవారం ప్రీరిపబ్లిక్‌డే ఎంపికలో జరిగాయి. ఈసందర్భంగా ప్రీరిపబ్లిక్‌డే ఎంపిక ప్రక్రియలకు సంబంధించి ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో రిజిస్ట్రార్ అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు. శారీరక దృఢత్వం ద్వారా దేశానికి ఎక్కువ సేవలు అందించవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం ఉభయగోదావరి జిల్లాల్లోని నన్నయ అనుబంధ కళాశాలలో నుంచి హాజరైన ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ప్రత్యేక ఎంపిక బృందం ఆధ్వర్యంలో వివిధ శారీరక, క్రీడలు, కళల్లో, సాహిత్యాల్లో పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఎత్తు 162-175సెం.మీ, విద్యార్థినులు 150-165 సెం.మీ. ఉన్నవారిని ఎంపికచేశారు. పరుగులో 10 నిమిషాల వ్యవధిలో 1.5కి.మీ. పరుగెత్తే వారిని ఎంపిక చేశారు. మార్చ్ ఫాస్ట్ 20నిమిషాలు నిర్వహించారు. హిందీ, ఇంగ్లీషు భాషల్లో ప్రావీణ్యం ఉన్న వారికి ప్రాధాన్యత ఇచ్చారు. 192మంది విద్యార్థులు ఎంపికలకు హాజరుకాగా వివిధ పోటీలు నిర్వహించి 12 మందిని ఎంపికచేసి ప్రీరిపబ్లిక్ శిక్షణకు పంపుతారు. వారిలో ఆరుగురు విద్యార్థులను పూర్తిస్థాయిలో ఎంపిక చేస్తారు. ఈ ఎంపిక ప్రక్రియను ఎన్ఎస్ఎస్ ప్రాంతీయ కోఆర్డినేటర్ ఆర్.గోకుల్ కష్యన్, రాష్ట్ర జిల్లా ప్రోగ్రాం అధికార్లు పి.రామచంద్రరావు, డాక్టర్ వీవీ కృష్ణారావు నిర్వహించారు. ఈకార్యక్రమంలో నన్నయ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎన్.కిరణ్ చంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికార్లు డాక్టర్ ఆర్.జానకీరామ్, డాక్టర్ వరహాలదొర, డాక్టర్ వీఎల్ నారాయణ, రాజేంద్రప్రసాద్, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న నన్నయ రిజిస్ట్రార్ అశోక్

సరస్వతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

• ట్యాబ్‌లు అందిస్తున్న ఎమ్మెల్యే పెందుర్తి



సరస్వతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న దృశ్యం

కోరుకొండ: స్థానిక సరస్వతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు ప్రభుత్వం అందజేసే ప్రతిభా పురస్కారాలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా బుధవారం ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను స్థానిక ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ పురస్కారాలు అందుకున్న విద్యార్థుల్లో ఈఎస్ ప్రవీణ్, బి.విజయలక్ష్మణ్, కె.రాహుల్‌కుమార్, కేఎన్‌బీడీ తేజాలు ఉన్నారు. వీరిని ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ అభినందించారు. ఈకార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పెనకటి గంధాధరరావు, ప్రిన్సిపాల్ కె.ఆదినారాయణ, ఎల్.పురుషోత్తం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కనీస పెన్షన్ రూ.6.500 కోసం ధర్నా

రాజమహేంద్రవరంసిటీ: పెన్షనర్లందరికీ కనీసం పెన్షన్‌రూ. 6.500 పెంచాలని డిమాండ్ చేస్తు బుధవారం రాజమహేంద్రవరం పిఎఫ్ కార్యాలయం వద్ద ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ దర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ 40ఏళ్లపాటు ప్రజలకు సేవ చేసిన ఉద్యోగులు రిటైర్డ్ అయ్యాక కనీసం వెయ్యి రూపాయలు కూడా పెన్షన్ తీసుకునే పరిస్థితి లేకపోవడం చాలా దారుణమని దీనిపై పలు మార్లు అధికారులకు విన్నవించినా, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

బిలీవర్స్ చర్చిలో ప్రార్థనలు

కోరుకొండ: స్థానిక రామచంద్రరావుపేట బిలీవర్స్ చర్చినందు రివైవల్ పాస్టర్ ఫెలోషిప్ సమావేశం పీహెచ్ ప్రశాంత్ అధ్యక్షతన జరిగింది. అనంతరం ఈకార్యక్రమంలో కృపాసన్నిధి ప్రార్థనా మందిర వ్యవస్థాపకులు సత్యరాజు వాక్య సందేశాన్ని అందజేశారు. అనంతరం పీహెచ్ దైవప్రసాద్, జి.ఏసురాజు, సాల్మన్ రాజు శుభాలు తెలియజేశారు. అనంతరం సత్యరాజుని ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో వై.ఆనందపాల్, నవీన్‌పాల్, బి.జయపాల్, కె.విజయకుమార్ తదితర పాస్టర్లు పాల్గొన్నారు.



కృపాసన్నిధి వ్యవస్థాపకుడు సత్యరాజు పాస్టర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ఈవ్‌టీజింగ్ చేస్తే జైలే..

కోరుకొండ: విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, ఈవ్‌టీజింగ్ చేసినా జైలుకు వెళ్లడం ఖాయమని రాజమహేంద్రవరం అర్బన్ పోలీస్ షీటీమ్ కమాండ్ కంట్రోల్ ఎస్సై పి.నాగరత్నం, నార్త్ సెంట్రల్‌జోన్ షీటీమ్‌లీడర్ ఏఎస్సై ఎ.రషీదా హెచ్చరించారు. కోరుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. అర్బన్ ఎస్పీ రాజకుమారి పర్యవేక్షణలో షీటీమ్ పనిచేస్తుందని తెలిపారు. యువతులు, మహిళలు భద్రతే షీటీమ్ లక్ష్యం అన్నారు. సంవత్సరా కాలం నుంచి షీటీమ్ పనిచేస్తుందన్నారు. మహిళలు ఎక్కడ ఏ సమస్యలో చిక్కుకున్నా ఒక్క ఫోన్‌కాల్ చేస్తే చాలు తక్షణమే వచ్చి రక్షణ కల్పిస్తామన్నారు. హైస్కూల్స్, కాలేజీలు, ట్రైనింగ్ సెంటర్లలో యువతులకు షీటీమ్ పైఅవగాహన కల్పించామన్నారు. మహిళలు యువతులపట్ల ప్రతి ఒక్కరూ మంచి భావం కలిగి ఉండాలన్నారు. కాదని వేదిస్తే షీటీమ్ కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఎవరికైనా సమస్యలు ఎదురైతే వెంటనే షీటీమ్ కమాండ్ కంట్రోల్ నెంబర్ 94932 06335, నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. నెంబర్‌కు లేదా 100, 1090, 1091 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు. అదే విధంగా అభయ హెల్ప్‌లైన్ 040-71011800 లేదా రాజమహేంద్రవరం ఎస్పీ 94407 96502 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో షీటీమ్ సభ్యులు పాల్గొన్నారు.

యాక్సిస్ బ్యాంక్ బ్రాంచి ప్రారంభం

గోదావరి సిటీ: కంబాలచెరువులో యాక్సిస్ బ్యాంక్ నాలుగో బ్రాంచ్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుడా చైర్మన్ గన్నికృష్ణ మేయర్ పంతం రజనీశేషసాయి పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఆంధ్ర హెడ్ బి.రామకృష్ణ, యాక్సిస్ బ్యాంక్ ప్రైవేట్ లిమిటెడ్ హెడ్ టీవీవీ ప్రసాద్, వి.శివప్రసాద్ పాల్గొన్నారు. కంబాలచెరువు బ్రాంచ్‌మేనేజర్ ఆర్ ఉదయ్‌భాస్కర్ అతిథులకు స్వాగతం పలికారు.

'షాడే స్కూల్ ఆస్తుల పరిరక్షణకు ఉద్యమిద్దాం'

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం నగరం నడిబొడ్డున ఉన్న షాడే గరల్స్ హైస్కూల్ ఆస్తుల పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలని చైతన్య మహిళా సంఘం జిల్లా కార్యదర్శి రమ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. శతాబ్దాన్నర చరిత్ర కలిగిన షాడే గరల్స్ హైస్కూల్ లాంటి వాటిని వందల కోట్ల విలువ చేసే ఆయా భూములను లీజుల పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు వ్యాపారాల నిమిత్తం ధారాదత్తం చేయడాన్ని తమ సంఘం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. లీజు ఒప్పందం వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల పిల్లల విద్యాభివృద్ధికి కేటాయించిన స్థలాలను మిషనరీ సంస్థలు వ్యాపారం చేయడం సరైన విధానం కాదని, వెంటనే లీజును రద్దు చేయాలని ఏఈఎల్‌సీ మాజీ, ప్రస్తుత ప్రెసిడెంట్లు సునీల్, పరదేశి బాబులపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని చైతన్య మహిళా సంఘం డిమాండ్ చేస్తుందన్నారు.

అల్పపీడనంతో అతిగా వర్షాలు - అప్రమత్తంగా ఉండాలి: ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్

రాజమహేంద్రవరం అర్బన్: అల్పపీడనంవల్ల రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజన్ పరిధిలో భారీగా వర్షాలు పడే అవకాశం ఉందని, అందరూ అప్రమత్తంగా ఉండాలని ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ వి.విజయరామరాజు తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. డివిజన్ అధికారులు, మండల అధికారులు ముందస్తు అనుమతిలేకుండా వేరే ప్రాంతాలకు వెళ్లరాదన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాల్సిన బాధ్యత ఆ శాఖపైనే ఉందన్నారు. గోదావరికి వరదనీరు పెరిగే అవకాశం ఉందని, మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాల వల్ల గోదావరి నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ఇసుక ర్యాంప్ వద్దే విగ్రహాలను నిమజ్జనం చేయండి: కమిషనర్

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ప్రతిష్ఠించిన విగ్రహాల నిమజ్జన ప్రక్రియ ఇసుక ర్యాంప్ వద్దే జరగాలని నగరపాలక సంస్థ కమిషనర్ విజయరామరాజు అన్నారు. నిమజ్జనం వేళలు కేటాయించిన రోజుల్లో రాత్రి 9గంటల వరకు మాత్రమే నిర్వహిస్తారని, దీనికి ఉత్సవ కమిటీలు సహకరించాలని అన్నారు. నిమజ్జనానికి తీసుకువచ్చే విగ్రహాలను వరుసక్రమంలో పెట్టి ట్రాఫిక్, శాంతిభద్రతలకు ఇబ్బంది కలగకుండా సంబంధిత ఏర్పాట్లను పరిశీలించే కార్పొరేషన్, అర్బన్ జిల్లా పోలీస్ శాఖలకు సహకరించాలన్నారు. పూజా ద్రవ్యాలను సామాగ్రిని గోదావరిలో నిమజ్జనం చేయరాదని, పుష్కరఘాట్‌లో పారిశుధ్య సిబ్బందికి వాటిని అందజేయాలని అన్నారు.

వర్షపాతం వివరాలు

రాజమహేంద్రవరం అర్బన్: రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో వర్షపాతం వివరాలిలా ఉన్నాయి. ఆలమూరు మండలంలో 19.2 మిల్లీమీటర్లు, కడియం మండలంలో 25.4 మిల్లీమీటర్లు, రాజమహేంద్రవరం రూరల్ మండలంలో 13.6 మిల్లీమీటర్లు, రాజమహేంద్రవరం అర్బన్ మండలంలో 12.2 మిల్లీమీటర్లు, సీతానగరం మండలంలో 11.0 మిల్లీమీటర్లు, కోరుకొండ మండలంలో 6.2 మిల్లీమీటర్లు, గోకవరంలో 7.0మిల్లీమీటర్లు, రాజానగరం మండలంలో 5.4 మిల్లీమీటర్లు వర్షపాతం వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు.

బంగారు ఆభరణాల చోరీ

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం సోమాలమ్మ ఆలయానికి సమీపంలో రోడ్డుపై నడిచి వెళ్తున్న ఒక యువతి మెడలోంచి అరకాసు బంగారు ఆభరణాలను గుర్తుతెలియని దొంగలు ఇద్దరు లాక్కుని పరారయ్యారు. వన్‌టౌన్ పోలీసుల కథనం ప్రకారం.. సోమాలమ్మ గుడి సెంటర్ ప్రాంతానికి చెందిన యువతి బి.మౌనికా స్నేహితురాళ్లతో కలిసి సినిమాకు వెళ్లింది. తిరిగి ఆటో ఎక్కి దుర్గమ్మ తల్లి ఆలయంవద్ద దిగింది. రోడ్డుపై నడిచి వెళ్తుండగా ఇద్దరు గుర్తుతెలియని యువకులు బైక్‌పై వచ్చి అకస్మాత్తుగా మెడలోని బంగారు ఆభరణాలు లాక్కుని పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

● సినిమా గైడ్

అశోక	అర్జున్ రెడ్డి
స్వామి	వివేకం
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	వీఐపీ-2
శ్రీ శివజ్యోతి	ఆనందోబ్రహ్మ
రంభ	ఆనందోబ్రహ్మ
ఊర్వశి	వివేకం
మేనక	ఆన్‌బెల్
అనూశ్రీ(సాయికృష్ణ)	వీఐపీ2
సూర్యప్యాలెస్	అర్జున్‌రెడ్డి
సూర్యమినీ	జెంటిల్‌మెన్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	అర్జున్‌రెడ్డి

శాఖల సమన్వయంతో

గణేశ విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు

ఏర్పాట్లు సమీక్షించిన ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ విజయరామరాజు

రాజమహేంద్రవరం అర్బన్: గణేశ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించడానికి సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాల్సి ఉందని రాజమహేంద్రవరం ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ వి.విజయరామరాజు అన్నారు. గోదావరి మార్కండేయేశ్వరస్వామి గుడి ప్రాంతంలోని గోదావరి నదిలో గణేశ విగ్రహాల నిమజ్జనం కోసం ఏర్పాట్లపై వివిధశాఖలు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సమీక్షించారు. ప్రధానంగా పోలీస్‌శాఖ-వినాయక విగ్రహాల ఊరేగింపు, నిమజ్జన సమయంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. విగ్రహ కమిటీలకు వరుసక్రమంలో నిమజ్జనం చేసేలా ముందస్తు ఆదేశాలు ఇవ్వాల్సి ఉందని, ఏ కమిటీ ఏ రూటులో రావాలో ముందుగానే వారికి సమాచారం అందజేయాల్సి ఉందని అన్నారు. నగరపాలక సంస్థ-నిమజ్జనం చేసే ఘాట్ వద్ద జనరేటర్ ఏర్పాటు చేయడం, రెండు క్రేన్లను ఏర్పాటు చేయడం, కరెంటు వైర్లు వేలాడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం, మైకులు ఏర్పాటు చేయడంతోపాటు శానిటేషన్, తాగునీరు సౌకర్యాలు కల్పించడం, మెడికల్ క్యాంపు ఏర్పాటు తదితర చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. రోడ్లు భవనాలశాఖ-నిమజ్జనం చేసే ప్రాంతంలో బారికేడ్లు ఏర్పాటు చేయడం, నిమజ్జన మార్గానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. నీటిపారుదలశాఖ-మార్కండేయేశ్వరఘాట్, రామపాదాలరేవు(ధవళేశ్వరం) వద్ద పంట్లు ఏర్పాటు చేయాలన్నారు. మత్స్యశాఖ-నిమజ్జన సమయంలో గజ ఈతగాళ్లను, లైఫ్ జాకెట్లతో అవసరమైన బోట్లు సిద్ధం చేయాలన్నారు. విద్యుత్‌శాఖ-నిమజ్జనం కోసం వచ్చే విగ్రహాలకు విద్యుత్‌వైర్లు ఆటంకం లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యశాఖ-అవసరమైన మందులతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఒక డాక్టర్, ముగ్గురు ఏఎన్‌ఎంలు అందుబాటులో ఉండాలని, అవసరమైన వారికి ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు సరఫరా చేసేందుకు సిద్ధం చేసుకోవాలన్నారు. అగ్నిమాపక శాఖ-ఫైరింజన్లతో నిమజ్జన ప్రాంతంలో సిద్ధంగా ఉండాలన్నారు. ఎక్సైజ్‌శాఖ-నిమజ్జనానికి ర్యాలీగా వచ్చే ఉత్సవ కమిటీ సభ్యులకు ఆ మార్గంలో మత్తుపానీయాలు అందుబాటులో లేకుండా చూడాలన్నారు.

అర్బన్, రూరల్ ఏరియాలో..

రూరల్ మండలాల్లో ఆయా మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలు స్థానికంగా గణేశ నిమజ్జనానికి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రూరల్ ప్రాంతాలైన కోరుకొండ, సీతానగరం, ఆలమూరు, కడియం, రాజానగరం తదితర మండలాలకు సంబంధించిన అధికారులు తగుచర్యలు చేపట్టాలన్నారు. రాజమహేంద్రవరం రూరల్, అర్బన్ మండలాలకు సంబంధించి ధవళేశ్వరం రామపాదాలరేవు, మార్కండేయేశ్వరస్వామి ఘాట్‌ల్లో మాత్రమే నిమజ్జనానికి అనుమతించామని స్పష్టం చేశారు. ఈ మేరకు రూరల్ ఎంపీడీవో ధవళేశ్వరం ఘాట్ వద్ద సహాయసహకారాలు అందజేయాలని ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ ఆదేశించారు.

ఉత్సవాల్లో లౌడ్ స్పీకర్లపై

కొరడా

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన వాటిలో హెచ్చు శబ్దాన్ని ప్రసరింపజేసే లౌడ్ స్పీకర్లపై నగరపాలక సంస్థ కొరడా ఝుళిపించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న ఉత్సవాల్లో విపరీతమైన శబ్ధంతో కూడిన డీజే స్పీకర్ల వినియోగంపై స్థానిక ప్రజల నుంచి కార్పొరేషన్‌కు ఫిర్యాదులు వెళ్లడంతో కమిషనర్ విజయరామరాజు వెంటనే స్పందించారు. అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన లౌడ్ స్పీకర్లను వెంటనే తొలగించాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను ఆదేశించారు. దీంతో రంగంలోకి దిగిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది నగరంలోని పలు ప్రాంతాల్లో అనుమతి లేకుండా ఉత్సవాల్లో ఏర్పాటు చేసిన హెచ్చు శబ్దం వచ్చే లౌడ్ స్పీకర్లను వెంటనే తొలగించి స్వాధీనం చేసుకున్నారు. కార్పొరేషన్ సిబ్బంది వస్తే లౌడ్ స్పీకర్లను స్వాధీనం చేసుకుంటారని, అందువల్ల ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఏ ఉత్సవాలనైనా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కమిషనర్ విజయరామరాజు ఉత్సవ కమిటీలకు సూచించారు.

4న రాజమహేంద్రవరంలో మెగా కిట్టీ పార్టీ



సమావేశంలో మాట్లాడుతున్న నిర్వాహకురాలు విజయ బచ్చు

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో వచ్చేనెల4న 1200మంది మహిళలతో మెగా కిట్టీ పార్టీని నిర్వహిస్తున్నామని లీలా ఈవెంట్స్ నిర్వాహకురాలు విజయ బచ్చు తెలిపారు. రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతేడాది ఇదే తరహాలో మెగా మెజిస్టిక్ కిట్టీ పార్టీని నిర్వహించి బహుమతిగా ఒక బైక్‌ను ఇచ్చామన్నారు. ఈ కిట్టీ పార్టీల ద్వారా వచ్చిన ఆదాయాన్ని సామాజిక సేవకు ఉపయోగిస్తున్నామని చెప్పారు. రాజమహేంద్రవరంలోని రివర్‌బే ఆహ్వానంలో 4న ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఈ మెగా కిట్టీ పార్టీ ఉంటుందన్నారు. పలు పోటీల్లో భారీ బహుమతులను ఇస్తామన్నారు. ప్రత్యేక ఆకర్షణగా బంపర్ డ్రాలు ఉంటాయని, డ్రాలో డాట్‌సన్ రెడీ కారు బహుకరిస్తామని, టీవీఎస్ జూపిటర్ టూ వీలర్‌తోపాటు లక్ష విలువైన బంగారం, వెండి వస్తువులు బహుకరిస్తామని తెలిపారు. ఈ కిట్టీ పార్టీకి ఎంట్రీ ఫీజును రూ.850గా నిర్ణయించామని చెప్పారు. ముందుగా టిక్కెట్స్ బుక్ చేసుకునే వారు 9290097840 నెంబరు వాట్సాప్ ద్వారా సంప్రదించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ పంతం రజనీసాయి, ఎస్పీ రాజకుమారి, ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ సతీమణి పద్మావతి ముఖ్యఅతిథులుగా హాజరవుతారని చెప్పారు. సమావేశంలో బీవీఎన్ఎస్ మూర్తి పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి


రాజమహేంద్రవరం సిటీ: తోలత్‌స్కూల్ సమీపంలో ముగ్గురు యువకులు ఘర్షణ పడుతుండగా మధ్యలోకి వెళ్లి వారించే ప్రయత్నం చేసిన వ్యక్తిపై దాడి చేశారు. ఈ సంఘటన బుధవారం చోటు చేసుకుంది. సుబ్బారావుపేటకు చెందిన విజయ్ రోడ్డుపై నడిచి వెళ్తుండగా తోలత్ స్కూల్ సమీపంలో ముగ్గురు యువకులు ఘర్షణ పడుతున్నారు. ఆ సమయంలో వారిని విడదీసేందుకు మధ్యలోకి వెళ్లిన విజయ్‌పై వారు దాడి చేయడంతో అతడు గాయపడ్డాడు. దీంతో స్థానికులు అతడిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. రాజమహేంద్రవరం అన్నపూర్ణంపేటకు చెందిన పోన్న సూర్యచంద్రప్రకాశ్(29) అనే డ్రైవర్ బుధవారం తన యజమానితో కలిసి కారు డ్రైవ్ చేసుకుంటూ ముకుందవరం వెళ్తుండగా పల్లకడియం వద్దకు వచ్చే సరికి ఎదురుగా ఒక వ్యాను అతివేగంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన సూర్యచంద్రప్రకాశ్‌ను స్థానికులు రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అతడు మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. రంగంపేట సింగంపల్లి మధ్యలో ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడిన రాయుడు గుబ్బాలు (60)ను రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి బుధవారం తీసుకువచ్చారు. పరిస్థితి విషమించడంతో అతడు కూడా మృతిచెందారు.

రెడ్డి వధూవరుల ఉచిత వివాహ పరిచయ వేదిక

గోదావరి సిటీ: స్థానిక రాజమహేంద్రి మహిళా డిగ్రీ కళాశాలలో రెడ్డి వధూవరుల పరిచయ వేదిక కరపత్రాన్ని బుధవారం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ టి.కె.విశ్వేశ్వరరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్తమూరు రెడ్డి కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నల్లమిల్లి సుగుణావతి లలిత కళా మందిరం అర్తమూరు గ్రామం మండపేట మండలంలో వచ్చేనెల 3వ తేదీ ఆదివారం ఉదయం 9గంటలకు ఈ పరిచయ వేదిక జరుగుతుందన్నారు. రెడ్డి కులస్థులకు సంబంధించిన అవివాహితులైన యువతీ యువకులు, వారి తల్లిదండ్రులు ఫీజులు లేకుండా ఉచితంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా తాడి భీమరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు పెళ్లి కాని యువతీ యువకుల ఫోటోలను బయోడేటాలను తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో అర్తమూరు రెడ్డికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కర్రి వీర్రెడ్డి డైరెక్టర్లు చిర్ల చిన వెంకటరెడ్డి, చిర్ల ఆదిరెడ్డి, మేడపాటి వీర్రెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, సత్తిసాహెబ్‌రెడ్డి, సబ్బెళ్ల సత్యనారాయణరెడ్డి, పప్పు ఈశ్వరరెడ్డి, తేతలి గరురెడ్డి, గుడిమెట్ల కాశీరెడ్డి పాల్గొన్నారు.



కార్యక్రమంలో బ్రోచర్ ఆవిష్కరించిన దృశ్యం

రైతు బజార్లలో కూరగాయల ధరలు

30-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	20-00
టమాట	27-00
వంకాయలు (నలుపు, గులాబి)	24-00
తెల్ల వంకాయలు	*26-00*
దొమ్మేరు వంకాయలు	*32-00*
పచ్చిమిర్చి	13-00
బెండకాయలు	22-00
కాకరకాయలు	20-00
బీరకాయలు	22-00
క్యాబేజీ	20-00
క్యారెట్	44-*00*
దొండకాయలు	15-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	22-00
దోసకాయలు	8-00
ఆనబకాయ	11-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	*58-00*
చేమదుంపలు	30-00
చిలకడదుంపలు	32-00
పెండలం	22 -00
కంద	20-00
ములక్కాడ	4-00
బీట్‌రూట్	28-00
కీర దోస	20-00
బీన్స్ కాయలు	50-00
బీన్స్ గింజలు	42-00
బొబ్బర్లు	18-00
అల్లం	54-00
మామిడికాయ	5-00
క్యాప్సికమ్	42-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	15-00
ఆకుకూర 1 కట్ట	3-00

-రాజమహేంద్రవరం అర్బన్

'సమర్థులను సమాచార కమిషనర్లుగా నియమించాలి'

రాజమహేంద్రవరం అర్బన్: త్వరలో నియమించే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వేర్వేరు సమాచార హక్కు చట్ట కమిషనర్లలో సమర్థులను నియమించాలని విశ్వశ్యామలమ్ సామాజికసేవా సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ ఎస్.కోటిలింగేశ్వరరావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సామాజిక సేవకులు, జర్నలిస్టులు, సమాచార హక్కు చట్టం కార్యకర్తల్ని ప్రధాన సమాచార కమిషనర్లుగా, సమాచార కమిషనర్లుగా నియమించాలన్నారు. ఈ విషయంలో ఇరు రాష్ట్రాల సీఎంలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

తడి, పొడి చెత్త డస్ట్‌బిన్‌ల కొనుగోలు



తడి, పొడి డస్ట్ బిన్‌లను అందజేస్తున్న మహిళా సమాఖ్య



తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన కల్పిస్తూ ప్లకార్డులతో వెళ్తున్న కార్మికులు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగం ఇచ్చిన పిలుపుతో 39వ డివిజన్‌లోని రమా సాయిరామ్ మహిళా సమాఖ్య తడి, పొడి చెత్త నిలువ చేసేందుకు స్వయంగా డస్ట్ బిన్‌లు కొనుగోలు చేశారు. మెప్మా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీనివాస్ ప్రోత్సాహంతో ఈ డస్ట్ బిన్‌లను కొనుగోలు చేసినట్టు సమాఖ్య తెలిపింది. తమ సభ్యులంతా ఈ డస్ట్ బిన్‌లో తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందజేస్తామని సమాఖ్య సభ్యులు తెలిపారు.

● తడి, పొడి చెత్తపై ప్లేకార్డులతో ర్యాలీ

నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో 39వ డివిజన్ ప్రజలకు తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన కల్పిస్తూ ప్లకార్డులతో పారిశుధ్య కార్మికులు ర్యాలీ చేశారు. డివిజన్‌స్థాయి నుంచి తడి, పొడి చెత్త సేకరణ సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని కమిషనర్, మేయర్ ఆదేశాల మేరకు ఎంహెచ్‌వో పర్యవేక్షణలో ఈ ప్రక్రియను నిర్వహిస్తున్నామని శానిటరీ సూపర్‌వైజర్లు జి.నారాయణరావు, ఐ.శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఏఎం సత్యనారాయణ, కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీనివాస్, ఓమ్ రమాసాయిరామ్ మహిళా సమాఖ్య సభ్యులు, శానిటరీ మేస్త్రీలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

యాక్సిస్ బ్యాంక్ బ్రాంచి ప్రారంభం

గోదావరి సిటీ: కంబాలచెరువులో యాక్సిస్ బ్యాంక్ నాలుగో బ్రాంచ్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుడా ఛైర్మన్ గన్నికృష్ణ మేయర్ పంతం రజనీశేషసాయి పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఆంధ్ర హెడ్ బి.రామకృష్ణ, యాక్సిస్ బ్యాంక్ ప్రైవేట్ లిమిటెడ్ హెడ్ టీవీవీ ప్రసాద్, వి.శివప్రసాద్ పాల్గొన్నారు. కంబాలచెరువు బ్రాంచ్‌మేనేజర్ ఆర్ ఉదయ్‌భాస్కర్ అతిథులకు స్వాగతం పలికారు.

అన్నమాచార్య కీర్తల పోటీలు

గోదావరి సిటీ: రోటరీ న్యూజెనరేషన్ యూత్ యాక్టివిటీస్ సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా వై.జంక్షన్ ఆనం రోటరీ హాల్‌లో అన్నమాచార్యకీర్తన పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ పోటీల్లో సబ్‌జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో ఎల్‌కేజీ నుంచి డిగ్రీ వరకు 140మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రముఖ సంగీత విద్వాంసులు టీవీ రామచంద్రరావు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ పోటీల్లో విజేతలకు వచ్చేనెల 9వ తేదీ శనివారం బహుమతి ప్రదానం జరుగుతుందని రోటరీ కార్యదర్శి పట్టపగలు ప్రకాష్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి రోటేరియన్ ఎన్.సాయిబాబ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఇతర రోటేరియన్లు పాల్గొన్నారు.



అన్నమాచార్య కీర్తనల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

కనీస పెన్షన్ రూ.6,500కు పెంచాలని ధర్నా

రాజమహేంద్రవరం సిటీ: పెన్షనర్లందరికీ కనీసం పెన్షన్ రూ.6,500 పెంచాలని డిమాండ్ చేస్తూ బుధవారం రాజమహేంద్రవరం పీఎఫ్ కార్యాలయంవద్ద ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ 40ఏళ్లపాటు ప్రజలకు సేవ చేసిన ఉద్యోగులు రిటైర్ అయ్యాక కనీసం వెయ్యి రూపాయలు కూడా పెన్షన్ తీసుకునే పరిస్థితి లేకపోవడం చాలా దారుణమని, దీనిపై పలుమార్లు అధికారులకు విన్నవించినా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా ఫలితంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు మోదీ ప్రభుత్వం పెన్షనర్లకు న్యాయం చేస్తామని, పెన్షన్ పెంచుతామని చెప్పిందని అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా ఇప్పటి వరకు పెన్షన్ పెంచకపోవడంవల్లే దేశవ్యాప్తంగా ఆందోళనకు దిగుతున్నామని, అందులో భాగంగానే బుధవారం పీఎఫ్ కార్యాలయాల వద్ద ధర్నా చేస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సంఘం డివిజన్ కార్యదర్శి ఎస్ఎస్ రావు, నాయకులు పి.వెంకటేశ్వరరావు, పుల్లారావు, మూర్తి, సోమేశ్వరరావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



పీఎఫ్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న దృశ్యం

ఎస్‌కేవీటీలో ధ్యాన్‌చంద్ జయంతి

గోదావరి సిటీ: ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలలో రాజమహేంద్రవరం జోన్ పీఈటీ అసోసియేషన్ ఎస్‌కేవీటీ డిగ్రీ ఎథ్లెటిక్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి సభ జరిగింది. ముఖ్య వక్తగా పాల్గొన్న సుంకర భాస్కరరావు, క్రీడా పరిశోధనా బివృద్ధి కేంద్ర డైరెక్టర్ తీరా పరిశోధకులు సంకర నాగేంద్రకిషోర్ మాట్లాడుతూ ఏకాగ్రత, స్థిరత్వం, నిర్మలత్వంతో తనలోని అత్యుత్తమ ప్రతిభ శక్తి సామర్థ్యాలను ప్రపంచవ్యాప్తంగా చాటిన మహోన్నత విశ్వవిఖ్యాత హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ అని కొనియాడారు. అటువంటి మహనీయుల స్ఫూర్తితో నేటి యువత చైతన్యవంతులై తమలోని సృజనాత్మకత, ప్రతిభలను సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. తొలుతగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పేరయ్యనాయుడు, పి.రాజ్‌కుమార్, గంగాధర్, వై.సునీత, పి.సునీత, కె.రవీంద్ర, నాగరాజు, మణికంఠ పాల్గొన్నారు.

● కందుకూరి రాజ్యలక్ష్మి కళాశాలలో..

ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఫిజికల్ ఎడ్యుకేషనల్ డిపార్ట్‌మెంట్ కందుకూరి రాజ్యలక్ష్మి స్త్రీల కళాశాలలో క్రీడోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రమాదేవి మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ క్రీడాస్ఫూర్తిని, దేశాభిమానాన్ని నేటి విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకుని క్రీడా రంగంలో జాతీయ అంతర్జాతీయస్థాయిలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థి దశలో ఆటలు చాలా అవసరమని వైస్ ప్రిన్సిపాల్ పద్మిని అన్నారు. కార్యక్రమంలో అథ్లెటిక్ అసోసియేషన్ మెంబర్లు డాక్టర్ మేజర్ కల్యాణి, డాక్టర్ బి.అనురాధ, సూర్యకుమారి, బివిబి.లక్ష్మి, కె.సావిత్రి, ఫిజికల్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ వై.సుధ పాల్గొన్నారు.



రాజ్యలక్ష్మి కళాశాలలో నేషనల్ స్పోర్ట్స్‌డే జరిగిన దృశ్యం

గిడుగు పురస్కారం అందుకున్న డాక్టర్ గూటం స్వామి



సీఎం నుంచి పురస్కారం అందుకుంటున్న డాక్టర్ గూటం స్వామి

గోదావరి సిటీ: ప్రముఖ కవి తెలుగు భాషాభివృద్ధి సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గూటం స్వామికి గిడుగు రామ్మూర్తి పంతులు భాషాసేవా పురస్కారం సీఎం చంద్రబాబు నుంచి అందుకున్నారు. మంగళవారం సాయంత్రం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి కార్యక్రమంలో పురస్కారం అందజేశారు. డాక్టర్ గూటం స్వామి 15ఏళ్లుగా తెలుగు భాషా వికాసం గురించి విశేష కృషి చేస్తున్నారు. కవుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా మన సాహిత్యాన్ని కళాశాల హైస్కూల్ స్థాయి విద్యార్థులకు పరిచయం చేయడానికి సెమినార్లు నిర్వహిస్తున్నారు. పురస్కార గ్రహీతను శ్రీరంగపట్నం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.నరసింహారెడ్డి, విద్యాకమిటీ ఛైర్మన్ మద్దాల ఏసురాజు, సాహితీవేత్తలు డాక్టర్ అరిపిరాల నారాయణరావు, న్యూజెళ్ల శ్రీనివాస్, డాక్టర్ చిలుకోటి కుర్మయ్య, దివాన్‌చెరువు శర్మ, సన్నిధానం సుదర్శనం డాక్టర్ ఎస్‌వీ రామవేంద్రరావు అభినందించారు.

అల్పపీడనంతో అతిగా వర్షాలు - అప్రమత్తంగా ఉండాలి: ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్

రాజమహేంద్రవరం అర్బన్: అల్పపీడనంవల్ల రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజన్ పరిధిలో భారీగా వర్షాలు పడే అవకాశం ఉందని, అందరూ అప్రమత్తంగా ఉండాలని ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ వి.విజయరామరాజు తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. డివిజన్ అధికారులు, మండల అధికారులు ముందస్తు అనుమతిలేకుండా వేరే ప్రాంతాలకు వెళ్లరాదన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాల్సిన బాధ్యత ఆ శాఖపైనే ఉందన్నారు. గోదావరికి వరదనీరు పెరిగే అవకాశం ఉందని, మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాల వల్ల గోదావరి నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ఇసుక ర్యాంప్ వద్దే విగ్రహాలను నిమజ్జనం చేయండి: కమిషనర్

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ప్రతిష్టించిన విగ్రహాల నిమజ్జన ప్రక్రియ ఇసుక ర్యాంప్ వద్దే జరగాలని నగర పాలక సంస్థ కమిషనర్ విజయరామరాజు అన్నారు. నిమజ్జనం వేళలు కేటాయించిన రోజుల్లో రాత్రి 9గంటల వరకు మాత్రమే నిర్వహిస్తారని, దీనికి ఉత్సవ కమిటీలు సహకరించాలని అన్నారు. నిమజ్జనానికి తీసుకువచ్చే విగ్రహాలను వరుసక్రమంలో పెట్టి ట్రాఫిక్, శాంతిభద్రతలకు ఇబ్బంది కలగకుండా సంబంధిత ఏర్పాట్లను పరిశీలించే కార్పొరేషన్, అర్బన్ జిల్లా పోలీస్ శాఖలకు సహకరించాలన్నారు. పూజా ద్రవ్యాలను సామాగ్రిని గోదావరిలో నిమజ్జనం చేయరాదని, పుష్కరఘాట్‌లో పారిశుధ్య సిబ్బందికి వాటిని అందజేయాలని అన్నారు.

వర్షపాతం వివరాలు

రాజమహేంద్రవరం అర్బన్: రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో వర్షపాతం వివరాలిలా ఉన్నాయి. ఆలమూరు మండలంలో 19.2 మిల్లీమీటర్లు, కడియం మండలంలో 25.4 మిల్లీమీటర్లు, రాజమహేంద్రవరం రూరల్ మండలంలో 13.6 మిల్లీమీటర్లు, రాజమహేంద్రవరం అర్బన్ మండలంలో 12.2 మిల్లీమీటర్లు, సీతానగరం మండలంలో 11.0 మిల్లీమీటర్లు, కోరుకొండ మండలంలో 6.2 మిల్లీమీటర్లు, గోకవరంలో 7.0మిల్లీమీటర్లు, రాజానగరం మండలంలో 5.4 మిల్లీమీటర్లు వర్షపాతం వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు.

బంగారు ఆభరణాల చోరీ

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం సోమాలమ్మ ఆలయానికి సమీపంలో రోడ్డుపై నడిచి వెళ్తున్న ఒక యువతి మెడలోంచి అరకాసు బంగారు ఆభరణాలను గుర్తుతెలియని దొంగలు ఇద్దరు లాక్కుని పరారయ్యారు. వన్‌టౌన్ పోలీసుల కథనం ప్రకారం.. సోమాలమ్మ గుడి సెంటర్ ప్రాంతానికి చెందిన యువతి బి.మౌనికా స్నేహితురాళ్లతో కలిసి సినిమాకు వెళ్లింది. తిరిగి ఆటో ఎక్కి దుర్గమ్మ తల్లి ఆలయంవద్ద దిగింది. రోడ్డుపై నడిచి వెళ్తుండగా ఇద్దరు గుర్తుతెలియని యువకులు బైక్‌పై వచ్చి అకస్మాత్తుగా మెడలోని బంగారు ఆభరణాలు లాక్కుని పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

● సినిమా గైడ్

అశోక	అర్జున్ రెడ్డి
స్వామి	వివేకం
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	వీఐపీ-2
శ్రీ శివజ్యోతి	ఆనందోబ్రహ్మ
రంభ	ఆనందోబ్రహ్మ
ఊర్వశి	వివేకం
మేనక	ఆన్‌బెల్
అనూశ్రీ(సాయికృష్ణ)	వీఐపీ2
సూర్యప్యాలెస్	అర్జున్‌రెడ్డి
సూర్యమినీ	జెంటిల్‌మెన్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	అర్జున్‌రెడ్డి

శాఖల సమన్వయంతో

గణేశ విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు

ఏర్పాట్లు సమీక్షించిన ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ విజయరామరాజు

రాజమహేంద్రవరం అర్బన్: గణేశ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించడానికి సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పని చేయాల్సి ఉందని రాజమహేంద్రవరం ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ వి.విజయరామరాజు అన్నారు. గోదావరి మార్కండేయేశ్వరస్వామి గుడి ప్రాంతంలోని గోదావరి నదిలో గణేశ విగ్రహాల నిమజ్జనం కోసం ఏర్పాట్లపై వివిధశాఖలు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సమీక్షించారు. ప్రధానంగా పోలీస్‌శాఖ-వినాయక విగ్రహాల ఊరేగింపు, నిమజ్జన సమయంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. విగ్రహ కమిటీలకు వరుసక్రమంలో నిమజ్జనం చేసేలా ముందస్తు ఆదేశాలు ఇవ్వాల్సి ఉందని, ఏ కమిటీ ఏ రూటులో రావాలో ముందుగానే వారికి సమాచారం అందజేయాల్సి ఉందని అన్నారు. నగరపాలక సంస్థ-నిమజ్జనం చేసే ఘాట్ వద్ద జనరేటర్ ఏర్పాటు చేయడం, రెండు క్రేన్లను ఏర్పాటు చేయడం, కరెంటు వైర్లు వేలాడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం, మైకులు ఏర్పాటు చేయడంతోపాటు శానిటేషన్, తాగునీరు సౌకర్యాలు కల్పించడం, మెడికల్ క్యాంపు ఏర్పాటు తదితర చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. రోడ్లు భవనాలశాఖ-నిమజ్జనం చేసే ప్రాంతంలో బారికేడ్లు ఏర్పాటు చేయడం, నిమజ్జన మార్గానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. నీటిపారుదలశాఖ-మార్కండేయేశ్వరఘాట్, రామపాదాల రేవు(ధవళేశ్వరం) వద్ద పంట్లు ఏర్పాటు చేయాలన్నారు. మత్స్యశాఖ-నిమజ్జన సమయంలో గజ ఈతగాళ్లను, లైఫ్ జాకెట్లతో అవసరమైన బోట్లు సిద్ధం చేయాలన్నారు. విద్యుత్‌శాఖ-నిమజ్జనం కోసం వచ్చే విగ్రహాలకు విద్యుత్‌వైర్లు ఆటంకం లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యశాఖ-అవసరమైన మందులతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఒక డాక్టర్, ముగ్గురు ఏఎన్‌ఎంలు అందుబాటులో ఉండాలని, అవసరమైన వారికి ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు సరఫరా చేసేందుకు సిద్ధం చేసుకోవాలన్నారు. అగ్నిమాపక శాఖ-ఫైరింజన్లతో నిమజ్జన ప్రాంతంలో సిద్ధంగా ఉండాలన్నారు. ఎక్సైజ్‌శాఖ-నిమజ్జనానికి ర్యాలీగా వచ్చే ఉత్సవ కమిటీ సభ్యులకు ఆ మార్గంలో మత్తుపానీయాలు అందుబాటులో లేకుండా చూడాలన్నారు.

అర్బన్, రూరల్ ఏరియాలో..

రూరల్ మండలాల్లో ఆయా మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలు స్థానికంగా గణేశ నిమజ్జనానికి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రూరల్ ప్రాంతాలైన కోరుకొండ, సీతానగరం, ఆలమూరు, కడియం, రాజానగరం తదితర మండలాలకు సంబంధించిన అధికారులు తగుచర్యలు చేపట్టాలన్నారు. రాజమహేంద్రవరం రూరల్, అర్బన్ మండలాలకు సంబంధించి ధవళేశ్వరం రామపాదాలరేవు, మార్కండేయేశ్వరస్వామి ఘాట్‌ల్లో మాత్రమే నిమజ్జనానికి అనుమతించామని స్పష్టం చేశారు. ఈ మేరకు రూరల్ ఎంపీడీవో ధవళేశ్వరం ఘాట్ వద్ద సహాయసహకారాలు అందజేయాలని ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ ఆదేశించారు.

ఉత్సవాల్లో లౌడ్ స్పీకర్లపై

కొరడా

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన వాటిలో హెచ్చు శబ్దాన్ని ప్రసరింపజేసే లౌడ్ స్పీకర్లపై నగరపాలక సంస్థ కొరడా ఝుళిపించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న ఉత్సవాల్లో విపరీతమైన శబ్ధంతో కూడిన డీజే స్పీకర్ల వినియోగంపై స్థానిక ప్రజల నుంచి కార్పొరేషన్‌కు ఫిర్యాదులు వెళ్లడంతో కమిషనర్ విజయరామరాజు వెంటనే స్పందించారు. అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన లౌడ్ స్పీకర్లను వెంటనే తొలగించాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను ఆదేశించారు. దీంతో రంగంలోకి దిగిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది నగరంలోని పలు ప్రాంతాల్లో అనుమతి లేకుండా ఉత్సవాల్లో ఏర్పాటు చేసిన హెచ్చు శబ్ధం వచ్చే లౌడ్ స్పీకర్లను వెంటనే తొలగించి స్వాధీనం చేసుకున్నారు. కార్పొరేషన్ సిబ్బంది వస్తే లౌడ్ స్పీకర్లను స్వాధీనం చేసుకుంటారని, అందువల్ల ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఏ ఉత్సవాలనైనా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కమిషనర్ విజయరామరాజు ఉత్సవ కమిటీలకు సూచించారు.

4న రాజమహేంద్రవరంలో మెగా కిట్టీ పార్టీ



సమావేశంలో మాట్లాడుతున్న నిర్వాహకురాలు విజయ బచ్చు

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో వచ్చేనెల4న 1200మంది మహిళలతో మెగా కిట్టీ పార్టీని నిర్వహిస్తున్నామని లీలా ఈవెంట్స్ నిర్వాహకురాలు విజయ బచ్చు తెలిపారు. రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతేడాది ఇదే తరహాలో మెగా మెజిస్టిక్ కిట్టీ పార్టీని నిర్వహించి బహుమతిగా ఒక బైక్‌ను ఇచ్చామన్నారు. ఈ కిట్టీ పార్టీల ద్వారా వచ్చిన ఆదాయాన్ని సామాజిక సేవకు ఉపయోగిస్తున్నామని చెప్పారు. రాజమహేంద్రవరంలోని రివర్‌బే ఆహ్వానంలో 4న ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఈ మెగా కిట్టీ పార్టీ ఉంటుందన్నారు. పలు పోటీల్లో భారీ బహుమతులను ఇస్తామన్నారు. ప్రత్యేక ఆకర్షణగా బంపర్ డ్రాలు ఉంటాయని, డ్రాలో డాట్‌సన్ రెడీ కారు బహుకరిస్తామని, టీవీఎస్ జూపిటర్ టూ వీలర్‌తోపాటు లక్ష విలువైన బంగారం, వెండి వస్తువులు బహుకరిస్తామని తెలిపారు. ఈ కిట్టీ పార్టీకి ఎంట్రీ ఫీజును రూ.850గా నిర్ణయించామని చెప్పారు. ముందుగా టిక్కెట్స్ బుక్ చేసుకునే వారు 9290097840 నెంబరు వాట్సాప్ ద్వారా సంప్రదించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ పంతం రజనీసాయి, ఎస్పీ రాజకుమారి, ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ సతీమణి పద్మావతి ముఖ్యఅతిథులుగా హాజరవుతారని చెప్పారు. సమావేశంలో బీవీఎన్‌ఎస్ మూర్తి పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి

రాజమహేంద్రవరం సిటీ: తోలత్‌స్కూల్ సమీపంలో ముగ్గురు యువకులు ఘర్షణ పడుతుండగా మధ్యలోకి వెళ్లి వారించే ప్రయత్నం చేసిన వ్యక్తిపై దాడి చేశారు. ఈ సంఘటన బుధవారం చోటు చేసుకుంది. సుబ్బారావుపేటకు చెందిన విజయ్ రోడ్డుపై నడిచి వెళ్తుండగా తోలత్ స్కూల్ సమీపంలో ముగ్గురు యువకులు ఘర్షణ పడుతున్నారు. ఆ సమయంలో వారిని విడదీసేందుకు మధ్యలోకి వెళ్లిన విజయ్‌పై వారు దాడి చేయడంతో అతడు గాయపడ్డాడు. దీంతో స్థానికులు అతడిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. రాజమహేంద్రవరం అన్నపూర్ణంపేటకు చెందిన పోన్న సూర్యచంద్రప్రకాశ్(29) అనే డ్రైవర్ బుధవారం తన యజమానితో కలిసి కారు డ్రైవ్ చేసుకుంటూ ముకుందవరం వెళ్తుండగా పల్లకడియం వద్దకు వచ్చే సరికి ఎదురుగా ఒక వ్యాను అతివేగంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన సూర్యచంద్రప్రకాశ్‌ను స్థానికులు రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అతడు మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. రంగంపేట సింగంపల్లి మధ్యలో ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడిన రాయుడు గుబ్బాలు (60)ను రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి బుధవారం తీసుకువచ్చారు. పరిస్థితి విషమించడంతో అతడు కూడా మృతిచెందారు.

రెడ్డి వధూవరుల ఉచిత వివాహ పరిచయ వేదిక

గోదావరి సిటీ: స్థానిక రాజమహేంద్రి మహిళా డిగ్రీ కళాశాలలో రెడ్డి వధూవరుల పరిచయ వేదిక కరపత్రాన్ని బుధవారం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ టి.కె.విశ్వేశ్వరరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్తమూరు రెడ్డి కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నల్లమిల్లి సుగుణావతి లలిత కళా మందిరం అర్తమూరు గ్రామం మండపేట మండలంలో వచ్చేనెల 3వ తేదీ ఆదివారం ఉదయం 9గంటలకు ఈ పరిచయ వేదిక జరుగుతుందన్నారు. రెడ్డి కులస్థులకు సంబంధించిన అవివాహితులైన యువతీ యువకులు, వారి తల్లిదండ్రులు ఫీజులు లేకుండా ఉచితంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా తాడి భీమరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు పెళ్లి కాని యువతీ యువకుల ఫొటోలను బయోడేటాలను తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో అర్తమూరు రెడ్డికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కర్రి వీర్రెడ్డి డైరెక్టర్లు చిర్ల చిన వెంకటరెడ్డి, చిర్ల ఆదిరెడ్డి, మేడపాటి వీర్రెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, సత్తిసాహెబ్‌రెడ్డి, సబ్బెళ్ల సత్యనారాయణరెడ్డి, పప్పు ఈశ్వరరెడ్డి, తేతలి గరురెడ్డి, గుడిమెట్ల కాశీరెడ్డి పాల్గొన్నారు.



కార్యక్రమంలో బ్రోచర్ ఆవిష్కరించిన దృశ్యం

రైతు బజార్లలో కూరగాయల ధరలు

30-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	20-00
టమాట	27-00
వంకాయలు (నలుపు, గులాబి)	24-00
తెల్ల వంకాయలు	26-00
దొమ్మేరు వంకాయలు	32-00
పచ్చిమిర్చి	13-00
బెండకాయలు	22-00
కాకరకాయలు	20-00
బీరకాయలు	22-00
క్యాబేజీ	20-00
క్యారెట్	44-00
దొండకాయలు	15-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	22-00
దోసకాయలు	8-00
ఆనబకాయ	11-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	58-00
చేమదుంపలు	30-00
చిలకడదుంపలు	32-00
పెండలం	22 -00
కంద	20-00
ములక్కాడ	4-00
బీట్‌రూట్	28-00
కీర దోస	20-00
బీన్స్ కాయలు	50-00
బీన్స్ గింజలు	42-00
బొబ్బర్లు	18-00
అల్లం	54-00
మామిడికాయ	5-00
క్యాప్సికమ్	42-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	15-00
ఆకుకూర 1 కట్ట	3-00

-రాజమహేంద్రవరం అర్బన్

నేటి నుంచి స్వామివారి పవిత్రోత్సవాలు

అంతర్వేది: శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేటి నుంచి స్వామివారి పవిత్రోత్సవాలు వైభవంగా ప్రారంభం కానున్నాయని ఆలయ ఎఫ్ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ పవిత్రోత్సవాల్లో భాగంగా స్వామివారికి అంకురార్పణ, ఆదివాసములు, విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, అగ్నిప్రతిష్ఠాపన, మహాశాంతి హోమం, పవిత్రారోహణ, నీరాజన మంత్రపుష్పాలు, పవిత్రాల వినియోగంతో 3వ తేదీ వరకు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికే ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం స్వామివారి పవిత్రోత్సవ ఏర్పాట్లను పరిశీలించినట్టు ఆయన తెలిపారు. భక్తులకు అసౌకర్యం తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.




గంటిపెదపూడి ప్రధాన రహదారిపై రాస్తారోకో చేస్తున్న మహిళలు. పక్క చిత్రంలో రాజీవ్‌కాలనీవాసులతో మాట్లాడుతున్న తహసీల్దార్ సునీల్‌బాబు

డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంపై మహిళల రాస్తారోకో

పి.గన్నవరం రూరల్: పి.గన్నవరం మండలం గంటిపెదపూడి శివారు రాజీవ్‌కాలనీలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో నివాసాల్లోకి మురుగునీటితో నిండిపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ గంటిపెదపూడి ప్రధాన రహదారిపై కాలనీవాసులు రాస్తారోకో నిర్వహించారు. కొన్ని సంవత్సరాలుగా డ్రెయినేజీ వ్యవస్థ లేక ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. పలుచోట్ల ఆక్రమణలకు గురై డ్రెయినేజీ నుంచి మురుగునీరు ముందుకు పోవడం లేదన్నారు. అధికారులకు దీనిపై ఎన్నిసార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కాకపోవడంతో రోడ్డుపై బైఠాయించామని వారన్నారు. దీంతో తహసీల్దార్ డి.సునీల్‌బాబు చేరుకుని కాలనీలోని పరిస్థితులపై పరిశీలించారు. నీరుదిగేందుకు సమస్య ఉన్న చోట తూరలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాలనీ అంతా సర్వేచేసి పంచాయతీకి అప్పగిస్తామని, వారు డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. ఇదే విషయమై కాలనీవాసులకు వివరించారు. దీంతో తహసీల్దార్ హామీతో రాస్తారోకో విరమించారు. రెండు గంటలపాటు ట్రాఫిక్ స్తంభించడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఎస్ఐ పి.వీరబాబు చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

చంద్రన్న బీమాలో సహజ మరణానికి రూ.2లక్షలు

మలికిపురం: చంద్రన్న బీమాలో సహజ మరణానికి రూ.2లక్షలు మంజూరు చేస్తున్నట్టు మలికిపురం డీఆర్‌డీఏ ఏపీఎం జి.ప్రభుదాస్ తెలిపారు. సెప్టెంబరు 1 నుంచి అమలులోకి రానుందన్నారు. గతంలో సహజ మరణానికి రూ.30వేలు ఇచ్చేవారని, ప్రస్తుతం 18 నుంచి 50 సంవత్సరాలలోపు మరణించిన వారికి ఈ పథకం అందుబాటులోకి వస్తుందన్నారు. గతంలో 50 నుంచి 59 సంవత్సరాల మధ్య మరణించిన వారికి రూ.30వేలు ఇచ్చేవారని, ప్రభుత్వం ఇటీవల సహజ మరణానికి ఇచ్చే మొత్తాన్ని పెంచిందన్నారు. అక్టోబరు 1 నుంచి అభయహస్తం పెన్షన్ దారులు ప్రీమియం చెల్లించి రెన్యువల్ చేసుకోవాలన్నారు. కొత్తగా అభయహస్తంలో చేరేవారు కూడా తమ దరఖాస్తులు అందజేయవచ్చునని ప్రభుదాస్ తెలిపారు.



సఖినేటిపల్లి క్షత్రియ కల్యాణ మండపం వద్ద వినాయకునికి పూజలు చేస్తున్న దృశ్యం

మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి



సీసీరోడ్లను పరిశీలిస్తున్న దృశ్యం

మలికిపురం: మలికిపురం గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్టు సర్పంచ్ కాకి లక్ష్మీదేవి అన్నారు. మలికిపురం గుడిమెళ్లంక వంతెన నుంచి వాసర్ల సుబ్బారావు ఇంటివరకు నిర్మించిన సీసీరోడ్డు పనులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ మలికిపురంలో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాకి లక్ష్మణ్, ఆర్.శ్రీనివాసరాజు, జంపన సత్యనారాయణ రాజు, బి.గోవిందు, కల్వకొలను తాతాజీ, పిండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రంలో ఏర్పాట్లు పూర్తి



మలికిపురం: దిండిలో చెత్త-సంపద కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని సర్పంచ్ బందెల పద్మ అన్నారు. ఈ కేంద్రంలో చెత్త నుంచి వర్మీకంపోస్టును తయారుచేసి అమ్మకానికి సిద్ధంగా ఉంచినట్టు తెలిపారు. ఇప్పటికే ఒక టన్ను ఎరువు సిద్ధంగా ఉందని, కిలో రూ.20లకు విక్రయించనున్నట్టు తెలిపారు. రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావుచే ప్రారంభించిన అనంతరం ఈ కేంద్రంలో అమ్మకాలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో సహకరించాలన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్నా
పట్టించుకోరా?

అంతర్వేది: సముద్రతీర ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా అధికారులు మొద్దునిద్ర పోతున్నారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాలే శ్రీనివాసనగేష్, మండల అధ్యక్షుడు చంపాటి శివరామకృష్ణంరాజు ఆరోపించారు. అధికారుల ఉదాశీన వైఖరి వల్లే ఇసుకమాఫియా చెలరేగి పోతున్నారన్నారు. అధికారులు ఇసుక అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టకపోతే తీర ప్రాంత గ్రామాల్లోకి సముద్రపు నీరు చొచ్చుకుని వచ్చే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.



ఘనంగా గణనాధుని నిమజ్జనం

పి.గన్నవరం రూరల్: వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు చోట్ల వినాయకుని ఊరేగింపు, నిమజ్జనాలు బుధవారం ఘనంగా జరిగాయి. పి.గన్నవరం వార్ఫ్ సిద్ధివినాయకుని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో వినాయకుడిని గ్రామంలో ఊరేగించి వైనతేయ గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. మొండెపులంక, పితానివారిపాలెం, గన్నవరం ట్రాక్టర్ యూనియన్, భవానీ కాలనీ తదితర ప్రాంతాల్లో గణేశుని ఊరేగింపు, నిమజ్జనాలు జరిగాయి.

ఘనంగా గణేష్ నిమజ్జనాలు

అంతర్వేది: సఖినేటిపల్లి మండలంలో గణపతి నవరాత్రుల్లో భాగంగా సఖినేటిపల్లి క్షత్రియ కల్యాణ మండపం వద్ద వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచ్ జంపన బుజ్జిరాజు, దంతులూరి శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం స్వామివారి ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు. మోరి లింగమ్మ చెరువు వద్ద గణనాధుని నిమజ్జనాన్ని కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. సఖినేటిపల్లిపాలెం తదితర గ్రామాల్లో గణనాధుని విగ్రహ నిమజ్జనాలను నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంపన బుజ్జిరాజు, దంతులూరి శ్రీనివాసరాజు, చెరుకూరి వర్మ, ఇందుకూరి గణేష్‌రాజు, నీటిసంఘం అధ్యక్షులు రుద్రరాజు ఆంజనేయరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాండంతొలుచు పురుగు నివారణకు చర్యలు

మామిడికుదురు: ప్రస్తుతం సార్వాపంటను కాండంతొలుచు పురుగు, ఉల్లికోడు ఉధృతి ఎక్కువగా ఉందని, దీని నివారణకు చర్యలు తీసుకోవాలని పి.గన్నవరం వ్యవసాయ ఉపసంచాలకులు బి.నాగకుమార్ తెలియజేశారు. ఈదరాడ, ఆదుర్రు గ్రామాల్లోని వరిపొలాలను బుధవారం ఏడీఏ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కాంప్లెక్స్, భాస్వర్ సంబంధిత ఎరువులు పైపాటుగా వేయకూడదని, దమ్ములో మాత్రమే వేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్‌పీవీ ఉషారాణి, ఏఈవో పి.కృష్ణయ్య, బీటీఎం ఎన్‌వీడీవీ ప్రసాద్, ఎంపీఈవోలు ఆర్.శివ, కె.వేణు, రైతులు యెరుబండి లక్ష్మయ్య, ఉపాధ్యాయుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఈదరాడలో వరిచేలను పరిశీలిస్తున్న వ్యవసాయ ఉపసంచాలకులు నాగకుమార్

• సినిమా గైడ్

మలికిపురం:

వెంకటనారాయణ	ఏపీ వీఐపీ 2
శంకర్	అర్జున్‌రెడ్డి
పద్మజ	జయ జానకి నాయక
సత్యజ్యోతి	ఫిదా

లక్కవరం:

వేణుగోపాల	వివేకం

పుల్లేటికుర్రు హైస్కూల్ ఎస్ఎంసీ చైర్మన్‌గా సురేష్

అంబాజీపేట: పుల్లేటికుర్రు జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా దొమ్మేటి సురేష్‌కుమార్ ఎన్నికైన్నట్లు పాఠశాల హెచ్.ఎం ఎ.లక్ష్మివరప్రసాద్ తెలిపారు. 6, 8వ తరగతులకు సంబంధించి సభ్యుల స్థానాలు ఖాళీగా ఉండటంతో హెచ్ఎం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఆయా తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. 6వ తరగతి నుండి నెల్లి స్వర్ణకుమారి, చిట్టురి హరికృష్ణ, సామాధ ధనలక్ష్మి, 8వ తరగతి నుండి దొమ్మేటి సురేష్‌కుమార్ ఎన్నికయ్యారు. అనంతరం ఖాళీగా ఉన్న చైర్మన్ పదవిని సురేష్‌కు కేటాయించారు. సభ్యులందరూ ఏకగ్రీవంగా సురేష్‌ను ఎన్నుకొన్నారు. అనంతరం ఉపాధ్యాయులు సభలను అభినందించారు.

మెలకువలు పాటిస్తే అధికదిగుబడులు

తునిరూరల్: ఈ ఖరీఫ్‌లో రైతుల నుంచి దిగుబడులు సాధించేందుకు రైతులు మెలకువలు పాటించాలని వ్యవసాయాధికారి శివకుమారి పేర్కొన్నారు. మండలంలో బుధవారం ఎన్ఎస్‌వీ నగరం తేటగుంట గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమానికి హాజరైన అధికారులు వ్యవసాయ క్షేత్రాల్లో పర్యటించి రైతులకు సాగు మెలకువలపై అవగాహన కల్పించారు. కలుపు నివారణలో చేపట్టే పలు అంశాలను రైతులకు వివరించారు.



మెట్టలో బెట్టింగ్‌ల జోరు

- నంద్యాల ఎన్నికలో సొమ్ము చేసుకున్న దేశం కార్యకర్తలు
- కాకినాడ కార్పొరేషన్ గెలుపుకోసం బెట్టింగ్‌ల జోరు
- నంద్యాల దెబ్బకు డీలాపడిన వైసీపీ కార్యకర్తలు

తుని: ఇటీవల నంద్యాల ఉప ఎన్నిక మెట్టలో బెట్టింగ్‌ల మోత మోగింది. గెలుపోటములపై అధికస్థాయిలో బెట్టింగ్‌లు జరగ్గా టీడీపీ విజయం సాధించడంతో వైసీపీ శ్రేణులు తీవ్రంగా నష్టపోగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు అధికంగా లబ్ధిపొందారు. దీంతో పందాలు గెలుపు రుచిమరిగిన వారు కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపుకోసం వైసీపీ శ్రేణులకు సవాల్ విసురుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో 1-3 ఆఫర్ ఇస్తున్నారు. అలాగే 48కార్పొరేటర్లకు గాను టీడీపీ, బీజేపీలు 35సీట్లు వస్తాయని మరో తరహాలో పందాలు జరుగుతున్నాయి. అయితే నంద్యాల ఉప ఎన్నికలో జరిగినంత బెట్టింగ్‌లు వైసీపీ శ్రేణులు చేయకపోవడంతో టీడీపీ శ్రేణులు లక్షల రూపాయలు జేబుల్లో పెట్టుకుని పందెం కోసం తెగ ఆరాటపడుతున్నారు. ఇక వీరి అంచనాలు తెలియాలంటే శుక్రవారం వరకూ టైం ఉండడంతో ఈరెండు రోజుల్లో బెట్టింగ్‌లు మరింత జరిగే అవకాశాలున్నాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

పచ్చదనాన్ని పరిరక్షించాలి



మొక్కలు నాటుతున్న సర్పంచ్ రాజాల గంగాభవాని

అన్నవరం: పెరుగుతున్న వాయు, శబ్ద కాలుష్య నివారణకు పచ్చదనాన్ని పరిరక్షించు కోవాలని సర్పంచ్ రాజాల గంగా భవాని పేర్కొ న్నారు. గ్రామంలో జాతీయ ఉపాధి హామీ, వెలుగు ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడు తూ మొక్కలు నాటగానే కార్యక్రమం ముగిసి నట్లు కాదని వాటిని ఎప్పటికప్పుడు సంరక్షించే బాధ్యత ఉపాధిహామీ సిబ్బంది చూడా లన్నారు. జామ, నిమ్మ, మామిడి, గానుగ తదితర జాతులకు చెందిన 250 మొక్కలను నాటినట్లు ఉపాధిహామీ ఏపీవో కె.నాయుడు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ టౌన్ అధ్యక్షుడు వీర్ల సూరిబాబు, వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్తిబాబు, పంచాయతీ కార్యదర్శి బి.రాంశ్రీనివాస్, స్థానిక నాయకులు బండారు సురేష్, పలివెల సతీష్, మడ్డు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

యనమల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రేపు మినీ జాబ్‌మేళా

తునిరూరల్: యనమల ఫౌండేషన్, వికాస ఆధ్వర్యంలో స్థానిక డిగ్రీ కళాశాల ప్రాంగణంలో గురువారం మినీజాబ్‌మేళా నిర్వహించనున్నట్లు వికాస ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రముఖ కంపెనీలు ఎడినో, వీడియోకాన్, అరబిందో ఫార్మ వంటి సంస్థలకు బ్రాంచి రివెషన్ ఆఫీసర్స్, హెల్పర్ల ఉద్యోగాలకు ఇంట ర్వ్యూలు నిర్వహిస్తున్నారు. ఎస్ఎస్‌సీ, ఏదైనా డిగ్రీ, ఎండీఏ, ఐఐటీ, డిప్లొమో, బీఈడీ చదివిన 30సంవత్సరాలోపు పురుష అభ్యర్థులందరూ అర్హులన్నారు. ఆసక్తిగల నిరుద్యోగ యువకులందరు సెప్టెంబరు 1వ తేదిన తుని డిగ్రీ కళాశాలకు ఉదయం 9గంటలకు తమ బయోడేటా తోపాటుగాసంబంధిత ధ్రువ పత్రాల జెరాక్స్ కాపీలతో హాజరవ్వాలని కోరారు. ఏమైన సందేహాలు ఉంటే అభ్యర్థుళు 98662 24621ను సంప్రదించాలనికోరారు.

● సినిమా గైడ్

తుని:

వీర్రాజు	**ఫిదా**
శ్రీనివాస	**నక్షత్రం**

పాయకరావుపేట:

గౌతమ్	**దర్శకుడు**
సాయిమహల్	**గౌతమ్**
సూర్యమహల్	**నక్షత్రం**
శ్రీ శ్రీలక్ష్మి	**ఫిదా**

నేడు సత్యదేవుని హుండీల లెక్కింపు

అన్నవరం: రత్నగిరివాసుడైన సత్యదేవునికి భక్తులు హుండీలలో సమర్పించిన కానుకలను నేడు లెక్కించనున్నారు. సిబ్బంది విధిగా పంచి, దోవతి ధరించి హుండీల లెక్కింపునకు హాజరు కావాలని ఈవో జగన్నాథరావు తెలిపారు.

చిన్నారుల పరిశుభ్రతపై చర్యలు చేపట్టండి

- జాతీయ ప్రధాన కార్యదర్శి దాసు

కోటనందూరు: చిన్నారులు పరిశుభ్రత పాటించడం వల్ల రోగాలు ధరిచేరకుండా ఉంటాయని దక్షిణ భారతదేశ ప్రభుత్వేతర సేవా సంస్థలు ట్రస్టు జాతీయ ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి దాసు అన్నారు. బుధవారం కోటనందూరు విజడమ్ పాఠశాలలో ఉజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భోజనంనకు ముందు శుభ్రంగా కాళ్ళు చేతులు కడుక్కోవాలన్నారు. దాని వల్ల రోగాలు త్వరగా రావన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఐదేళ్ల లోపు బాల బాలికలు 35లక్షల మంది చేతులు శుభ్రంగా కడుకోకపోవడం వల్ల మృత్యువాత పడుతున్నారన్నారు. అలాగే 18లక్షల మంది చిన్నారులు ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నారన్నారు. తల్లిదండ్రులు చిన్నారుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. పిల్లలను పరిశ్రభంగా ఉంచేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. అలాగే తూర్పుగోదావరి జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో తమ ట్రస్టుతరుపున అవగాహన కల్పిస్తామన్నారు. ఐదేళ్లలోపు చిన్నారులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్టు రాష్ట్ర అధ్యక్షుడు సూరాడ నూకరాజు, ఉపాధ్యక్షుడు పి.నాగరాజు, విశాఖజిల్లా అధ్యక్షుడు పి.జమీల్, జి.శ్రీనువాస్‌రావు, పైసా సత్యనారాయణ, పి.దుర్గారావు, ప్రసాద్, అచ్యుతరావు,



పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న జాతీయ ప్రధాన కార్యదర్శి దాసు

వరిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

తొండంగి రూరల్: వరి పంటలో రైతులు సరైన యాజమాన్యపద్ధతులు పాటించాలని వ్యవసాయశాఖాధికారి సౌజన్య పిలుపు నిచ్చారు. బుధవారం ఎ.కొత్తపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరినాట్లు వేస్తున్న పొలాల వద్దకు వెళ్ళి వరినాటే విధానం, యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. దమ్ములో పొటాష్ తదితర రసాయన ఎరువులతో పాటు కంపోస్టు ఎరువు వినియోగించాలన్నారు. ముదిరిన వరినారును చివర్లు తుంచి నాటాలన్నారు. తద్వారా నారు చివరి భాగంలో ఉన్న క్రిమికీటకాలు నశించి నారు ఏపుగా పెరుగుతుందన్నారు. ఒకటి లేదా రెండు పిలకలను నిర్ణీతదూరంలో నాటాలన్నారు. వరినాటేటప్పుడు కాలిబాట వదలాలన్నారు. తద్వారా పంటపై పురుగు మందులు పిచికారీ చేయడం తదితర అవసరాలకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. నాట్లు వేసిన తర్వాత తగు మోతాదులో మాత్రమే రసాయన ఎరువులు వినియోగించాలన్నారు. పచ్చిరొట్ట, కంపోస్టు ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆమె వెంట ఎంపీఈవోలు ఉన్నారు..



ఎ.కొత్తపల్లిలో పొలం పిలుస్తోందిలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఎన్టీఆర్ హౌసింగ్ స్కీంను సద్వినియోగపర్చుకోవాలి

తహసీల్దార్ బండారు సూర్యనారాయణ

తునిరూరల్: ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా ఇళ్లు మంజూరవుతాయని తాళ్ళూరు పంచాయతీ ప్రత్యేకాధికారి తహసీల్దార్ బండారు సూర్యనారాయణ పేర్కొన్నారు. గ్రామంలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన హౌసింగ్ విధి విధానాలపై గ్రామస్థులకు వివరించారు. ఇప్పటికే మంజూరైన ఇళ్ళకు సంబంధించిన గృహ నిర్మాణ స్థలాలను పరిశీలించి నిబంధనలకు లోబడి నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఆయన వెంట హౌసింగ్ జేఈతో పాటు గ్రామ ఎంపీటీసీ తమరాన వరలక్ష్మి, ఆవుగడ్డి వెంకటరమణ, సత్యనారాయణ తదితరులున్నారు.



తాళ్ళూరులో గ్రామస్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్ సూర్యనారాయణ

మధ్యాహ్న భోజన పథకం నాణ్యత పాటించండి

కోటనందూరు: మధ్యాహ్న భోజన పథకం నాణ్యత పాటించకపోతే చర్యలు తీసుకుంటామని ఎంఈవో ఏవీ శ్రీనువాస్ అన్నారు. బుధవారం కేఏస్ కొత్తూరు పాఠశాలలో భోజనంను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే మెనునూ సక్రమంగా అందించాలన్నారు. ప్రభుత్వం రేట్లు పెంచిన దృష్ట్యా వారానికి 3గుడ్లు విధిగా పెట్టాలన్నారు. ఎవరి నుంచినైనా ఫిర్యాదు వస్తే సహించేదిలేదన్నారు. అలాగే విద్యార్థులకు మంచి నైపుణ్యంతో కూడిన బోధన అందించాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా వసతులు కల్పిస్తున్న దృష్ట్యా విద్యార్థులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సీఆర్‌పీలు బాబ్జి, శేఖర్, వరహాలబాబు, హెచ్ఎం. సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పనుల్లో మహిళల కృషి

తొండంగి అర్బన్: ఆకాశంలో సగం మహిళలం... అంటూనే పురుషులతో సమానంగా తాము కూడా ఏరంగంల్లోనూ తీసిపోమని నిరూపిస్తున్నారు. మెట్టలోని మహిళా మణులు... అన్నిరంగాల్లోనూ తామున్నామంటూ ఆరితేరిన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూనే అతి కష్టమైన వ్యవసాయ రంగంలోనూ పురుషులతో సమానంగా చెమటోడ్చుతూ తమ సత్తా చాటుతున్నారు. పలుగు, పారను సైతం చేతపట్టి పనులు చేసుకుంటూ తమ కుటుంబాలకు చేదోడు, వాదోడుగా నిలుస్తున్నారు. జిల్లా మొత్తం వ్యవసాయ ప్రధాన ప్రాంతం. ఇక్కడి భూముల్లో వరి, జొన్న, సజ్జలు, రాగులతో పాటు పత్తి, అరటి, కొబ్బరి, ఇతర కూరగాయ పంటలను సాగు చేస్తుంటారు. వ్యవసాయ పనుల్లో ఇంకా యంత్ర పరికరాల పాత్ర 20 శాతం కూడా లేదనే చెప్పవచ్చు. అన్ని పనులు ఇంకా కూలీల ద్వారానే జరగాలి. ఇందులో పురుషులతో పాటు మహిళలు కూడా ప్రధాన పాత్ర పోషిస్తుండడం విశేషం. ఓవైపు ఇంటి పనుల్లో తల మునకలవుతూనే పాడి, పంటలనూ చక్కబెడుతుంటారు. కుటుంబ సభ్యులకు వండి వార్చి పెడుతూ ఆపై పని పాటులకూ వెళుతుంటారు. ఇలా ఒకటేమిటి.. అన్ని పనుల్లోనూ ఆరి తేరిన ప్రతిభను కనబరుస్తూ సవ్యసాచి పాత్ర పోషిస్తుండడం విశేషం. మెట్టలోని మహిళా మణులు వేకువ జామునే లేవడం వారి నిత్యకృత్యం. లేస్తూనే అన్నిపనులూ చక్కబెట్టుకుని చద్ది మూటలను చంకనెట్టుకుని ఆపై వ్యవసాయ పనులకు పరుగులు తీస్తుంటారు. ఉదయం నుంచి 10 గంటల వరకూ పనులు చేసిన తర్వాత వరునగా చేల గట్లపై కూర్చుని చద్ది భోజనాన్ని ఆరగిస్తుంటారు. నిజంగా ఈ దృశ్యం చూడ ముచ్చటగా ఉండి



రోడ్డు పక్క కేబుల్ కోసం కాలువ తవ్వే పనులు చేస్తున్న మహిళలు



పురుషులతో సమానంగా పనులు చేస్తున్న దృశ్యం

కనువిందు చేస్తుందంటే అతిశయోక్తి కాదు. ఇలా మహిళలు రెక్కలు ముక్కలు చేసుకుని కుటుంబ బారాన్ని మోయడంలో ఇంటి యజమానికీ వేణ్ణీళ్ళకు చన్నీళ్ళ మాదిరి చేదోడు, వాదోడు గా ఉంటుండడం విశేషం. ఇటువంటి మహిళలకు చెయ్యెత్తి వేనవేలు వేలు దండాలు పెట్టాల్సిందే. శారీరకంగా దుర్బలురనుకునే మహిళలు ఆఖరుకు పలుగు, పారలను సైతం చేత పట్టి పనులు చేయడంలోనూ తాము ఎవరికీ తీసిపోమని నిరూపిస్తున్నారు.

పాఠశాలల వద్ద పెంట కుప్పలు

స్వచ్ఛ విద్యాలయ లక్ష్యం నెరవేరేనా?



బెండపూడి కోటవీధి పాఠశాల వద్ద ఉన్న పెంటకుప్ప

తొండంగి రూరల్: ప్రభుత్వం పచ్చదనం పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతున్నా కొన్ని గ్రామాల్లో లక్ష్యం నెరవేరడం లేదు. పాఠశాలలన్నీ పరిశుభ్ర వాతావరణంలో ఉండాలన్న ఉద్దేశ్యంతో సెప్టెంబరు 1నుంచి 15 రోజులపాటు స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం ప్రణాళిక విడుదల చేసింది. దీని లక్ష్యం నెరవేరుతుందా అన్నది అనుమానమే కొన్ని గ్రామాల్లో పాఠశాల ప్రహరీలను ఆనుకొని పెద్దపెద్ద పెంటకుప్పలు దర్శనమిస్తున్నాయి. వాటినుంచి దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో ఈగలు, దోమలు విజృంభించి పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. స్థానికులు చెత్తా చెదారం తెచ్చి పాఠశాలల సమీపంపలో వేస్తుండడంతో చెత్త చేరుతోంది. వేమవరం, హుకుంపేట, బెండపూడి తదితర గ్రామాల్లో పాఠశాలల వద్ద చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. పంచాయతీ సిబ్బంది వాటిని తొలగించినా గ్రామస్థులు తిరిగి అక్కడ చెత్తను వేస్తున్నారు. ప్రజల్లో సరైన అవగాహన కల్పించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

వాణిజ్య పంటలపై ఆసక్తి పెంచండి

కోటనందూరు: వాణిజ్య పంటలపై రైతులు ఆసక్తి పెంచేందుకు కృషి చేయాలని వ్యవసాయశాఖ ఏఏవో జగ్గప్పరావు అన్నారు. బుధవారం మండలంలోని కాకరాపల్లి, అల్లిపూడి, గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా పొలం గట్లుపై కంది విత్తనాలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వాణిజ్యపంటలు వేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. ప్రతి రైతు వాణిజ్య పంటలు వేయాలని కోరారు.అలాగే రైతులు వర్షాదారంపై ఆధారపడకుండా ఈ పంటలు వేసుకోవాలని సూచించారు. అలాగే రైతులు వరినాట్లు వేసేటప్పుడు మెలకువలు వహించాలన్నారు. ఈఖరీఫ్‌లో ఎక్కువగా రైతులువరిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో సాధన, మోహన్, రైతులు పాల్గొన్నారు.



గట్లుపై కందివిత్తనాలు నాటుతున్న దృశ్యం

గణనాథుడికి ఘనంగా పూజలు

తునిరూరల్: వినాయక చవితిని పురస్కరించుకుని మండల గ్రామాల్లో కొలువుదీరిన ఆదిదేవుడు గణనాథుడికి విశేష పూజలు జరుగుతున్నాయి. డి.పోలవరంలో కొలువుదీరిన లక్ష్మిగణపతికి బుధవారం గరికగడ్డితో ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు. ఎన్. సూరవరం, తేటగుంట, తిమ్మాపురం గ్రామాలతో విశేష అలంకరణతో దర్శనమిస్తున్న లంబోధరుడికి ప్రత్యేక పూజలతోపాటుగా ఏకాహాన్ని ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. పోలవరం ప్రధాన కూడలిలో కొలువుదీరిన మట్టి గణపయ్యకు సమర్పించిన లడ్డూప్రసాదాన్ని బుధవారం వేలం పాట నిర్వహించే కార్యక్రమం వేడుకగా నిర్వహించారు. స్వామి నిమజ్జన కార్యక్రమానికి భారీ ఏర్పాట్లతోపాటుగా అన్నదాన కార్యక్రమాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.



డి.పోలవరంలో వేలం నిర్వహించిన లడ్డూ ప్రసాదం.. పూజలందుకుంటున్న గణనాథుడు



బస్సు ఎక్కేందుకు విద్యార్థుల అవస్థలు

పట్టు జారితే ప్రమాదమే

కళాశాల విద్యార్థుల అవస్థలు

తుని: స్థానిక డిగ్రీ కళాశాలకు ప్రతిరోజు తుని, కోటనందూరు, తొండంగి తదితర మండలాల నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో వస్తుంటారు. వి.కొత్తూరు పంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇంటికి తిరిగివెళ్లేందుకు బస్సు ఎక్కాలంటే అవస్థలు అన్నీ ఇన్నీ కాదు. అలాగే బాలికలకు మరిన్ని అవస్థలు తప్పడం లేదు. కత్తిపూడి నుంచి తునివైపు వచ్చే పాసింజర్ బస్సులు కళాశాల వద్దకు వచ్చేసరికి ప్రయాణికులతో కిక్కిరిసి ఉంటాయి. దీంతోబస్సు ఎక్కడం కోసం తోపులాటలు జరుగుతున్నాయి. పట్టణానికి కళాశాల 3కిలోమీటర్ల దూరంలో ఉండడంతో పట్టణ విద్యార్థులకు కూడ ఈ అవస్థలు తప్పడం లేదు. కళాశాల ప్రాంగణంలో సాయంత్రం ఒక్కసారిగా బస్సు ఎక్కేందుకు విద్యార్థులు పరుగులు తీస్తున్నారు. కొందరు విద్యార్థులను ఎక్కించిన తరువాత బస్సులో స్థలం లేకపోవడంతో బస్సు కదులుతున్నప్పుడు వేలాడుతూనే విద్యార్థులు ప్రయాణిస్తున్నారు. ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఒక్కోసారి హైవే జంక్షన్‌లో విద్యార్థులను చూసిన డ్రైవర్లు స్టేజ్ దాటి పోయాక బస్సులు ఆపుతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. విద్యార్థులు పాస్‌పై ప్రయాణిస్తుండడంతో తమను ఎక్కించుకోవడానికి కొంతమంది సిబ్బంది తమపై శ్రద్ధ కనిపించడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. కనీసం విద్యార్థులు కళాశాల వెళ్ళే సమయంలోనూ తిరిగి వచ్చే సమయంలోనూ ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని పలువురు కోరుతున్నారు.

పాఠశాలకు సామగ్రి అందజేత

గోకవరం: మండలంలోని గుమ్మళ్ళదొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పలువురు బుధవారం వివిధ రకాల సామగ్రిని అందజేశారు. ఐఓసీఎల్ ఆయిల్ ప్లాంట్ నిర్వాహకులు సుమారు రూ.60వేలు విలువగల ట్రీగార్డ్స్, స్పోర్ట్స్ మెటీరియల్ అందజేశారు. గ్రామ సర్పంచ్ భీశెట్టి సోమాయమ్మ సుమారు రూ.15వేలవిలువగల రెండు బీరువాలను బహూకరించారు. అనంతరం దాతలను పాఠశాల ఎస్ఎమ్‌సీ కమిటీ ఛైర్మన్ పెంటిమేని చిన్ని, ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్.ఉషారాణి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఐఓసీఎల్ ఆయిల్ ప్లాంట్ మేనేజర్ శివశంకర్ మండల్, ఇన్‌చార్జి మేనేజర్ వెంకటరత్నం, అరుణకుమారి, అచ్చిరాజు, ఏగి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

● మినీ ఇంటర్వ్యూ



మండలానికి 603 ఇళ్లు మంజూరు

బీవీ సత్యనారాయణమూర్తి, గృహనిర్మాణశాఖ ఏఈ

●ఎంతమందికి ఎన్టీఆర్ హౌసింగ్ ఇళ్లు మంజూరయ్యాయి?
మండలంలో 14 గ్రామాలకుగాను 11 పంచాయతీల పరిధిలో 2016-2017లో 633ఇళ్లు మంజూరయ్యాయి. 603 ఇళ్లు మొదలు పెట్టారు. 303ఇళ్లు పూర్తయ్యాయి. మిగతా గృహాలు వివిధ దశల్లో ఉన్నాయి.

●ఈఏడాది ఎంతమంది లబ్ధిదారులను ఎన్టీ ఆర్ హౌసింగ్‌లో ఎంపిక చేశారు?
ప్రస్తుతం (2017-2018, 2018-2019)కిగాను 900ఇల్లు మంజూరయ్యాయి.

●ఇళ్ల నిర్మాణం ఎప్పటికి పూర్తిచేయాలి?
2016-2017లో ఇళ్ల నిర్మాణంకు అనుమతులు వచ్చిన వారంతా వచ్చేనెల 15లోపు వారి ఇళ్లు పూర్తికావాల్సి ఉంది. ఈఏడాది 2017-2018 లో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు అంతా సెప్టెంబర్ 15నాటికి ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలి.

● ఇళ్లు పూర్తయిన వారికి సొమ్ము చెల్లించారా?
ఇళ్ల నిర్మాణం పూర్తయిన వారందరికీ ఆధార్ లింక్‌తో బ్యాంకు ఖాతాలు ఉన్న లబ్ధిదారులందరికీ ఇంటికి రూ.83వేలు జమచేశాం. మిగతా సొమ్ములు త్వరలో వారి బ్యాంకు ఖాతాలకు జమవుతాయి.

●కడియం

నేటితో ముగియనున్న లబ్ధిదారుల వాటా చెల్లింపు గడువు

రాజమహేంద్రవరంసిటీ: ప్రధాన మంత్రి ఆవాస్‌యోజనా పథకంలో భాగంగా రాజమహేంద్రవరంలో అందరికీ ఇళ్లు గృహ నిర్మాణం పథకానికి ఎంపికైన లబ్ధి దారులు చెల్లించాల్సిన వాటా గడువుతేదీ గురువారం(ఈనెల 31) తో ముగుస్తుందని రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ విజయరామరాజు తెలిపారు. అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా నగరంలో 4.200మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని, వారిలో చాలా మంది వారికి కేటాయించిన కేటగిరిలో లబ్ధిదారుని వాటా డిమాండ్ డ్రాఫ్టరూపంలో నగరపాలక సంస్థకు చెల్లించారని చెప్పారు. ఇంకా చెల్లించకుండా ఉన్నవారు ఈరోజు సాయంత్రం 5గంటలలోపు కమిషనర్ నగరపాలక సంస్థ రాజమహేంద్రవరం పేరిట డీడీని తీసి నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్‌కు అందజేయాలని సూచించారు. ఎంపికైన సమాచారం తెలుసుకున్న లబ్ధిదారులు వారు చెల్లించాల్సిన వాటాను డీడీ ద్వారా చెల్లించకపోతే ఎంపిక రద్దవుతుందని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

● సినిమా గైడ్

వీఎస్ మహల్	జయ జానకి నాయక
శ్రీవిజయాటాకీస్	జయ జానకి నాయక
శ్రీవెంకటసూర్య	వివేకం
మురళీకృష్ణ	అర్జున్‌రెడ్డి

నిర్వహణ చేసేది ఎవరు గోవిందా?



ప్రవేశ ద్వారం

మూడు నెలలుగా మేనేజర్ లేరు
అటెండరే అంతా
ఫోన్ చేస్తే ఎక్కడికో వెళుతుంది
అవస్థలు పడుతున్న ప్రజలు
టీటీడీ కల్యాణ మండపాల తీరిది


టీటీడీ కల్యాణమండపం

దేవీచౌక్(రాజమహేంద్రవరం): 'వేంకటాద్రి సమంస్థానం బ్రహ్మాండే నాస్తి కించన-వెంకటేశ సమోదేవో న భూతో నభవిష్యతి' అంటారు. అందువల్లే శ్రీనివాసుడి పట్ల భక్తులకు అంతటి విశ్వాసం. అంతే ప్రాధాన్యంగలవి తిరుమల తిరుపతి దేవస్థానాల కళ్యాణ మండపాలు.

● మేనేజర్ వారు ఏరి?

రాజమహేంద్రవరంలోని టీటీడీ కళ్యాణ మండపాలకు నిర్వహణ చేసేవారు లేకపోవడంతో కల్యాణ మండపం కావాల్సిన వారు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ రెండు కళ్యాణ మండపాలు ఉన్నాయి. వీటి నిర్వహణకు మేనేజర్, అటెండరు ఉంటారు. మూడు నెలలుగా మేనేజర్ లేకపోవడంతో అంతా అటెండరే చూస్తున్నారు. ఆయన కూడా ఏ సమయంలో ఉంటారో తెలియదు. కనీసం నోటీసు బోర్డు ఉంచడం మర్చిపోయారు. ఇక్కడ మేనేజర్‌గా విధులు నిర్వహించే ఆంజనేయులు మే నెలాఖరున బదిలీపై వెళ్లారు. అప్పటికి ఆయన వచ్చి 8నెలలు మాత్రమే అయ్యింది. ఆయన బదిలీపై వెళ్లడంతో కొంతకాలం పాలకొల్లు మేనేజర్ సతీష్‌కు, ఆ తర్వాత ఈనెల 19 నుంచి మండపేట మేనేజర్ వేదవ్యాస్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. వీరికి ఒక్కొక్కరి పరిధిలో 10 నుంచి 12 కల్యాణ మండపాలు ఉంటాయి. దీంతో రాజమహేంద్రవరం కళ్యాణ మండపాల నిర్వహణపై పూర్తిస్థాయి దృష్టి సారించలేకపోతున్నారు. 4, 5 రోజులకు ఒకసారి వచ్చి దరఖాస్తులను పరిశీలించి నిర్ధారణ చేసి వెళ్తున్నారు. మిగతా రోజుల్లో టీటీడీ ఇంజనీరింగ్ సిబ్బందే అదనపు సేవచేస్తున్నారు. ఇంజనీరింగ్ విభాగంలో ఒక డీఈఈ, ఏఈఈ మాత్రమే ఉన్నారు. వీరి పరిధిలో జిల్లాలోని 20 కళ్యాణ మండపాలు ఉన్నాయి. ఏఈఈకి కనీసం వాహన సదుపాయం కూడా లేదు. దీంతో విధుల్లో భాగంగా వారు ఎక్కడికైనా వెళ్తే రావడానికి ఎక్కువ సమయం, ఒక్కోసారి రోజులు గడిచిపోతున్నాయి. అందువల్ల వీరికీ నిర్వహణ పూర్తిగా చూసే వీలు ఉండడం లేదు.

● సామాన్యులకు ఎంతో సౌకర్యం..

నగరంలోని కల్యాణ మండపాల అద్దెలు ఆకాశాన్ని అంటే పరిస్థితి. ప్రైవేట్ కళ్యాణ మండపాలు అన్-సీజన్‌లో రోజుకు రూ.30 వేలనుంచి, ఏసీ కళ్యాణ మండపాలు రూ.50వేల పైమాటే. కుర్చీలు, బల్లలు వంటివి అదనం. టీటీడీ ధార్మిక సంస్థ కాబట్టి రోజుకు రూ.8వేలు మాత్రమే అద్దె. 300 కుర్చీలు, 40 బల్లల వరకూ ఉచితం. మంచి డైనింగ్ హాల్ కూడా ఉంది. అందువల్ల సామాన్యులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. తిరుమలలో వివాహం చేసుకోవడానికి ఆర్థిక స్థోమత లేనివారు, కుదరని వారు టీటీడీ కళ్యాణ మండపాలకే తొలి ప్రాధాన్యమిస్తారు. ఇక్కడ వివాహం చేస్తే సాక్షాత్తూ ఆ వెంకటేశుని సన్నిధిలో తిరుమల క్షేత్రంలో ఆ దేవదేవుని ఆశీర్వచనాలతో చేసుకున్నట్లుగా విశ్వాసం. అంతటి ప్రాధాన్యం కలిగినవి టీటీడీ కళ్యాణ మండపాలు.

● మేనేజర్లు తరచూ బదిలీ కావడానికి ఇదే కారణమా?

టీటీడీలో సాధారణంగా రాయలసీమకు చెందిన ఉద్యోగులే. వారు ఎక్కువగా తిరుపతి పరిసరాల్లోనే విధులు నిర్వహించడానికే మొగ్గు చూపుతారని వినికిడి. ఆ పరిస్థితుల్లో ఇక్కడకు ఉన్నతాధికారులు ఒత్తిడిలేక తప్పని పరిస్థితుల్లో వస్తున్నారు. వచ్చిన నాటినుంచే బదిలీల ప్రయత్నాలు ప్రారంభిస్తున్నారు. ప్రస్తుతం బదిలీపై వెళ్లిన మేనేజర్ కూడా ఇక్కడికి వచ్చిన ఎనిమిది నెలల్లో వెళ్లిపోయారు. ఇలా నిర్వహణా లోపంవల్ల అన్ని ప్రైవేట్ కళ్యాణ మండపాలు కిటకిటలాడుతున్నా, ఈ కళ్యాణ మండపాల్లో మాత్రం సీజన్‌లో కూడా 10, 15 వివాహాలే జరుగుతుండడం గమనార్హం. సిబ్బంది కొరత ఇంతటి ఇబ్బందులకు కారణం అవుతుంది.



ఇదేమి తీరు..

నవంబరులో కల్యాణ మండపం అవసరం. స్తోమత ఉన్నప్పటికీ ఇక్కడ వివాహంచేస్తే వెంకటేశ్వరుని సన్నిధిలో చేసినట్టే కదా. నాలుగురోజుల నుంచీ తిరుగుతున్నాం. ఇక్కడ ఎవరిని సంప్రదించాలో కూడా తెలియడం లేదు. ఇదేమి తీరో అర్థం కావడంలేదు. ఇది భక్తుల మనోభావాలపై ప్రభావం చూపుతుంది. దర్శనం టిక్కెట్లు ఇచ్చే కౌంటరులో సంప్రదిస్తే నా పేరు రాసుకున్నారు. అటెండర్‌కి చెబుతాం రేపు రండి అన్నారు. నా ఫోన్ నెంబర్ ఇద్దామంటే తీసుకోలేదు. ఇలాతిప్పుతున్నారు. ఈ పద్ధతి సరైనది కాదు. టీటీడీ రాబడిపై కూడా ప్రభావం చూపెడుతుంది. ఉన్నతాధికారులు కల్పించుకోవాలి.

-పులగం సుబ్బారెడ్డి, స్థానికులు, రాజమహేంద్రవరం



కల్యాణ మండపం బోర్డు

● సమాధానం చెప్పేవారు కూడా లేక ప్రజలకు ఇక్కట్లు...

ఇక్కడి మేనేజర్ పరిధిలో రాజమహేంద్రవరంలో 2, రాజానగరం, అనపర్తి కళ్యాణ మండపాలు ఉన్నాయి. పూర్తిస్థాయి మేనేజర్ లేకపోవడంతో నగరంలోనే కాకుండా గ్రామాల ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగరంలోని కళ్యాణ మండపంలో సమాధానం చెప్పే నాథుడే లేరు. కనీసం ఫలానా వారిని సంప్రదించాలనే బోర్డులు కూడా లేవు. బయటి సూచనల బోర్డుపై ఉన్న సెల్ నెంబరుకు చేస్తే అది ఎవరికో కనెక్ట్ అవుతుంది. అంతా తానై అటెండరే చూస్తున్నప్పటికీ ఆయనా ఎప్పుడు అందుబాటులో ఉంటారో, ఎక్కడ ఉంటారో తెలియదు. దీంతో కళ్యాణ మండపంకోసం వచ్చిన వారు ఇబ్బందులు పడుతున్నారు. ఎవరికి ఫిర్యాదు చేయాలో కూడా ఎవరికీ తెలియని దుస్థితి.

యువకుడిపై ట్రాఫిక్ పోలీసుల దాడి

రాజమహేంద్రవరంసిటీ: ఒక యువకుడిపై రాజమహేంద్రవరం ట్రాఫిక్ పోలీసులు దాడి చేశారు. ఈ సంఘటన స్థానిక స్టేడియం రోడ్డులోని ముత్యాలమ్మ గుడి సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఒక ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్న దుర్గాప్రసాద్ అనే యువకుడు ఆ కంపెనీలో బైక్ రిపేర్ నిమిత్తం తీసుకుని వెళుతుండగా మున్సిపల్ స్టేడియం సమీపంలోని ట్రాఫిక్ పోలీసులు ఆ యువకుడిని ఆపారు. వాహన తనిఖీలు చేస్తుండగా తాను ఫైనాన్స్ కంపెనీలో పని చేస్తున్నానని వదిలేస్తే మెకానిక్ షెడ్డ్‌కు వెళ్ళాలని ఆ యువకుడు సదరు ట్రాఫిక్ పోలీసుకు చెప్పాడు. నువ్వు దొంగోడిలా ఉన్నావ్ అని గట్టిగా ప్రశ్నించడంతో మనస్తాపం చెందిన ఆ యువకుడు కష్టపడి పని చేసుకునే వారంతా దొంగలా అని ప్రతిఘటించడంతో వాగ్వివాదం జరిగింది. ఆ సమయంలో మరో ట్రాఫిక్ కానిస్టేబుల్ అక్కడికి వచ్చి దుర్గాప్రసాద్‌పై దాడి చేయడంతో అతను గాయపడ్డాడు. అనంతరం స్థానికులు ఆ యువకుడిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తన తప్పేమీ లేదని తనను అవమానించినందుకు ట్రాఫిక్ పోలీసులను ప్రశ్నిస్తే దాడి చేశారని బాధితుడు ఆంధ్రజ్యోతికి తెలిపాడు.

● ట్రాఫిక్ పోలీసులపై దాడికి యత్నించాడు: ట్రాఫిక్ డీఎస్పీ

స్థానిక స్టేడియం రోడ్డులో వాహన తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ అటుగా బైక్‌పై వెళుతున్న ఒక యువకుడిని ఆపారు. ఆ యువకుడు బైక్ రికార్డులు చూపించకుండా దురుసుగా ప్రవర్తించి బండి రోడ్డుకు అడ్డంగా వదిలి వెళ్ళిపోయాడు. కొద్ది సేపటికి మరో ఇద్దరి యువకులతో కలిసి వచ్చి ట్రాఫిక్ పోలీసులతో వాగ్వివాదానికి దిగాడు. దీనిని ఎస్ఐ ప్రతిఘటించడంతో అక్కడే ఉన్న కొబ్బరికాయలతో దాడిచేసే ప్రయత్నం చేశాడు. ఆక్రమంలో ఆ యువకుడిని ట్రాఫిక్ పోలీసులు వారించినట్లుగా నా నోటీసుకు వచ్చింది. దీనిపై పూర్తి సమాచారం తీసుకుని చర్యలు తీసుకుంటాం.


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దృశ్యం

పల్ల సుబ్రహ్మణ్యానికి కందుల అభినందన

కడియం: ఢిల్లీలో జాతీయ అవార్డు తీసుకున్న ఆలిండియా నర్సరీ సంఘం అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యంను బుధవారం పలువురు అభినందించారు. పుష్పగుచ్ఛాలు అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ కందుల దుర్గేష్, కడియపులంక సర్పంచ్ వారా పాపరాము, న్యూఢిల్లీకి చెందిన సీనిక్ డెవలపర్స్ వర్మ, నర్సరీ సంఘం అధ్యక్షుడు పుల్లా సత్యనారాయణ, నర్సరీ రైతులు పెనుమాక కొండయ్య, పుల్లా రామారావు, పల్ల ప్రసాదు, వివిధ గ్రామాలకు చెందిన నర్సరీ రైతులు సుబ్రహ్మణ్యంను అభినందించారు. కార్యక్రమంలో పల్ల సత్తిబాబు, చిక్కాల బాబులు తదితరులు ఉన్నారు.


పల్ల సుబ్రహ్మణ్యంను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్సీ కందుల దుర్గేష్

'అధికారుల సూచనలు పాటించండి'

గోకవరం: అధికారుల సూచనలు పాటించి రైతులు అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ అధికారులు సూచించారు. మండలంలోని మల్లవరంలో బుధవారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి పి.పద్మలత మాట్లాడుతూ వంద శాతం రాయితీతో కంది విత్తనాలను ఇస్తామన్నారు. అనంతరం పచ్చిపురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మోతి వెంకటపద్మనాభుడు, ఎంపీటీసీలు రాజు, అర్జునరావు, ఎంపీఈవో అమ్మాజీ, స్థానిక రైతులు పాల్గొన్నారు.

షాడే స్కూల్ ఆస్తుల పరిరక్షణకు ఉద్యమిద్దాం

రాజమహేంద్రవరంసిటీ: రాజమహేంద్రవరం నగరం నడిబొడ్డున ఉన్న షాడే గరల్స్ హైస్కూల్ ఆస్తుల పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలని చైతన్య మహిళా సంఘం జిల్లా కార్యదర్శి రమ పిలుపునిచ్చారు. శతాబ్ధంన్నర చరిత్ర కలిగిన షాడే గరల్స్ హైస్కూల్ లాంటి వాటిని వందల కోట్ల విలువ చేసే ఆయా భూములను లీజుల పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు వ్యాపారాల నిమిత్తం ధారాదత్తం చేయడాన్ని తమ సంఘం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. లీజు ఒప్పందం వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల పిల్లల విద్యాభివృద్ధికి కేటాయించిన స్థలాలను మిషనరీ సంస్థలు వ్యాపారం చేయడం సరైన విధానం కాదని, వెంటనే లీజును రద్దు చేయాలని ఏఈఎల్‌సీ మాజీ, ప్రస్తుత ప్రెసిడెంట్‌లు సునీల్, పరదేశి బాబులపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని చైతన్య మహిళా సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. షాడే హైస్కూల్ పరిరక్షణ కోసం ఉద్యమం చేస్తున్న క్రిస్టియన్ జేఏసీకి సంపూర్ణ మద్ధతును ప్రకటిస్తున్నట్టు తెలిపారు.

బ్యాంకు రుణాల కోసం వైసీపీ నాయకుల ఆందోళన

గోకవరం: ప్రభుత్వం నుంచి వివిధ కార్పొరేషన్ల ద్వారా మంజూరైన రుణాలను బ్యాంకులు వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని డిమాండు చేస్తూ బుధవారం వైసీపీ నాయకులు డీసీసీబీ బ్యాంకు ముందు ధర్నా చేపట్టారు. వైసీపీ నాయకులు మాట్లాడుతూ కార్పొరేషన్ల ద్వారా వచ్చిన రుణాలను ఎటువంటి నిబంధనలు లేకుండా లబ్ధిదారులకు సక్రమంగా అందించాలన్నారు. పలు బ్యాంకులు డిపాజిట్లు చేయాలని లబ్ధిదారులపై ఒత్తిడి తేవడం తగదన్నారు. డిపాజిట్లు చెల్లించే సొమ్ము లబ్ధిదారులకు ఉంటే రుణాల కోసం బ్యాంకులు చుట్టూ కాళ్ళు అరిగేలా ఎం దుకు తిరుగుతారని వారు మండిపడ్డారు. ప్రభుత్వ రాయితీలతోపాటు బ్యాంకులు పూర్తిస్థాయిలో రుణాలివ్వాలన్నారు. బ్యాంకులు తమ లక్ష్యాలను పూర్తి చేసుకునే ధోరణి విడనాడి అర్హులకు రుణాలను అందజేసి వారితో యూని ట్లు నెలకొల్పాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని బ్యాంకు మేనేజర్‌కు ఆందోళనకారులు అందజేశారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి ఇండియన్, ఎస్‌బీఐ, ఎస్‌బీహెచ్ బ్యాంకు మేనేజర్‌లకు కూడా వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు వరసాల ప్రసాద్, ముత్యం నాని, కర్రి సూరారెడ్డి, దాసరి ధర్మరాజు, మంగరాతి శ్రీను, బొర్రా రాజేష్, పల్లెల రామకృష్ణ, బదిరెడ్డి రెడ్డియ్య, బాతు ఆనంద్, గోపిశెట్టి వాసు, మైపాల పండు, వడ్లపాటి శివ, బదిరెడ్డి గణపతి, దేశాల స్వామి, పెరవలి దొర, మాగాపు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం దిశగా టీడీపీ పాలన

కడియం: పేదప్రజల సంక్షేమం దిశగా తెలుగుదేశం పాలన సాగుతోందని వైస్ ఎంపీపీ వెలుగుబంటి నాని పేర్కొన్నారు. కడియంలో ఎన్టీఆర్ హౌసింగ్ ద్వారా ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులను బుధవారం కలిసి వారు నిర్మిస్తున్న ఇళ్ల ను పరిశీలించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ నాని మాట్లాడుతూ రాజమహేంద్రవరంరూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి సహకారంతో మండలంలో కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ ద్వారా ఇళ్లు మంజూరు చేయించారని దీంతో ఇళ్లు నిర్మించుకున్న వారందరికీ నేడు వారి సొంతింటి కల నెరవేరిందని నాని తెలిపారు. కార్యక్రమంలో ఉప్పులూరి రాముడు, నేలపూడి కింగ్‌మోజెస్, అనుసూరి గోవిందు, గృహనిర్మాణశాఖ ఏఈ బి.సత్యనారాయణమూర్తి, సిబ్బంది ఉన్నారు.



ఎన్టీఆర్ గృహాలను పరిశీలిస్తున్న వైస్ ఎంపీపీ నాని, హౌసింగ్ ఏఈ సత్యనారాయణమూర్తి తదితరులు



వేమగిరిలో వినాయక ఊరేగింపు

ఘనంగా గణనాధుని ఊరేగింపు

కడియం: వేమగిరితోటలో జాతీయ రహదారి పక్కన గణపతి నవరాత్రులు పురస్కరించుకుని ఏర్పాటుచేసిన గణపతి 5రోజులపాటు పూజలు అందుకున్నాడు. గణపతిని బుధవారం గ్రామంలో పురవీధుల గుండా ఊరేగింపుగా తిప్పారు. గణనాధుడిని సుందరంగా అలంకరించి తీన్‌మార్ డప్పులు, డోలు సన్నాయి వాయిద్యాల నడుమ స్వామిని ఊరేగించారు. అనంతరం గణపతి విగ్రహాన్ని పవిత్ర గోదావరినదిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవకమిటీ, భక్తులు, యువత పాల్గొన్నారు.

బండారుకు లడ్డూ బహూకరణ

గోదావరిసిటీ: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో రోజుకో 25కిలోల రెడ్‌గణేషా భారీ లడ్డూను బహుమతిగా అందిస్తున్న 93.5 రెడ్‌ఎఫ్‌ఎం బుధవారం 6వ రోజు కొత్తపేటలో ఏకో ఫ్రెండ్లీ వినాయకుడ్ని వరసిద్ధి వినాయక కమిటీకి అందించారు. కొత్తపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బండారు సత్యానందరావుకి అందించామని ఎఫ్‌ఎం స్టేషన్ హెడ్.శ్రీనివాస్ నిహార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జె. మురళీ, శ్రీనుమామా, గ్రూఫ్‌హెడ్ బుచ్చిబాబు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వంశీ ఇతర రెడ్‌ఎఫ్‌ఎం టీమ్ సభ్యులు పాల్గొన్నారు.



25కిలోల రెడ్‌గణేషా లడ్డూను బండారు సత్యానందరావుకు అందిస్తున్న దృశ్యం

ఇసుక అక్రమ రాశులు!

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

అధికార ర్యాంపుల్లో తగ్గినా

అనాధికార ర్యాంపుల్లో బరితెగింపు

పరిస్థితులు చూసి మరికొంతమంది

రవాణాకు సిద్ధపడుతున్న వైనం

పట్టించుకోని పాలకులు, అధికారులు

సీతానగరం: మండలంలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. గోదావరి సమయం కావడంతో అధికారులు ఇసుక ర్యాంపులను మూసివేశారు. అయినా యథేచ్ఛగా ఇసుక రవాణా కొనసాగుతూనే ఉంది. అధికారక ఉచిత ర్యాంపులైన ముగ్గుళ్ల, వంగలపూడి తగ్గినా అనధికార ర్యాంపులు సీతానగరం, మునికూడలి, కాటవరం గ్రామాల్లో విచ్చలవిడిగా యథేచ్ఛగా రవాణా కొనసాగుతూనే ఉంది. సీతానగరం ర్యాంపులోను మునికూడలి కాటవరం ర్యాంపులలో ఎక్స్‌కవేటర్‌తో ఇసుక లోడింగ్ చేసి మరీ ఇసుక రవాణా చేస్తున్నారు. లారీ ఇసుక రూ.30వేల నుంచి రూ.40వేల వరకు జరుగుతోంది. చాలా చోట్ల ఇసుక నిల్వలు ఉంచుకుని లోడింగ్ చేస్తున్నారు. సీతానగరం ర్యాంపు నుంచి రాత్రి పగలు యథేచ్ఛగా రవాణా జరుగుతుండగా మునికూడలి, కాటవరం గ్రామాల్లో రాత్రిపూట రవాణా జరుగుతోంది. ఇసుక అక్రమ రవాణ అంశాన్ని సోమవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తగా ఎవ్వరికీ అనుమతుల్లేవని ఇసుక రవాణా చేసేవారిపై కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు.

కానీ ఎక్కడా కఠినమైన చర్యలు తీసుకుంటున్న దాఖలాలు కానరావడంలేదు. పగటిపూట కూడా యథేచ్ఛగా రవాణా సాగుతోంది. అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మాసొంత భూమిలో ఇసుక తొలగించుకుంటామంటే అనుమతులు లేవంటున్నారు. ఈ అక్రమ ఇసుక రవాణా ఇలాగే కొనసాగితే తాము కూడా మా సొంత భూముల్లో ఇసుక తరలించుకుంటామని కొందరు బహిరంగంగానే చెబుతున్నారు. సీతానగరం పోలీసులు దాడులుచేసి అప్పుడప్పుడు వాహనాలు పట్టుకుంటున్నా ఇసుక అక్రమ రవాణా కొనసాగడంపట్ల పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇసుక రవాణాలు అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారని, అరికట్టలేక చేతులెత్తేసారని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఈ ఇసుక అక్రమ రవాణాకు అలవాటుపడిన వ్యాపారులు మరొక వ్యాపారం చేయలేక దౌర్జన్యంగాను, నిర్భయంగా తమ పనులు కానిచ్చేస్తున్నారు. దాడులు జరుగుతున్నా ఇసుక రవాణా ఆగకపోవడంతో పలు అనుమానాలనకు తావిస్తోంది.



గోదావరి పాయలో లారీలో ఇసుక లోడింగ్ చేస్తున్న కూలీలు



గోదావరి పాయలోంచి ఇసుక రవాణా చేస్తున్న వాహనం



గోదావరి పాయలో ఇసుక తవ్వకానికి సిద్ధంగా ఉన్న ఎక్స్‌కవేటర్